Vol. XIV

Book No. 3

17th December, 1987

Thursday

(26 Agrahayana, 1909 S. E.)

THE ANDHRA PRADESH

Legislative Assembly Debates

OFFICIAL REPORT

CONTENTS

		Pages
1.	Oral Answers to Questions ...	217
2.	Business of the House ...	246
3.	Matter Under Rule 304: re : Closure of Cinema theatres due to introduction of Slab System in Entertainment Tax. ...	249
4.	Papers laid on the Table ...	259
5.	Government Bills: (1) A. P. Official Language (Amendment) Bill, 1987 —Introduced...	261
	(2) A. P. State Handloom Weavers Co-operative Socie y Ltd (Merger of certain Co-operative Societies) (Amendment) Bill, 1987. —Introduced...	261
6.	Short Discussion on— Cyclone and drought situation in the State. ...	262
7.	Government Bills: The A. P. Sports Authorities Bill, 1987 —Passed....	291
8.	Announcement: re : Nomination of Members of the Select Committee on the A. P. Local Bodies Electoral Reforms Bill, 1987.	297

[Continud on 3rd cover.

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
PRINCIPAL OFFICERS

Speaker : Sri G. Narayana Rao

Deputy Speaker : Sri A. V. Suryanarayana Raju

Panel of Chairmen :

1. Sri M. Rajaiah
2. Sri P. Chandra Sekhar
3. Smt. A. Bhanumathi
4. Smt. Y. Sita Devi
5. Sri Azmera Govind Naik
6. Sri Md. Jani

Secretary : E. Sadasiva Reddy

Joint Secretaries : Sri A. V. G. Krishna Murthy
Sri C. Venkatesan

Deputy Secretaries : Sri N. Pattabhi Rama Rao
Sri P. Satyanarayana Sastry
Sri P. V. K. L. N. V. Raghava Sharma

Assistant Secretaries : Sri K. R. Gopal
Sri T. Muralidhara Rao
Sri V. V. Bhaskara Rao
Sri S. Suryanarayana Murthy
Sri B. K. Rama Rao
Smt. S. G. Sumitra Bai
Sri A. Iswara Sastry
Sri A. Padmanabhan
Sri G. Suryanarayana Reddy
Smt. M. V. S. Jayalakshmi

Chief Reporter : Sri M. H. Kesava Rao

9. Government Bills :

The A. P. University Acts (Second Amendment) Bill, 1987. (L. A. Bill No. 61 of 1987)

—Passed ... 298

10. Statutory Resoluation:

re : Disapproving the A. P. Rashtra Karshaka Parishad and Allied Bodies (Amendment) Ordinance, 1987. 345

11. Government Bill :

The A. P, Rashtra Karshaka Parishad and Allied Bodies (Amendment) Bill, 1987 (L. A. Bill No. 60 of 1987).

—(Discussion continued) ... 345

Printed by the Director of Printing, Government of Andhra Pradesh
At the Government Regional Press, Vijayawada
1988.

XIV

No. 3

17th December, 1987

Thursday

(26 Agrahayana, 1909 S. E.)

THE ANDHRA PRADESH

Legislative Assembly Debates

OFFICIAL REPORT

CONTENTS

		Pages
1.	Oral Answers to Questions ...	347
2.	Unstarred Questions and Answers ...	381
3.	Announcements ...	452
	re : (1) Questions included in the list of questions (2) Matters admitted under Rule 304 and 74.	
4.	Business of the House ...	452
5.	Point of Information ...	452
	re : 'Telugu Samacharam", a Journal published by Information Department	
6.	Business of the House ...	462
7	Matters under Rule 304	
	re Water supply to the Ayacut under K. C. Canal and Mylavaram for second crop (2) Blackmarketing of Pamolien oil and other commodities by Fair Price Shop dealer, Mylavaram, Krishna District. ...	469
1	Government Bills	
	(1) The Andhra Pradesh Mandala Praja Parishads, Zillla Praja Parishads and Zilla Abhivruddhi Sameeksha Mandals (Fifth Amendment) Bill, 1987 —Introduced ...	484
	(2) The A P Co-operative Societies (Second Amendment) Bill, 1987 —Introduced ...	484

[Continued on 3rd cover

THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
PRINCIPAL OFFICERS

Speaker :	Sri G. Narayana Rao
Deputy Speaker	Sri A. V. Suryanarayana Raju

Panel of Chairmen :

1. Sri M. Rajaiah
2. Sri P. Chandra Sekhar
3. Smt. A. Bhanumathi
4. Smt. Y. Sita Devi
5. Sri Azmera Govind Naik
6. Md Jani

Secretary :	Sri E. Sadasiva Reddy
Joint Secretaries :	1. Sri A. V. G. Krishna Murthy 2. Sri C. Venkatesan
Deputy Secretaries	1. Sri N. Pattabhi Rama Rao 2. Sri P. Satyanarayana 3. Sri P.V.K.L.N.V. Raghava Sharma
Assistant Secretaries	1. Sri K. R. Gopal 2. Sri T. Muralidhara Rao 3. Sri V. V. Bhaskara Rao 4. Sri S. Suryanarayana Murthy 5. Sri B. K. Rama Rao 6. Smt. S. G. Sumithra Bai 7. Sri A. Padmanabhan 8. Sri G. Suryanarayana Reddy 9. Smt. M. V. S. Jay laksmi
Chief Reporter :	M. H. Kesava Rao

(3) The A. P. Civil Courts (Amendament) Bill, 1987

—Introduced ... 485

(4) The A. P. Religious Buildings and Places Bill, 1987

—Introduced 485

(5) The A. P. Rashtra Karshaka Parishad and Allied Bodies (Amendment) Bill, 1987

—Passed 485

(6) The A. P. Land Grabbing (Prohibition) (Amendment) Bill, 1987

—Passed 518

Short Discussion

re : Cyclone and Drought situation in the State

Printed by the Director of Printing, Government of Andhra Pradesh.
At the Government Regional Press, Vijayawada
1988.

THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES
OFFICIAL REPORT

Fifth Day of the Ninth Session of the
Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Thursday, the 17th December, 1987

The House met at Half-past Eight of the Clock

(Mr. Speaker in the Chair)

ORAL ANSWERS TO QUESTIONS

COLLECTION OF WEIGHMENT TAX BY PANCHAYATS

41—

*8393-Q-Sri M. S. S. Koteswara Rao :— Will the Minister for Panchayat Raj be pleased to state :

(a) whether it has come to the notice of the Government that "Weighment tax" is being collected on the sale of agricultural products in villages of various Panchayats; and

(b) whether there is any proposal with the Government to make it statutory so as to improve the income of the Panchayats ?

శ్రీ కరణం రామచంద్రరావు (పంచాయతీ రాజ్‌శాఖమంత్రి) :— (ఎ) గ్రామంలోని ఉత్పత్తులను, తూనికలు, కొలతల ద్వారాను, ఫీల్డులవారీగాను అమ్మకాలు జరిపినందుకు వాటిపై పన్ను విధించి వసూలు చేయడానికి 1964, ఆంధ్రప్రదేశ్ గ్రామ పంచాయతీల చట్టంలోని 69 (1) (బిబి) విభాగం క్రింద ఇదివరకే గ్రామ పంచాయతీలకు అధికారాలను అప్పగించడం జరిగింది. ఈ విషయమై 1978, ఆంధ్రప్రదేశ్ గ్రామ పంచాయతీల గ్రామ ఉత్పత్తి నియమావళి అని పిలుస్తున్న నియమాలను 4-4-1979 తేదీ పంచాయతీరాజ్ (సమితి-1) శాఖ ఎంఎస్. నెం. 295 జి. ఓ. లో జారీచేయడం జరిగింది.

(బి) ఈ ప్రశ్నకు తావులేదు.

డా॥ ఎమ్.ఎస్.ఎస్. కోటేశ్వరరావు (మంగళగిరి):—ఈ చట్టం ఇదివరకే అమలులో ఉంది అన్నారు. అయితే అది గ్రామ పంచాయితీలలో అమలు జరుగుతున్నదా ? గ్రామాలలో కర్షకులు ఒక కమిటీగా తయారై 8-30 a.m

రైతాంగం ఉత్పత్తి చేసిన ఉత్పత్తులకు కాటా వేసి డబ్బు వసూలు చేసి దుర్వినియోగం చేస్తున్నారు.కనుక ఆ చట్టాన్ని సక్రమంగా అమలుజరుపుతారా? సక్రమంగా అమలు జరిపితే గ్రామ పంచాయతీలకు లక్షలాది రూపాయల ఆదాయం వస్తుంది. ఇప్పుడు నిధులు లేవు అంటున్నారు. ఎన్ని పంచాయతీలు ఈ చట్టాన్ని అమలు చేస్తున్నాయి? ఆ లెక్కలను ఆడిట్ చేస్తున్నారా ?

శ్రీ కరణం రామచంద్రరావు :— ఈ టేక్స్ వేయడానికి చట్టం క్రింద అవకాశం ఉంది. ఎగ్రికల్చరల్ మార్కెట్ యార్డులు ఉన్నప్పుడు, వాటిలో తూకాలపైన డబ్బు వసూలు చేస్తున్నారు కాబట్టి మళ్లీ పంచాయతీలు వసూలు చేస్తే ఇబ్బంది వస్తున్నదని, మార్కెట్ కమిటీలలోనే అమలు చేస్తున్నారు.

శ్రీ ఎమ్. బాలకృష్ణారావు (గన్నవరం) :— చెక్‌పోస్టుల దగ్గిర కూడా ఇది వసూలు చేస్తారు. కొలవారం టేక్స్ అని ఇది ఎప్పటి నుంచోఉంది. దానిని సరిగ్గా అమలు చేయడం లేదు. కట్టుదిట్టంగా అమలు చేయడానికి చర్యలు తీసుకుంటారా ?

శ్రీ కరణం రామచంద్రరావు :— ప్రస్తుతం అమలు జరగడం లేదు అన్న మాట వాస్తవం. చెక్‌పోస్టులు, మార్కెట్ యార్డులలో మాత్రమే అమలు చేస్తున్నారు. సభ్యులు సూచనలుచేస్తే డూప్లికేషన్ ఆఫ్ టేక్స్ కాకుండా అమలు చేస్తామని మనవి చేస్తున్నాను.

డా॥ ఎమ్.ఎస్.ఎస్.కోటేశ్వరరావు : — గ్రామాలలో కర్షకపెత్తందార్లు దీనిని వసూలు చేసుకొంటున్నారు. పంచాయతీలు వసూలు చేస్తే చట్టబద్ధంగా ఉంటుంది.

శ్రీ కరణం రామచంద్రరావు :—రైతులపైన భారం పడుతుందేమోనని భావంతో ఇది అమలు జరగడం లేదు.

డా॥ జి. కుతూహలమ్మ (వేవంజరి) :— ఇది మేజర్ పంచాయతీలలోనే వసూలు చేస్తున్నారా లేక అన్ని పంచాయతీలలోను వసూలు చేస్తున్నారా ? ఆ వసూలు చేసిన డబ్బు ఏ విధమైన అభివృద్ధి కార్యక్రమాలకైనా పంచాయితీలు ఉపయోగించవచ్చా? లేక దేనికైనా ప్రత్యేకంగా ఖర్చు పెట్టాలని ఉందా ?

శ్రీ కరణం రామచంద్రరావు :— ప్రస్తుతం పంచాయితీలు దీనిని వసూలుచేసేందుకు చట్టంలో ప్రొవిజన్ ఉంది. మేజర్,మైనర్ పంచాయతీలలో కూడా వసూలు చేయవచ్చు. మార్కెట్ కమిటీలలో దీనిని వసూలు చేస్తున్నారు కనుక పంచాయతీలు ఇది వసూలు చేయడం లేదు. కావాలనుకుంటే తీసుకోవచ్చు.

శ్రీ డి. చిన్నమల్లయ్య (ఇందుర్తి) :— ఇది గ్రామ పంచాయతీలకు ఆదాయం తెచ్చే అంశం. ఇది లేకపోతే ప్రత్యేకంగా వాటికి అవసరంగా వనరులు ఎలా చేకూర్చుతారు ? పంచాయతీలలో ఎంత డబ్బు అయినా ఉంచుతారా లేక వారు బ్యాంకు కష్టడీలో ఉంచలా ?

శ్రీ కరణం రామచంద్రరావు :— క్యాష్ బ్యాలెన్స్ 50 రూపాయలు సర్‌పంచ్ దగ్గిర ఉండవచ్చు. మిగతాది కోపరేటివ్ బ్యాంకులో పెట్టుకోవాలి.

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి (లక్కిరెడ్డిపల్లి) :— గ్రామ పంచాయతీలకు ఆదాయం లేదు - వారు ఏమీ పని చేయలేక పోతున్నారు. కొత్త పన్నులు వేసేకంటే మార్కెట్ కమిటీలలో చాలా డబ్బు వసూలు చేస్తున్నారు. అందులో కొంత భాగం ఈ పంచాయతీలకు ఇస్తే బాగుంటుంది. అది ఆలోచిస్తారా ?

శ్రీ కరణం రామచంద్రరావు :— గౌరవ సభ్యుల సూచన తప్పకుండా పరిశీలిస్తాము.

DECLINE IN THE AREA OF GROUNDNUT CROP

42—

*7575—Q.-Sarvasri Ch. Venkat Rao and V. Rambhupal Chaudary :— Will the Minister for Agriculture be pleased to state :

(a) whether it is a fact that there is a decline in the area of cultivation of groundnut crop in the State; and

(b) if so, the incentives proposed to be given to farmers to increase the area of groundnut cultivation ?

శ్రీ వసంత నాగేశ్వరరావు (వ్యవసాయశాఖ మంత్రి):—(ఎ) అవునండీ. 1986-87లో వేరుశెనగ సాగు పరిధం తగ్గిపోయింది.

(బి) ప్రోత్సాహకాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

(1) ఎరువులు మున్నగు వ్యవసాయ అవసరాల కిట్లను రైతులకు ఉచితంగా సరఫరా చేయడమవుతుంది.

(2) 50 శాతం సబ్సిడీ పరిధిపదికపై పెద్ద మొత్తంలో ప్రదర్శనలు ఏర్పాటు చేయడమవుతుంది.

(3) 50 శాతం సబ్సిడీ పై సస్యరక్షణ సామాగ్రి పంపిణీ చేయడ మవుతుంది.

(4) ఎర్ర నేలల్లోని తెల్లపురుగులను అరికట్టేందుకు హెక్టారు ఒక్కంటికి 150 రూపాయల చొప్పున పురుగు మందులను సరఫరారూపంలో సహాయం చేయడమవుతుంది.

(5) సబ్సిడీ పై ఫర్‌మోన్ ట్రాప్‌ను అందచేయడానికి సహాయం అందజేయడమవుతుంది.

(6) మేలు రకం వ్యవసాయ సామాగ్రిని 50 శాతం సబ్సిడీ పై సరఫరా చేయడమవుతుంది.

(7) విత్తనాలు శుద్ధి చేయడానికి రిజోబియాస్ కల్చర్‌ను ఉత్పత్తి చేయడం.

(8) జిప్సం పై సబ్సిడీ అనుమతించడం.

(8) సన్నకారు, పేదరైతులకు 50 శాతం సబ్సిడీ పై, ఇతర రైతులకు 25 శాతం సబ్సిడీ పై స్ప్రింక్లర్స్ నీటిపారుదల సెట్లను సరఫరా చేయడం.

పై ప్రోత్సాహకాలతో 1987 ఖరీఫ్ కాలంలో వేరుశనగ సాగు ప్రాంతం మరల పెరిగింది.

ఇటువంటి అనేకమైన చర్యలు వేరుశనగ పంట అభివృద్ధి చేయడం కోసం తీసుకోవటం జరుగుతున్నది.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి :— వేరుశనగ పంట తగ్గింది అన్నారు. ప్రభుత్వపరంగా రైతులకు దాదాపు తొమ్మిది ప్రోత్సాహకాలు కల్పిస్తున్నామని అన్నారు. కానీ వాస్తవంగా ఈ ప్రోత్సాహకాలు బినామీపేర్లమీద జరుగుతున్నాయిగానీ రైతులకు అందడంలేదనే విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? వ్యవసాయశాఖ అధికారులను చాలామంది ఎమ్.డి.ఓ.లు గా నియమించినందున వ్యవసాయశాఖ స్తంభించిపోయింది అనే విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా?

శ్రీ వసంత నాగేశ్వరరావు :— ఈ ప్రోత్సాహకాలు రైతులకు అందడం లేదని అంటున్నారు - అంటువంటి ఆరోపణలు వస్తే చర్యలు తీసుకుంటాము. వ్యవసాయశాఖ అధికారులు ఎమ్. డి. ఓ.లుగా వెళ్ళడంవల్ల వ్యవసాయశాఖ పనులు కుంటుపడుతున్నాయి అనడం వాస్తవం. మండల వ్యవస్థలో ఎమ్.డి.ఓ.లను నియామకం చేయడానికి నిన్న శాసనసభలో చర్చ జరిగింది. వారి నియామకాలు జరిగిన తరువాత మా వ్యవసాయ అధికారులను ఉపసంహరించుకోవడం జరుగుతుంది.

40 a.m. శ్రీ వి. రాంభూపాల్ చౌదరి :— అధ్యక్షా! యీ గ్రౌండ్‌నట్ ఎక్స్‌పెంట్ యేరియా తగ్గడానికి రైతులు పండించే గ్రౌండ్‌నట్‌ను ఫ్రీగా ఎక్స్‌పోర్ట్ చేసే అవకాశం లేనందుకు కారణం అనే విషయం ప్రభుత్వం గుర్తించిందా? ఆ విధంగా ఎక్స్‌పోర్టు చేసుకొనే అవకాశం యిచ్చి వారికి తగిన గిట్టుబాటు ధర రావడానికి ప్రభుత్వం పోత్సహిస్తుందా?

శ్రీ వసంత నాగేశ్వరరావు :— 1986-87లో 1985-1986 కన్నా 2 లక్షల హెక్టార్లు తగ్గిన మాట నిజమే. మరల 1987-88 నాటికి మరల తగ్గింది. 1985-86 లో 16 లక్షల హెక్టార్లు చిల్లర ఉంటే 1986-87 లో 14½ లక్షలు పండింది, అప్పుడు యీ డ్రాట్ యెక్కువగా ఉండడం వల్ల. మరల యీ సంవత్సరం సుమారు 16 లక్షల 97 వేలు హెక్టార్లు వేయడం జరిగింది. కనుక యీ సంవత్సరం విస్తీర్ణం పెరగడం జరిగింది. పోతే రాంభూపాల్ చౌదరిగారు అన్నట్లుగా ఎక్స్‌పోర్టుకు సంబంధించి చెప్పినారు. గవర్నమెంటు విధించిన ప్రకారం ప్రభుత్వానికి యివ్వవలసింది యిచ్చి యితర రాష్ట్రాలకు మిల్లర్స్ ఎక్స్‌పోర్ట్ చేసే దానిలో చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ రకంగా రైతుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని వేరుశనగ పంట ఈనాడు అయిల్ సీడ్స్ పోగ్రాము కాని లేక యితర కార్యక్రమాలకు ప్రాధాన్యత యిచ్చి యీ పంటను యెక్కువగా పండించడానికి రాష్ట్రంలో యెక్కువచర్యలు తీసుకోవడం జరుగుతోంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నల్గొండ) :— ఈ వేరుశనగ పంట విషయం పచ్చిప్పటికి, ఈనాడు ఈ వేరుశెనగ నూనె కిలో రూ. 30 లు అమ్మబడుతోంది. దీనిని బట్టి మీరు ఇది యేమిపెరిగింది అన్నా, తగ్గింది అన్నా ఈ పెరగడం, తరగడం అనేది ధరలను బట్టి రైతాంగం ఈ పంటను వేస్తోంది. మీరు యిచ్చే ప్రోత్సాహకాలు వారి పంటకు తగిన రేటు రాపడానికి సరిపోవడం లేదు. ఎందుచేతనంటే మీరిచ్చేది చాలా స్వల్పం. మరియు వారికి వచ్చే లాభం మధ్యడళారీలు కొట్టివేస్తున్నారు. ఈ సంవత్సరం ధరలు కొంత యెక్కువ ఉన్నాయి కనుక ఆ విస్తీర్ణం పెరిగింది. ఇంతకు ముందు దీని ధర పడిపోయింది కనుక ఆ విస్తీర్ణం తగ్గింది. అందుచల్ల మీరు ధరలు గ్యారంటీ చేస్తే ఆ విస్తీర్ణం తగ్గకుండా ఉంటుంది. రైతు తాను వేసిన పంటకు యింత ఆదాయం వస్తుందనే అనుకుంటాడో అప్పుడే ఆ పంటను వేస్తాడు. ఆ విధంగా ధరలను తగ్గకుండా చేసి, అదే విధంగా వాడకందారుకు, యీ అమ్మకందారుకు మధ్య ఉన్న యీ వ్యత్యాసాన్ని తొలగించడానికి ప్రభుత్వం యే ప్రయత్నం చేస్తుంది ? ధర తగ్గిపోతే రైతు ఆ సంవత్సరం యీ పంట వేయడం మాని వేస్తాడు. మరల తర్వాత సంవత్సరం ధర పెరిగేటప్పటికి ఆ సంవత్సరం మరల పంట వేస్తాడు. ఆ విధంగా కాకుండా రైతు పంట వచ్చేప్పటికి తగిన ధర వచ్చే యేర్పాటు చేయాలి. ఆ విధంగా యేర్పాటు చేస్తారా ?

శ్రీ వసంత నాగేశ్వరరావు :— ఇప్పుడు వేరుశనగ పంట యెక్కువగా పండించవలసిన అవసరం ఉందని కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం రెండూ గుర్తించినాయి. దీనికి సంబంధించి యింపోర్టు ఉంది కనుక యీ ఆయిల్‌సీడ్ ప్రోగ్రాం పరికారం దీనిని పెంచాలనేది దేశ వ్యాప్తంగా జరుగుతున్న విషయం. కనుక యీ వేరుశనగ పంటను పెంచేదానికి కార్య క్రమాలు వివిధ పథకాల క్రింద మన రాష్ట్రంలో రూ. 5 కోట్లకు పైగా సబ్సిడీ యిచ్చే ప్రోత్సాహకాన్ని యిస్తున్నాము. రైతాంగానికి ఎరువులు, విత్తనాలు లేక ప్లాంట్ ప్రొటెక్షన్ యివన్నీ యిస్తున్నాం. రైతుకు విత్తనం గిట్టుబాటు రేటుకు యిస్తున్నాము. కన్‌స్యూమర్ పాయింట్ వచ్చేప్పటికి వేరుశనగ నూనె విషయం మా సోదర మంత్రివర్యులు మన ముత్తా గోపాలకృష్ణగారు సివిల్ సప్లయిస్ మినిష్టరుగారు చెప్పాలి. రైతాంగానికి సంబంధించి యీ పంట పండించడానికి వారికి యివ్వవలసిన ప్రోత్సాహక కార్యక్రమాలు వ్యవసాయశాఖ ద్వారా సక్రమంగా జరిపించడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ ఎ. మహిపాల్‌రెడ్డి (ఆర్మూర్) :— అధ్యక్ష ! వ్యవసాయశాఖ మంత్రిగారు యీ వేరుశనగ పంటకు యిచ్చే ప్రోత్సాహకాలలో స్ప్రింక్యులర్ యిరిగేషన్ పద్ధతి కూడా యిస్తున్నామని అన్నారు. ఇది వేరుశనగ పంటకే యిస్తున్నారా ? లేక ఈనాడు రైతు యే పంట వేసుకున్నా కాని యీ స్ప్రింక్యులర్ యిరిగేషన్ పద్ధతి పరిపూర్ణం చేస్తారా ? రెండవది దీని క్రింద యెంత సబ్సిడీ యిస్తున్నారు ? ఇంతవరకు యెంత సబ్సిడీ యిచ్చినారు ?

శ్రీ వసంత నాగేశ్వరరావు :— ఈ స్ప్రింక్యులర్ యిరిగేషన్ పద్ధతి ద్వారా వేరుశనగ పండించుకొనే రైతులకు 1085 మందికి 5,000 రూపాయలు

మంచి తుడా ఒక ఎకరా అయ్యే భర్పాటు మనము భరిస్తూ మంజూరు 3 మిషన్ యిరిగేషన్ స్ప్రింక్లర్ యిరిగేషన్ పద్ధతి క్రింద 1,065 మందికి యీ కాంక్షనర్ గోర్ బర్స్ క్రింద యివ్వడం జరిగింది. అట్లాగే మెట్ట జిల్లాల్లో 111 ఎకరాలు పండించుకొనే వారికి యీ స్ప్రింక్యులర్ యిరిగేషన్ పద్ధతి క్రింద యివ్వడానికి యివ్వడానికి కార్యక్రమాలు కూడా ఉన్నాయి.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి (గద్వాల్) :— ఎపుడు మంత్రి గారు వీడియోగ పంట పండించే భూమి యేదైతే ఉందో అది తప్ప మిగిలిన అని అన్నారు. ఆ పండించిన పంటను ఒక ప్రాంతం నుంచి యింకో ప్రాంతానికి ఎక్స్ పోర్ట్ చేయడానికి స్టేట్ కూడా ట్రాన్స్‌పోర్ట్ విషయంలో ఏమిటి? డిపార్టుమెంటు వారు రైతులను నానా అవస్థలకు గురిచేస్తున్నారు. ఈ మధ్యన మహబూబ్‌నగర్, అనంతపురం జిల్లాల్లో ఉన్నటువంటి మార్కెట్టు యార్డ్‌కు యీ గ్రౌండ్‌నట్‌ను తీసుకొని వస్తూఉంటే దానిని ఆపి కేసెస్ బుక్ చేసి వారిని నానా అవస్థలకు గురిచేస్తున్నారు. రైతులను యిన్ని యిబ్బందులకు గురిచేస్తూ రైతు పండించిన ధర లేకుండా కాపాడుతూ ఉంటే వారిని ఆ యిబ్బందుల నుంచి ఆదుకోవడానికి యే చర్యలు తీసుకుంటున్నారు? రెండవది మీ ఉద్దేశం అయితే టోబాకోకు యీ క్రాప్ ఇన్సూరెన్స్ క్రింద టచప్ చేస్తూ ఆ రైతుకు నష్టం లేకుండా లాభం కలిగించడానికి ప్రయత్నం చేస్తున్నారో యీ గ్రౌండ్‌నట్‌కు, యీ సన్‌ఫ్లవర్‌కు దీనిని యాడ్ చేస్తూ యీ రెండింటిని కూడా క్రాప్ ఇన్సూరెన్స్ క్రింద టయప్ చేయాలి. ఎందుచేతనంటే యీ సంవత్సరం ముఖ్యంగా యీ గ్రౌండ్‌నట్, యీ సన్‌ఫ్లవర్ వేసినటువంటి పొలాలలో యీ సైక్లోన్ వల్ల, యీ పెస్ట్స్ ఎటాక్ వల్ల ఆ రైతులు నష్టపడే పరిస్థితి వచ్చింది. ప్రభుత్వం నుంచి వారికి యెటువంటి సహాయం అందించలేదు. ప్రభుత్వం వారిని ఆదుకోవడానికి యెటువంటి సహాయం యివ్వబోతోంది? యే చర్య తీసుకుంటుంది? ప్రభుత్వం ముందు వున్న ప్రోగ్రాం యేమిటి?

శ్రీ వసంత నాగేశ్వరరావు :— అంశర్ రాష్ట్ర నిబంధనల గురించి ఇదివరోజున చివరి ప్రశ్న ద్వారా మన సివిల్ సప్లయి మినిస్టరుగారు జవాబు చెబుతారు. ఆ చివరి ప్రశ్న విత్ ది స్టేట్ గురించే వున్నది. ఇకపోతే క్రాప్ లోన్ ఇన్సూరెన్స్‌కు సంబంధించి ఆ గ్రౌండ్‌నట్, సన్‌ఫ్లవర్‌ను యిన్‌క్లూడ్ చేసే దాని గురించి చెప్పమన్నారు. తప్పకుండా యిది నోటిఫైడ్ క్రాప్స్‌ను యిన్‌క్లూడ్ చేయించేదానికి, క్రాప్ లోన్ ఇన్సూరెన్స్ వర్తించే చర్యలు తీసుకొనే దానికోసం కేంద్ర ప్రభుత్వంతో చర్చిస్తాము. ఈనాడు సాయంత్రం 3 గంటలకు నా చాంబర్‌లో దీనిని దృష్టిలో పెట్టుకొని శాసనసభ్యులతో సమావేశాన్ని యేర్పాటు చేయడం జరిగింది.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— అది చివరి ప్రశ్న. అప్పుడు టైము అయిందని ఒక సప్లి మెంటరీకే అవకాశం యిస్తే మాకు ఉపయోగం లేదు. కనుక దీనిని యిప్పుడే కలిపి చెప్పమనండి.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— ఆ నిబంధనలకు సంబంధించి చెప్పవలసిన మంత్రి వేరే వారు వున్నారు. కనుక అది సివిల్ సప్లయిస్ మినిస్టరు శ్రీ ముత్తా గోపాలకృష్ణ గారు చెప్పాలి. ఆ ప్రశ్న చివర తీసుకోవాలా లేక ఇప్పుడు తీసుకోవడమా అది మీరి నిర్ణయం మీద ఆధారపడి వుంటుంది.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— అది ముఖ్యమైన ప్రశ్న కాబట్టి దానిని చివర తీసుకొని టైము గం. 1-30 దాటిపోయిందని ఒక సప్లిమెంటరీకే అవకాశం యిస్తే యిబ్బంది అవుతుంది. కనుక యివి రెండూ క్లబ్ చేయండి. యిప్పుడు సభలో ముఖ్యమంత్రి గారు వున్నారు కనుక వీరే జవాబు చెప్పాలి. రైతులు విజిలెన్స్ డిపార్టుమెంటు పల్ల నానా అవస్థలకు గురి అవుతున్నారు. ఈ మధ్యనే నంబర్ ఆఫ్ కేసెస్ మా దృష్టికి వచ్చినాయి. లారీతో సహా సీజ్ చేసి విజిలెన్స్ డిపార్టుమెంటు వారు పెట్టుకున్నారు. రైతులు అంత నీచాతి నీచంగా కనపడుతున్నారా ప్రభుత్వం యేవిధంగా రైతులను ఆదుకుంటుందో చెప్పాలి.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— ఇప్పుడు సివిల్ సప్లయి మినిష్టరు శ్రీ ముత్తా గోపాలకృష్ణ గారు చెప్పే సమాధానంతో మీరు తృప్తి చెందకపోతే అప్పుడు ముఖ్యమంత్రిగారు ప్రయత్నం చేస్తారు. ఇప్పుడు శ్రీ ముత్తా గోపాలకృష్ణ గారు చెప్పేది వినండి.

(జవాబు లేదు)

RESTRICTION ON INTER-STATE MOVEMENT OF EDIBLE OILS

50—

*56.3-Q.— Sarvasri V. Sreeramulu, Ch. Vidhyasagar Rao, M. Rami Reddy and V. Rambhupal Chowdary :— Will the Chief Minister be pleased to state :

(a) whether the Government of India have advised the States to remove restrictions on the Inter-State movement of oil seeds and edible oils ; and

(b) if so, whether the same is implemented ?

శ్రీ యం. గోపాలకృష్ణ (పౌర సరఫరాల శాఖామాత్యులు) :— మన రాష్ట్రములో ప్రజలకు 3.2 లక్షల టన్నుల పంటనూనెల అవసరం ఉండగా ప్రజలకు అందుబాటులో 88 వేల టన్నులు ఉన్న పరిస్థితిలో ఆయిల్ మిల్లర్స్ అంగీకారంతో 83-85 సంవత్సరానికి ఒక అంగీకారానికి వచ్చి వాటిపై ఆంక్షలు పెట్టడం జరిగింది. కేంద్రప్రభుత్వము వారు 31-5-86, 31-8-86వ తేదీన రాష్ట్రప్రభుత్వాన్ని ఆంక్షలు ఎత్తివేయవలసిందని కోరగా రాష్ట్ర ప్రభుత్వం ఆంక్షలు తీసివేయడం జరిగింది.

శ్రీ యస్. ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట) :— వేరుశనగ వంట విస్తీర్ణము తగ్గినట్లుగా మంత్రిగారు ఒప్పుకున్నారు. వంట ఇంప్రూవ్ చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. సప్లయి చేస్తున్నటువంటి మినీ

కిట్స్ విషయంలో స్ప్రింక్లరు ఇరిగేషను సెట్స్ విషయంలో జరుగుతున్నటువంటి అవకతవకలు విషయంలో కంప్లయింట్స్ వచ్చాయని వాటి విషయంలో విచారణ జరుపుతున్నామని మంత్రిగారు చెప్పారు. ఇప్పటివరకు ఎన్ని కంప్లయింట్స్ వచ్చినవి ? ఎన్ని కంప్లయింట్స్ మీద యాక్షను తీసుకున్నారు. స్ప్రింక్లర్సు 52 లక్షల వరకు యిచ్చినామని అంటున్నారు. మొత్తం ఎంత ఖర్చు పెట్టినారు. డిమానిస్ట్రేషను ప్లాట్సు మీద ఎంత ఖర్చు పెట్టినారు ? మీరు సబ్సిడీగా యిచ్చేటప్పుడు-వారి రేషను కార్డు తీసుకుని ఆ నెంబరు లింకు చేసి యిస్తే బాగుంటుంది కదా, ఆ విధంగా చేసినట్లయితే ఇర్రెగ్యులారిటీస్ అరికట్టడానికి వీలుఉంటుంది. బినామీ పేర్లతో సాగే వీటిని అరికట్టడానికి చర్యలు తీసుకుంటారా ? అట్లాగే ఈ తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత ఎన్నో సార్లు ఎన్నో రెస్ట్రిక్షన్సు పెట్టారు. తరువాత తీసివేశారు. ఎందుకు రెస్ట్రిక్షన్సు పెట్టారు ? ఎందుకు తీసివేశారు ? ఎన్ని సార్లు రెస్ట్రిక్షన్సు పెట్టారు ? ఎన్ని సార్లు తీసివేశారు ?

శ్రీ వసంత నాగేశ్వరరావు :— ఒక ప్లాటు 50 యకరాల చొప్పున 173 డిమానిస్ట్రేషను ప్లాట్సు ఏర్పాటు చేయడం జరిగింది. పన్నకారు, చిన్నకారు రైతులను ఎన్నుకోవడం జరిగింది. 50 పర్సంటు సీడ్సు పైన 350 పర్సంటు పెస్టిసైడ్సు పైన సబ్సిడీ యివ్వడం జరిగింది. మినీ కిట్స్ 9,600 మందికి యివ్వడం జరిగింది. 53 లక్షల సబ్సిడీ స్ప్రింక్లర్సు ఇరిగేషను సెట్స్ కోసము యివ్వడం జరిగింది. 87-88 సంవత్సరము ప్రకారం ఎంత ఖర్చు అయినదీ ఆ వివరాలు నా దగ్గర లేవు. కావాలంటే గౌరవ సభ్యులకు సపరేట్‌గా యిస్తాను.

శ్రీ యస్. ఇంద్రసేనారెడ్డి :— మినీ కిట్ విషయంలో అవకతవకలు జరుగుతున్నాయి. మీరు ఎన్ని విచారణ చేశారు ? అవకతవకలు జరుగకుండా ఉండేందుకు వారి రేషను కార్డులు లింకు చేసేందుకు చర్యలు తీసుకుంటారా ? అట్లాగ చర్యలు తీసుకునేందుకు మీకున్నటువంటి యిబ్బందులు ఏమిటి ?

శ్రీ వసంత నాగేశ్వరరావు :— యింతవరకు చర్యలు తీసుకున్న సంఖ్య వివరాలు నా దగ్గర లేవు. ప్రత్యేకంగా ఏ జిల్లా నుంచైనా ఎక్కడైనా జరిగినట్లు ఉంటే చర్యలు తీసుకుంటాము. ఈ ప్రశ్నకు వారి సప్లిమెంటరీ ఉత్పన్నం కాదు. యిదివరలో వీ. ఇ. ఓ. యిచ్చేవారు. యిప్పుడు యం. డి. ఓ, మండలాధ్యక్షులు కమిటీలుగా ఏర్పడి ఎవరెవరికి యిస్తున్నదో లిస్టు తయారు చేసి ఆ లిస్టు మండల కార్యాలయములో పెట్టే ఏర్పాట్లు చేస్తున్నారు. అవకతవకలు అరికట్టడానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

శ్రీ సి. నర్సిరెడ్డి (మఖ్తల్) :— వేరుశనగ పంట తగ్గించడమే ప్రభుత్వం అవలంభించే విధానమా ? ప్రభుత్వం యొక్క విధానాల వలన వేరుశనగ పంట తగ్గినట్లుగా నేను ఫీల్ అవుతున్నాను. విత్తనాలకు 800 రూపాయల నుంచి 1000 రూపాయల వరకు యకరానికి ఖర్చు అవుతున్నది. వీరికి సరియైన ధర రావాలంటే బయట రాష్ట్రాలకు పోయే అవకాశం

ఉండాలి. బయటు రాష్ట్రాలకు పోకుండా ఉండేందుకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వములు ఆంక్షలు విధించగలవని వారికి ధర రాకుండా పోతున్నది. ఆ కారణంగా రాష్ట్రములో వేరుశనగ పంట ఉత్పత్తి తగ్గిపోయింది. స్పింక్లరు ఇరిగేషను సెట్స్ మీద సబ్సిడీ యిస్తున్నారు. అది అణుమాత్రం కూడా కాదు. మీరు యిచ్చే సబ్సిడీ యకరానికి 100 రూపాయలు కంటే ఎక్కువ ఉండటము లేదు. ఈ పద్ధతి ద్వారా ఆలోచన చేస్తే మీరు వేరుశనగ పంట ఉత్పత్తి పెంచేందుకు ఎంత కృషి చేస్తున్నది అవగాహన అవుతున్నది.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— విత్తనాలు సీడ్సు డెవలప్‌మెంటు కార్పొరేషను ద్వారా సప్లయి చేస్తున్నట్టవంటి వాటికి ప్రతి టన్నుకు 150 రూపాయలు సబ్సిడీ యిస్తున్నారు.

శ్రీ యస్. రాఘవ రెడ్డి :— మీరు యిచ్చే సబ్సిడీ బజారు ధర కంటే ఎక్కువ ఉంటున్నది.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— ప్రొక్యూరుమెంటు రేటు చూసి 150 రూపాయలు సబ్సిడీ యిస్తున్నారు. 17శి డిమానిస్ట్రేషను ప్లాంట్సుకు సబ్సిడీ యిస్తున్నారు. ఎక్కడైనా నేచురల్ కెలామిటీస్ జరిగితే సబ్సిడీ యిస్తున్నారు.

శ్రీ యస్. ఇంద్రసేనారెడ్డి :— ధర 30 రూపాయలు పెంచి 10 రూపాయలు తగ్గించాము అని చెబుతున్నట్లుగా ఉంది.

శ్రీ పి. వెంకటపతి (సత్తెనపల్లి) :— వేరుశనగ పంట ఉత్పత్తి గురించి, వేరుశనగ అమ్ముకోవడానికి బయట రాష్ట్రాలకు తీసుకుని వెళ్ళకుండా ఉన్నటువంటి ఆంక్షలు గురించి ఈ ప్రశ్న మీద చాలా మంది సభ్యులు ఉప ప్రశ్నలు వేశారు. వేరుశనగ పంట గురించి వేసేటటువంటి విత్తనాలు విషయం ఆలోచిస్తే—యిప్పుడున్నటువంటి పద్ధతులు మారాలి, ఎందుకంటే సీజన్సు చేంజ్ అవుతున్నాయి. సీజన్సు బట్టి విత్తనాలు కూడా మారాలి. మనం అనేక విషయాల మీద పరిశోధనలు జరుపుతూ ఉంటాము. ప్రత్యేకంగా వేరుశనగ పంట 120 రోజులుంటే గాని పంట రాని పరిస్థితులు ఉన్న ఈ రోజులలో ఆ పంటను 100 రోజులలోను, 90 రోజులలోను పండించేందుకు ఆ విధంగా విత్తనాలు తయారు చేయడానికి మీ దగ్గర ఏమైనా ప్రతిపాదనలు ఉన్నాయా ? ఈ దేశములో అటువంటి ఉత్పత్తి జరుగుతున్నదా ? విదేశాలలో ఉత్పత్తి జరుగుతున్నట్లు సమాచారం ఉన్నదా ? వేరుశనగ విషయంలో నేను మెమోరాండము యిచ్చినట్లు జ్ఞాపకము ఉంది. రబీ పంట కొద్ది రోజులలో అంటే 90 రోజులలో పండే పంట గురించి విత్తనాలు తయారు చేసే ఆలోచన మీ దగ్గర ఉందా ?

శ్రీ వసంత నాగేశ్వరరావు :— 120, 140 రోజులలో పండే వేరుశనగ పంట బదులు 110, 115 రోజులలో పండే జె. యల్. 24 విత్తనాలు తయారు చేశారు. 90 రోజులలో పండే పరిస్థితి ఏ విత్తనం లేదు. ఇతర దేశాలలో ఇతర అంతర్జాతీయ సంస్థలు ఉన్నాయి.

శ్రీ పి. వెంకటపతి :— మెమోరాండము యిచ్చాను, తెలుసుకున్నారా?

శ్రీ వసంత నాగేశ్వరరావు :— 120 రోజులలో పండే పంట 90 రోజులలోనే పంట పండే విత్తనము గుజరాతులో ఉంది అని అన్నారు. వేరుశనగకు సంబంధించి నిపుణుల సలహా ప్రకారం 110, 115 రోజులలో పండించాలంటే అది తక్కువ దిగుబడి యిచ్చే ప్రమాదం ఉందన్నారు. నిపుణుల సలహా ఏమిటంటే, 90 రోజులలో ఈల్డు వచ్చే విత్తనాన్ని కనిపెడితే దిగుబడి తగ్గిపోయే ప్రమాదముందని అన్నారు. 115-120 రోజుల మధ్యలో ఈల్డు వచ్చే జె. యల్. 24 విత్తనం చాలా మంచి విత్తనము. అది మన రాష్ట్రానికి అనువైన విత్తనము. దాన్ని రైతులు వాడుకొంటున్నారు. గుజరాతులో 90 రోజులలోనే పంట వచ్చే విత్తనం వుందని అన్నారు. నాకా విషయం తెలియదు. నేను దాని యొక్క దిగుబడి తెలుసు కొని....

9-00 a.m.

శ్రీ పి. వెంకటపతి :— 90 రోజుల విత్తనాన్ని గురించి తెలుసుకొమ్మని నేను ఇదివరకే ఒక మెమోరాండమును యిచ్చాను. దాన్ని గురించి ఎందుకు తెలుసుకోలేదు. అది ఏమైంది?

శ్రీ వసంత నాగేశ్వరరావు :— వేరుశనగ పైన ప్రత్యేకమైన పరిశోధనలు చేసే సంస్థలు కొన్ని వున్నాయి. ఇక్రిసాట్‌లోని సైంటిస్ట్స్‌తో నేను డిస్కస్ చేశాను. అక్కడ 135-140 రోజుల లోపల పంటకు వచ్చే విత్తనాలను నేను స్వయంగా వెళ్లి చూచాను. అట్లానే గుజరాతులో 90 రోజులలో పంట వచ్చే విత్తనం విషయం నాకు తెలియదు. 90 రోజులలో దిగుబడి వచ్చే విత్తనం విషయం గురించి వివరాలు నా దగ్గర లేవు. ఇక్రిసాట్ వారు యింకో వెరయిటీ విత్తనం 100-110 రోజులలో పంటకు వచ్చే వేరుశనగ విత్తనాన్ని చూచి వచ్చాను. నేను అక్కడ ఒక రోజు వుండి చూచి వచ్చాను.

శ్రీ డి. కె. నమరసింహారెడ్డి :— వెంకటపతి గారు గుజరాతులో 90 రోజులలో పంటకు వచ్చే విత్తనం గురించి చెప్పిన మాట వాస్తవము. గుజరాతు వరకు వెళ్లవలసిన అవసరం లేదు. నా దగ్గరే ఒక ఫారం వుంది. 120 రోజులలో పంటకు వచ్చే సీడును వారు డెవలప్ చేశారు. దానికి ఆఫ్రికన్ సీడు అని పేరు పెట్టారు. మామూలుగా ఎకరాకు 30 బస్తాలు వేరుశనగ పండితే, ఈ విత్తనం క్రింద 70 బస్తాలు దిగుబడి వస్తున్నది. మా దగ్గర పండింది కూడా. మంత్రి గారికి తెలిసినట్లు లేదు.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— నేను ఇక్రిసాట్‌కు వెళ్ళి, అక్కడ రక రకాలైన వేరుశెనగ విత్తనాలను చూచాను. 135 రోజుల నుండి 145 రోజుల దాకా పంటకు రాదని వారన్నారు. వారు చెప్పినట్లుగా ఈల్డింగ్ రేటు ఎక్కువగా వున్న మాట వాస్తవము. అయితే వారు కిలో, రెండు, నాలుగు కిలోలు చొప్పున కొంతమందికి మాత్రమే విత్తనాలను ఇస్తున్నారు. అవి ఇంకా వారి ఫారంలోనే ఎక్స్‌పరిమెంటల్ స్టేజిలోనే వున్నాయి. అవి రైతులకు రిలీజు చేయవలసిన అవసరం వుంది. స్టేట్ సీడ్ డెవలెప్‌మెంట్ కార్పొరేషన్

ద్వారా ఇక్రిసాట్ అధినేతలతో అక్కడ ఒక రోజు సమావేశము ఏర్పాటుచేసి డిన్నర్ చేశాము. మేము ఆ ప్రయత్నాలు చేస్తున్నాము. ఈల్డింగ్ పెరిగే మాట వాస్తవమేగాని, పంట మాత్రం 135-140 రోజులలో వస్తుందని వారు నాతో చెప్పారు. అయితే మీ దగ్గరున్న సమాచారం అది. అయితే నేను మరల మీరు చెప్పిన విషయం గురించి మరల అడుగుతాను.

శ్రీ వి. శ్రీరాములు :— అగ్రికల్చర్ మినిస్టర్ వసంత నాగేశ్వరరావు గారు ఎపుడు చెప్పినా నా కల్చర్ అని చెబుతున్నారు. వారు మద్దతు ధర గురించి చెప్పలేదు. సబ్సిడీ టన్నుకు రు. 150 లు ఇస్తామని అన్నారు. అయితే దాన్ని పెంచే మాట చెప్పలేదు.

సివిల్ సప్లయిస్ మినిస్టర్‌గారు, వారి డిపార్టుమెంటులో ఖాద్యతైలాలపై జరుగు అవకతవకల గురించి వారి దృష్టికి వచ్చిందా లేదా చెప్పలేదు. దాన్ని గురించి చెప్పాలి. వారి రిప్లయిలో అంతర్‌రాష్ట్ర రెస్ట్రిక్షన్స్ లేవని అన్నారు. సంతోషము.

(ఇంటరప్షన్స్)

మద్దతు ధర, సబ్సిడీ పెంచమని వారిని [అగ్రికల్చర్ మినిస్టర్] అడిగాను. సివిల్ సప్లయిస్ మినిస్టరుకు మనవి చేసేది ఏమిటంటే ఈ రాష్ట్రములో ఖాద్య తైలాలు-ముఖ్యముగా వేరుశెనగ నూనె మిల్లులపై విజిలెన్స్ వారు దాడిచేసి, ట్రివియల్ విషయాలపై ఎక్కువగా యిబ్బందులు కలుగజేసి, నూనె మొబిలైజేషన్ కాకుండా చూచి, లక్షల రూపాయలు విలువచేసే సరుకు సీజ్ చేయడం జరుగుచున్నది. కడప జిల్లా, ఎర్రగుంట్లలో 1986లో దాదాపు £5 లక్షలు విలువచేసే వేరుశెనగనూనెను విజిలెన్స్, పురుషోత్తంగారు సీజ్ చేశారు. తరువాత, మిల్లర్లను రొబేట్ కాకుండా చేశారు. వారు హైకోర్టుకు వెళ్ళారు. హైకోర్టులో 50 శాతం ఫ్రీగా రిలీజు చేయమని, 50 శాతం జమానత్ క్రింద రిలీజ్ చేయమంటే....

(ఇంటరప్షన్స్)

ఖాద్యతైలాలను ఆవడంవల్ల బైట నూనె ధరలు పెరుగుతున్నాయని చెప్పి, అధ్యక్షుల వారి అనుమతితో నేను మాట్లాడుతున్నాను. హైకోర్టు ఆర్డర్లు వచ్చిన తరువాత కూడా కలెక్టరు, రాజగోపాల్ సింగ్‌గారు ఆయనను నాసా క్రింద పెట్టారు. బయటకు వచ్చిన తరువాత, ఆయనను బెదరించి, రెండు లక్షల రూపాయలు తీసుకొని, అప్పుడు రాజగోపాల్ సింగ్‌గారు రిలీజ్ చేశారు. ఇది కడపజిల్లాలో జరిగింది. వాస్తవము. ఇది ప్రభుత్వ దృష్టికి వచ్చిందో లేదో తెలియదు. ఒక చిన్న తప్పుపైన హైకోర్టు ఆర్డరును ధిక్కరించి రాజగోపాల్ సింగ్ చేసిన మిస్కాన్డక్ట్ పని ఇది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— ఈ రోజు సాయంత్రము 4 గంటలకు దీనిమీద డిస్కషన్ వుంది. అప్పుడు సావకాశంగా మాట్లాడుకోవచ్చు.

SEIZURE OF COAL AT SULLURPET

43—

*8378-(A)-Q.-Sarvasri C. Vittal Reddy and G. Yadagiri Reddy :— Will the Minister for Forests be pleased to state ;

(a) whether it is a fact that 130 bags of coal was seized on 9-8-1987 on the main road of Sullrpet, Nellore District, while being transported to the Carbon-di-Oxide factories in Sullurpet by destroying the forest; and

(b) if so, the action taken against the offenders ?

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు (అటవీ శాఖ మంత్రి):— (ఎ) లేదండీ.

(బి) ఈ ప్రశ్నలు రావు లేదు.

శ్రీ సిహెచ్. విరల్ రెడ్డి :—జాతీయ సంపదయిన అడవులను స్వానాశము చేసుకొంటూ, దాని ద్వారా వచ్చే బొగ్గును కార్బన్ డయాక్సయిడ్ ఫ్యాక్టరీలకు దొంగ రవాణా చేస్తుందగా పట్టుబడ్డ విషయం ఒకటి ఉన్నదితమే. దీనిపై ఏమి చర్యలు తీసుకొంటున్నారు? దీన్ని అరికట్టడానికి ఇంకా ఏమి చర్యలు తీసుకొంటున్నారు?

9-10 a.m.

శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు:— అడవి ప్రాంతంలో ఉండే చెట్లను నరికి బొగ్గు కాల్చడం పూర్తిగా నిషేధించబడింది. చేయడం లేదు. డిపార్టుమెంటువారి ప్రయివేటు వ్యక్తులు గాని అటవీ భూమిలో చెట్లు నరికి చార్‌కోల్ తయారుచేయడం మాత్రం పూర్తిగా నిలిపివేయబడింది. కాని ప్రయివేటు వ్యక్తులు తమ స్వంత భూములలో ఉంటే వారు బొగ్గు తయారు చేసుకునే హక్కు వారికి ఉంది. దానికి వారు పర్మిషన్ తీసుకోనవసరం లేదు. కాని ట్రాన్స్‌పోర్టుకి పర్మిషన్ తీసుకోవలసిన అవసరం ఉంది.

శ్రీ సిహెచ్. విరల్ రెడ్డి:— అడవులను నాశనము చేస్తూ అడవులనుంచి కట్టె తీసుకుపచ్చి బొగ్గు తయారు చేసి విక్రయిస్తున్నారు. అటువంటి వారిపైన కఠినమైన చర్యలు తీసుకోకపోతే అడవులను ఎట్లా కాపాడగలము? ఏమైనా చర్యలు తీసుకుంటారా?

శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు:— అడవులను నరికి బొగ్గు కాల్చుకుని అమ్ముకునే దానికి ప్రభుత్వం ఎలాచేయడం అనే ప్రశ్న ఉండదు. అడవులను రక్షించుకోవలసిన అవసరం మనకు ఎంతైనా ఉంది. ప్రభుత్వం దానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నది. పారెస్టు డిపార్టుమెంటువారు కేసులు బుక్‌చేయడం జరుగుతుంది. చెట్లు నరికి బొగ్గు కాల్చడం పూర్తిగా నిషేధించబడింది.

శ్రీ జి. యాదగిరిరెడ్డి:— మంత్రిగారు లేదంటున్నారు. కాని అడవులను కొట్టి ప్రయివేటు వ్యక్తులు బొగ్గుల బట్టీలు పెట్టి అటవీ అధికారులను లోబరుచుకుని బొగ్గును దొంగ రవాణా చేస్తున్నారు. అది పరిశోధన చేసి ప్రయివేటు వ్యక్తులు బొగ్గుల బట్టీలుపెట్టే విధానాన్ని అరికట్టి బొగ్గుల బట్టీలకు లైసెన్సు ఇచ్చే విధానాన్ని ఏమైనా ప్రవేశపెడతారా?

శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు:— ప్రభుత్వం దీనిని ఎన్‌కరేజి చేయడం లేదు. కాకపోతే ప్రయివేటు వ్యక్తులు వారి స్థలములో బొగ్గు బట్టీలు

పెట్టడానికి కూడా ఏదైనా లైసెన్సింగు విధానం పెట్టమని గౌరవ సభ్యులు సూచిసున్నారు. తప్పకుండా పరిశీలన చేయిస్తాను. అడవులను రక్షించడానికి అవసరమైతే ఫారెస్టు ఏక్టును సవరించి కూడా దీనిని నిషేధించడానికి తగిన చర్యలు తీసుకుంటాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి (భోన్‌గిరి):— ఇప్పటివరకు అలాంటి కేసులు ఎన్ని కేసులు బుక్ చేయడం జరిగింది? ఎంతమంది మీద చర్యలు తీసుకున్నారు.

శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు:— ప్రయివేటు వ్యక్తులు పర్మిషన్ తీసుకునే అవసరం ఇప్పుడు లేదు. ట్రాన్సిపోర్టు కోసం వారు వచ్చి పర్మిషన్ తీసుకుంటున్నారు. అది ఫారెస్టు ప్రొడ్యూసు క్రింద డిపైను చేయబడింది కాబట్టి ట్రాన్సిపోర్టు పర్మిషన్ మాత్రం తీసుకుంటున్నారు. అడవులలో చెట్లు నరకడం లేదు, బొగ్గులు తయారు చేయడం లేదు. ప్రయివేటు వ్యక్తులకు కూడా లైసెన్సింగు సిస్టమ్ పెడితే బాగుంటుందని సభ్యులు సూచించారు. కాబట్టి ఫారెస్టు ఏక్టులో ఏమైనా లోటుపాట్లు ఉంటే అవసరమైతే సవరించుకుని చేస్తాము. ఫైనల్‌గా ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో ఒక మీటింగు కూడా ఏర్పాటుచేయడం జరుగుతుంది. ఫారెస్టు ఏక్టును కూడా క్షుణ్ణంగా సవరించడం జరుగుతుంది. స్మగ్లింగు కాకుండా చూడాలని కూడా ప్రభుత్వం ఎంతో శ్రద్ధగా ఉందని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. నాగేశ్వరరావు (కొత్తగూడెం):— అసలు చెట్లు నరకడం లేదు అని అంటున్నారు, అది సరి అయినది కాదు. మా జిల్లాలో పేపరు బోర్డుకి ఫారెస్టు డిపార్టుమెంటు ద్వారా కర్ర ఇస్తున్నాము. దాని మట్లు కొట్టి కంట్రాక్టర్లు బొగ్గు కాల్చి అమ్ముతున్నారు. దానితోబాటు ప్రక్కన ఉన్న అడవిని కూడా నరుకుతున్నారు. వారికి బొగ్గు కాల్చడానికి పర్మిషన్ ఇస్తున్నారు. ఆ బొగ్గుని వారు ఫెర్రోఎలాయిస్‌కి అమ్మడం జరుగుతోంది. ఇది మీ దృష్టికి వచ్చిందా? ఫారెస్టు డిపార్టుమెంటువారు మట్లు తీసి బొగ్గు కాలుస్తున్నారు అనే విషయం మీ దృష్టికి వచ్చిందా?

శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు:— పేపరుబోర్డుకి కొంత మన కమిటీమెంటు ఉంది. అటువంటి దగ్గర వ్యాళ్లు ప్రోగుచేసుకొని ప్రయివేటు వ్యక్తులు బొగ్గు కాలుస్తూ ఉండవచ్చును. బొగ్గు కోసము అడవులలో చెట్లు నరికి చేయడం లేదు అని చెప్పాను. వేళ్లు ఉంటే వేస్టు కాకుండా బొగ్గు కాల్చుకోవడం జరుగుతుందనుకుంటాను. స్మగ్లింగు విషయం చెప్పారు. అది ఎంక్వయిరీ చేసి చర్యలు తీసుకుంటాను.

శ్రీ జె. చిత్తరంజన్ దాస్ (కల్వకుర్తి):— గత మూడు సంవత్సరాల నుంచి కూడా ఈ అడవుల సంబంధం దొంగరవాణా గురించి చర్చిస్తున్నాము గాని ఇంతవరకు మనం ఏమి ఏక్షన్ తీసుకున్నట్లు కనబడడం లేదు. మా దగ్గర అచ్చంపేటలో ప్రతిరోజు బొగ్గు తయారుచేసే రాడికల్సుని, నక్సలైట్లను

అడ్డము పెట్టుకుని అధికారులు ప్రతిరోజు రవాణా చేస్తున్నారు. ఇంతవరకు ఎలాంటి ఏక్షను తీసుకోలేదు. దీనికి ప్రత్యేకమైన చట్టం పెట్టి ఏక్షను తీసుకుంటారా ?

శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు:— దీని మీద ఎంక్వయిరీ చేసి తప్పకుండా చర్యలు తీసుకుంటాను. మనకు 84 వేల స్క్వేరు మైల్సు ఫారెస్టు ఉండగా ఎంప్లాయీస్ 8 వేల మంది ఉన్నారు. అక్కడక్కడ స్మగ్లింగు జరుగుతున్నమాట వాస్తవమే, దీనికి ప్రజల సహాయము కూడా కావాలి. కొబట్టి ఫారెస్టు ఏక్టులో ఏమైనా లోసుగులు ఉంటే వాటిని పూర్తిగా తొలగించడానికి ఫారెస్టు వెల్తు స్మగ్లింగు గాకుండా చూడడం జరుగుతుంది. మానవనుగడే ఈ ఫారెస్టుల మీద ఆధారపడి ఉంది కొబట్టి అడవులను రక్షించుటకు తప్పకుండా చర్యలు తీసుకుంటాము.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:— ముద్దుకృష్ణమనాయుడుగారు కఠినమైన చర్యలు తీసుకుంటారని నాకు నమ్మకం లేదు. నల్గొండ జిల్లాలో యాదగిరి గుట్ట దగ్గర చింతచెట్లు కొట్టివెసి కలప దొంగ రవాణా చేస్తున్నారని ఇదివరలో వారి దృష్టికి తెచ్చినా ఏమీ చర్య తీసుకోలేదు. ఏమైనా తీసుకుంటే తెల్పండి. విఠల్‌రెడ్డిగారు స్పష్టంగా అడిగారు. 9-8-1987నాడు పట్టుకున్న మాట వాస్తవమా కాదా ? పట్టుకుంటే వారు ఏ కంట్రాక్టరుకి సంబంధించిన వారు ? తెలుగుదేశం వారికి సంబంధించిన వారా ? ఏ పార్టీకి సంబంధించినవారు ? చర్య తీసుకోవడానికి ఎందుకు భయపడుతున్నారు ?

శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు:— 9-8-87వ తేదిని ఏమీ పట్టుకోలేదు. 2-8-87న పట్టుకున్నారు. లారీ సీజ్ చేయడం జరిగింది. బొగ్గు సీజ్ చేయడం జరిగింది. 50 వేలు కూడా వారి దగ్గర తీసుకోవడం జరిగింది. ఫారెస్టు లాండులో బొగ్గు తయారు చేయలేదు. ప్రయివేటు లాండులో తీసుకున్న బొగ్గు ఉన్నది. దానికి ట్రాన్సుపోర్టు లైసెన్సు లేదు కొబట్టి పట్టుకున్నారు. ఏక్టు ప్రకారం చర్య తీసుకుంటారు. వీటి మీద ఎంక్వయిరీ చేయించి తెలియజేస్తాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:— ఏమిచర్యలు తీసుకున్నారు. కంట్రాక్టరు పేరు ఏమిటి ?

శ్రీ ఎం. బి. చౌహాన్ (దేవరకొండ):— మంత్రిగారు తప్పుడు సమాచారం చెబుతున్నారు. ముందు ఏమీ లేదు అన్నారు. ఇప్పుడు సీజ్ చేసాము అంటున్నారు.

శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు:— 9-8-87 నాడు లేదు అన్నాను. 2-8-87న పట్టుకోవడం జరిగింది అని చెప్పాను.

9-20 a.m.

శ్రీ పి. హెచ్. విఠల్‌రెడ్డి:— మంత్రిగారు తేదీల వ్యత్యాసాలు టెక్నికల్‌గా తీసుకొని చెబుతున్నారు. మూళ్ళూరుపేటలో 150 కోల్ బస్తాలు లారీ సీలు అయిన సంగతి మంత్రిగారివద్ద ఇన్‌ఫర్‌మేషన్ ఉంది. కాని

డేట్స్‌లో డిఫరెన్సు ఉందని జవాబులో లేదండి, కాదండి అని సమాధానం చెబితే బాగుండదు. అందువల్ల సూళ్ళూరుపేటలో కోల్ బస్తాల లారీని సీలు చేసిన మాట వాస్తవమా? లారీ ఓనరు ఎవరు? వారిపైన ఏమి చర్యలు తీసుకున్నారో చెబుతారా?

శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు:— 2-8-1987 తేదీన 170 బస్తాల ట్రాన్స్‌పోర్టు అవుతున్న కోల్ లారీని ఎం. ఆర్. ఓ. పట్టుకున్నారు. సూళ్ళూరుపేటలో ఫారెస్టు ఏరియా లేదు. ఎవరో ప్రయివేటు వ్యక్తులు ట్రాన్స్‌పోర్టు పర్మిట్ లేకుండా కోల్ బస్తాలను తీసుకువెడుతుంటే పట్టుకున్నారు. దానిమీద ఎంక్వయిరీ జరుగుతోంది. పేర్లు తెలియదు. డ్రయివరు అబ్‌స్కాండ్ అయి ఉన్నారు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— ఎవరివద్దనుంచి బొగ్గు బస్తాలు పట్టుకున్నారు? మనుషులవద్దనుంచా? లేక గాడిదలమీద తీసుకువెడుతూంటే పట్టుకున్నారా? ఏ విధంగా పట్టుకున్నారు?

శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు:— లారీలో ట్రాన్స్‌పోర్టు అవుతుంటే బొగ్గు బస్తాలను తీసుకువెడుతున్న లారీని పట్టుకున్నారు. ఆ లారీ ఓనరు బాలమ్మట. 50 వేలు ఓనరు దగ్గరనుంచి డిపాజిటు తీసుకున్నారు. అది చార్‌కోల్ బస్తాలతో ఉన్న లారీ. ఆ లారీ ప్రభుత్వ అధీనంలో ఉంది. చట్టప్రకారంగా ఇన్‌వెస్టిగేషన్ చేసిన తరువాత ఏమి చర్యలు తీసుకోవాలో ఆ చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— 8వ నెలలో పట్టుకున్నారు. ఇప్పటికి 4 మాసాలు అయింది. ఇది 12వ నెలవరకు విచారణ జరగలేదంటే ఎంత స్పీడుగా విచారణ జరుగుతున్నదో తెలుస్తుంది. 4 మాసాలు అయినా విచారణ పూర్తి కాలేదంటే ఎట్లాగు?

శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు:— దీనిమీద ఇన్‌వెస్టిగేషన్ చేసి తగిన చర్య తీసుకుంటాము.

Irregularities in Degree College at Vikarabad

44—

*7960—(P)—Q.—Sarvasri A. Chandrasekhar, K. Harishwar Reddy and K. Surender Reddy :— Will the Minister for Education be pleased to state :

(a) whether any irregularities committed by the management of Sri Anantha Padmanabha Degree College, Vikarabad have come to the notice of the Government; and

(b) if so, whether there is any proposal to take over this college by the Government so as to provide justice to the students;

శ్రీ పి. ఇంద్రారెడ్డి (విద్యాశాఖామంత్రి) :— (ఎ) లేదండి.

(బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— (ఎ)కు సమాధానం లేదండీ.(బి) కి సమాధానం విద్యార్థులు, కళాశాల యాజమాన్యం కూడా సహకారం చేస్తే ప్రభుత్వం యీ విషయం ఆలోచన చేస్తుంది.

శ్రీ కె. హరీశ్వర రెడ్డి :— మంత్రిగారు (ఎ)కు సమాధానం యిస్తూ లేదండి అన్నారు. కాని వికారాబాదులోని శ్రీ అనంత పద్మనాభ డిగ్రీ కళాశాల యాజమాన్యం పాల్పడిన అక్రమాలకు విద్యార్థులు యాజిటేషన్ చేశారు. యాజమాన్యంవారు రిజర్వేషన్స్‌చేసి రోస్టర్స్ ప్రకారంగా ఎంప్లాయీస్‌ను, లెక్చరర్స్‌ను నియమించలేదని ప్రభుత్వ దృష్టికి తెచ్చాము. డొనేషన్స్ తీసుకొని సీట్లు యిచ్చారు. అదే రకంగా ఎస్. టి., ఎస్. సి. విద్యార్థులు పేర్లుమీద స్కాలర్‌షిప్‌లు ఒక సంవత్సరం చదివి వెళ్లిపోయిన వారి పేర్లను కూడా వ్రాసి బినామీ ట్రాన్సాక్షన్స్‌చేసి డబ్బు కొట్టేస్తున్నారు. అంతేకాకుండా గ్రంధాలయం నిర్మించేందుకు సెంట్రల్ గవర్నమెంటు ఎయిడ్ యిచ్చినా అది కూడా యిప్పటివరకూ ఖర్చు పెట్టలేదు. భయ్లాంటి అవకతవకలు అన్నీ జరుగుతున్నాయి. ఇవన్నీ పేపర్లలో కూడా వస్తున్నాయి. కంప్లైయింట్స్ రూపంలో కూడా యివ్వడం జరిగింది. కాబట్టి యీ కాలేజీని వెంటనే ప్రభుత్వం హండోవరు చేసుకోవలసిందిగా కోరుతున్నాను. బి.సి., ఎస్.టి. విద్యార్థులకు సంబంధించిన స్కాలర్‌షిప్స్ విషయంలో సంబంధం ఉన్న డిపార్టుమెంటు నుంచి ఫైల్స్ తెప్పించుకుని మంత్రిగారు యీ కాలేజీ మీద తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— రంగారెడ్డి జిల్లాలో ఏకైక విద్యా కళాశాల వికారాబాదులో ఉంది. ప్రయివేటు యాజమాన్యం క్రింద యీ కాలేజి నడుస్తున్నది. 1977 సంవత్సరం నుంచి ప్రభుత్వం దీనికి గ్రాంట్సు మంజూరు చేయడం జరిగింది. ఇక ఎస్. సి., ఎస్. టి. స్కాలర్ షిప్స్, నియామకాలలో వారికి రిజర్వేషన్స్ విషయంలో ప్రభుత్వం దర్యాప్తు జరుపుతుంది. ఇక కళాశాల బేకింగ్ ఓపర్ విషయంలో యాజమాన్యంవారు ముందుకు వస్తే బాగుంటుంది. ఈ ఆరోపణలు అన్నీ వాస్తవాలు అవునో కాదో చూసుకొని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి. విచారణ జరిపించి తగిన చర్య తీసుకోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. సురేందర్ రెడ్డి :— ఈ అనంత పద్మనాభ కాలేజి విషయంలో విద్యాశాఖా మంత్రిగారికి ఇన్‌ఫర్‌మేషన్ రావడంలో అవకతవకలు ఉన్నాయి. మొదటి సంవత్సరం ఎడ్మిషన్ చేసిన తరువాత విద్యార్థులకు వచ్చే స్కాలర్‌షిప్స్, మెస్ చార్జీలకు సంబంధించిన డబ్బు విద్యార్థులు కాలేజీ వదలి వెళ్లినా తీసుకుంటున్నారు. కాలేజీలో స్టూడెంట్సుకు తగిన సౌకర్యాలు లేవు. ఈ కళాశాల కాంగ్రెసు నాయకుల కబంధ హస్తాలలో ఉంది. కాబట్టి మంత్రిగారు కాలేజీకి స్వయంగా వెళ్లి విచారణ జరిపి ఆ కాలేజీని టేకోవరు చేయాలని కోరుతున్నాను.

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— స్కాలర్‌షిప్స్ విషయంలో దర్యాప్తు జరిపించాలి. ఇపుడు సభ్యులు బిల్డింగు ఏర్పాటుకు సంబంధించిన విషయాలు చెప్పారు. ఈ ఆరోపణల మీద విచారణ జరపవలసిన అవసరం ఉంది. దర్యాప్తు వెంటనే జరిపిస్తాము.

COLLEGES ADMITTED FOR GRANT-IN-AID

45—

*7576—Q.—Sarvasri G. V. Sudhakara Rao and V. Rambhupal Choudary :— Will the Minister for Education be pleased to state :

(a) the guidelines fixed for admitting private colleges for grant-in-aid;

(b) the number of colleges admitted for grant-in-aid during the period from 1-4-1983 to 31-3-1987; and

(c) the number of colleges not admitted for aid and the reasons therefor ?

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— (ఎ) ఎయిడ్‌లేని కళాశాలలను సహాయక గ్రాంటుకు అనుమతించే నిమిత్తం 19-9-1985 తేదీ విద్యాశాఖ ఎం.ఎస్.నెం. 424 జి. ఓ. లో ఈ క్రింది మార్గదర్శక సూత్రాలు జారీ చేయడమయింది.

సమర్థ అధికారిచే అనుమతింపబడిన ఎయిడ్‌లేని డిగ్రీ/జూనియర్ కళాశాలలు 1-9-1985 తేదీ నాటికి 5 సంవత్సరాలు పూర్తి చేసిన కళాశాలలు, 3 సంవత్సరాలు పూర్తి చేసిన మహిళా కళాశాలలను సహాయక గ్రాంటుకు అనుమతించాలి. సహాయక గ్రాంటుకు ఈ కళాశాలలను అనుమతించేందుకు ఈ క్రింది షరతులను నెరవేర్చవలసి ఉంటుంది.

(i) నిర్దిష్ట పరచిన సూత్రాల ప్రకారంగా తరగతులలో తగినంతమంది విద్యార్థులు ఉండాలి.

(ii) ఉపాధ్యాయులకు తగినంత వసతి ఉండాలి.

(iii) భూమి, భవనాలు, కార్పస్ నిధి మొదలగు వాటికి సంబంధించి స్థానిక ప్రతిపాదిత ఏజెన్సీలు యిచ్చిన నిర్దిష్ట హామీ, నిబద్ధతపై ప్రయివేటు కళాశాలలు ప్రారంభించిన పంపర్భాలలో అట్టి కళాశాలలకు సహాయక గ్రాంటును అనుమతించడమవుతుంది.

(బి) 1-4-1983 నుండి 31-3-1987 మధ్యకాలంలో సహాయక గ్రాంటుకు నాలుగు కళాశాలలను అనుమతించడమయింది. ఆ నాలుగు కళాశాలలకు గ్రాంటు విడుదల చేయడమయింది. మరే ఇతర జూనియర్ కళాశాలలకు గ్రాంటు విడుదల చేయలేదు. పై వాటికి అదనంగా 15 డిగ్రీ కళాశాలలు, 18 జూనియర్ కళాశాలలకు సహాయక గ్రాంటు యిచ్చే విషయం పరిశీలించవలసి ఉంది.

9-30a.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి :— గత నాలుగు సంవత్సరాలుగా కేవలం 4 అన్ ఎయిడెడ్ కళాశాలలకే ఎయిడ్ ఇచ్చామన్నారు. రాష్ట్రంలో 1-4-1983 నుంచి 31-3-87 వరకు అన్‌ఎయిడెడ్ డిగ్రీ కళాశాలలు, జూనియర్ కళాశాలలు, మహిళా కళాశాలలు ఎన్ని ఉన్నాయి? అందులో కండిషన్స్ ఫుల్‌ఫిల్ చేసినవి ఎన్ని? కేవలం నాలుగు కళాశాలలకే ఎయిడ్ ఇచ్చి మిగతా వాటికి ఇవ్వడలచుకోలేదా? గత సమావేశంలో అప్పటి విద్యాశాఖా మంత్రి ముద్దుకృష్ణమనాయుడుగారు కర్నూలు జిల్లాలోని వెలుగోడు, చాగలమర్రి కాలేజీలను గ్రాంట్-ఇన్-ఎయిడ్‌కు అడ్మిట్ చేస్తామన్నారు. ఇప్పుడు మీరు ప్రతిపాదించిన 15 కళాశాలలలో అయినా ఈ కళాశాలలు ఉన్నాయా?

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— వెలుగోడు కాలేజీకి గ్రాంట్-ఇన్-ఎయిడ్ మంజూరుచేయడం జరిగింది. గ్రాంట్స్ కూడా అధికారులు ఇచ్చిన సమాచారం మేరకు విడుదల చేయడం జరిగింది. గౌరవ సభ్యులు తెలియజేసినట్టు 3 సంవత్సరాలు, 5 సంవత్సరాలు పూర్తయి ప్రభుత్వ షరతులను పూర్తిచేసిన 15 డిగ్రీ కళాశాలలు ఉన్నాయి, అందులో 3 మహిళా కళాశాలలు ఉన్నాయి. జూనియర్ కళాశాలలు 18 వుంటే అందులో 3 మహిళా కళాశాలలు వున్నాయి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— వాటి పేర్లు చదవండి.

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— 36 కళాశాలలు వున్నాయి. వాటి వివరాలు గౌరవ సభ్యులకు తరువాత పంపిస్తాను. గౌరవ సభ్యులు రాంభూపాల్‌చౌదరి గారు వెలుగోడు కళాశాల విషయం అడిగారు. సహాయక గ్రాంటు విడుదల చేసిన 4 కాలేజీలలో ఈ కాలేజీ కూడా ఉంది. ఈ నాలుగు కళాశాలలకు 45 లక్షల రూపాయలు సహాయక గ్రాంటు విడుదల చేయడం జరిగింది.

డాక్టర్ వై. ఎస్. రాజశేఖర్‌రెడ్డి (పులివెందుల) :— 1-8-85 నాటికి గవర్నమెంట్ ఇంపోజ్ చేసిన కండిషన్స్‌ను ఫుల్‌ఫిల్ చేసిన డిగ్రీ కాలేజీలు 17, జూనియర్ కాలేజీలు 18 వుండగా వాటిలో నాలుగింటిని గ్రాంట్-ఇన్-ఎయిడ్‌కు అడ్మిట్ చేశామన్నారు. గ్రాంట్-ఇన్-ఎయిడ్‌కు అడ్మిట్ చేసిన నాలుగు కాలేజీలు ఈ 17 కాలేజీలలోనే ఉన్నాయా? లేక 17 కాలేజీలుకాక ఈ నాలుగు కాలేజీలు వేరేనా? మొత్తం 21 కాలేజీలు ఉన్నాయా?

శ్రీ పి. ఇందిరారెడ్డి :— టేకోవర్‌కాదు, గ్రాంట్-ఇన్-ఎయిడ్ కిందకు తీసుకొన్నవి. సూచనప్రాయంగా రాష్ట్ర ప్రభుత్వ షరతులను పూర్తిచేసినవి 17 డిగ్రీ కళాశాలలు, 18 జూనియర్ కళాశాలలు ఉన్నాయి. వాటిలో నాలుగు కళాశాలలకు గ్రాంట్-ఇన్-ఎయిడ్ విడుదల చేయడం జరిగిందని చెప్పాను.

డాక్టర్ వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి :— కేవలం ఈ నాలుగింటికే రిలీజ్ చేయడం జరిగింది, మిగతా వాటికి రిలీజ్ చేయడం లేదా? 1-8-1985 నుంచి కూడా గ్రాంట్ - ఇన్ - ఎయిడ్ రావలసిన కాలేజీలు 35 ఉంటే కండిషన్స్ ఫుల్‌ఫిల్ చేసిన ఆ కాలేజీలలో కేవలం నాలుగింటికే గ్రాంట్ - ఇన్ - ఎయిడ్ ఇచ్చారు. 1985 సెప్టెంబరు నుంచి ఇప్పటికి రెండు సంవత్సరాల మూడు నెలలు అయింది. మిగతాది 31 కాలేజీలవారు గత రెండు సంవత్సరాల

మూడు నెలల నుంచి జీతాలు లేకుండా దాదాపు రోడ్ల మీద వుంటున్నారు. ఇంత దీర్ఘకాలంపాటు జీతాలు లేకుండా వుంటే వారి పరిస్థితి ఎట్లా వుంటుందో అందరం ఊహించవచ్చు. అందువల్ల ఈ మేటర్‌ను ఎక్స్‌పిడైట్ చేసి ఒక ఖచ్చితమైన డేట్ పెట్టి మరో 15 రోజుల్లోనో, 30 రోజుల్లోనో కండిషన్స్ ఫుల్ ఫిల్ చేసిన అన్ని కాలేజీలకు ఎయిడ్ ఇస్తామని ప్రభుత్వం తరఫున హామీ ఇస్తారా ?

శ్రీ పి. ఇంద్రారెడ్డి :—ఇప్పుడు తెలియ జేసిన 15 డిగ్రీ కళాశాలలు, 18 జూనియర్ కళాశాలల యాజమాన్యం వారు ప్రభుత్వ షరతులను పూర్తి చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికలు పంపించారు. కాకపోతే డైరెక్టర్‌గారు అందజేసిన నివేదిక ప్రకారం వాటిలో కేవలం నాలుగు కళాశాలల వారే ప్రభుత్వ షరతులను–అంటే భవన సముదాయాల విషయంలోగానీ, స్థల సేకరణ విషయంలోగానీ,కార్పస్ ఫండ్ చెల్లించే విషయంలోగానీ, విద్యార్థుల సంఖ్యా విషయంలోగానీ రాష్ట్ర ప్రభుత్వ షరతులను పూర్తి చేయడం జరిగింది. అందుకే వారికి గ్రాంట్-ఇన్-ఎయిడ్ విడుదల చేయడం జరిగింది. మిగతా కళాశాలల విషయంలో యాజమాన్యంవారు అందించిన నివేదికలలో వాస్తవాలు ఎంతవరకు ఉన్నాయో సమీక్షించి తెలియజేయ వలసిందిగా నేను డైరక్టర్‌ను కోరడం జరిగింది. ఒక విషయం గౌరవ సభ్యులకు తెలియజేయాలి. అదేమిటంటే 1987-88 సంవత్సరానికిగాను 2 కోట్ల 85 లక్షల రూపాయలు— ఈ 36 కళాశాలలను గ్రాంట్-ఇన్-ఎయిడ్ క్రిందకి తీసుకురావడం కోసం అడ్మిట్ చేయడం జరిగింది. అంటే వనరులు వున్నాయి. కాకపోతే వారు రాష్ట్ర ప్రభుత్వ షరతులను సమగ్రంగా పూర్తి చేయవలసిన అవసరం వుందని ప్రభుత్వం భావిస్తోంది. వీటి గురించి ఆలోచించాలి కాబట్టి జాప్యం జరిగింది. ప్లాన్‌లో ఈ కార్యక్రమం అమలు చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :—వికారాబాద్ కాలేజీలో బోగస్ అడ్మిషన్లు కల్పించి స్కాలర్‌షిప్స్ తీసుకుంటున్న విషయం మంత్రిగారికి తెలియదన్నారు. ఆ కళాశాలలో అవకతవకలు జరుగుతున్నాయని ఆ కళాశాల అధ్యాపక బృందంగానీ, ఇంకెవరైనాగానీ మీకు పిటిషన్ ఇచ్చి,ఆ కాలేజీని టేకోవర్ చేయమని చెప్పిన విషయం వాస్తవమేనా ? వాస్తవమైతే ఏ రకమైన చర్య తీసుకున్నారు ? అట్లాగే ఫస్ట్ ఇయర్‌లో అడ్మిషన్ చేసుకొని వాళ్ళ పేరు మీద స్కాలర్‌షిప్ తీసికొని కాజేసిన సిబ్బంది మీద ఏ రకమైన చర్యలు తీసుకొంటున్నారు. ఇంతవరకూ చర్య తీసుకోనట్లయితే ఎప్పుడు చర్య తీసుకొంటారో ఖచ్చితమైన సమాధానం చెపుతారా ?

శ్రీ పి. ఇంద్రారెడ్డి :—కళాశాల అధ్యాపకులుగానీ, మరెవరైనాగానీ ఆ కళాశాలను టేకోవర్ చేయవలసిందని విజ్ఞప్తులు ఇవ్వలేదు. ఇక పోతే స్కాలర్‌షిప్స్‌కు సంబంధించిన ఆరోపణలమీద వెంటనే దర్యాప్తు జరిపించి, చర్య తీసుకోవడం జరుగుతుంది. ఉదాహరణకు మొన్న ఒక గౌరవ శాసన

సభ్యుడు ప్రిన్సిపాల్ మీద కంప్లెయింట్ యిస్తే రెండు గంటలలోనే వారిని శిక్షించడం జరిగింది. రెండు గంటల తరువాత వారు వచ్చి మళ్ళీ పునరాలోచించమని చెప్పడం జరిగింది.

9-40 a.m. డాక్టర్ ఎం. వి. మైసూరారెడ్డి (కమలాపురం):— ఎయిడెడ్ కాలేజీలకు ఎయిడ్ ఇవ్వడానికి ఇబ్బందికరంగా ఉందని మంత్రివర్యులు చెప్పుతున్నారు. కొత్తగా, వాయల్పాడుకు ఎలక్షన్స్ వస్తున్నాయని అక్కడ డిగ్రీ కాలేజీని మంజూరు చేస్తున్నమాట వాస్తవమా? జి.ఓ. ఏమైనా ఇష్యూ చేశారా? 'ఆంధ్రప్రభ' పత్రికలో వచ్చిన వార్తలను మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:— అధ్యక్షా! గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్న, ఈ ప్రశ్నకు సంబంధించిన ప్రశ్న కాదని మీ ద్వారా మనవి చేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ బి. వెంకటేశ్వరరావు (వినుకొండ):— అధ్యక్షా! యీ గ్రాంటు ఇన్ ఎయిడ్ కాలేజీల విషయంలో ప్రభుత్వం రూపొందించిన నిబంధనలకు అనుగుణంగా లేని అనేక జూనియర్ కళాశాలలు వున్నాయి. దాని జోలికి పోవడం లేదు. కాని, ఈ సహాయ గ్రాంటు ఇదివరకు ఇచ్చిన ఉత్తర్వు ప్రకారం అందించక పోవడం వల్ల అధ్యాపకులకు జీతాలు లేక సంవత్సరాల తరబడి అనేక మంది బాధపడుతున్నారు. గౌరవ సభ్యులు కూడా చెప్పారు. 5 సంవత్సరాలు పూర్తి చేసిన బాలుర కాలేజీలుగాని, 3 సంవత్సరాలు పూర్తి చేసిన మహిళా కాలేజీలుగాని ఎంత కాలంలో, దఫాల వారీగా గ్రాంటు ఇన్ఎయిడ్ అందజేస్తారు? కొన్ని పేర్లు మంత్రిగారు చదివారు. గత సంవత్సరం ప్రభుత్వం ఇచ్చిన హామీలలో ఈ నిబంధనలను కొంత సడలించి యీ 5 సంవత్సరాలు పూర్తి చేసిన వారికి గ్రాంటు ఇన్ ఎయిడ్ ఇస్తామని చెప్పారు. సంవత్సరం గడిచింది, వాటి విషయంలో ఏ రకమైన పర్యవేక్షణ తీసుకున్నారు? జరిగే ఆలస్యం వల్ల అనేక మంది కాలేజీ లెక్చరర్లు జీతాలు లేక సఫర్ అవుతున్నారని ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? వీటికి సమాధానం సూటిగా చెప్పాలని మంత్రిగారినీ కోరుతున్నాను. గ్రాంటు ఇన్ ఎయిడ్ ఆమోదించిన వాటిలో ఖమ్మం గరల్స్ కాలేజీకూడా ఉన్నదా? ఈ విషయం కూడా చెప్పాలని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:—అధ్యక్షా! గౌరవ సభ్యులకు గ్రాంటు ఇన్ ఎయిడ్ గురించి ఇంతకు ముందు చెప్పాను. 3, 5 సంవత్సరాలు పూర్తి చేయడం, కార్పస్ ఫండు, భవనాలకు సంబంధించిన విషయంతో కండిషన్స్ పూర్తి చేస్తే ఇస్తామని, 28 కాలేజీలకు సంబంధించి ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నది. 3,5 సంవత్సరాలు పూర్తి చేస్తే గ్రాంటు ఇన్ఎయిడ్ ఇవ్వాలనడం మంచి సంప్రదాయం కాదు. కొన్ని కళాశాలలలో విద్యార్థులు ఉంటే అధ్యాపకులు లేరు, అధ్యాపకులు వుంటే విద్యార్థులు లేని పరిస్థితి ఉంది. ఈ రోజు రాష్ట్రప్రభుత్వం పూర్తిగా ప్రాథమిక స్థాయిలో 100 కోట్ల రూపాయలు గ్రాంటు ఇన్ ఎయిడ్ ఇచ్చే పరిస్థితి ఉంది. యజమానులు అనేక అక్రమాలకు పాల్పడే పరిస్థితి వుంది. అంచెల వారీగా జూనియర్ కాలేజీలకు, డిగ్రీ

కళాశాలలకు గ్రాంటు ఇన్ ఎయిడ్ ఇవ్వడం జరుగుతుంది. ప్రభుత్వం ఇచ్చే ముందు అన్నీ ఆలోచించడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియ చేస్తున్నాను. ఖమ్మం గరల్స్ జూనియర్ కాలేజీ గురించి ప్రత్యేకంగా అడిగారు. దీని విషయంలో లిస్టులో అది వున్న పరిస్థితి వుంటే దానికి కూడా గ్రాంటు ఇవ్వడం ప్రభుత్వానికి ఏ మాత్రం ఇబ్బంది వుండదని తెలియచేస్తున్నాను.

శ్రీ కె. ఆదెన్న (సంకనూతలపాడు) :—అధ్యక్షా! ప్రభుత్వ గ్రాంటు ఇన్ ఎయిడ్ దుర్వినియోగం చేస్తున్నారని,గత అసెంబ్లీ లో నేను ఒంగోలులో టి.ఎస్.ఆర్. శర్మ కాలేజీ గురించి ఒక ప్రశ్న వేశాను. దానిపై చర్య తీసుకుంటామని మంత్రిగారు హామీ ఇచ్చారు. సంవత్సరం కావస్తుంది, గ్రాంట్లుదుర్వినియోగం చేసినందుకు చర్య తీసుకోవాలని కోరడం జరిగింది. అసెంబ్లీ లో ఎస్యూరెన్సు ఇచ్చారు. దానికి మంత్రిగారు ఏమి సమాధానం ఇస్తారో మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పి. ఇందారెడ్డి :—అది సపరేట్ క్వశ్చన్.

శ్రీ కె. అదెన్న :—వారు హామీ ఇచ్చారు. ఒంగోలు, టి. ఎస్. ఆర్. శర్మ కాలేజీ గ్రాంటు ఇన్ ఎయిడ్ దుర్వినియోగం చేసింది (రు. 5 లక్షలు). చర్య తీసుకుంటామని అసెంబ్లీ లో చెప్పారు. ఇంతవరకు ఎలాంటి చర్య తీసుకోలేదు. ఎడ్యుకేషన్ సెక్రటరిగారిని అనేక సార్లు కలిసాను. మీ ద్వారా సమాధానం చెప్పాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— వెంటనే చర్య తీసుకోవడం జరుగుతుంది. అక్రమాలు జరిగితే వదిలే ప్రసక్తి లేదు.

శ్రీ కె. ఆదెన్న :—గత అసెంబ్లీ లో ఎస్యూరెన్సు ఇచ్చారు అధ్యక్షా!

శ్రీ ఎ. నరేంద్ర (హిమాయత్‌నగర్):—ఇప్పుడు మంత్రిగారు సమాధానం చెప్పుతూ,1983 నుంచి 1987 వరకు 4 కళాశాలలకు గ్రాంటు ఇన్‌ఎయిడ్ ఇచ్చామని అన్నారు.అందులో మహిళా కళాశాలలు ఉన్నాయా? నాలుగుకూడా బాయిస్‌కు సంబంధించినవా? రెండవది— ఈ నాలుగు ఏ ఏ జిల్లాలలో ఉన్నాయి? ఇప్పుడు ఆ 4 కళాశాలల యాజమాన్యం ఎవరి చేతుల్లో వున్నది. 15 కళాశాలలకు ఇవ్వబోతున్నామని అన్నారు, అవి ఏ ఏ జిల్లాలలో ఉన్నాయి. వాటి యాజమాన్యం ఎవరి చేతుల్లో ఉంది? వివరాలు తెలియ చేయాలి.

శ్రీ పి. ఇంద్రారెడ్డి :—నాలుగు కళాశాలలకు సంబంధించి బాలుర, బాలికల అనే సమస్య కాకుండా అక్కడ వారు టరమ్స్ అండ్ కండిషన్స్ పూర్తి చేశారు. అనపర్తి, కర్నూలు జిల్లాలో ఈ నాలుగు డిగ్రీ కళాశాలలకు గ్రాంటు ఇన్ ఎయిడ్ ఇవ్వడం జరిగింది. పూర్తి ప్రభుత్వ ఆంక్షలను పూర్తి చేయడం జరిగింది. ఏ ఏ కాలేజీలు అంటే 37 కాలేజీలకు సంబంధించి యాజమాన్యం గురించి సమాచారం వ్రాతపూర్వకంగా ఒక గంట సేపులో ఇస్తాను.

శ్రీ ఎ. నరేంద్ర :— 15 కళాశాలలు ఏ ఏ జిల్లాలలో ఇవ్వబోతున్నారో తెలియచేయండి ?

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— మేము అందచేస్తాము.

శ్రీ ఎ. నరేంద్ర :—15 కళాశాలలకు సంబంధించి లిస్టుఇస్తామన్నారు. అవి ఏ ఏ జిల్లాలలో ఉన్నయో చెప్పవచ్చు కదా ? జిల్లాల పేర్లు చెప్ప మనండి ? చాలా అవసరం వుంది. తెలంగాణా ప్రాంతంలో ఎయిడెడ్ కాలేజీలకు ఈ గ్రాంటు ఇన్‌ఎయిడ్ ఎక్కడారావడం లేదని స్పష్టం చేయదలచుకున్నాను. అంగుకని వారిని చెప్పమంటున్నాను. 4 డిగ్రీ కళాశాలలకు ఇచ్చారు. వాటిలో తెలంగాణాలో ఒక్కటి కూడా లేదు. ఏమిటి అసలు జరుగుతున్నది, అర్థం కావడం లేదు. ఎవరు కూడా ఆలోచించకుంటే ఎట్లా ? తెలంగాణా డిగ్రీ కాలేజీలకు పూర్తి వివరాలు మీరు ఇచ్చిన గైడ్‌లైన్సు ఏ కాలేజీకి లేవు.

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— తెలంగాణా, రాయలసీమ, కోస్తా అని కాదు. ఏ ప్రాంతంలో ఈ పై 9వేటు యాజమాన్యంలో కళాశాలలు ఉన్నాయో వారు అందచేసే సమాచారం ఆధారంగా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుంది. తెలంగాణా జిల్లాలలో గ్రాంటు ఇన్ ఎయిడ్ఇవ్వడానికి ప్రభుత్వం ఏ మాత్రం వెనుకాడదు.

శ్రీ ఎ. నరేంద్ర :—15 లో ఒకటి అయినా ఉంటా ? నాల్గింటిలో ఒకటి కూడా లేదు. ఇవ్వబోతున్న 15లో కూడా లేవు. తెలంగాణాలో ఒక్క కాలేజీకి కూడా ఇచ్చినట్లు లేదు.

శ్రీ పి. ఇంద్రారెడ్డి :—తెలంగాణా జిల్లాలలో సహాయ గ్రాంటు విషయంలో చూస్తే పై 9వేటు యాజమాన్య కాలేజీలు చాలా తక్కువ వున్నవి. అన్ని కళాశాలలకు రాష్ట్రప్రభుత్వం తెలంగాణాజిల్లాలలో గ్రాంటు ఇన్ ఎయిడ్ ఇస్తున్నదని తెలియ చేస్తున్నాను.

శ్రీ ఎ. నరేంద్ర :—మీ ప్రభుత్వం వచ్చిన తరువాత ఎన్ని కాలేజీలకు ఇచ్చారనేది ప్రశ్న.... 1983కు ముందు ప్రభుత్వం ఇచ్చిన సమాచారం చెప్పితే ఎట్లా ?

శ్రీ పి. ఇంద్రారెడ్డి :—మీకు సమాధానం గంటసేపట్లో ఇస్తాను.

శ్రీ ఎ. నరేంద్ర :—15 పేర్లు చదవడానికి గంటసేపు అవుతుందా ? తెలంగాణాలో ఏదైనా ఉందా ? తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత ఏదైనా గ్రాంటు ఇన్ ఎయిడ్ ఇచ్చారా, ఇచ్చినా ఎన్ని ఇవ్వబోతున్నారు ?

శ్రీ పి. ఇంద్రారెడ్డి :—మొన్ననే 7 డిగ్రీ కళాశాలలలో 6 తెలంగాణాకు ఇవ్వడం జరిగింది, దాని విషయాలు చర్చించుకోవడం సమంజసంగా వుండదు. వాస్తవంగా ఎక్కడ అయితే జిల్లాలవారీగా విద్యార్థుల సంఖ్యను బట్టి, కళాశాలలకు ఇవ్వడం జరుగుతుంది. ప్రాంతాలకు సంబంధించి ఇవ్వడం కాదు. తెలంగాణా జిల్లాలలో పై 9వేటు యాజమాన్య కళాశాలలు చాలాతక్కువ.

విశాఖపట్నం పై గ్రేడు యాజమాన్య కళాశాల వున్నది. దానికి సుమారు ఒక కోటి రూపాయలదాకా రాష్ట్రప్రభుత్వం భరిస్తుంది. రాష్ట్రప్రభుత్వం సహాయ గ్రాంటు ఇవ్వడానికి వెనుకంజ వేయదని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి:—అధ్యక్షా! ఎయిడెడ్ కాలేజీల లెక్చరర్స్ అసోసియేషన్ వారు ఎంతోకాలంగా వారికి ఈ రివైజ్డు పేస్కేల్స్, బెనిఫిట్ ఇవ్వడం లేదని ఎజిటేట్ చేస్తున్నమాట వాస్తవమా? వీరికి ఎంత కాలంలో రివైజ్డు పేస్కేల్స్ (1986) ఈ ఎయిడెడ్ కాలేజీ వారికి ఇవ్వడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది? చాలా కాలంగా— Revised Pay Scales 1986 benefit has not been extended to Junior Lecturers. As such they are very much agitated. It should be extended to lecturers of Aided Junior Colleges also. It is a serious problem. The Minister must give a positive reply when he would give this benefit to these Lecturers also.

శ్రీ పి. ఇందారెడ్డి:—అధ్యక్షా! దీనికి జవాబు చెప్పడానికి కావలసిన సమాచారం, రాష్ట్రంలోని గ్రాంటు ఇన్ ఎయిడ్ కళాశాలలలోని బోధన, బోధనేతర సిబ్బంది సంఖ్య నాకు తెలియదు. పే రివిజన్ కమీషన్ రికమెండేషన్స్ ప్రకారం, యిప్పటికే ప్రైమరీ ఎడ్యుకేషన్‌కు సంబంధించిన టీచర్స్‌కు రూ. 100 కోట్లు అదనంగా భరిస్తున్నది. నాన్ టీచింగ్ స్టాఫ్‌కు పే రివిజన్ కమీషన్ సూచనలు యింప్లిమెంట్ జరుగుతున్నాయి. బోధనేతర సిబ్బందికి కళాశాలలో పనిచేసిన వారికి కూడా ముఖ్యమంత్రి సూచనల ప్రకారం ప్రకటించడం జరిగింది. అది ఫైనాన్స్ డిపార్టుమెంట్ వారి పరిశీలనలో వున్నది. దాని విషయంలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. 9-50 a.m.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి:—అధ్యక్షా! ఎయిడెడ్ కళాశాలలను గ్రాంట్ యిన్ ఎయిడ్ ఎప్పుడు యిస్తారని అడిగితే వేరే విషయాలు చెబుతున్నారు. అది గవర్నమెంట్ పరిశీలనలో వుందా లేదా? వారు ఇందు కోసం యాజిటేట్ చేస్తున్నారా? లేదా?

శ్రీ పి. ఇందారెడ్డి:—అది సపరేట్ క్వశ్చన్‌గా అడగండి. ఈ ప్రశ్నతో దీనికి సంబంధము లేదు.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి:— కాలేజీలు గ్రాంట్ ఇన్ ఎయిడ్ కిందికి వస్తే గ్రాంట్ ఆటోమేటిక్‌గా వస్తుంది.

శ్రీ పి. ఇందారెడ్డి:—అధ్యక్షా! పే రిపిజన్ కమీషన్ గురించి వారు అడిగారు.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి:— అధ్యక్షా! పే రివైజ్ చేయండని అడగడం లేదు. వారికి రావలసిన ఎక్స్‌టెండింగ్ బెనిఫిట్సు యిస్తారా, లేదా అని అడుగుతున్నాను.

శ్రీ పి. ఇందారెడ్డి :—అధ్యక్షా! గ్రాంటు ఇన్‌ఎయిడ్‌వున్న కళాశాలల అధ్యాపకుల సంఘం వారు రాష్ట్ర ప్రభుత్వానికి రిప్రజంటేషన్ యిచ్చిన మాట వాస్తవమే. రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తుందని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎ. కృష్ణమూర్తి (కామారెడ్డి):— అధ్యక్షా! గ్రాంటు ఇన్ ఎయిడ్ పొందడానికిగాను, ప్రభుత్వం నిర్దేశించిన అన్ని కండిషన్స్‌నూ కామారెడ్డి లోని జూనియర్ కళాశాల పూర్తి చేసింది. ధన సేకరణ, భవన సముదాయం విద్యార్థుల సంఖ్య,లేబరేటరీ ఎక్విప్‌మెంటు మొదలైనవన్నీ ఫుల్‌ఫిల్ చేశారు. యాజమాన్యం వారు దరఖాస్తు చేశారు. కార్పస్ ఫండ్ కూడా కట్టారు. కానీ ఎయిడ్ మంజూరు చేయలేదు. మీరు తీసుకోబోయే కళాశాలల్లో ఆ కళాశాల వుందా ?

శ్రీ పి. ఇందారెడ్డి :—అధ్యక్షా! 5 సంవత్సరాలు పూర్తి చేసిన జాబితాలో వుంటే దాన్నికూడా ప్రభుత్వం పరిశీలించడం జరుగుతుంది.

శ్రీ ఎ. కృష్ణమూర్తి :—అధ్యక్షా! కార్పస్ ఫండ్ కట్టి రెండు సంవత్సరాలు అయింది.

శ్రీ పి. ఇందారెడ్డి :—అధ్యక్షా! 5 సంవత్సరాలు పూర్తి అయినవి చాలా వున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన అంక్షలను కామారెడ్డిలోని కళాశాల పూర్తి చేస్తే ప్రభుత్వం పరిశీలించడం జరుగుతుంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—ప్రశ్న నెం. 7847 (46) లాస్టుకు తీసుకుందాం.

Restrictions on the Sale of Cocoons

47—

* 8084-Q.—Sri D. Venkat Rao:— Will the Minister for Small Scale Industries and Textiles be pleased to state :

(a) whether it is a fact that the rate of cocoons in the State of Karnataka is higher than that of our State ;

(b) if so, the reasons therefor ;

(c) whether the farmers of our State can sell the cocoons to Karnataka State; and

(d) whether there is any proposal to relax the restrictions ?

శ్రీ కె. రామచంద్రరాజు (లఘుపరిశ్రమల శాఖ మంత్రి) :— (ఎ) అవునండీ.

(బి) కారణాలు ఏవంటే: కకూన్లకు ఎక్కువ రేటు రావడానికి కకూన్లు మార్కెట్లలో జరిగే వేలం పాటలో ఎక్కువ సంఖ్యలో డీలర్లు పాల్గొనవలసి వుంటుంది. మన రాష్ట్రంతో రీలింగు పరిశ్రమ పూర్తిగా అభివృద్ధి కానందున, కకూన్లు మార్కెట్లలో పోటీ కర్నాటకలోకంటె తక్కువగా వుంది. అందువల్ల కకూన్ల రేటు కర్నాటకలో కంటే తక్కువగా వుంది. కర్నాటకలోని రీలింగు

పరిశ్రమతో పోల్చి చూసినట్లయితే, ప్రభుత్వరంగంలోని రీలింగు పరిశ్రమ పూర్తిగా కొత్తది. కర్నాటకలోని రీలింగు పరిశ్రమ అక్కడ ఉత్పత్తి అవుతున్న కకూన్లను పూర్తిగా వినియోగించుకోగలుగుతున్నది.

(సి) అవునండీ.

(డి) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ డి. వెంకటరావు :—అధ్యక్షా! మంత్రిగారు పట్టుకాయల విక్రయానికి మన రాష్ట్రానికీ, కర్నాటక రాష్ట్రానికీ మధ్య ధరల తేడా వున్నట్లు ఒప్పుకున్నారు. మన రాష్ట్రం నుండి ప్రతి సంవత్సరం కర్నాటకకు వెడుతున్న పట్టు కాయలను బట్టి చూస్తే, దాదాపు 27 శాతం దాకా ధరల్లో తేడా వున్నట్లు తెలుస్తున్నది. మన రాష్ట్రంలోని మార్కెటింగ్ వ్యవస్థ సరిగా లేనట్లయితే సేరీ కల్చర్ డిపార్టుమెంట్ ద్వారా అయినా మార్కెటింగ్‌చేసి రైతులకు నష్టం రాకుండా చేస్తారా? కరీంనగర్ నుండి ప్రతి సంవత్సరం కోటిరూపాయల విలువగల పట్టుకాయలు ఉత్పత్తి అవుతున్నాయి. మన రాష్ట్రంలో కిలో రూ. 40 వుంటే, కర్నాటకలో రూ. 60 వుండడంవల్ల మన రాష్ట్రంలో అమ్ముకుండా కర్నాటకలో అమ్ముకుంటున్నారు. దీన్నిబట్టి ప్రతి సంవత్సరం రూ. 20 లక్షల నుండి రూ. 30 లక్షల దాకా నష్టం మన రైతులకు కలుగుతున్నది. అక్కడా, ఇక్కడా కూడా రేట్లు సమానంగా వుండటానికి ప్రభుత్వం ఏవయినా చర్యలు తీసుకుంటుందా?

శ్రీ కె. రామచంద్రరాజు :— అధ్యక్షా! మన రాష్ట్రంలో కంటే కర్నాటక రాష్ట్రంలో కకూన్ల రేటు ఎక్కువగా వుండటంవల్ల అక్కడకు వేయిడం జరుగుతోంది. అక్కడి మార్కెట్ పోటీని తట్టుకొని యిక్కడ కొత్తగా రీలింగ్ యూనిట్లను పెట్టడానికి ప్రభుత్వంకూడా ప్రయివేట్ రంగంలోని వారికి ప్రోత్సాహం యివ్వడం జరుగుతోంది. మన రాష్ట్రంలో యిప్పటికి మారుతీ గోల్డుస్టార్ సిల్క్స్ యూనిట్‌ను సుమారు రూ. 7 కోట్లతో, అనంతపురం జిల్లాలోని పెనుగొండలో ప్రారంభించడం జరిగింది. తరువాత, యస్ చేశ్వర్ ఎక్లాట్ స్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్ అనే యూనిట్‌ను నెల్లూరు జిల్లాలోని వెంకటగిరిలో ప్రారంభించారు. ఆంధ్రా స్పిన్ సిల్క్స్ లిమిటెడ్‌ను అనంతపురం జిల్లాలోని హిందూపురంలో రూ. 7½ కోట్ల ఖర్చుతో కాంక్షన్ చేశారు. ప్రాజెక్టు నిర్మాణంలో వుంది. ఈ విషయంలో మన రాష్ట్రప్రభుత్వం ప్రపంచబ్యాంకు సహాయంకూడా కోరడం జరిగింది. మన రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే కకూన్లన్నింటికీకూడా రీలింగ్ యూనిట్స్ నెలకొల్పేవిషయం పరిశీలనలో వుంది. త్వరలోనే కాంక్షన్ అవుతుందనే ఆశాభావం రాష్ట్రప్రభుత్వానికి వుంది. కరీంనగర్‌లోని పట్టు పరిశ్రమ గురించి వెంకటరావుగారు చాలా శ్రద్ధ వహించి అక్కడ ఆ పరిశ్రమను చాలా అభివృద్ధి చేశారు. అక్కడి కకూన్లు కర్నాటకకు వెళ్ళకుండా కరీంనగర్‌లో కూడా ఒక రీలింగ్ యూనిట్‌ను నెలకొల్పడానికి రాష్ట్రప్రభుత్వం రెండు, మూడు ప్రాంతాలను నిర్ణయించింది. కర్నాటకకు వెళ్ళకుండా ఆంక్షలు పెట్టి, రెండు శాతం కమీషన్ తీసుకోవడం జరుగుతోంది.

ఎందుకు రెండు శాతం కమిషన్ పెట్టడం జరిగిందంటే, కరీంనగర్ నుండి కకూన్లు కర్నాటకకువెడితే, అక్కడ రీలింగ్ యూనిట్లను పెట్టడానికి ఎవరూ ముందుకు రారు. ఇప్పుడు చాలా మంది ప్రయివేట్ రంగంలోకూడా స్థాపించడానికి ముందుకు రావడం జరిగింది. త్వరలోనే కర్నాటక మార్కెట్‌తో పోటీ చేయడానికి మన ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని మీ ద్వారా సభ్యులకు మనవిచేస్తున్నాను.

Losses in Andhra Pradesh Dairy Development Co-operative Federation

48—

* 8204-Q.—Smt. Rajana Ramani:— Will the Minister for Animal Husbandry and Fisheries be pleased to state :

(a) whether it is a fact that Andhra Pradesh Dairy Development Co-operative Federation is incurring losses due to over staff; and

(b) if so, the steps taken to reduce the staff and thereby minimise losses ?

10-00a.m.

శ్రీ ఆర్. సత్యనారాయణ (పశు సంపర్ధన, మత్స్యశాఖ మంత్రి) :— (ఎ) అవునండీ.

(బి) అదనముగా వున్న సిబ్బందిని గుర్తించి, వారిని చేర్చుకోవడం కోసం అన్ని ప్రభుత్వరంగ సంస్థలకు, ఇతర సంస్థలకు కూడా ప్రధాన పరిపాలన శాఖ వారు 7-7-1987వ తేదీన ఉత్తరువులు జారీచేయడం జరిగిందని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీమతి రజన రమణి (విశాఖపట్టణము):— మంత్రిగారు మొదటి ప్రశ్నకు 'అవునండీ' అని సమాధానం చెప్పారు. మరి అదనముగా వుండేటటువంటి సిబ్బంది వల్లనే కాకుండా మరి ఏ ఇతర కారణాలవల్లకూడా ఈ పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య నష్టాలకు గురవుతున్నది అనే విషయాన్ని తెలుపాలని కోరుతున్నాను. అదే విధంగా మూతపడిన యూనిట్స్‌ని తెరిచి అందులో సిబ్బందినికూడా పెడుతున్నారని చెప్పారు. మరి ఈ తెరువబడిన యూనిట్స్ సక్రమంగా వనిచేయడానికి ప్రభుత్వపరంగా తీసుకుంటున్న చర్యలను తెలువవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఆర్. సత్యనారాయణ :— మూతపడినది ఏదైనా తెరువబడినప్పుడు తప్పకుండా వారికి అత్యధికప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందని సవినయంగా మనవి చేస్తున్నాను. అంతేకాకుండా ఈ నష్టాలకు కారణాలు ఏదో కర్ణుడి చావుకి అనేక కారణాలుగా ఇవి కనపడుతున్నాయి. ముఖ్యముగా పాల ధర గతములో గేదె పాలు రూ. 48 వుంటే రూ. 52 చేశాము. అలాగే రూ. 21 వుంటే గతములో రూ. 23 చేశాము. ఆ రకంగా చిన్నరైతులకు వుపయోగపడే వుద్దేశముతో ధరను పెంచడంవల్ల అధిక భారం పడుతూ వుంది. రివైజ్డ్ పే స్కేల్స్ వల్ల అదనముగా భారం పడుతోంది. పాలు అదనముగా పచ్చినప్పుడు పాలపొడిగా తయారుచేసి పాలపొడినీ మళ్లా తక్కువ సీజన్‌లో అంటే

వేసవి కాలములో పాలుగా తయారుచేయుడానికి ఘుమారుగా లీటర్‌కు రూ.1-10 చొప్పున అదనముగా ఖర్చవుతోంది. ఘుమారుగా ఒక కోటి రూపాయలు పైగా ఈ రకంగా నష్టం వస్తోందని మనవి చేస్తున్నాను. ఐ.డి.సి. వారికి ఇంటరెస్ట్ మూలంగా రూ. 36 లక్షలు ఖర్చయింది. అలాగే ట్రాన్స్‌పోర్టు ఖర్చు, పేకింగ్ ఖరీదు, ఫర్నెస్ ఆయిల్, ఎలక్ట్రికల్ ఖర్చులు, ఇలా రకరకాలుగా ఖర్చులు పెరుగుతున్నాయి. దీనివల్ల అదనముగా ఖర్చవుతోంది, అంతేకాకుండా అన్‌ఎకనామికల్ చిల్లింగ్ సెంటర్స్ వల్ల కొంత నష్టం జరుగుతూ వుంది. ఈ రకంగా నష్టాలు జరుగుతున్నాయి. తగ్గించడానికిసాధ్యంకాకుండా ఘుమారుగా ఇప్పటికే ఎక్యూమలేషన్ రూ. 17 కోట్ల చిల్లర వుంది. తక్కిన రాష్ట్రాలతో పోల్చినట్లయితే, ప్రక్కన వున్న మహారాష్ట్రతో చూసినట్లయితే, ఇటీవల న్యూస్‌పేపర్స్ చూసినట్లయితే అక్కడ రూ. 250 కోట్లు నష్టం వచ్చినట్లుగా వుంది. ఇది కేవలం ప్రజలకు, వారి వెల్‌ఫేర్‌కు సంబంధించినటువంటి సంస్థగా సాధారణంగా నష్టాలు రావడం అనివార్యమని గౌరవనీయ సభ్యులకి తెలియజేస్తున్నాను.

శ్రీ ఎ. నరేంద్ర :— అధ్యక్షా....

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— ఒక్క సప్లిమెంటరీయే ఎలా చేస్తున్నాము.

శ్రీ ఎ. నరేంద్ర :— ఇందులో రూ. 6 కోట్లు కుంభకోణం వుంది. ఈ సంస్థ నష్టాలకు గురవుతున్నది. సప్లి మెంటరీస్‌కి తావులేదు కనుక రేపటికి పోస్ట్‌పోన్ చేయండి. వారిని పరయిన సమాధానం ఇవ్వమనండి. అప్పుడు వివరాలు బయటకు వస్తాయి. బయటకు రావలసిన అవసరం వుంది.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— ప్రశ్న వేసినది రాజాన రమణిగారు.

శ్రీ ఎ. నరేంద్ర :— లేకపోతే హూ ఫెనవర్ డిస్‌కషన్‌కి ఎలా చేయండి. మేము నోటీసు ఇస్తాము, రేపు ఎలా చేయండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— మీరు హూ ఫెనవర్ డిస్‌కషన్‌కి నోటీసు ఇవ్వండి, పరిశీలిస్తాము.

Supply of Essential Commodities through Co-operative Societies

49—

* 8197—Q.—Sarvasri G.A. Suryanarayana, M.V. Krishna Rao, R. S. D. P. A. Narasimha Raju, T. Bhadrayya, S.V. Ch Appala Naidu, K. Yerrannaidu and G.S.S. Sivaji:— Will the Chief Minister be pleased to state :

(a) whether there is any proposal to distribute the essential commodities through the Co-operative Societies; and

(b) if so, the details thereof?

శ్రీ ఎమ్. గోపాలకృష్ణ (పౌరసరఫరాల శాఖమంత్రి) :— (ఎ) (బి) కొత్తగా కేటాయింపబడిన చౌక ధరల దుకాణాలను సహకార సంస్థలకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వ విధానము. కేటాయించబడిన చౌకధరల దుకాణాలను సింగిల్ విండో సహకార సంస్థలకు, మహిళా సహకార సంస్థలకు, మహిళా మండలులకు ప్రాధాన్యం ఇవ్వాలని; ఆర్థికంగా లాభదాయకం కాని దుకాణాలను సహకార సంస్థలకు ఇచ్చి ఎన్.సి.డి.సి. ఆర్థిక సహాయంపొందాలని ప్రభుత్వం యొక్క ఉద్దేశం.

శ్రీ జి. ఎ. సూర్యనారాయణ :— మంత్రిగారి సమాధానములో కో-ఆపరేటివ్స్‌కి ప్రిఫరెన్స్ ఇస్తున్నాము అన్నారు. కాని మొత్తం పంపిణీ విధానం అంతా కో-ఆపరేటివ్స్‌కి ఇవ్వడానికి ప్రభుత్వానికి ప్రతిబంధకం ఏమిటి? ఎందుకంటే ఎన్.సి.డి.సి. వారే ఆర్థికంగా సహాయం ఇస్తాము అంటున్నారు. కాబట్టి ఎందుకు ఈ ప్రతిపాదన చూడకూడదు అని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ ఎమ్. గోపాలకృష్ణ :— ఈ సింగిల్ విండో కో-ఆపరేటివ్ సిస్టమ్ అన్నది లెండింగ్ గురించే వీటిని ఏర్పాటు చేశాము తప్పించి అది కన్స్యూమర్ కోఆపరేటివ్స్‌కి కాదు. అందుబట్టి కోఆపరేటివ్ వ్యవస్థలో ఏ గ్రామంలో నడుస్తున్నవో ఆ గ్రామములో వున్న ఫెయిర్‌ప్రయిస్ షాప్‌కి ఇవ్వాలని చెప్పి ప్రభుత్వం ఆలోచిస్తున్నది. ఈనాడు రాష్ట్రంలో 3,143 కో-ఆపరేటివ్ సొసైటీస్‌కి ఈ ఫెయిర్ ప్రయిస్ షాప్స్ ఇవ్వడం జరిగింది. ప్రస్తుతం చౌక ధరల దుకాణాలను మొత్తం అంతా కూడా సహకార వ్యవస్థకు ఇచ్చే ఆలోచన ప్రభుత్వానికి లేదు. అవసరం అయితే ఈనాటి విధానం సరయిన విధానం కాని కాకపోతే ప్రభుత్వపరంగా అన్ ఎంప్లాయిడ్ ఎడ్యుకేటెడ్ యూత్‌ని పార్ట్ టైమ్ జాబ్స్‌తో అందులో పెట్టి షాప్స్ నడపాలనే ప్రభుత్వ ఆలోచన వుందని తమద్వారా మనవి చేస్తున్నాను.

Loss in Tax from Mine Owners of Slab Stones

46—

* 7847-Q.— Sarvasri P. Ramaiah, N. Raghava Reddy, M. Ramakishan Rao and A. Laxminarayana :— Will the Minister for Law and Mines be pleased to state :

(a) whether it is a fact that the Government is deprived of nearly a crore of rupees by way of taxes from the Mine Owners of slab stones near Erraguntla in Cuddapah District in May, 1987 ;

(b) whether it is also a fact that number of lease licences were given on a single day during the last week of May, 1987 at same places due to collusion of the concerned officials with the Mine Lease Holders ;

(c) whether the Government have conducted any enquiry into the scandal; and

(d) if so, the findings thereof ?

శ్రీ హెచ్. బి. నర్సేగౌడ్ (న్యాయ, గనుల శాఖ మంత్రి) :— (ఎ) లేదండి.

(బి) లేదండి.

(సి) (డి) కడపలోని గనులు, భూగర్భశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ తన పరిధిలో వున్న 47 నాపరాళ్ళ పాలిషింగ్ యూనిట్లను తనిఖీచేసి నాపరాళ్ళ స్లాబుల మొత్తం పరిమాణం 9,79,318 చదరపు అడుగులు వుందని గుర్తించి నిల్వ వనరులగూర్చి సాక్ష్యాధారం చూపలసిందిగా సంబంధిత యూనిట్లకు నోటీసులను జారీచేశారు. సదరు నోటీసులకు ఏ విధమైన సమాధానం రానందున రూ. 11,58,123-50 ల మేరకు జరిమానాలను విధిస్తూ డిమాండ్ నోటీసులు జారీచేశారు. శాఖీయ అధికారి ఒకరు విచారణ జరిపి, శాఖీయ అధికారులకు సంబంధించి ఎలాంటి అవకతవకలు జరగలేదని కనుగొన్నారు.

శ్రీ పి. రామయ్య :— న్యాయశాఖామాత్యులు ఈ విషయములో ఇంత అన్యాయముగా మాట్లాడతారని నేను అనుకోలేదు. ఎందువల్ల నంటే అక్కడ ఒక కోటి రూపాయలు ప్రభుత్వ ఖజానాకు రాకుండా పోయింది అనేది ఇక్కడ ఆరోపణ. అధికారులు వసూలు చేయలేదు. ప్రభుత్వ నిర్ణయం, నిబంధనలు, ప్రభుత్వం నిర్ణయించినటువంటి రేట్లకు వ్యతిరేకముగా అక్కడ నిల్వ చేసుకున్నందుకు వాటి మీద అపరాధపు రుసుము ఎసెస్ చేయాలి. అట్లా అపరాధపు రుసుము ఇవ్వవలసింది ఒక కోటి రూపాయలు వుంటుంది. అధికారుల నిర్లక్ష్యం వల్ల, ఇంకో ప్రలోభానికి లోబడి అక్కడ ఆ విధంగా ఎసెస్ చేయలేదు. అందువల్ల అది రాలేదు. అందువల్ల ఆ కోటిరూపాయలు రాలేదనేది 10-10 a.m. నేను చెప్పదలచుకొన్నాను. లైసెన్సులు అన్ని కేసులకీ యిచ్చారా ? ఎంత మందికి యిచ్చారు ? క్రొత్తగా లైసెన్సులు ఎప్పుడు యిచ్చారు ? రు. 11½ లక్షలు వారికి జరిమానా విధించామన్నారు. పశ్నలో మంత్రిగారు మొదటి దానికి లేదు అనిచెప్పారు. అంటే భవిష్యత్తులో విధించారా ? అక్కడ కుంభకోణం జరిగింది. అపరాధ రుసుము విధించే విషయంలో అక్రమం జరిగింది. యదార్థం. మే నెల 25, 26 తేదీలలో కొంతమంది అధికారులు వెళ్లి అక్కడుండే రాజకీయ నాయకులతో కలసి ప్రలోభం పల్ల ఆ విధంగా ఖజానాకు డబ్బు రాకుండా చేశారు. సీనియర్ అధికారితో విచారణ చేయించామని అన్నారు. ఎవరతడు ? అప్పుడు లైసెన్సులు యిచ్చిన వాటి వివరాలన్నీ సభ ముందు పెడితే మంచిది.

శ్రీ హెచ్. బి. నర్సేగౌడ్ :— అధ్యక్షా ! కడప జిల్లా ఎర్రగుంట్ల ప్రాంతంలో యెటువంటి క్రొత్త లైసెన్సులు యివ్వలేదని మనవి చేస్తున్నాను. సైన్ విధించడం యిదే ప్రప్రథమం. 25-5-88న లైసెన్సు లివ్వలేదనిఅన్నాను. అయితే ట్రాన్స్‌పోర్ట్ పర్మిట్ యిచ్చాము. రూల్స్‌కి విరుద్ధంగా యివ్వలేదు. అప్లయ్ చేసిన వారికి యిచ్చాము. ఇక విచారణ అన్నారు. పేపర్‌లో వార్త

మూడగానే వెంటనే జాయింట్ డైరెక్టరును పంపి మొత్తం విచారణ చేయించాము. విచారణలో యెటువంటి అవకతవకలు లేవు.

Mr. Deputy Speaker : — Questions and answers are over.

BUSINESS OF THE HOUSE

శ్రీ ఎ. నరేంద్ర :— అధ్యక్షా! మొన్న 14న ప్రతిభాభారతి గారికి అనారోగ్యం వల్ల వారి ప్రశ్న వాయిదా వేశారు. ఈ రోజు వారు వచ్చారు. కనుక సమాధానం చెబుతారని అనుకొన్నాను. కాని వాయిదా ప్రశ్నలలో రాలేదు. వారు వచ్చారు కదా ?

మిస్టర్ డెప్యూటీ స్పీకరు :— నేను ఎగ్జామిన్ చేసి చెబుతాను.

శ్రీ కె. విద్యాధరరావు (చింతలపూడి) :— 149 రూల్ క్రింద బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజ్ స్పీకరు మీద లీడర్ ఆఫ్ ది హవుస్ మీద ..... మరియు ద్రోణంరాజు సత్యనారాయణ వేరే ఎడ్వకేట్స్‌తో కలసి కంటెంట్ ఆఫ్ హవుస్ క్రింద యిక్కడి ప్రొసీడింగ్స్‌ని ప్రశ్నిస్తూ యిచ్చిన దానిపై నేను నోటీసు యిచ్చాను. దాని మీద నోటీసు యిస్తే కన్సిడర్ చేస్తామని స్పీకరు చెప్పారు. రేపు అసెంబ్లీ ఆఖరు ఏమి చేస్తారు ?

మిస్టర్ డెప్యూటీ స్పీకరు :— స్పీకరుగారి పరిశీలనలో ఉంది.

శ్రీ కె. విద్యాధరరావు :— స్పీకరు మీద హవుస్‌లో డవున్ డవున్ అని అరిస్తే బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజ్ క్రింద నోటీసు యిచ్చాము.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— స్పీకర్ మీద కాదు. లీడర్ ఆఫ్ ది హవుస్ మీద. వారిని కరెక్ట్ చేసుకోమనండి.

శ్రీ కె. విద్యాధరరావు :— రాజశేఖరరెడ్డిగారు డవున్ డవున్ అని అరిస్తే బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజ్ క్రింద నోటీసు యిచ్చాము. దాని మీద యేమయింది ?

(ఇంటరప్షన్స్)

డా. ఎం. వి. మైసూరారెడ్డి :— ఆంధ్రప్రభ విలేఖరి నరహరి మీద ధర్మపురిలో పట్టపగలు, నడిరోడ్డులో నాయిని రామలింగయ్య అనే సంఘ విద్రోహి దాడి చేస్తే, ప్రజలు చూసి సహించలేక అతడిని తీసుకొని పోలీస్ స్టేషన్‌కి వెడితే కేసు నమోదు చేసుకోలేదు. మళ్ళీ పోలీసు స్టేషన్‌లోనే ఆ విలేఖరి మీద అతడు దండయాత్ర చేశాడు. ఇంతకు ముందు కడప మునిసిపల్ చైర్మన్ 'ఉదయం' విలేఖరి మీద దాడి చేసినా, ఏ చర్య తీసుకోలేదు. పత్రికల వారిమీదే యిట్లా పోలీసులు దాడి చేస్తే, సామాన్యుల విషయం మేమిటి ? హోం మంత్రిగారు జవాబు చెపితే బాగుంటుంది. పత్రికలలో వచ్చింది మీ దృష్టికి తెచ్చాము.

శ్రీ ఎ. నరేంద్ర :— ఈ విషయంలో నోటీసు కూడా యిచ్చాము. ఇకముందు ఆ సంఘటనలు జరగకుండా వుండాలని హోంమంత్రిగారు

సభలో వున్నారు కనుక వారితో జవాబు చెప్పించడం అత్యంత అవసరం. విలేఖరి మీదే యిట్లా జరిగితే సామాన్యుల పరిస్థితి ఊహించవచ్చు. హోం మంత్రిగారిని ప్రకటన చేయమనండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :— సభ్యులు అప్పటికప్పుడు చెబితే యెట్లా? నోటీసు యివ్వండి.

శ్రీ ఎ. నరేంద్ర :— నోటీసు యిచ్చే మాట్లాడుతున్నాము. ఇది అవసరం.

శ్రీ ఎం. ఓంకార్ (నరసంపేట) :— కనీసం ఎరేపయినా ఎలా చేస్తారా ? మంత్రిగారికి కూడా యీ విషయం తెలిసే వుంటుంది. వారు చెబితే సరిపోతుంది.

డా. కె. శివప్రసాదరావు :— అధ్యక్షా! ఈ రోజు "ఉదయం" పేపర్‌లో చూసాను. ఒక మామూలు వ్యక్తి ప్రెస్ విలేఖరి మీద దౌర్జన్యం చేస్తే పోలీసుస్టేషన్‌కి వెడితే కేసు నమోదు చేసుకోలేదని వుంది. కంప్లయింట్ యివ్వలేదు కనుక. దానిని ఏమాత్రం క్షమించము. కంప్లయింట్ తీసుకోని సంబంధిత వ్యక్తిమీద చర్య తీసుకుంటాము.

శ్రీ ఎ. నరేంద్ర :— పోలీసులే కొట్టారు.

డా. కె. శివప్రసాదరావు :— పోలీసులు కాదు.

శ్రీ మహమ్మద్ జాని (గుంటూరు-I) :— పోలీసులే కొట్టారు.

డా. కె. శివప్రసాదరావు :— పోలీసులు కాదు. ప్రయివేట్ వ్యక్తిదాడి చేసారని తెలిసింది.

మిస్టర్ డెప్యూటీ స్పీకరు :— సభాదృష్టికి తెచ్చారు కదా ?

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎ. నరేంద్ర :— పోలీసులు కొట్టింది చెప్పడం లేదు.

శ్రీ మహమ్మద్ జాని :— సభ జరిగే రోజులలో పోలీసులు విలేఖరుల మీద ఈ విధంగా దౌర్జన్యం చేస్తే, ఈ విధమైన జవాబు చెప్పడమేమిటి?

శ్రీ వి. శ్రీరాములు :— ఎస్. ఐ. ని సస్పెండ్ చేయండి.

డా. కె. శివప్రసాదరావు :— నేను చదివిన వార్త ప్రయివేట్ వ్యక్తి దాడి చేశారని ....

శ్రీ ఎం. ఓంకార్ :— దీనిపై రేపయినా వివరమైన చర్చకు అవకాశ మివ్వండి.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి) :— అధ్యక్షా !.....

(ఇంటరప్షన్స్)

శ్రీ మహమ్మద్ జాని :— ప్రతి దానికి ఆయనెవరండి చెప్పడానికి ? తమ ద్వారా హోంశాఖ మంత్రిగారిని అడుగుతున్నాము. బుచ్చయ్యచౌదరి గారికి ఏమి సంబంధం ?

శ్రీ ఎ. నరేంద్ర :— ప్రెస్ వారి నుండి మాకు ఒక రిపోర్టు వచ్చింది.

మిస్టర్ స్పీకరు :— మంత్రిగారు చెపుతుంటే వినకపోతే ఎట్లా ? వారు చెప్పేదే రికార్డుకు ....

(ఇంటరప్షన్స్)

శ్రీ మహమ్మద్ జాని:— అధ్యక్షా!హోంమంత్రిగారిని అడుగుతున్నాను వారు చెప్పేదే రికార్డు అవుతుంది. నిజమే. ఆయన తరఫున మరొక వ్యక్తి పత్రాను తీసుకొని చెప్పే పద్ధతి కనబడుతోంది. అది మా హక్కులకు భంగం కలిగిస్తున్నది. మంత్రిగారిని విచారణ జరపమనండి.

10-20a.m. శ్రీ ఏ. నరేంద్ర :— ప్రెస్ వాళ్లంతా కలసి రిప్రజెంటేషన్ కూడా మాకు యిచ్చారు. మంత్రిగారితో సమాధానం యిప్పించండి.

(అంతరాయం)

డాక్టర్ కె. శివప్రసాదరావు :— పూర్తి వివరాలు తెలుసుకొని సంబంధించిన వ్యక్తిపైన చర్య తీసుకొంటాము.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి :— అధ్యక్షా! రాష్ట్రంలో .....

(బద్దం బాల్‌రెడ్డి, నాయని నరసింహారెడ్డి, నరేంద్ర, రజాబ్ అలీ, రాఘవరెడ్డి గార్లు లేచి నిలబడి అంతరాయం కలిగించారు.)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— 304 నోటీసులు, కాల్ అటెన్షన్లు రోజూ పోస్ట్‌పోన్ చేసుకొంటూ వస్తున్నాము. ఇంకా మీరిలా చేస్తున్నారు.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి:— అధ్యక్షా! మూడు రోజుల క్రిందట 304 నోటీసు యిచ్చాము. దాని గురించి నిన్న కూడా అడిగాము. ఇప్పుడు హౌస్‌లో మినిస్టరుగారు వున్నారు. సమాధానం యిప్పించండి. ఒక పేద బ్రాహ్మణుని పైన బాంబులు వేసి నిలువునా ఖూనీ చేసారు. అయినా యీ ప్రభుత్వం యేమీ పట్టించుకోవడం లేదు. మేము దానికి నోటీసు యిచ్చాము. కనీసం రేపయినా సమాధానం టేబిల్ పైన పెట్టించండి.

శ్రీ ఏ. నరేంద్ర:— ప్రెస్ వాళ్లు యిచ్చిన పిటిషన్ బాల్‌రెడ్డిగారి వద్ద వుంది. అది వారిని చదవనివ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— హోం మినిస్టరుగారు ఎంక్వయిరీ చేసి స్టేట్‌మెంటు చేస్తాము అన్నారు. ఇప్పుడు కూడా స్టేట్‌మెంటు యిచ్చారు. ఇంకా దాని మీద చర్చ అనవసరం. రోజూ కాల్ అటెన్షన్స్, 304 నోటీసులు పోస్ట్‌పోన్ అవుతున్నాయి.

re : Closure of Cinema theatres due to introduction of slab system in Entertainment Tax

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి:— నోటీసు యిచ్చి మూడు రోజులు అయింది. ఈ రోజు పరకూ రాలేదు. యింకా యెవరిని అడగాలి. చచ్చిన వాళ్ళను మళ్ళీ పోలీసులు కొట్టి చంపుతున్నారు. నిన్న బాగారెడ్డిగారు, నేను కూడా ఆ గ్రామానికి వెళ్లి వచ్చాము. పోలీసుల దుర్మార్గం చాలా ఎక్కువగా వుంది. మేము అడిగిన దానికి హోం మినిస్టరుగారిని చెప్ప మనండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— నోటీసు యిచ్చిన దాని మీద 1-30 గంటలలోగా నేను సమాధానం చెబుతాను. నా ఛాంబర్‌కి రండి.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి:— హోం మినిస్టరు గారితో ఒక అస్యూరెన్సు యిప్పించడం బాగుంటుంది. లేపు చెబుతాను అని.

మిస్టర్ డెప్యూటీ స్పీకరు:— నేను డెఫినెట్‌గా చెబుతాను.

శ్రీ బద్దం బాల్ రెడ్డి :—అధ్యక్షా! నేను ధర్మపురిలో విలేఖరులపైన..

మిస్టర్ డెప్యూటీ స్పీకరు:— మీ వద్ద వున్న రిప్రజెంటేషన్ చదవండి.

శ్రీ బద్దం బాల్ రెడ్డి:— అది యిప్పుడే మీకు పంపించాను. అందులో వున్న విషయాలు చెబుతాను. ధర్మపురిలో విలేఖరులపైన పోలీసు స్టేషన్స్‌లో దౌర్జన్యం చేయడమే కాక యింకొక విషయం వుంది. ఒంగోలులో కూడా శాసన సభ్యుడు కాశి రెడ్డి తమ్ముడు జయరాం అదే విధంగా దౌర్జన్యం జరిపితే వూరుకొన్నారు....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— మీరు నోటీసులో వున్నది చెప్పండి. వేరే విషయాలలోకి పోవద్దు. ఇప్పుడు బాల్‌రెడ్డిగారు చెప్పింది రికార్డులోకి పోవద్దు.

(అంతరాయము)

MATTER UNDER RULE 304

re :— Closure of Cinema Theatres due to Introduction of Slab System in Entertainment Tax.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి:— అధ్యక్షా ! రాష్ట్రంలో వినోదపు పన్నును శ్లాబ్ సిస్టం మీద ప్రవేశ పెట్టడం వల్ల ఈ రోజు రాష్ట్రంలోని అనేక థియేటర్లు మూసి వేయడం వల్ల, రిప్రజెంటేటివ్స్ అదే విధంగా డిస్ట్రిబ్యూటర్స్ తీవ్రంగా నష్టపోయారు. సినిమా పరిశ్రమ యావత్తు కూడా తీవ్ర సంక్షోభంలో చిక్కుకు పోయిన విషయం మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

(బద్దం బాల్‌రెడ్డి, నాగుని నరసింహారెడ్డి గార్లు అంతరాయం కలిగించారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకరు :— మీకు రిప్లయి నేను చెబుతాను అని చెప్పాను. 10 నిమిషాల్లో మీకు నేను ఛాంబర్‌లోకి వెళ్ళాక చెబుతాను.

శ్రీ నాయని నరసింహా రెడ్డి :— మినిస్టరు గారు ఎందుకండీ హౌస్‌లో వుందిఁ క్వశ్చన్ యిస్తే ఒక్కటీ అడ్మిట్ కాదు.

శ్రీ బుచ్చయ్య చౌదరి :— అధ్యక్షా! రాష్ట్రంలో వినోదపు పన్నును శ్లాబ్ సిస్టంమీద ప్రవేశ పెట్టిన తరువాత, అనేక పందల థియేటర్లు గోడౌన్సుగా మారే పరిస్థితి రాపడమే కాకుండా చిత్రసీమను మీద కోట్లాది రూపాయలు నష్టం వాటిల్లుతుంది. పెట్టుబడి పెట్టిన నిర్మాతలు, అదే విధంగా సినిమాలు కొన్న డిస్ట్రిబ్యూటర్స్ కూడా తీవ్రంగా నష్టపోవడం జరుగుతోంది. గతంలో పర్సెంటేజ్ వున్నప్పుడు వినోదపు పన్ను ఎగవేతను అరికట్టడం కోసము శ్లాబ్ సిస్టం పెట్టటం జరిగింది. దానికి భిన్నంగా పర్సంటేజ్ ఎక్కువ అవడం మిగతా కారణాల వల్ల పట్టణాలలో వున్న అనేక థియేటర్లే కాకుండా నాన్ ఏ. సి. థియేటర్స్ కూడా మొత్తం మూసివేయడం జరుగుతున్నది. హైదరాబాదులోనే కాకుండా రాష్ట్రంలో అనేక ప్రధాన పట్టణాలలో పందలాది థియేటర్లను యిప్పటికే గోడౌన్సుగా మారిపోయాయి. హైదరాబాదులో కూడా అనేక థియేటర్లు మూసి వేసి షాపింగ్ కాంప్లెక్సులు కడుతున్నారు. మొత్తం ఆంధ్రదేశంలో పెట్టుబడి దారులు కోట్లాది రూపాయలు దివాళా తీసే పరిస్థితిలో వున్నారు. చిత్రసీమలోని కొంతమంది టెక్నీషియన్సు యింకా యితరులు, మిగతా పరిశ్రమ వారు తీవ్రంగా నష్టపోయిన పరిస్థితిలో వున్నారు. ఈ రోజు శ్లాబ్ సిస్టం మీద పునరాలోచన చేయవలసిన అవసరం వుంది. సేల్స్‌టాక్స్, వినోదపు పన్ను మంత్రిగారు దీనిపైన ఆలోచన చేయాలి. అనాడు పరిశ్రమకు సంబంధించిన వారందరూ రిప్రజెంటేషన్ యివ్వడం జరిగింది. పర్సెంటేజ్ యెక్కువ అయిందనీ, ఏ. సి., నాన్ ఏ. సి. ల మధ్య బేధం వుందని, వాటి మధ్య పర్సెంటేజ్‌లు గుర్తించమని వారు అడిగారు. ఎక్కువ సీటింగ్ కెపాసిటీ వున్న థియేటర్లకు పస్తున్న వసూళ్లు తక్కువ కాబట్టి ఎక్కువ మొత్తం పన్నుల రూపేణా కట్టడంవల్లనే మరి తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రతి సంవత్సరం కూడా రు. 7, 8 లక్షలు నష్టం వస్తున్న పరిస్థితులు వున్నాయి. థియేటర్స్ మూసివేయడం తప్ప వేరే మార్గం లేక మూసివేయడం జరుగుతున్నది. అనాడు కూడా ఈ బిల్లు ప్రవేశ పెట్టినప్పుడు చెప్పారు. ప్రాక్టికల్‌గా చూసిన తరువాత దీనిని గురించి చూస్తామన్నారు. మా రాజమండ్రిలో యిప్పటికే చాలా థియేటర్లు మూసివేసే పరిస్థితి వున్నది. హైదరాబాద్‌లోని కాచిగూడాలో కానీ మరో చోట కానీ జరుగుతున్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని పునరాలోచన చేయాలి. ఇప్పుడున్న పర్సంటేజ్‌ని గురించి అయినా పరే ఈ పరిశ్రమను ఆదుకోకపోతే రాష్ట్రంలో చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధి చెందడానికి ఏ మాత్రం అవకాశం లేదు. దయచేసి దీనిని పునరాలోచన చేయవలసిన అవసరముందని మంత్రిగారికి మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. శ్రీరాములు (పర్థన్నపేట) :— స్లాబ్ సిస్టము వలన సినిమా థియేటర్ల వాళ్ళ ఆవేదన, రోదన ప్రభుత్వ దృష్టికి రానందువలన ఈ రోజు అసెంబ్లీలో ఈ ఇష్యూను తీసుకు రావడం జరిగింది. ఈ ప్రభుత్వం స్లాబ్ సిస్టమ్ పెట్టిన తరువాత చాలా థియేటర్లను అమ్ముకుంటున్నారు. లేకపోతే వాటిని కూలగొట్టి ఫంక్షన్ హాల్ లేక మల్టీస్టోరీ బిల్డింగులో కట్టుకోడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఈ వాళ సిటీలో ప్రభాత్ టాకీస్, ఇంక యేక్ రెండు టాకీస్‌లు కూలగొడుతున్నారు. సినిమా ఎగ్జిబ్యూటర్స్ ఫేట్ ఎలా వున్నదో హైదరాబాద్‌లో చూస్తే తెలుస్తుంది. ప్రభుత్వం యిది గ్రహించాలి ప్రభుత్వం ఈ నాన్ ఏ. సి. వాడికేమో తక్కువ టాక్స్ ఏ. సి. వాడికేమో ఎక్కువ టాక్స్ పెట్టినారు. కనీసం దానిని యిక్వల్ చేయవలసిన పరిస్థితి వున్నది. అదే విధంగా ఏ. సి. థియేటర్లు ఎలక్ట్రిసిటీ ద్వారా రన్ అయ్యేవి, డీజల్ ద్వారా రన్ అయ్యేవి వున్నాయి. వాటికి కూడా ఈక్వల్ టాక్స్ వేయవలసిన అవసరమున్నది. స్లాబ్ సిస్టమ్‌కన్నా ముందు సినిమాలు నడవడం వల్ల టాక్స్ ఎవేషన్ బాగా జరిగిందనేది వాస్తవమే అనుకొంటాను. "కొండ నాలికకు మందు వేస్తే వున్న నాలిక వూడిపోయిందన్నట్లు" ఈ స్లాబ్ సిస్టమ్ వుంది. గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు సినిమాలనుంచే వచ్చారు. ఆయనకు సినిమాథియేటర్లు వున్నాయి. గత రెండు పంచ వత్సరాల నుంచీ వాళ్లు బాధపడుతూ వుంటే పట్టించుకోకపోవడం విచారకరము. సినిమా ఎగ్జిబ్యూటర్స్ థియేటర్లను మూసివేసుకుండా కనీసం ఈ టాక్స్ రెండు శాతం అయినా తగ్గించవలసిన అవసరం యెంతయినా వున్నది. ఈ వాళ కాస్టు ఆఫ్ ప్రొడక్షన్ బిల్ వుంది. ఎగ్జిబ్యూటర్స్‌కు కాంపలసిస మెటీరియల్ ధరలు బాగా పెరగడం వల్ల వాళ్లు థియేటర్లు మూసి వేసుకొనే పరిస్థితి వున్నది. పై విషయాలన్నీ ప్రభుత్వం ఆలోచన చేస్తే తప్ప సినిమాథియేటర్ల వాళ్లు బ్రతికే పరిస్థితి లేదు. ఈ ఇబ్బందుల వలన ఎవరయినా సీట్లు కెపాసిటీ తగ్గించుకోడానికి ధరఖాస్తులు పెట్టుకొంటే ప్రభుత్వం తప్పనిసరిగా అనుమతించవలసిన అవసరం యెంతయినావున్నది. అదే విధంగా గ్రామసీమలలో టూరింగ్ థియేటర్స్‌లో సీటింగ్ కెపాసిటీ రెడ్యూజ్ చేసుకోడానికి ధరఖాస్తులు పెడితే గవర్నమెంట్ జి. ఓ. వున్నది, మేము చేయమని జిల్లా రెవల్‌లో చెబుతారు. గవర్నమెంట్‌కు అప్పీలు పెట్టుకొంటే యింతవరకు చేసే అవకాశం లేకుండా పోయింది. స్మాల్ థియేటర్స్, ఓపన్ ఏర్ థియేటర్స్‌కు సీటింగ్ కెపాసిటీ తగ్గించాలి. వరంగల్ జిల్లా ఇల్లెందుల గ్రామంలో ఒక బ్యాక్‌వర్డ్ క్లాస్ కార్మికుడు పెట్టుకొన్న గీతా ఓపన్ ఏర్ థియేటర్‌లో సీటింగ్ కెపాసిటీ తగ్గించమని ప్రభుత్వ దృష్టికి తెస్తే కలెక్టరుగారు యేదో జి. ఓ. వున్నదని యింతవరకు చేయలేదు. అప్పీలు పెడితే కూడా ఇంతవరకు డిస్పోజ్ చేయలేదు. సినిమా థియేటర్ల వాళ్ళ బ్రతుకు తెరువు బాగుపడాలంటే టాక్స్ రెండు శాతం తగ్గించాలి. తరువాత

సీటింగ్ కెపాసిటీ తగ్గించుకొనుటకు ఎవరయినా ధరఖాస్తు పెట్టుకొంటే తప్ప కుండా కన్సిడర్ చేయవలసిందిగా మనవిచేస్తున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ :— 1988వ సంవత్సరమునకు పూర్వం ఈ సినిమా పరిశ్రమ నుంచి వస్తున్న వినోద పన్ను పెద్ద ఎత్తున ఎగవేయబడుతున్నది. సుమారుగా అప్పుడున్న అంచనాల ప్రకారంగా 70 కోట్ల రూపాయల వరకు రావలసి వుండగా 18 కోట్ల రూపాయల వరకే వస్తున్నది. మనకు రావలసిన పన్నును వసూలు చేయడానికి యేదయినా లొసుగులు లేని సరైన విధానం కావాలని వాదించిన వాళ్ళలో నేను ఒకడిని. ఇప్పటికీ రెండు విషయాలను దృష్టిలో వుంచుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఒకటేమో మన ఆదాయము తగ్గవద్దు. పన్ను ఎగవేతకు అవకాశం లేకుండా వుండాలి. రెండవది "బంగారు బాతుతో గ్రుడ్లు పెట్టించుకోవలసిందే కాని ఆ బాతును కోసుకొనే పరిస్థితి రాకూడదు." సినిమా పరిశ్రమ మూత పడే విధంగా రాకూడదు. ఇవి రెండింటిని జాగ్రత్తగా సమన్వయం చేయవలసివుంటుంది. ఇప్పుడు ఎంటర్‌టైన్‌మెంట్ టాక్స్‌ను స్లాబ్ సిస్టానికి ప్రవేశ పెట్టినప్పుడు కాస్త నిపుణుల అభిప్రాయాలు తీసుకొని ఒక కమిటీని వేసి సరిగా విచారణ జరిపి వుంటే బహుశ ఈనాడు నష్టాలు రాకుండా వుండేది. మూడు సంవత్సరాలు జరిగింది. అనేకమంది సినిమా పరిశ్రమ అధిపతులు అనేకసార్లు ప్రభుత్వం దగ్గర, ఎందరో రాజకీయ పార్టీల నాయకుల దగ్గర కూడా వాళ్లు తమ, తమ బాధలను తెలుపుకోవడం జరిగింది. మూడు సంవత్సరాల తరువాత రివ్యూ చేస్తామని అన్నారు. రివ్యూ చేయడానికి సమయంవచ్చింది. అయితే ఇప్పుడు యే రకంగా చర్య తీసుకోవాలనేది సమస్య. నా అభిప్రాయం యేమిటంటే ఒక అధికారుల, అనధికారులతో కమిటీని వేయాలి. అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలించడానికి వారికి అవకాశం యివ్వాలి. ఒక నెల రోజులలో ఆ రిపోర్ట్స్ వచ్చే విధంగా చూడాలి. దాని ప్రకారంగా క్రొత్త విధానాన్ని రూపొందించుకోవలసి వుంటుంది. అన్ని అంశాలను ఆలోచించకుండా ఇప్పటికిప్పుడే శ్లాబ్‌ని తగ్గించాలని అనడము కాని, తీసి వేయాలని అనడం కాని సీట్స్ కెపాసిటీ త్వరగా నిర్ణయాలు చేయడము కాని చేసి ఒక క్రొత్త లోపానికి గురి కాకూడదు. 2 లక్ష్యాలుండాలి. ఒక వైపు ఆదాయం తగ్గకూడదు. విధించినది ఎగవేత లేకుండా వుండే పద్ధతిలో కట్టుదిట్టమైన చర్యలుండాలి. సినీ పరిశ్రమ మూతపడేట్లు వుండకూడదు. బంగారు బాతు గుడ్డు పెట్టించుకొనేదిగా వుండాలి కాని బాతును కోసుకొనే పద్ధతిలో వుండకూడదు. దీనికి లోబడి మన కార్యక్రమం తీసుకోవాలంటే తప్పకుండా నిపుణుల కమిటీని వేసి, వారు పరిశీలించిన తరువాత నెల రోజులలో రిపోర్టు వచ్చేట్లు చూసి తరువాత నిర్ణయం తీసుకొనడం మంచిది.

శ్రీ పి. వెంకటపతి :—ఇందులో 2 సమస్యలున్నాయి. కొన్ని సినిమా థియేటర్స్ నష్టపడుతున్నాయి. కొన్ని అని ప్రత్యేకంగా అండర్‌లైన్ చేసి చెబుతున్నాను. అన్ని థియేటర్స్ నష్టపడటం లేదు. నష్టపడుతున్న

థియేటర్స్ పరిస్థితి గురించి సమగ్రముగా పరిశీలించవలసిన అవసరము వుంది. శ్లాబ్ సిస్టమ్‌ని యెత్తి వేయడమనేది నా అభిప్రాయం కాదు. ఈ శ్లాబ్ సిస్టమ్ లేకపోతే ఈ వసూలవుతున్న ఆదాయం కూడా వచ్చే అవకాశం లేకుండా పోయే యిబ్బంది వుంది. శ్లాబ్ సిస్టమ్‌వల్ల నష్టపడుతున్న థియేటర్స్ నష్టపడకుండా ఉండడానికి, గ్రామ సీమలలో వున్న చిన్న చిన్న సినిమా హాల్స్‌కి సంబంధించినంతవరకు ఏమి సదుపాయం కలుగచేయాలని ఆలోచించడానికి దీనిలో అనుభవమున్న వారితో, గ్రామ పాంచాలలోని సినిమా హాల్స్ యాజమాన్యానికి ప్రాధాన్యము వుండేవిధంగా 5 మందితో కమిటీవేసి విచారణ చేయించండి. దాని నివేదిక వచ్చిన తరువాత నిర్ణయం తీసుకోవాలని మనవిచేస్తున్నాను. చాలా హాల్స్ మూసివేయబడుతున్న విషయం వాస్తవం. అన్ని హాల్స్ పరిస్థితి అది కాదు. ఆ కాలములో విపరీతమైన డబ్బు సంపాదించిన పరిస్థితి వుంది. మొత్తముమీద అన్నిటిని యూని ఫారమ్‌గా చూడకుండా వివరమైన పరిశీలన చేయాలి.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— అధ్యక్షా! దేశములో ఎక్కువ సంఖ్యలో థియేటర్స్ వున్న రాష్ట్రం యేదంటే ఆంధ్రప్రదేశ్‌యే అని అందరికి తెలిసిందే. థియేటర్స్ అంటే ఎంటర్‌టెయిన్‌మెంట్ పర్పస్ ఒక్కటే కాదు. లోకల్ బాడీస్‌కి మెయిన్ సోర్స్ ఆఫ్ ఇన్‌కమ్ యిచ్చేది ఈ థియేటర్స్ అని చెప్పకతప్పదు. మునిసిపాలిటీలలో, కార్పొరేషన్స్‌లో, గ్రామ పంచాయతీలలో థియేటర్స్‌నుంచి వచ్చే ఆదాయంలో కొంత పెర్సంటేజి వాటికిస్తున్న విషయం తెలుసు. దానికితోడు ఎంతో ఎంప్లాయిమెంటు పొటెన్షియన్‌ని జనరేట్ చేస్తున్నది, దీనిపైన ఒక పరిశ్రమ ఆధారపడి వుంది అనేదానిని కాదనడానికి వీలులేదు. ఈ థియేటర్స్ ద్వారా రాష్ట్రంలో కొంతమందికి భవిష్యత్తు ఏర్పడింది. దీని ద్వారా రాజకీయాలలో పైకి వచ్చిన విషయం తెలుసు. అవసరం వున్నంతవరకు గంగమ్మ, అవసరం తీరిన తరువాత పింగమ్మ అన్నట్లు శ్లాబ్ సిస్టమ్ ఈ రోజున పెట్టి యిబ్బందిపాలు చేయడం మంచిది కాదు. వేరే రాష్ట్రాలలో థియేటర్స్ నిర్మాణానికి ప్రోత్సాహమిస్తున్నారు. మన రాష్ట్రప్రభుత్వం మండలానికొక థియేటర్ అని ఒక కార్యక్రమాన్ని పెట్టారు. ఎన్ని కట్టారో తెలియదు. హైదరాబాదు నగరంలోనే కోట్లు ఖర్చుపెట్టి కట్టిన ప్రభాత్ టాకీసులను నష్టం వస్తున్నదని పడగొడుతున్నారు. సికింద్రాబాద్‌లోని ప్యారడైజ్ మూసివేశారు చిత్రాటాకీసును, బసంత్ టాకీసును మూసివేశారు. చాలా థియేటర్లను పెళ్ళిళ్ళకుయిస్తున్నారు. మంత్రిగారిని 8 ప్రశ్నలు అడుగుతాను వాటికి సమాధానం చెప్పాలని కోరుతున్నాను. శ్లాబ్ సిస్టమ్‌ని ప్రవేశపెట్టవద్దు, దానివల్ల దెబ్బతింటారని, నష్టపోతారని అందరము చెప్పాము. వినకుండా చేశారు. 1. శ్లాబ్ సిస్టమ్ ప్రవేశపెట్టకముందు సినిమా థియేటర్లపై పాత రేటుక్రింద యెన్ని కోట్ల రూపాయల ఆదాయం వచ్చేది? శ్లాబ్ సిస్టమ్‌ని ప్రవేశపెట్టిన తరువాత ఇప్పుడు యెంత ఆదాయం వస్తోంది? అంతకుముందు యెన్ని థియేటర్స్ ఉన్నాయి? తరువాత

యెన్ని కట్టారు ? శ్లాబ్ సిస్టమ్ వచ్చిన తరువాత టాక్స్ కట్టలేక యెన్ని మూతపడ్డాయి ? శ్లాబ్ సిస్టమ్ వచ్చిన తరువాత యెన్ని కోట్ల రూపాయలు బకాయి వున్నారు ? ఈ బకాయిలను కట్టలేని పరిస్థితి వున్న మాట వాస్తవమా ? వారికి సహాయం చేయడానికి యేమి చేస్తున్నారు ? మూసి వేసినందువల్ల ఎంతమంది ఉపాధిని కోల్పోయారు ? వారికి ప్రభుత్వం తరపున ఉపాధి కల్పించే సంకల్పం వుందా ? శ్లాబ్ సిస్టమ్‌ని ప్రవేశపెట్టిన తరువాత యాజమాన్యం దెబ్బతింది. ఎంప్లాయీస్ దెబ్బతిన్నారు. వీరందరిని ఆదుకోడానికి ఆలోచిస్తున్నారా ? ఈ ప్రశ్నలకు జవాబు చెబుతూ ఈ శ్లాబ్ సిస్టమ్ గూర్చి పునరాలోచించాలి. ఇప్పటికైనా మించిపోలేదు. దీనిని పరిచేస్తే కొన్ని లక్షలమందికి జీవనోపాధిని కల్పించిన వారమవుతాము. మూడు పువ్వులు ఆరు కాయలుగా చేయవలసివుంది. పునరాలోచించి పాత పద్ధతి ప్రకారం కట్టుదిట్టముగా అమలు చేయడానికి ఒక మెషినరీని పెట్టి చేయవలసివుంది.

శ్రీ మహమ్మద్ రజబలి (సుజాతనగర్) :— శ్లాబ్ సిస్టమ్‌ని ప్రవేశ పెట్టిన తరువాత కొంతమంది సేవ్ అయినా చాలమంది దివాలా తీసివున్నా రనేది సత్యము. ఆలోచనో, అనాలోచనో, ఈ పలహా యెవరు యిచ్చారో ? పన్ను ఎక్కువగా రాబట్టుకోవాలనేది ఉద్దేశ్యం. కాని అది సెవరేవకకోగా కొంతమందిమీద వగ సాధించడానికి ఈ నిర్ణయం చేశారు. అనే ఆరోపణ కోకొల్లలుగా వచ్చిందనేదానిని త్రోసిపుచ్చడానికి వీలులేదు. దీనిలో వున్న యిబ్బందిని చూసి నిరసించాము. దీని తోతుపాతులలోకి వెళ్లినా, వెళ్ళక పోయినా మొత్తంమీద పునరాలోచించవలసిన అవసరం వచ్చింది. లేకపోతే మన సోర్స్ ఆఫ్ ఇన్‌కమ్ తగ్గే అవకాశముంది. పునరాలోచించి, కర్తవ్యబద్ధం చేసి ఎంటర్‌టెయిన్‌మెంట్ అట్లాగే కొనసాగి ఈ థియేటర్స్ దీర్ఘకాలంగా ముందుకు పోవడంద్వారా రాష్ట్రాభివృద్ధికి ఆదాయం వచ్చేట్లు వుండాలని మనవిచేస్తున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు :— శ్లాబ్ సిస్టమ్‌ని ప్రవేశపెట్టినపుడు ఎగ్జిబిటర్స్‌ద్వారా రావలసిన మొత్తము పన్ను వసూలు కావడం లేదు. ఎగవేత జరుగుతోంది. ఈ ఎగవేతను ఏ విధంగా అరికట్టాలనే ఆలోచనతో అనాడు సినిమా రంగానికి సంబంధించిన పెద్దలతో సంప్రదింపులు చేసి శ్లాబ్ సిస్టమ్‌ని ప్రవేశపెట్టడం జరిగింది. కొంతమంది సభ్యులు చెప్పినట్లు అనాడు ఈశ్లాబ్ సిస్టమ్‌ని ప్రవేశపెట్టినప్పుడు చాలమంది ఆందోళనను వెలిబుచ్చడం జరిగింది. ఈ శాసనం చేసినపుడు ఒక హామీని యివ్వడం జరిగింది. 3 సంవత్సరాల తరువాత దీనివల్ల వచ్చే లాభనష్టాలను పరిశీలించి పునరాలోచిస్తామని మంత్రి గారు హామీని యివ్వడం జరిగింది. మిత్రులు సమరసింహారెడ్డిగారు చెప్పినట్లు శ్లాబ్ సిస్టమ్ ప్రవేశపెట్టిన తరువాత ఆదాయం ఎంత పెరిగింది ? 1, 2 కోట్లు పెరిగినా ఇన్‌డైరెక్ట్ ఎఫెక్ట్ ఎంతమంది నిరుద్యోగులయినారు ?

సినిమా ప్రొడక్షన్ యెంత తగ్గింది ? అలోచిస్తే అర్థమవుతుంది. ఇండైరెక్టె ఫెక్ట్ యెంత వుంటనేది ప్రభుత్వం దృష్టిలోకి తీసుకోవాలి.

ఈ శ్లాబ్ సిస్టమ్ ప్రవేశపెట్టినప్పటినుండి కొన్ని పెద్ద కేంద్రాలలో ప్రతిఫలం పొందుతున్న మాట వాస్తవమే. కొందరు సినిమా హాల్ ఓనర్స్ తీసుకువచ్చిన వత్తిడి వల్ల ఇది తీసుకువచ్చారేమోనన్న సందేహం కొందరిలో వుంది కనుక దీనిని పునరాలోచించవలసి వుంటని మనవి చేస్తున్నాను. 2½ వేల జనాభా కంటే తక్కువ వున్నచోట శ్లాబ్ సిస్టమ్, ఆ పైన జనాభా వున్నచోట పర్సంటేజ్ సిస్టమ్ పెట్టేటట్లుగానైనా ఈ విషయాన్ని పునరాలోచించి నిర్ణయం తీసుకోవాలని మనవిచేస్తున్నాను. పన్ను యెగవేసే వారిని కఠినంగా శిక్షించే చర్యలు తీసుకోండి. కనుక శ్లాబ్ సిస్టమ్ విషయంలో పునరాలోచించకపోతే ఇటు పున రాష్ట్రానికి, అటు సినిమా రంగానికి నష్టం కలిగే పరిస్థితులు వున్నాయి కనుక శ్లాబ్ సిస్టమ్‌కు పర్సంటేజ్ సిస్టమ్‌కు రెంటికి అవకాశం వుండేట్లుగా నిర్ణయం తీసుకొంటే బాగుంటుందనీ, ఈ విషయాన్ని పునరాలోచించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జె. చిత్తరంజన్ దాస్ :— అధ్యక్షా! శ్లాబ్ సిస్టమ్ వల్ల సినిమా హాల్స్‌కు నష్టం వస్తున్నదని సభ్యులు చెప్పారు. టాక్స్ వసూలు చేయటానికి అనేక మార్గాలు వున్నాయి. వాటి ద్వారా వసూలు చేసుకోవచ్చు. సినిమా రంగం దెబ్బ తినటానికి ముఖ్య కారణం ముఖ్యమంత్రిగారు సినిమా రంగా న్నుండి బయటకు రావడమే. ముఖ్యమంత్రిగారు, వారి బంధువులు, స్నేహితులు సినిమా రంగాన్ని గుత్తాధికారంగా తీసుకొని కోట్ల రూపాయలు లాభాలు గడిస్తున్నారుగాని మామూలు ప్రొడ్యూసర్‌కు లాభాలు రావడంలేదు. పెద్ద పెద్ద ప్రొడ్యూసర్స్ వారం పది రోజులు నడిచిన తరువాత కూడా లాభాలు సంపాదిస్తుంటే చిన్న ప్రొడ్యూసర్స్ నష్టపడుతున్నారు. చిన్న ప్రొడ్యూసర్స్, ఇతరులు పైకి రాకూడదనే ఉద్దేశ్యంతో అంతా తమ బంధు వులు, తమ మిత్రులు పైకి రావాలని ముఖ్యమంత్రిగారు చేసిన పని ఇది. ధనవంతులు, బంధువులు తప్ప మిగిలిన చిన్న ప్రొడ్యూసర్స్ సినిమా రంగంలో వుండకూడదు అన్న ఉద్దేశ్యంతో శ్లాబ్ సిస్టమ్ పెట్టారు. ఇందువల్ల సినిమా రంగం దెబ్బతింటున్నది. టాక్స్ వసూలు చేసుకోటానికి మార్గాలు చాలా వున్నాయి కనుక వాటిని అన్వేషించాలని కోరుతూ సెలవు తీసు కుంటున్నాను.

శ్రీ కె. కళావెంకటరావు :— అధ్యక్షా ! వినోదపన్ను చట్టం స్వరూ పాన్ని సరళీకరించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ఫిలిం ఛాంబర్స్ ఆఫ్ కామర్స్, ప్రదర్శనదారుల సంఘం, సినిమా నిర్మాతలవంటి వారితో, వివిధ స్థాయిలలో సవివరంగా చర్చించిన మీదట టికెట్ల ప్రాతిపదికపై స్థాయి లలో సవివరంగా చర్చించిన మీదట టికెట్ల ప్రాతిపదికపై అప్పుడు వున్న పన్ను స్థానే శ్లాబ్ పద్ధతి ద్వారా పన్ను విధించే పద్ధతిని 23-3-1984 తేదీ

నుండి ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. (ప్రతి ప్రదర్శనకు వెరశి వసూలు మొత్తంపై శాతంగా పన్ను) ముందుగా నిర్ణయించిన ప్రదర్శనల సంఖ్యను బట్టి వసూలు వెరశి మొత్తంపై శాతంగా ప్రతి వారం పన్ను మొత్తాలను చెల్లించే సదుపాయాన్ని కల్పిస్తూ పై నిర్ణయం తీసుకోవడమైంది. శ్లాబ్ పద్ధతిపై పన్ను చెల్లింపు విధానం 1984-85 నుండి అమల్లో వుంది. జనాభా, స్థానిక ప్రాంతాల ఆర్థిక స్థోమత ఆధారంగా ఈ శ్లాబ్ రేటు పన్ను విధించడం జరిగింది. సదుపాయాలను బట్టి థియేటర్లను వర్గీకరించడమైంది.

1986-87 సంవత్సరంతో సహా శ్లాబ్ పద్ధతి ప్రవేశ పెట్టిన తరువాత ప్రతి సంవత్సరం రాబడి పెరుగుతూ వచ్చింది. అది ఈ క్రింది విధంగా ఉంది.

సంవత్సరం	వాస్తవంగా వసూలైన రాబడులు
	(రూ. కోట్లలో)
1982-83	28-48
1983-84	34-81
1984-85	40-49
1985-86	43-58
1986-87	44-99

1984-85, 1985-86, 1986-87 సంవత్సరాలలో రాష్ట్రంలోని థియేటర్ల మొత్తం సంఖ్యకు సంబంధించిన సమాచారం ఈ క్రింది విధంగా ఉంది.

	1984-85	1985-86	1986-87
ప్రారంభ సంఖ్య	2234	2250	2322
మూసివేసిన థియేటర్లు	70	66	74
మిగిలినవి	2164	2184	2248
కొత్తగా ప్రారంభించిన థియేటర్లు	82	138	154
మొత్తం సంఖ్య	2250	2322	2402

పై వివరణ దృష్ట్యా, 1984-85, 1985-86, 1986-87 సంవత్సరాలలో ఏ సంవత్సరంలో కూడా రాష్ట్రంలో థియేటర్ల మొత్తం సంఖ్యలో యెటువంటి తగ్గుదల యేర్పడ లేదని ప్రతి సంవత్సరం మూతపడిన థియేటర్ల కంటే, కొత్తగా ప్రారంభించిన థియేటర్ల సంఖ్య పెరిగింది.

అందుమూలంగా, వినోదపుపన్ను శ్లాబ్ పద్ధతిని మదింపు చేయాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నది.

(Smt. Y Seethadevi in the Chair)

ఇంతకు ముందు యీ శ్లాబ్ సిస్టం పెట్టినప్పుడు మూడు సంవత్సరాల తరువాత మళ్ళీ పరిశీలిస్తామని అప్పుడే చెప్పడం జరిగింది. ఇప్పుడు అదే

విధంగా — మూడు సంవత్సరాలు జరిగింది — యీ పద్ధతి మీద పునరాలోచన జరిగే దాని మీద చర్య తీసుకుంటామని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ యం. ఓంకార్ :— పునరాలోచన చేయడానికి హడావిడి పడకుండా ఏదైనా ఒక నిపుణుల కమిటీని — అధికారులతో అనధికారులతో కలిపి — వేస్తారా ? కనీసం వారు నెల రోజులు అయినా చర్చ జరిపి రిపోర్టు యిచ్చేట్లు యేర్పాటు చేస్తారా ? 11-00 a.m.

శ్రీ డి. కె. నమరసింహారెడ్డి :— ఇప్పుడు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ వారు, థియేటర్సు ఓనర్సు ఎసోసియేషన్‌వారు దీని గురించి డీటెల్డ్ రిప్రజంటేషను ప్రభుత్వానికి యిచ్చారు — ఏ పద్ధతిలో చేస్తే బాగుంటుందనేది, అటు ప్రభుత్వానికి నష్టం లేకుండా లాభం వచ్చే విధంగా, యిటు థియేటర్సు మూతపడకుండా యిండస్ట్రీ సర్‌వైవ్ కావడానికి — ఆ రిప్రజంటేషనులో వారు కోరిన ప్రకారము చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా వుందా ? 84 నుండి సినిమా ఎంటర్‌టైన్‌మెంట్, టికెట్ రేట్సు యెంత పెంచారనేది చూచుకుంటే, ఆ పెరుగుదలతో చూస్తే యీ వ్యవహారం అర్థం అవుతుంది. ధరలు పెంచి యిబ్బంది కలిగించి జనం సినిమా చూడడానికి వీలులేకుండా పోయింది. అందువల్ల పాత ధరలనే తీసుకువచ్చే చర్య తీసుకుంటారా ?

శ్రీ కె. కళా వెంకటరావు :— స్లాబ్ పద్ధతి ప్రవేశపెట్టేటప్పుడు అన్ని వర్గాలకు సంబంధించిన వారు యిచ్చిన రిప్రజంటేషన్సును పరిశీలించి నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఇప్పుడు మూడు సంవత్సరాలు అయింది. అన్ని వర్గాలకు సంబంధించిన వారు రిప్రజంటేషన్సు యిచ్చారు. ప్రభుత్వం వాటిని మదింపు చేస్తుంది, దాని ప్రకారం నిర్ణయం తీసుకుంటుందని మనవి చేస్తున్నాను. ఇది ఏ వర్గం కొరకో ఏ వ్యక్తి కొరకో చేస్తున్నారని కొంత మంది గౌరవ సభ్యులు మాట్లాడడం జరిగింది. వారికి సంబంధించి యితర రాష్ట్రాలలో వున్నవాటికి వారి తాలూకు వారు చేస్తున్న విషయాలను ఇక్కడ అంటగట్టడం మంచిది కాదని మనవి చేస్తున్నాను.

శ్రీ వి. శ్రీరాములు :— ఇప్పుడున్న పరిస్థితులలో మూడు సంవత్సరాలు అయింది, మళ్లీ మదింపు చేస్తున్నామని చెప్పడం జరిగింది — అది సంతోషం. కాని నేను ముందే స్పష్టంగా మనవి చేశాను. ఇప్పుడున్న పరిస్థితులలో రాష్ట్రములో థియేటర్సు మూతపడుతున్న, దృష్ట్యా నట్టాలలో, గ్రామాలలో వున్న థియేటర్సు సీటింగు కెపాసిటీని రెడ్యూస్ చేయడానికి ప్రభుత్వం పరిశీలించాలని మనవి చేస్తున్నాను. మేము నడువలేము, ధరలు పెరిగిపోయినవి, టికెట్సు రేట్సు పెరిగిపోయినవి వచ్చేవారు లేరు అని చెప్పినా సీటింగు కెపాసిటి ప్రకారము కట్టవలసి వస్తుందని వారుఅంటున్నారు. అందుకని వారు సీటింగు కెపాసిటి తగ్గించాలని అప్లికేషను పెట్టుకున్నప్పుడు తగ్గించాలని కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీపాదరావు :— వారు శ్లాబ్ సిస్టం పెట్టి, టాక్స్ యింటర్ డ్యూస్ చేసిన తరువాత లాభాలు నష్టాలు చెప్పమంటే చెప్పారు. అయితే 82-83 లో శ్లాబ్ సిస్టం లేదు. కాని ఆ సంవత్సరములో వసూలైన రాబడి 29-48 కోట్లు అని చెప్పారు. 83-84లో 34-81 కోట్లు అన్నారు. 23-3-84 నాడు శ్లాబ్ సిస్టం పెట్టారు. అది తీసుకురాక ముందు పాతరేట్ను మీద 5కోట్లు పెరిగింది. శ్లాబ్ పెట్టిన తరువాత పెరిగిన రేటు చూస్తే ఒక్కొక్క సంవత్సరములో ఒక్కొక్క కోటి మాత్రము పెరిగినది. టాక్స్ రేట్ పెంచిన తరువాత లాభము కనబడడం లేదు. పోతే నిపుణుల కమిటీని ఎవరితో వేశారు ? రెండవది. ఓల్డ్ సిస్టం మేంటేన్ చేస్తారా ?

శ్రీ కె. కళా వెంకటరావు :— మూడు సంవత్సరాలు అయింది, మళ్ళీ పరిశీలించడం జరుగుతుంది, దాని మీద చర్య తీసుకుంటామని మనవిచేశాను. త్వరగా, నెల రోజుల్లో చర్య తీసుకుంటామని మనవి చేస్తున్నాను. శ్రీరాములుగారు సీటింగు కెపాసిటిని తగ్గిస్తారా అని అడిగారు యెవరైనా అప్లికేషను పెట్టుకుంటే— దాని తోపాటు యిది పరిశీలించి దీని విషయములో కూడ చర్య తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

శ్రీ బద్దం భాస్కరెడ్డి :— మూడు సంవత్సరాలు అయిన తరువాత ప్రభుత్వం పునరాలోచన చేస్తున్నదనే విషయం చూస్తే భర్త చనిపోయి భార్య విధవరాలు అయిన తర్వాత బుద్ధి తెచ్చుకున్న పద్ధతిలాగా కనబడుతున్నది. అసలు మొదట యీ స్లాబ్ సిస్టం పెట్టకూడదని చెబితే పెట్టిన తరువాత యీనాడు నష్టాలు వస్తుంటే లాభాలు వస్తున్నాయని చెప్పడం సత్య దూరమైన విషయం. మన జాతీయ సంపదతో యీనాడు యెంతో కష్టపడి కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి కట్టిన ప్రభాత్, బసంత్‌లాంటివి మూతపడిపోయినవి. ఈ థియేటర్లు మూతపడడానికి కారకులు ఎవరు ? శ్లాబ్ పద్ధతి కావాలనే ఎగ్జిబిటర్సుకు పెట్టండి. కాని ఎవరైతే దానికి అభ్యంతరం చెబుతారో అలాంటి వారికి యింతకు ముందు పున్న విధానం ప్రవేశపెట్టడానికి పునరాలోచన చేస్తారా ? లేకపోతే ఎగ్జిబిటర్స్, ఫిల్మ్ ఛాంబరువారు కోరిన విధంగా నిపుణుల కమిటీని వేసి సినిమా యిండస్ట్రీకి మేలు కలగకుండా చూస్తారా ?

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి :— అధ్యక్షా! తమద్వారా మంత్రిగారిని రెండు ప్రశ్నలు అడుగుతున్నాను. 1. పట్టణ చుట్టుప్రక్కల ఉన్న థియేటర్లు ఈ శ్లాబ్ సిస్టంవల్ల ఎక్కువుగా నష్టపోతున్న విషయం మీదృష్టిలో ఉందా ? అందువల్ల పరిమితి విధించి ఇంత దూరంనుంచి ఉన్నటువంటి థియేటర్సు అన్నీ ప్రక్కన పల్లెటూర్ల ప్రాంతంలో ఉన్న థియేటర్లుగా గుర్తించడానికి చర్యలు తీసుకుంటారా ? 2. సామాన్యునికి అతిప్రధానమైన వినోద సాధనంగా ఉన్న ఈ థియేటర్లలో తక్కువ ధర టికెట్సు అంటే రూపాయి, రూపాయిన్నర ఉండే టికెట్సు సీట్ల సంఖ్యను అతితక్కువగా

ఉంచడంవల్ల ఆ సామాన్యునికి అందుబాటులో లేని విషయం మీ దృష్టికి వచ్చిందా ? కనుక తక్కువ స్థాయి టికెట్ల సీట్లు పెంచడానికి మీరు ఏమైనా చర్యలు తీసుకొనడానికి ఆలోచిస్తారా ?

శ్రీ కళా వెంకటరావు :— స్లాబ్ సిస్టం ప్రవేశపెట్టిన తరువాత ఈ సీట్లు తగ్గించాలనేడటువంటి ప్రతిపాదనలు అనేకమైనవి వస్తున్నాయి. దానివల్ల వ్యాంబీజి తగ్గిపోతుంది కనుక దానిలో కొన్ని రిస్ట్రిక్షన్స్ పెట్టడం జరిగింది, అది వాస్తవమని మనవిచేస్తున్నాను. ఎగ్జిబిటర్స్ కాని ప్రొడ్యూసర్స్ కాని అన్ని వర్గాలకు సంబంధించినవారు ఇచ్చిన రిప్రజంటేషన్స్ మీద అప్పుడు పరిశీలించడం జరిగింది. ఇప్పుడు కూడా అన్ని వర్గాలవారు ఇచ్చినటువంటి రిప్రజంటేషన్స్ను పరిశీలించి దీనిమీద నిర్ణయం తీసుకుంటామని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

Mr. Chairman :— Question 304 and calling attention are postponed for tomarrow and the House is adjourned for half-an-hour.

(The House then adjorned at 11-15 a.m for Coffee break)

The Assembly re-assembled at 11-30 a.m.
(Mr. Deputy Speaker in the Chair)

PAPERS LAID ON THE TABLE

Mr. Deputy Speaker :— All the papers to be laid on the Table of the House and the Reports to be placed on the Table are deemed to have been laid on the Table.

28 the Annual Report of Republic Forge Co. Ltd. For 1985.

"A copy of 28th Annual Report for 1985-86 for Republic Forge Company Limited together with the Audit Report and Comment of the Comptroller and Auditor—General of India, in compliance with Section 619-A(3) of the Indian Companies Act, 1956."

12th Annual Report of Sponge Iron India Limited For 1986-87

"A copy of the 12th Annual Report for 1986-87 of Sponge Iron India Limited together with the Audit Report and Comments of the Comptroller and Auditor General of India, in compliance with section 619-A (3) of the Indian Companies Act, 1956."

Notifications under Andhra Pradesh Gram Panchayats Act, 1964.

"Copies of the following notifications with which certain rules have been made as required under Sub-section (5) of Section 217 of the Andhra Pradesh Gram Panchayats Act, 1964 and Sub-section (2) of Section 92 of the Andhra Pradesh Mandala Praja Parishads, Zilla Praja Parishads and Zilla Abhivrudhi Sameeksha Mandals Act, 1987."

S.No.	G. O. No. and Date	Date of publication in the Gazette
(1)	(2)	(3)
1.	G.O. Ms. No. 647, PR&RD (Mandals-I) Department, dt. 18-11-1987.	19-11-1987
2.	G.O. Ms. No. 507, PR&RD (Mandals-I) Department, dt. 29-8-1987.	1-9-1987
3.	G.O. Ms. No. 508, PR&RD (Mandals-I) Department, dt. 29-8-1987.	1-9-1987
4.	G.O. Ms. No. 533, PR&RD (Mandals-I) Department, dt. 14-9-1987.	15-9-1987
5.	G.O. Ms. No. 539, PR&RD (Mandals-I) Department, dt. 17-9-1987.	20-9-1987
6.	G.O. Ms. No. 540, PR&RD (Mandals-I) Department, dt. 17-9-1987.	20-9-1987
7.	G.O. Ms. No. 543, PR&DR (Mandals-I) Department, dt. 18-9-1987.	20-9-1987
8.	G.O. Ms. No. 698, PR&RD (Mandals-I) Department, dt. 8-12-1987.	9-12-1987

G.O. Ms. No. 316, IRR&CAD (Drainage) Department, dt. 3-10-1987

"A copy of the Andhra Pradesh (Non-Delta Area) Drainage Cess (Levy and Collection) Rules, 1986 issued in G.O. Ms. No. 316, IRR and C.A.D. (Drainage) Department, dated 3rd October, 1987 as required under Sub-Section (2) of section 14 of the Andhra Pradesh (Non-Delta Area) Drainage Cess Act, 1986."

G.O. Ms. No. 707, HMA&UD (Elections) Department, dt. 10-8-1987

"A copy of amendments issued to the Andhra Pradesh Municipalities (Payment of Honorarium to the Chairman, Vice-Chairman and Councillors and including Ex-Officio Councillors) Rules, 1965 issued in G.O. Ms. No. 707, HMA&UD (Elections) Department, dt. 10-8-1987 as required under Sub-section (4) of Section 326 of the Andhra Pradesh Municipalities Act, 1965."

G. O. Ms. No. 450, MA., dt. 24-3-1987.

"A copy of the amendment issued to the Andhra Pradesh Municipalities (Conduct of Election of Vice-Chairman) Rules, 1986 issued in G. O. Ms. No. 450, M.A , dt. 24-3-1987 as required under Sub-section (4) of the Andhra Pradesh Municipalities Act, 1965."

G. O. Ms. No. 97, S. W. Department, dt. 2-5 1986

"A copy of G. O. Ms. No. 97, S.W. Department, dt. 2-5-1986, annulling the Orders of the Andhra Pradesh Administrative Tribunal as required under clause (6) of Article 371-D of the Constitution of India."

PAPERS PLACED ON THE TABLE :

Report on the Decisions of the Business Advisory Committee on 16-12-87.

"A copy of the Report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 16th December, 1987."

Presentation of the Report of the House Committee to Examine the Matter Relating to Occupation of Government Poramboke Lands by Saibaba Textile Mills, Amadalavalasa.

"The Report of the House Committee to examine the matter relating to occupation of Government Poramboke lands by Saibaba Textile Mills, Amadalavalasa."

GOVERNMENT BILLS

(1) Andhra Pradesh Official language (Amendment) Bill, 1987

Mr. Deputy Speaker :— I now request the Honourable Chief Minister to move the Bill.

Sri P. Mahendranath :— Sir, with your permission, I beg to move :

"That leave be granted to introduce the Andhra Pradesh Official language (Amendment) Bill, 1987."

Mr. Deputy Speaker :— Motion moved.

శ్రీ సి. నర్సిరెడ్డి :— అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్. ముఖ్యమంత్రి సభలో కూర్చుని వున్నప్పుడు, ఆన్ బిహాఫ్ ఆఫ్ అని ఆర్థిక మంత్రి మూవ్ చేయడం సబబు కాదు. వారు ఎక్కడైనా వెళితే, సభలో లేకపోతే, ఇతర మంత్రులు మూవ్ చేయవచ్చు.

శ్రీ ఎన్.టి. రామారావు :— అధ్యక్షా, గౌరవ సభ్యులు చేసిన సూచన విన్నాను. ఇది ఆఫ్టరాల్ ఇంట్రడక్షన్, నా అనుమతితోనే ఇంట్రడ్యూస్ చేశారు. ఆయన తొందరపడి ఏమీ చేయలేదు. ఐ యామ్ వెరీ సారీ. నేను చెప్పాననే వారు చేశారు.

(Pause)

The question is :

"That leave be granted to introduce the Andhra Pradesh Official Language (Amendment) Bill, 1987."

The Motion was adopted and the Bill was introduced.

Andhra Pradesh State Handloom Weavers Co-operative Society Limited (Merger of Certain Co-operative Societies) (Amendment) Bill, 1987.

Sri K. Ramachandra Raju :— Sir, I beg to move :

"That leave be granted to introduce the Andhra Pradesh State Handloom Weavers Co-operative Society Limited (Merger of certain Co-operative Societies) (Amendment) Bill, 1987."

Mr. Deputy Speaker :—Motion moved.

(Pause)

The question is :

"That leave be granted to introduce the Andhra Pradesh State Handloom Weavers Co-operative Society Limited (Merger of certain Co-operative Societies) (Amendment) Bill, 1987."

The Motion was adopted and the Bill was introduced.

SHORT DISCUSSION ON CYCLONE AND DROUGHT SITUATION IN THE STATE

శ్రీ సి. నర్సిరెడ్డి :— అధ్యక్షా, ఈ కరువు పైన నిన్నటి నుంచి సభలో చర్చ జరుపుతున్నారు. ఆ విషయాలు మనం అంచనం వింటూనే వున్నాము. ఈ నోటు ఒకటి కరువు పైన ఈ సభకు అందించడం జరిగింది. కానీ దురదృష్టవశాత్తు ఈ నోటులో మన రాష్ట్రంలో వున్న కరువు గురించి, కరువు పరిస్థితి గురించి, ప్రభుత్వం ఆ కరువును ఏవిధంగా ఆదుకుంటున్నది అన్న విషయం గురించి ఏమీ చెప్పలేదు. వర్షం ఎంత తక్కువ వుంది, పంటలు ఏ మేరకు దెబ్బతిన్నాయి, రైతాంగం ఏ మేరకు దెబ్బతింది అనే విషయం ఈ నోటులో ఎక్కడా పొందుపరచలేదు. చాలా విచారకరము. అవన్నీ అందించినట్లయితే మనందరికీ ఒక అవగాహన ఏర్పడేందుకు, మనం మాట్లాడుకునేందుకు వీలు వుండేది. మన ఆంధ్రప్రదేశ్‌లో చాలాపు నాలుగు సంవత్సరాల నుంచి కరువు ఎదుర్కొంటున్నాము. ఈ రాష్ట్రం కరువు కబంధహస్తాలలో చిక్కుకు పోయింది. రైతాంగం దినదినానికి అడుగంటిపోవడమే కాకుండా పర్ కేపిటా ఇన్‌కమ్ కూడా తగ్గిపోయే పరిస్థితి వుంది. మేమంతా భగవంతుణ్ణి నమ్మేవారం కాబట్టి ఒక మాట చెప్పాలి. ధర్మం నశించినప్పుడో, నీతి నశించినప్పుడో, అవినీతి పెరిగినప్పుడో, ప్రకృతికి కోపం వచ్చినప్పుడో ఇటువంటివి సంభవిస్తుంటాయని చెపుతారు. ఈరోజు ఆంధ్రప్రదేశ్‌లో ధర్మం లేకుండా పోయిందా ? నీతి లేకుండా పోయిందా ? నాలుగు సంవత్సరాలుగా కరువుతో మలమలా మాడిపోతున్నామంటే ప్రభుత్వం కూడా ఒకసారి వెనక్కు తిరిగి చూసుకోవాలి. భగవంతుడి మీద నమ్మకం వుండి సరిదిద్దుకుంటే బాగుంటుంది. నేను తెలుగుదేశం వారే న్యాయం పదులుకొన్నారు, అన్యాయంగా వున్నారు అని అనడం లేదు. మొత్తం దేశంలోనే ఇలాంటి పరిస్థితి వుంది. కాంగ్రెసు వారు కూడా ఇలాగే వున్నారా ? ఏమో మరి. ప్రజల సంక్షేమంకోసం వుండే ప్రభుత్వాలు ఏమి తప్పు చేస్తున్నామో చూసుకుని, సరిదిద్దుకుంటే భగవంతుడు, ప్రకృతి యొక్క దయ కలిగి, మళ్లీ మనం సుభిక్షంగా ఉండడానికి అవకాశం వుంటుంది. కరువు ప్రకటించిన తరువాత, ఈ నాలుగు సంవత్సరాలు గడిచిన తరువాత, ముఖ్యమంత్రి హెలీకాప్టర్ తీసుకుని రాష్ట్రం అంతటా తిరగడం జరిగింది.

11-40 a.m. ఏ ప్రాంతం యే విధంగా వుంది ? ఎక్కడ కరువు పరిస్థితులు వున్నాయి ? ఆ తర్వాత రైతాంగం పంటలు యే విధంగా పోయినాయి వీటన్నిటిని చూడడానికి ముఖ్యమంత్రిగారు రాష్ట్ర పర్యటన జరిపినారు. వీరు జిల్లాలు చాలావరకు చూసినారు. ఆ సందర్భంలో జిల్లాలు చూసినప్పుడు

ఆ ప్రాంతం వారు మలమల మాడిపోతున్నారనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి గారు అక్కడికక్కడే గ్రాంటులను మంజూరు చేస్తూ కరువు నివారణ కోసం కొన్ని కోట్ల రూపాయలు మంజూరు చేసిన విషయం మనందరికీ తెలుసు. కాని దురదృష్టం ఏమిటంటే యీ నోటు మాకు యిచ్చినారు. ఈ నోటులో వారు అక్కడకు వెళ్ళినప్పుడు ఎన్ని కోట్ల రూపాయలు మంజూరు చేసినారు? దానికి ఎన్ని కోట్లు విడుదల చేసినారు, తర్వాత వాటిని ఏ మేరకు ఖర్చు పెట్టినారో అనే విషయం యివ్వవలసిన అవసరం వుంది. అది వారికి జ్ఞప్తికి రాలేదా? అన్నది మాకు అర్థం కాలేదు. ఇప్పటికయినా జవాబు చెప్పేటప్పుడు మీరు మంజూరు చేసిన డబ్బు ఎంత? అందులో విడుదల చేసింది ఎంత? దానిలో ఖర్చు అయింది యెంత, ఆ ఖర్చు అయిన దానిలో రైతాంగానికి దానివల్ల యెంత లాభం అనేది చెబితే కొంతయినా ఉపయోగంగా వుంటుంది. ఈ సందర్భంలో 4, 5 నెలల క్రితం వారు యే అప్పులు కోఆపరేటివ్స్ ద్వారా రైతాంగానికి యిచ్చినారో ఆ అప్పులకు 5 వర్సంటు సబ్సిడీ యివ్వాలని ప్రభుత్వం ఒక జీ. ఓ. చేసినారు. ఆ జీ. ఓ, జీ. ఓ గానే మిగిలి పోయింది. ఇప్పటివరకు ఆ జీ. ఓ. అమలులోకి రాలేదు. రైతాంగానికి 5 వర్సంటు సబ్సిడీ యివ్వవలసి వున్నది యింతవరకు జరగకుండా పోతోందనే విషయం ప్రభుత్వం గమనించి దానిని అమలులో పెట్టడానికి ప్రయత్నం చేస్తే రైతాంగానికి కొద్దోగొప్పో లాభం కల్గుతుందని మనవిచేస్తున్నాను. రైతాంగానికి కోఆపరేటివ్ సొసైటీస్ ద్వారా అప్పులు యిచ్చినప్పుడు, ఇన్సూరెన్స్ వారు ఇన్సూరెన్స్ ప్రీమియం క్రింద ఒకటిన్నర వర్సంటు అంటే ప్రతి 100 రూపాయలకు రూపాయిన్నర కట్ చేసుకొని ప్రీమియం కట్టుకుంటున్నారు. కాని దురదృష్టం యేమిటంటే ఈ రైతాంగం ఈనాడు భృతికి యిబ్బంది పడుతూ ఉన్నా కాని అప్పులు వసూలు చేయడంలో వెనుకాడడం లేదు. రైతుకు పంట పండినా పండకపోయినా ఇన్సూరెన్స్ వారు ప్రీమియం కట్టమని, రైతుకు జరిగిన నష్టాన్ని వారు గుర్తించి ఆదుకోవడం గాని ఎక్కడా జరగడం లేదని, ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. ఇది మన రాష్ట్ర ప్రభుత్వం చేతిలో లేదు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం పైన వత్తిడి తీసుకొని రావలసిన అవసరం వుంది. కేంద్రంలో కాంగ్రెసు ప్రభుత్వం వుంది. ఇది వారి చేతిలో వుంది. కనుక కేంద్రం యొక్క దృష్టిని యిటు వైపు మరల్చి ఈ రైతుకు ఏ విధంగా లాభం చేకూర్చుతున్నామనేది ఆలోచన చేస్తే బాగుంటుంది. కాంగ్రెసు వారు యీ ప్రభుత్వం మాది కాదు, అని దీనిని వట్టించుకోకుండా రైతులు పీడించబడని అని అనుకుంటే అది సరియైన పద్ధతి కాదు. ఈ విషయంలో ముఖ్యంగా రైతాంగానికి మండల్ యూనిట్‌గా చేసినారు. మొత్తం మండలంలో ఈ క్రాప్ ఫెయిల్ అయితే పంట పండక పోతే అప్పుడు ఇన్సూరెన్స్ రైతును ఆదుకోవడానికి వస్తారు. అది సమంజసం కాదు. ఆ విధంగా కాకుండా గ్రామాన్ని యూనిట్‌గా తీసుకోవాలి. గ్రామంలో పంటలు పోతే అక్కడ వారిని ఆదుకోవడానికి ఇన్సూరెన్స్ వారు కూడా

ముందుకు వస్తే తప్ప రైతుకు యే విధంగానూ లాభం కలగదు. అది లేనప్పుడు రైతుకు అప్పు యిచ్చినప్పుడు తప్పనిసరిగా ఈ ప్రీమియం తీసుకోవడం జరుగుతోంది. దీనిని గమనించాలని కోరుతున్నాను. ఇక వాటర్ మేనేజ్‌మెంట్ వుంది. ఈ మధ్య బావులలో, చెరువులలో, ప్రాజక్టులలో నీరు లేకపోవడం వాటర్ టేబుల్ లోపలికి పోవడం మనం గమనిస్తున్నాము. మనకు అందుబాటులో వున్న నీరును సాధ్యమైనంతవరకు ఎక్కువ పంట పండించి రైతు లాభం పొందడానికి కృషి చేయాలి. ఆ విధంగా కృషి చేయాలంటే వాటర్ మేనేజ్‌మెంటు చాలా ముఖ్యం. ఈనాడు స్ప్రింక్లర్ ద్వారా ఈ వాటర్ మేనేజ్ చేస్తే మనకు అందుబాటులో వుండే నీరు 4 ఎకరాల పంటకు వచ్చేది 10 ఎకరాల పంటకు అవకాశం వుంటుంది. ఆ విధంగా అధికంగా పంట పండించేదానికి అవకాశం వుంటుంది. అంతేకాకుండా ఈ సందర్భంలో ప్రభుత్వం ముందుకు వచ్చి ఆ పరిస్థితులు ఏర్పాటు చేయడానికి ఖర్చుతో కూడినది అయినా కాని దీనికి 50 వర్సంటు సబ్సిడీ యిస్తే ఈనాడు అందుబాటులో వున్న నీరు ఏదైతే వుందో ఆ నీరును అందించే అవకాశం వుంది. ప్రభుత్వం యీ విషయాలు ఆలోచించాలి. ఇంతవరకు ఈ అందుబాటులో వున్న నీరు సక్రమంగా ఉపయోగించి మనం రైతాంగానికి సబ్సిడీ లాభం కలిగేలాగా చూడమో అంతవరకు వారికి ఉపయోగం లేదు. మహబూబ్‌నగర్ జిల్లా, అనంతపురం జిల్లాల్లో ప్రాంతాలకు నీటి ఎద్దడి విపరీతంగా వుంది. దీనికి ఒక శాశ్వత పరిష్కార మార్గాన్ని ఆలోచిస్తే తప్ప ఆ ప్రాంతంలో వుండే రైతాంగం పరిస్థితి అట్లాగే వుంటుంది. ఈ రాష్ట్రంలో వుండే నీరు అంతా ఈ నదులలో వుండే నీరు అంతా కొంత ప్రాంతానికి పరిమితమై మనము నిటిపారుదల అవకాశం కల్పించినాము. ఆ ప్రాంతాలు ఆర్థికంగా చాలా బాగుపడినాయి. ఆ ప్రాంతాలు ఆంధ్రప్రదేశ్‌లో మంచి ప్రాంతాలుగానే కాకుండా విద్యలోను, ఆర్థికంగా అన్ని రంగాలలో కూడా అభివృద్ధిని సాధించినాయి. చాలా సంతోషం, ఏ ప్రాంతాలు వెనుకబడి వున్నాయో, ఏక్కడైతే డ్రాట్ వుంటుందో, ఎక్కడ నీరు వుండకుండా పోయిందో అటువంటి ప్రాంతాన్ని ఏ విధంగా బాగుచేయాలనేది, దీనికి ఒక ప్రత్యేకమైన పకాథన్ని దృష్టిలో పెట్టుకొని తయారు చేయవలసిన అవసరం వుంది. ఏ ప్రాంతాలు అభివృద్ధి అయినాయో వాటికి దీనిని ఆపి యే ప్రాంతాలు వెనుకబడినాయో ఆ ప్రాంతాలను తీసుకొని అవి అభివృద్ధి కావడానికి ఒక ప్రత్యేకమైన ప్లాన్‌ను తయారాచేసి డబ్బు కేటాయించి ఖర్చు పెడితే తప్ప సమానమైన అభివృద్ధి వచ్చే అవకాశం వుండదు. ఆ విధంగా అయితే ఎప్పటికీ తేడాలు వుండి ప్రాంతీయతత్వం ఏర్పడి అశాంతి ఏర్పడుతుందనేది ప్రభుత్వం గమనించాలని కోరుతున్నాను. ఏమైనా కాని మా మహబూబ్ నగర్ జిల్లాలో కృష్ణా, తుంగభద్ర, భీమా మూడు జీవ నదులు ప్రవహిస్తున్నాయి. ఈ మూడు నదులు ప్రవహిస్తున్నప్పటికీ నేటివరకు మా మహబూబ్ నగర్ జిల్లా అభివృద్ధి లేకుండా పోయింది. గతంలో తీసుకున్న స్కీమ్స్

అమలుజరిపి వుంటే ఈనాడు మహబూబ్‌నగర్ జిల్లా సస్యశ్యామలంగా వుండి ఈ కృష్ణా, ఈస్ట్ గోదావరి వెస్ట్ గోదావరి జిల్లాలకు తీసిపోకుండా వుండేది. ఈనాడు మహబూబ్‌నగర్ జిల్లాలోవున్న కరువు పరిస్థితిచూస్తే మహబూబ్‌నగర్ జిల్లా సగం ఖాళీ అయింది. అక్కడ వారు వారి భృతికోసం వారి కడుపును చేతిన పెట్టుకొని ఏ బొంబాయో, ఏ అహమదాబాదో పోయి కూలిపని చేసుకొని జీవిస్తున్నారు. ఈ విషయాలన్నీ దృష్టిలో పెట్టుకొని ఇప్పటికయినా మహబూబ్‌నగర్ జిల్లాలో నిర్మాణం కావలసిన జూరాల ప్రాజక్టు వుంది. దానికి కావలసిన డబ్బులు కేటాయించి ఆ పని పూర్తిచేసి కొంత ఏరియాకు అయినా నీరు అందిస్తే బాగుపడే అవకాశం వుంది. అదే విధంగా భీమా ప్రాజక్టు వుంది. లిఫ్ట్ ఇరిగేషను స్కీము ఒకటి గద్వాలలో ఉంది. అది పూర్తిఅయితే దాని వలన సుమారు రెండు లక్షల యకరాలకు నీరు అందించబడుతుంది. 11-50 a.m.
మహబూబునగరు జిల్లాలో అవకాశాలున్నా కూడా ఉపయోగించుకోకుండా ఉన్నాము. కాబట్టి ఈ విషయం ప్రభుత్వ దృష్టిలో ఉంచుకోవాలి. వెనుకబడ్డ ప్రాంతాలకు అన్యాయం జరిగింది కాబట్టి ఆ వెనుకబడ్డ ప్రాంతానికి న్యాయం చేకూర్చేందుకు అక్కడ ఉండే ప్రజానీకానికి సహాయపడే విధంగాను, వారి ఆర్థిక పరిస్థితి మెరుగుపరిచే విధంగా వారికి కల్పించాలని మనవిచేస్తున్నాను. మొన్న పచ్చినటువంటి తుఫాను వలన మహబూబునగర్ జిల్లాలో కూడా వర్షము పడినది. మూడు రోజులు డిగ్రిలింగు పడి, ఈదురగాలులు వీచినవి. చల్లటి గాలులు వీచినవి. అంతకిగ్రితము బావుల క్రింద వేసినటువంటి పంటలు సన్‌ఫ్లవరు, గ్రౌండునట్ కొద్దోగొప్పో పండించుకుని ఉంటే ఈ తుఫానువలన వచ్చినటువంటి ఈ వర్షము వలన మొత్తం నాశనమైపోయి దురవస్థల పాలై పోయిన విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకుని వస్తున్నాను. రైతాంగాన్ని ఏ విధంగా ఆదుకోవాలి అనే విషయం ఆలోచించాలి. కొద్దోగొప్పో నీరు వుంటే వరిసాగు, గ్రౌండునట్, సన్‌ఫ్లవరు పంటలు మరల వేసుకోవాలంటే రైతు ఆర్థిక పరిస్థితి బాగా దెబ్బ తింది. డబ్బులు లేవు. ఎడ్లు లేవు. విత్తనాలు చల్లడానికి డబ్బులు లేవు, పెట్టిపైడ్సు లేవు. కాబట్టి ఈ సమయములో ప్రభుత్వము ముందుకు పచ్చి వారికి ఆర్థికంగా తోడ్పడి అక్కడ కొద్దోగొప్పో ఉన్నటువంటి నీటిని సద్వినియోగం చేసుకునే అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. సీడ్ సప్లయి అనేది చాలాముఖ్యమైన విషయం. మహబూబ్‌నగరు జిల్లాలో విత్తనాలు గత నాలుగు సంవత్సరాలుగా లేకుండా పోయినవి. మహబూబునగరు జిల్లాను ప్రత్యేకంగా గమనించి యింకా రాష్ట్రములో ఎక్కడెక్కడ యిటువంటి ప్రాంతాలున్నాయో ఆ ప్రాంతాలలో పండేవంటకు అవసరమయ్యే విత్తనాలు ప్రభుత్వము వారు అందుబాటులో ఉంచవలసిన అవసరం ఉంది. కరువు నివారణ విషయంలో శాశ్వత పథకాలు ఏమీ తీసుకోవడం లేదు. అప్పటికప్పుడు వచ్చే ప్రమాదాలను ఎదుర్కోవడమే తప్ప శాశ్వతంగా కరువును ఎదుర్కొనే శాశ్వత కరువు నివారణ పథకాలు గురించి ప్రభుత్వము ఆలోచించడం లేదు. పెంట్రిలు గవర్న మెంటు డబ్బు యివ్వాలంటే వారు ప్లాను ఫండు నుంచి యిస్తున్నారు. భవిష్యత్తు కోసము

కేటాయించిన ప్లాను ఫండులోంచి ఈ డబ్బును రాష్ట్ర ప్రభుత్వానికి యిస్తూ ఉన్నారు. డ్రాట్ పీరుతో ఫండ్సు యివ్వడం లేదు. అందువలన డ్రాట్‌కు శాశ్వతంగా ఆదుకునే అవకాశం లేకుండా పోతున్నది. కాబట్టి ఈ విషయంలో స్పెషల్ కేటగిరీగా ఫండును ఏర్పాటుచేసుకుని చూడకపోతే మనం శాశ్వతంగా కరువును ఎదుర్కొనే పరిస్థితిలో ఉండలేకపోతున్నాము. కాబట్టి కరువును దృష్టిలో పెట్టుకుని బడ్జెట్‌ను రూపొందించేటప్పుడు రివాల్వింగు ఫండును ఏర్పాటుచేసి ప్రతి సంవత్సరము కొంత డబ్బు కేటాయించుకుంటూ పోతే తప్ప మనం ఈ కరువును శాశ్వతంగా నివారించలేమని మనవిచేస్తూ ఈ అవకాశం యిచ్చినందులకు ధన్యవాదాలర్పిస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ మహ్మద్ రఫీ :— అధ్యక్షా ! మన ఆంధ్ర దేశములో గడ నాలుగు సంవత్సరాలుగా ప్రకృతి వైపరీత్యాల వలన దుర్భిక్షం ఏర్పడడం, దాని మూలముగా ఆంధ్రదేశములో మన్నటుంటి ఆంధ్ర ప్రజానీకము కరువు కాటకములతో ఒకవైపు, మరొకవైపు అతివృష్టి, అనావృష్టి పరిస్థితులలో అనేక ఇబ్బందులను ఎదుర్కొవడం జరుగుతూ ఉంది. ఈ సంవత్సరము తొలకరి నుంచి వర్షాలు లేక రాష్ట్రములో ఈ సంవత్సరము పర్షపాతము బాగా పడిపోయినది. రాష్ట్రములో 18 జిల్లాలు కరువు జిల్లాలుగా ఐడెంటిఫై చేయడం జరిగింది. కరువుకాటకాలతో మన రాష్ట్రము ఉంటే విషయం మన అందరికీ తెలుసు. కరువుకాటకాల విషయంలో సహాయ కార్యక్రమాల గురించి ప్రభుత్వము ఏ విధంగాను ఆదుకోవడం లేదనే విషయం చాలా విచారంగా చెప్పవలసిన అవసరం వచ్చింది. కేంద్రములో ఉన్న కాంగ్రెసు ప్రభుత్వము రాష్ట్రములో ఉన్న తెలుగుదేశ ప్రభుత్వము రెండు ప్రభుత్వాలు కూడా ఇక్కడ జరిగినటువంటి బీభత్సము గమనములోకి ఉంచుకోకుండా వారి వారి సంకుచిత రాజకీయ ప్రయోజనాల కోసము ఒకరిపై ఒకరు నెపము మోపుతుంటూ సహాయ కార్యక్రమాలు సకాలములో అందించడంలో విఫలమయ్యాయని నేను ఆవేదనతో ఆందోళనతో మనవి చేస్తున్నాను. ఈ కరువు పరిస్థితుల వలన 18 జిల్లాలలోను రబీ పంటలు నాశనము అయిపోయాయి. ఆంధ్రదేశములోని జలాశయములు ఎండిపోయి విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కూడా తగ్గిపోయింది. ఎస్యూర్డ్ వాటరు సదుపాయాలు ఉన్న చోట కూడా పంటలు పాడై పోయినవి. డెల్టా ప్రాంతాల్లో కొద్దోగొప్పో పండి పంట చేతికిపచ్చే సమయంలో ఒక నెలలోనే మూడు సార్లు తుఫానులు రావడం మూలముగా కృష్ణా, గుంటూరు, తూర్పు, పశ్చిమ గోదావరి, నెల్లూరు, ప్రకాశం జిల్లాలలోను పంటలు సర్వనాశనమైపోయాయని చెబితే అది అతిశయోక్తి కాదు. ఆ ఐదు జిల్లాలలోను ఆహాకారాలు మనం చూస్తూనే ఉంటిమి. ఒక మాసములో మూడు తుఫానులు రావడంవలన ఆ జిల్లాలలోని పంటలు సర్వనాశనమై వేలాది కోట్లాది రూపాయలు నష్టము జరిగి ఆర్థిక సంక్షోభానికి మూలమైందని తమరికి తెలుసు. కృష్ణా, గుంటూరు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, నెల్లూరు, ప్రకాశం జిల్లాలతో పాటుగా పక్కనే ఉన్నటువంటి ఖమ్మం, నల్గొండ

జిల్లాలు, అట్లాగే మెదక్, మహబూబునగరు జిల్లాలు కూడా తుఫాను తాకిడికి గురి అయినవి. దాని ద్వారా అనేక వంటలు నాశనమై పోయినవి, పరి వంట పూర్తిగా నాశనమై పోయింది. దీనితో పాటుగా తమలపాకుల తోటలు, నిమ్మ తోటలు తదితర పండ్ల తోటలు నాశనమై పోయినవి. తోటలు నేలమట్టమై పోయినవి. నెల్లూరు జిల్లాలో బీభత్సము జరిగింది. మొత్తం ఆరు జిల్లాలలో 180 మంది వరకు ప్రజలు చనిపోయినట్లు వార్తలు చూస్తూ ఉన్నాము. ఇంత తుఫాను తాకిడికి గురి అయినా కూడా ప్రకృతి వైపరీత్యాల వలన నష్టపోయిన వారిని ఆదుకునే విషయములో రాష్ట్రప్రభుత్వము స్పందించలేదు అనే విషయం చెప్పడానికి నాకు చాలా బాధాకరంగాను, విచారకరంగాను ఉందని మనవి చేస్తున్నాను. మన ముఖ్యమంత్రిగారు అనేక ప్రాంతాలు పర్యటించారు. ప్రధానమంత్రి పర్యటించారు. ఎక్కడైతే ఆ ఐదారు జిల్లాలలో తుఫాను తాకిడి తగిలి పంటలు నాశనమై పోయి, అపారకారాలు చెలరేగి, 180 మంది ప్రజలు చనిపోయి అల్లడి తల్లడి అయితే ఆ తీవ్ర సమస్యను గమనించలేదు (ముఖ్యమంత్రి గారు) అని మనవి చేస్తున్నాను. "రోమ్ నగరం తగలబడిపోతూ ఉంటే నీరో చక్రవర్తి ఫిడేలు వాయించినట్లు" గా ముఖ్యమంత్రిగారు నాగాలాండు పర్యటనకు వెళ్లారు. నాగాలాండ్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారంటే అంధ్రప్రదేశ్‌లో ఉన్న ప్రజానీకం గురించి, ఈ కరువు, తుఫానుల గురించి ఎంత అండర్ ఎస్టిమేట్ చేస్తున్నారు అన్న విషయం, ఎంత అలక్ష్యం చేస్తున్నారు అన్న విషయం ప్రజలు అర్థం చేసుకోలేదని మాత్రం నేను చాలా బాధాకరంగా రిమార్కు చేయవలసిన అవసరం ఉంది. ఎప్పటికప్పుడు యుద్ధప్రాతిపదిక మీద కావించవలసిన పనులు డబ్బు లేదనీ, కేంద్రం ఇవ్వలేదనీ ప్రజలను అపకారాల మధ్య వదిలివేయడం ఎంతో కఠోరమయిన, నిర్దాక్షిణ్యమయిన వైఖరిగా కూడా నేను మనవి చేస్తున్నాను. ఏ రకంగా పరిష్కారం కావాలి? వేలాది కోట్ల రూపాయల ఆస్తులు 18 జిల్లాల్లో వేసిన వంటలు సర్వనాశనం అయిపోయినాయి. మనం చూపించిన సహాయం నిధులు ఏమిటి? కార్యక్రమాలు ఏమిటి? అన్న విషయం కూడా నేను మనవి చేస్తున్నాను. రైతులు ఏమి కోరుతున్నారు? పరిహారం కార్యక్రమాల మీద ప్రభుత్వ యంత్రాంగం ఎంత వరకూ అమలు చేస్తున్నది అనేది మనం చూడాలి. డ్యామేజ్ అయిన వంటలకు వర్చేజింగ్ సెంటర్సు పెట్టి రైతు నష్ట పడకుండా మీరు కావించిన కార్యక్రమాల యొక్క వివరణ కానీ, సమాచారం కానీ మాకు అందించ లేదు. చాలా బాధాకరంగా ఉంది. ఇదే సందర్భంలో మంత్రిగారు ఫలానా చోట్ల సెంటర్సును పెట్టి తుఫాను వల్ల నష్టపోయిన వంటలను మేము వర్చేజ్ చేయించి వాళ్లు పెట్టిన పెట్టుబడికి నష్టం రాకుండా చూస్తాము అన్నారు. అంతేకానీ ఆయా జిల్లాలో ఎంతపంట నష్టం అయిందో, నష్టపోయిన దానిని ఏ ఏజెన్సీ ద్వారా వర్చేజ్ చేస్తున్నారో, రైతులను ఎలా బాగుచేయాలి అన్న విషయాన్ని కూడా చెప్పలేదు. ఇంకొక పాక్టికల్ విషయం చెబుతాను. మా ఖమ్మం జిల్లా ఈ నష్టపోయిన జిల్లాలకు ఆనుకొని

ఉంది. అక్కడ చూసినా ఇక్కడ చూసినా అసలు చెడిపోయిన ధాన్యం మీరు ఏదోచేసే వరకూ అక్కడ ఆగుతుందా ? రైతు ఎంతో నష్టపోతున్నాడు. కోసిన తరువాత కుప్పలు వేస్తుంటే పొగలు, సెగలు వస్తున్నవి. కొట్లో తెచ్చిపెట్టడం అంటే కాదు. మొక్కలు వస్తున్నాయి. మొత్తం డ్యామేజ్ అయింది. యుద్ధ ప్రాతిపదిక మీద పర్చేజ్‌చేసి రైతులకు ఉపశమనం కలిగించవలసిన అవసరం ఉంది. అనేక తోటలు పోయినవాళ్లు ఉన్నారు. నెల్లూరులో కానీ ఇతర ప్రాంతాలలో కానీ చూసినట్లయితే రైతులకు అందుబాటులో లేని కార్యక్రమాలన్నీ ప్రభుత్వ యంత్రాంగం తలపెట్టింది. తుఫాను తాకిడికి గురయిన పేద ప్రజలకు కుటుంబానికి 50 కిలోల బియ్యం ఇవ్వాలి అన్నారు. అది పూర్తి చేయలేదు. పేదలను ఐడెంటిఫై చేయడంలో పరిమితమయిన పద్ధతులు విధించి అందరికీ అందేలా చూడాలి. అలా చేయలేదు. పూర్తిగా పడిపోయిన ఇంటికి, పాక్షికంగా పడిపోయి పూర్తిగా నాశనం కాని వాటికి కూడా రు. 1000 లు మరలా ఇళ్లు కట్టుకోవడానికి ఇవ్వాలని రైతులలో కోరిక ఉంది. అది అమలు జరపాలి. నెల్లూరులో కానీ ఎక్కడ చూసినా తాకిడికి గురయిన ప్రాంతాలలో, ఆర్తనినాదాలతో ప్రజలు బాధపడుతున్నారు. ప్రభుత్వానికి తెలియజేస్తున్నారు. చేనేత కార్మికులున్నారు. చేతుల మీదనే బ్రతుకు వ్యవసాయ కార్మికులున్నారు. వారేమీ పని చేసుకోలేని దుస్థితిలో ఉన్నారు. ఈ రకంగా అంతా ముండమోసి ఉన్నది. ఈ ఫీల్డ్‌లో పనిచేసే వారు కానీ, 100 కి 40 మంది ఉన్న వ్యవసాయ కార్మికులు కానీ దారితెన్నులు లేని స్థితిలో ఉన్నారు. వారి కోసం సహాయ కార్యక్రమాలు లేవు. ఎకరానికి రు. 1000 లు ఇవ్వాలని రైతాంగం కోరిక. రు. 1000 లు పెడితే నారుమళ్ళకు, దున్నడానికి, విత్తనం వేసిన దగ్గర నుంచీ పంట కాపలాకు, ఎరువులకు, విత్తనాలకు, పెస్టిసైడ్స్‌కి వస్తుంది. అంతా లెక్క చూస్తే వేయి రూపాయలు అవుతుంది. ఆ వేయి కూడా రాలేదని రైతులు ఘోష పెడుతున్నారు. అరటి తోటలకు ఎకరానికి రు. 1000 లు సబ్సిడీ ఇవ్వాలని రైతాంగం కోరుతున్నారు. చెఱకు తోటలకు రు. 2 వేలు ఇవ్వమని కోరుతున్నారు. చెఱకు తోటలకు అయిన నష్టం గురించి గణాంక శాఖ వారు సరిగా లెక్క వేయలేదు. ఎంత పంట నాశనం అయిందో ప్రభుత్వం దగ్గర డేటా లేదు. అలాంటప్పుడు సహాయ కార్యక్రమాల యెడల మనం తీసుకొన్న చర్యలు, చిత్తశుద్ధి ఎంతవరకూ ఉన్నదో అర్థం చేసుకోవాలి. మెట్టతోటలకు పూర్తి ఆర్థిక సహాయం చేయాలి. తెగిన చెరువులను, కుంటలను వెంటనే రిపేర్ చేయాలి. నెల్లూరు, వరంగల్లు ఇంకా ఇతర జిల్లాల్లో తెగిపోయిన చెరువులపైన, చేసిన సహాయ కార్యక్రమాలు చెప్పలేనిస్థితిలో నేను,మనం ఇక్కడ అసమగ్రమయిన రీతిలో చర్చిస్తున్నాము. అంటే మీరు తీసుకొన్న కార్యక్రమాలే కారణం. విద్య, ఆరోగ్యం, పారిశుధ్యం ఎంతో నష్టపడిన ఈ స్థితిలో మనం ఎలా ఉండాలి ? పై ప్రభుత్వం మీద అక్కడ ఉన్న కాంగ్రెసు ప్రభుత్వం, ఇక్కడ మీరు కలసి ప్రజలను ఇబ్బందుల పాలుపడకుండా చూడాలి. స్టేటు గవర్నమెంటుకు ఇన్ని రూపాయలను మేము

ఇస్తాము సహాయ కార్యక్రమాలు చేయండి అన్నారు. ఇచ్చిన డబ్బులను ఈ పనికీ, ఆ పనికీ చేయాలి అనుకోకుండా దుర్భిక్షానికి, శాశ్వత కరువు నివారణ కార్యక్రమాలకు ఈ జనరల్ ఎనౌంటును మీరు ఇచ్చిన గైడ్‌లైన్స్ ప్రకారం చేస్తే సక్రమంగా అమలు జరుగుతాయి. ఖమ్మం జిల్లాకు ఇచ్చిన డబ్బు ఉంది. దానిని ఇరిగేషన్ పథకాలకు ఖర్చు పెడుతున్నారు. పశువులకు మేత లేక, మంచినీళ్లు లేక రైతాంగం కటకటలాడుతున్నది. సాకులు, ఊహాన్యాపాలు చెప్పకుండా అధికారులు పార్టిబల్యం కలిగిన మంత్రులు దానికి పరిమితం అయి ఆయా జిల్లాల్లో పనిచేసేట్లు చూడండి. బాధితులతో చెలగాటమాడడం అన్న విషయం క్షమించరాని విషయం అని నేను ఆపాదించవలచుకొన్నాను. ఈ ఫీల్డ్‌లో మనం చేయవలసిన తక్షణ కార్యక్రమాలు ఏమిటి అనే ఆలోచన లేకుండా ఐ. డి. క్రాప్ వేసుకొనే వారికి మీరు ఇస్తాము అనడం న్యాయం కాదు. అగ్రికల్చర్ డిపార్టుమెంటు ద్వారా అని ఇంకా ఏవో పేర్లు చెప్పి వాళ్ళకు మొండి చేతులు చూపుతున్నారు. రైతాంగంతో చెలగాటం ఆడుతున్నారు. ఇది ఏ మాత్రం క్షమించరాని విషయం. వేలాది కోట్ల రూపాయల పంటలు పోయిన ఈ తరుణంలో, దుర్భిక్షానికి గురయిన ఈ రాష్ట్రాన్ని గత నాలుగయిదు సంవత్సరాలుగా ఎన్నో విధాలుగా తుఫాను వెంబడించి సర్వ నాశనం చేస్తుంటే ఎంతో బాధగా ఉంది. ఇది తొలకరి నుంచీ బాధిస్తున్నది. ఆ తరువాత చేతులకు పంటలు వచ్చే సమయంలోనూ తుఫాను వచ్చి పంటలను నాశనం చేస్తున్నది. కాంగ్రెసు అనీ, తెలుగుదేశం అనీ ఏమీ చెప్పలేని పరిస్థితులలో ప్రభుత్వం సహాయ కార్యక్రమాలు చేస్తాము అంటే నమ్మే స్థితిలో లేము. అప్లికేషన్లు అధికారులు వెంట తీసుకుపోతున్నారు. కలెక్టర్లకు ఇచ్చిన ఆదేశాలు ఏ మేరకు తుఫాను తాకిడికి గురయిన జిల్లాల్లో అమలు జరుగుతున్నాయో చూసే పరిస్థితి లేదు. పెద్ద మెషిన్ పని చేయడం లేదు. డబ్బులేని ఈ స్థితిలో, డబ్బు పైనుంచి రావాలని సాకులు చెప్పి ప్రజలతో ఆటలాడడం ఏ మాత్రం న్యాయం కాదు. మేము ఏం చేయాలన్నా సిద్ధం. పై వాళ్ళతో మమ్ములను కూడా దెబ్బలాడమంటే మేమూ వస్తాము. మీరు కష్టాలలో, సుఖాలలో అండగా ఉండాలనీ యావత్ ఆంధ్ర ప్రజానీకం కోరుతున్నారు. 5 మాసాల్లో తుఫానులు, వరదలు వచ్చి దెబ్బమీద దెబ్బ కొట్టి అనేక నష్టాలు కలుగచేసింది. ఈ స్థితి నుండి బయట పడవేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చి డబ్బులు ఏమి ఉంటే అవి ముందు ఖర్చుపెట్టి ప్రజలను ఆదుకోవలసిన అవసరం ఉంది. ఒక మాట నేను అనవలసి వస్తుంది. ఈ కరువులు చాలా వచ్చినాయి. బెంగాల్ కరువు వచ్చింది. ఇతర కరువులు వచ్చినాయి. 1946 నుంచి మనం చూస్తున్నాము. ఈ కరువులలో గంజి కేంద్రాలు పెట్టమన్నారు. ముఖ్యంగా తెలంగాణా ప్రాంతంలో మహబూబ్ నగర్‌లో, అది మన ఆర్థికశాఖామాత్యులది. గంజి కేంద్రాలు పెట్టారు. నిరుడు ఆ ఖర్మ అయింది. ఈ ఏడు ఈ ఖర్మ అయితే అసలు పర్షము లేకుండా, మనం చేస్తున్న కార్యక్రమం ఏమిటి ? మనం ఏదో రకరంగా కాస్త ఉపాధి

కలిగి ఉన్నాము అన్నది. ఈ ఉపాధి అసలుకి పెద్ద పరిశ్రమలలో పనిచేసే వైశ్యాంగం వ్యవసాయ కార్మికులు అనేక మంది, దానిపైన డిపెండు అయ్యే వర్గానీకానికి ఏ దారీ తెన్ను లేక ఏ రకంగా ఆలోచిస్తున్నారో, అలమటిస్తున్నారో, ఆహాకారాలతో ఉన్నారో మనం అర్థం చేసుకోవాలి. అది ఎవరూ తీర్చలేరు. వేలాది కోట్ల రూపాయలు నష్టము అయినా కూడా కనీసం ఉపశమనం కలిగించేటటువంటి స్థితిలో ప్రభుత్వం ఏమిటంటే కొంత మేము చెప్పాము, మా పార్టీ కూడా చెప్పింది. మీరు లంసమ్‌గా పంద కోట్ల రూపాయలు జనం మీద సహాయ కార్యక్రమాలకు ఇవ్వండి. వంద కోట్లు మీరు ఇచ్చిన తరువాతనే ఏదైనా పైనుంచి మీరు చూడండి. ఏమి అయింది అంటే, ముఖ్యమంత్రిగారు ఉపన్యాసాలవల్ల మాకు తెలిసింది ఏమిటంటే బాధితులు అయినటువంటి ఈ దుర్భిక్షానికి గురిఅయినటువంటి బాధితులకు మా దగ్గర ఏమీ లేదు, పైవారు ఇవ్వాలి, అనేక కోట్ల రూపాయలు మేము కోరినా వారు ఇచ్చినది కొద్ది అయినా మేము లెక్కలు చెప్పలేదు అనే మిషతో మాకు ఇవ్వడం లేదు అంటే మీమీద జాలి ఎవరికీ వేసుడు. ఎందుకంటే అధికారంలో మీరు ఉన్నారు. అధికారంలో మీరు వుండి మీరు డబ్బు రాబట్టి ఉదారంగా అక్కడ ఉన్నటువంటి ప్రజలకు ఇవ్వాలి. చీటికీ మాటికీ ఆరుకోట్ల మంది ప్రజలు అంటారే. ఈ ఆరు కోట్ల మంది ప్రజలలో లక్షలాది ప్రజలు ఈవేళ ఇబ్బందులకు గురిఅయి ఉన్నారు. ఈ లక్షలాది మంది ప్రజలకు వారి విషయంలో అలక్ష్యం చూపి చెప్పడం అన్నది బాగుండదు. ఇది పెద్ద రాజకీయ విమర్శ కాదు. బాధలకు గురి అవుతున్నట్టి వారి కన్నీరుని తమ దృష్టికి తీసుకువస్తున్నాను. తమరు గోదావరి జిల్లాని చూశారు. గోదావరి జిల్లాలో ఎంత నష్టము అయిపోయింది మీకు తెలుసు. మొట్టమొదటి వంట సొంతం నాశనం అయిపోయింది. వైశ్యాంగం అఘోరిస్తున్నారు. వైతు ఏడుస్తున్నాడు. బేరనులు పడిపోయాయి. ఇతర రకాల ఇబ్బందులు పడుతున్నాడు. వీరందరి ఘోష ఎవరు పరిష్కారం చేయాలి. ఎమి చేయాలో దారితెన్ను తెలవడం లేదు. కేంద్రం మీద పెడితే కేంద్రం దిగివస్తుందా ఇక్కడికి ? కేంద్రం రాదు, పొలిటికల్ కక్షతో ఉన్నది అని చెప్పి కాసేపు నిర్ణయం చేసుకున్నా మనం ఉదారంగా ఉండాలి. మన డబ్బులు కూడా కొద్దోగొప్పో ఏదో విధంగా మనం తీసుకువచ్చి అక్కడ ఉన్న దుర్భిక్ష పరిస్థితుల నుంచి బయటకు తీసుకు రావడానికి ప్రజానీకానికి అండదండలు ఇచ్చి ఆదుకోవాలి అని మనవి చేస్తున్నాను. ఇది పెద్దదారుణం అయినటువంటిది. పోనీయండి, దేశంలోనే వచ్చింది, దేశంలో రానివ్వండి. దేశంలో వస్తే అసంతృప్తిని వాళ్లుకూడా ఈ విధంగానే పరిష్కారం చేయలేక వాళ్ళు ఇబ్బంది పడతారు. పడనీయండి. కాని మన దగ్గర మనం ఏమిటంటే చేయవలసిన గురుతర బాధ్యత మనకుఉన్నది. ఇప్పుడు దుర్భిక్ష ప్రాంతం మనమే కాదు ఈవేళ 18 రాష్ట్రాలు కూడా ఉన్నాయి అని చెప్పి అన్నా కూడా వాటితో నిమిత్తం లేకుండా ఇప్పుడు కరువు కాటకాలకు నిలయం అయినటువంటి ఆంధ్రదేశంలో ఉండి ఒక శాసనసభ సభ్యుడిగా

అంశంలో కష్టాలు అనుభవిస్తున్నటువంటి రైతాంగంలో ఆ ప్రాంతాలలో ఒకడిగా నేను అర్థము చేసుకున్న ఆవేదన తమ ద్వారా నేను మనవి చేస్తున్నాను. ఈ కరువులో ఏ మాత్రం అరమరికలు లేకుండా రిజర్వేషనులు లేకుండా డబ్బులు ఉదారంగా బయటికి తీసి ఏదో రకంగా తక్షణం ఆదుకోవలసిన అవసరం ఉందని నేను మనవి చేస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి. శ్రీరాములు :— అధ్యక్షా, మన యొక్క కరువు పరిస్థితులు గూర్చి పెద్దలు చాల విషయాలు చెప్పారు. గత సంవత్సరం కూడా ఇదే సభలో మన కరువు విషయాలను చర్చించుకోవడం రిగిజింది. కాని చేసింది మాత్రం సూన్యం. ఒక వైపు కరువులో ఉండి కరుషలో అధికమూసము అన్నట్లు ఒకవైపు తుఫాను. మన రాష్ట్రంలో 84 లో, 86 లో 87 లో ఇటు కరువులు అటువైపు తుఫానులు. ఈ విధంగా ఈ రాష్ట్రానికి రెండిటికి ఒక రకమైన శాశ్వత పరిష్కారం అవసరం ఉన్నది. వాస్తవంగా కరువు పరిస్థితులను అంచనా వేసినప్పుడు రాష్ట్ర ప్రభుత్వం 538 కోట్ల రూపాయలు పంట నష్టము అయింది 587 మండలాలలో 14 జిల్లాలలో అని ప్రభుత్వం ఒక నివేదికను తయారు చేసి కేంద్ర ప్రభుత్వాన్ని వారు 391 కోట్ల రూపాయలను వారు అడగడం జరిగింది. కాని కేంద్రం ఇచ్చింది ఎంత అంటే 58 కోట్ల రూపాయలు. గతంలో కూడా మనం అప్పుడు దాదాపు 1800 కోట్లు ధనశేశ్వరం అది కొట్టుకుపోయినప్పుడు కూడా అడిగితే కేంద్రప్రభుత్వం ఇచ్చింది దాదాపు 80కోట్లు లోపే. ఒక వైపు కేంద్రప్రభుత్వానికి కొంత బాధ్యత ఉండి ఇటువంటి కరువు పరిస్థితులలో కేంద్రం కూడా రాష్ట్రానికు సహకరించాలి అనే ఆలోచన కేంద్ర ప్రభుత్వం చేయకపోవడం ఒక వైపు ఇక్కడ కూడా అమేరకు రాష్ట్ర ప్రభుత్వం సరి అయినటువంటి చర్యలు తీసుకుని అనేక సార్లు అన్ని రాజకీయ పక్షాల వారిని తీసుకుని అవసరమైతే ఉద్యమాలు తీసి అవసరమైతే ఢిల్లీకిపోయి ఈ కేంద్ర ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నటువంటి రాష్ట్ర ప్రభుత్వం విషయంలో మనం అందరము కూడా పట్టుపట్టాలి అని ప్రతిపక్ష నాయకులు అందరు చెప్పినా కూడా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఎన్నడూ కూడా ఈ విషయంలో పరి అయినటువంటి ఆలోచన చేయలేదు అని మనవి చేస్తున్నాను. ఒక వైపు దాదాపు 18 ఇరిగేషన్ ప్రాజెక్టులు కేంద్రంలో పెండింగులో ఉన్నా ఒకవైపు కరువుకి ఇటు కాటకాలకి అటు వరదలకి నష్టపడ్డటువంటి రాష్ట్ర ప్రజలను ఆదుకోడానికి కావలసిన డబ్బు కొరకు ప్రభుత్వము అడిగినప్పటికి కూడా కేంద్ర ప్రభుత్వం ఇవ్వకున్న రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు ఈ విధంగా చేతగానితనముగా కూర్చుని ఆ ప్రజల నోట్లో మట్టికొట్టే ప్రయత్నం ప్రభుత్వం ఎందుకు చేస్తున్నదో అర్థము కావడంలేదు. అసలు కరువు విషయంలో ప్రభుత్వం ప్రకటించిన కనీస విషయాలను కూడా ప్రభుత్వం పట్టించుకోవడంలేదు. విద్యార్థుల ఫీజుల మాఫీగాని, వరీక్షల మాఫీగాని ఇవి

అన్నీ కూడా జి.ఓ.లు ఇష్యూ చేశాము అని చెబుతారు కరువు ప్రాంతాలలో, గ్రామ సీమలలో పోతే వారిని పట్టించుకునే నాధుడే లేడు. ఒకవైపు మనం కరువులో ఉన్నాము. కరువులో ఉండి మంత్రులను పెంచారు. నాకు అర్థము కాదు, ఈ ప్రభుత్వం యొక్క చర్యలు అంజయ్యగారు ఉన్నప్పుడు క్యాబినెట్ ఆయన 60 మందిని వేస్తే ఏడుపు వస్తోంది అన్నారు. మీరు ఏమి చేశారు. మీ ప్రభుత్వంలో కూడా ఈవేళ 41 మంది మంత్రులు ఉన్నారు. 41 మంది ఛైర్మన్లు ఉన్నారు. మీరు కూడా ఛైర్మన్‌లను తీసి వేయాలి అని ఆరోజు కాంగ్రెస్ పార్టీని మనం తిట్టి వీరందరికి మీరు ఇప్పుడు పునరావాసము కల్పించడంలేదా? ఇది కేవలం మంత్రులయొక్క కరువు తీర్చడమా కాదా అని నేను అడుగుతున్నాను. మీరు మీ యొక్క ఎం.ఎల్.ఏలు మీ అసంతృప్తి వాదుల కరువు తీర్చడానికి మాత్రమే కరువు మంత్రులను వేశారు తప్ప వేరు కాదని మనవి చేస్తున్నాను. ఇది ఎక్స్‌చెక్కరుమీద బర్డెను కాదా? ఇది ఏమైనా ప్రభుత్వం ఆలోచించిందా? కరువును కూడా ఒక రాజకీయంగా వాడుకునే ప్రయత్నం రాష్ట్రప్రభుత్వం చేయడం చాల సిగ్గుచేటు. 15 మంది మంత్రులతో చేస్తాము అని 83లో చెప్పి అనేక రకాల చెప్పి ఈ ప్రభుత్వం ఈవేళ 43 మందిని మంత్రులను చేసింది. ప్రతిజిల్లాలో మంత్రి ఉండగా కరువు మంత్రులు అవసరం ఏమిటో నాకు అర్థము కాలేదు. ఈ విధంగా లక్షలాది కోట్ల రూపాయలు మీరు మంత్రులను పెంచి వాళ్ళ జీత భత్యాలు డబ్బు ఖర్చు ట్రాన్స్‌పోర్టు ఖర్చు అనదా. కరువుతో బాధ పడుతున్నప్పుడు నిధుల కొరత ఉన్న ప్రభుత్వం తీసుకోవలసిన చర్య ఇదేనా? ఈ విధంగా ప్రభుత్వం ఒకవైపు అనేక రకాల మాయమాటలు చెప్పి అనేక రకాల భవిష్యత్తులో ప్రజలను ఆదుకుంటాము కరువులో వరదలలో అని చెబుతూ ఒకవైపు డబ్బు లేదు అని చెబుతూ ఒకవైపు చేస్తున్న కార్యక్రమాలు ఏమిటి? ప్రభుత్వం యొక్క రీతి, నీతి విధానం మనకు స్పష్టంగా కనబడుతూ ఉంది. ఈ విధంగా ప్రజలను మోసము చేసే ప్రయత్నం రాష్ట్ర ప్రభుత్వము చేయకూడదు. మీరు ఈ విధంగా మసి పూసి మారేడుకాయ చేసి ప్రజలు మాకు ఎట్లా అయినా మెజారిటీ వోట్లు ఇచ్చారు అనే ఆలోచనతో ఏదో మీరు మనసులో పెట్టుకుని మేము రెండు మూడు ఎన్నికలలో గెలిచాము అనే ఆలోచనతో ఈ విధంగా ప్రభుత్వం తీసుకున్న చర్యలు ప్రజా వ్యతిరేక చర్యలు తప్ప ప్రజలకు కావలసిన చర్యలు కావు అని మనవి చేస్తున్నాను. ఇకపోతే ఈవేళ ఉన్నటువంటి అనేక రాష్ట్రాలలో ఉన్నటువంటి ఈ కరువు విషయంలో మన తెలంగాణా, రాయలసీమ, ముఖ్యంగా ఈరెండు ప్రాంతాలలో ఎక్కువ కరువుతో బాధపడే ప్రాంతాలు. ఈవేళ ఏవరేజిగా రాయల సీమ ప్రాంతంలో 1620 టి.ఎం.సి. వాటర్ సంవత్సరానికి వర్షము ద్వారా వచ్చేది. కాని రాయలసీమ ప్రాంతంలో ఉన్నటువంటి బావులు ద్వారా చెరువులు ద్వారా ఆ వాటరును ఎంత అంటే ఉపయోగించుకునేది 170 టి.ఎం.సి. లు మాత్రమే. మిగతా దాదాపు 1400 చిల్లర ఉన్న టి.ఎం.సి.ల

వాటరు ప్రభుత్వం ఉపయోగించుకుని అక్కడ ఉండే రైతాంగాన్ని ఆదుకునే పరిస్థితి దానికి తగినటువంటి పథకాల ఆలోచన రాష్ట్ర ప్రభుత్వం చేపట్టకపోవడం విచారకరమని మనవి చేస్తున్నాను. ఈవేళ రాయలసీమలో మొత్తం 181.25 లక్షల ఎకరాలు ఇరిగేటెడ్ లాండు ఉండగా 69.82 లక్షలు మాత్రమే ఈవేళ అక్కడ సాగే పరిస్థితులు ఉన్నాయి. మిగతా లాండ్సుకి నీరు లేదు. ఒకవైపు ఉన్న నీరు మనం ఆదా చేసుకుని దానికి సరి అయిన పథకాలు రూపొందించుకొని మనం వాడుకునే పరిస్థితి లేదు. ఆ విధంగా తెలంగాణాలో దాదాపు 286.6 లక్షల ఇరిగేటెడ్ లాండు ఉండగా కేవలం 106.6 లక్షల ఎకరాలు మాత్రమే సాగవుతున్నది. మరి తెలంగాణా ప్రాంతంలో కూడా ఈ విధంగా ఇక్కడ ఉన్నటువంటి ప్రాంతానికి నీరు అందివ్వలేకుండా మహబూబ్‌నగర్ కరువు సంగతి, నల్గొండ ప్రాంతంలో ఉన్న సంగతి అటు వరంగల్, ఖమ్మం, కరీంనగరులో ఉన్న పరిస్థితులు రాష్ట్ర ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు చెబుతున్నప్పటికి గత 2, 3 సంవత్సరాల నుంచి మేమందరము చెబుతున్నప్పటికి కూడా మన ప్రభుత్వము ఏమీ పట్టించుకోలేదు. తెలంగాణా ప్రాంతంలో, రాయలసీమ ప్రాంతాలలో ఎక్కువగా కరువున్నా, అక్కడ పెర్మనెంట్ మెజర్సులో కరువు నివారణ చర్యలు ప్రభుత్వం తీసుకోవడం లేదు. తెలంగాణా ప్రాంతంలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు ఏదో 40 కోట్ల రూపాయలు కేటాయించినా అందులో 10 కోట్ల రూపాయలు ఆఫీసర్ల జీతాలకు 10 కోట్ల రూపాయలు కాంట్రాక్టర్లకు పేమెంట్సుకు ఇంకా కాంపెన్‌సేషన్స్‌కు పోతే ఇంక కాలువల పనికి ఏమీ డబ్బు ఉండడం లేదు. శ్రీరాంసాగర్ రెండవదశలో కాలువలు 284 నుంచి 287 కి.మీ. వరకు మూసీనది వరకూ కూడా యింకా పోతే సూర్యాపేట వరకు రావలసిన ప్రాజెక్టు కాలువల వని ఏమీ సాగడం లేదు. ఇక మహబూబ్‌నగర్ జిల్లాలోని జూరాల, భీమా ప్రాజెక్టుల నిర్మాణం జరగడం లేదు. అదేవిధంగా శ్రీశైలం ఎడమ కాలువకు 100 కోట్ల రూపాయలు కేటాయించినా ఇంతవరకూ 2, 3 కోట్ల రూపాయలకంటే ఎక్కువ ఖర్చు చేయలేదు. ఊరికే కాగితాల మీద బడ్జెటు ఎలాటుమెంటు చూపిస్తున్నారు. కాని డబ్బు ఖర్చు చేయవలసి వచ్చినపుడు చిత్తశుద్ధిలేదు. ఈ విషయం అనేక సందర్భాలలో రుజువు అయింది. ప్రభుత్వం మసిపూసి మారేడుకాయ చేసినట్లుగా ఈ ప్రాజెక్టు పనులు చేస్తున్నది కాని పెర్మనెంటు మెజర్సుతో సిన్సియారిటీగా ఎఫర్ట్స్ తీసుకొని అభివృద్ధి కార్యక్రమాలు చేయడం లేదు. అట్లా ప్రాజెక్టులు తీసుకోక పోవడం మూలంగా పరైన పనరులు లభించక రైతులు నష్టాలకు గురి అవుతున్నారు. ఈ కరువు మీద గత సంవత్సరం రిపోర్టు ప్రకారంగా మహబూబ్‌నగర్‌లో 100 మంది, అనంతపురంలో నలుగురైదుగురు, ఆదిలాబాదు జిల్లా అంతర్గాంలో కార్మికులు తిండిలేక, పనిలేక దాదాపు 25 మంది కరువుమూలంగా తిండిలేక చనిపోయారు. ఇవన్నీ పత్రికలలో వచ్చిన వార్తలు. అవన్ని ప్రభుత్వం గ్రహించి తగిన పనులు చేపట్టినపుడు ఒకవైపు

కరువు వుంటే కొన్ని మిల్లులను రాజకీయంగా మూసివేసి కార్మికులను యిబ్బంది పెడుతున్నారు. అందువల్ల కరువు ప్రాంతాలలో కరువు రాక్షసిని పారద్రోలడానికి కొన్ని పెర్మనెంటు మెజర్సు సూచిస్తున్నాను. మొదటిగా మహారాష్ట్ర ప్రభుత్వం వారు చేసిన మాదిరిగా కాంట్రాక్టు పద్ధతిని పనులు యివ్వకుండా ఎంప్లాయిమెంటు గ్యారంటీస్కీము క్రింద గ్రామీణ ప్రాంతాలలో కరువు పనులు అప్పగించాలి. రెండవది ఈ కరువు ప్రాంతాలలో భూ పరిమితిని అధిగమించి 10 ఎకరాలు భూమి ఉన్నా చిన్నా, పెద్ద రైతులు అనే భేదము లేకుండా అన్ని డిపోల ద్వారా ఈ బియ్యాన్ని అందించే విధానం ఈ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టాలి. తరువాత గ్రామీణ ప్రాంతాలలో పర్యిమరీ, హైస్కూలు విద్యార్థులకు కరువు వున్న ప్రాంతాలలో ఉచిత మధ్యాహ్న భోజన పధకం అమలు చేయాలి. రాష్ట్ర ప్రభుత్వాన్ని గత సమావేశంలో ఈ కరువు పరిస్థితిని గురించి వివరించవలసిందిగా కోరగా అగ్రికల్చరల్ మినిస్టరుగారు, ముఖ్యమంత్రిగారు కూడా ఈ కర్షక పరిషత్తులు ఏర్పాటు చేస్తున్నామని ఎన్నో ఆశయాలను రైతుల అభివృద్ధి విషయంలో పర్కటించారు. రైతులు రుణ భారంతో కృంగిపోతున్నారని మేము ఎన్నోసార్లు చెప్పడం జరిగింది. రైతులు ఒకవైపు పంటలు లేక యిబ్బందులు పడుతుంటే రుణాలు బ్యాంకులవారు, ప్రభుత్వం వసూలు చేస్తున్నారు. అట్లా కాకుండా పూర్తిగా రుణాలను మాఫీ చేయాలి. అలా చేయకపోతే 5 వేల రూపాయలు రుణంగా తీసుకున్న రైతు వడ్డీల రూపంలో 20 వేల రూపాయలు కట్టవలసి వస్తున్నది. అందువల్ల రైతు తమ భార్యా పిల్లలను పోషించుకోలేక కుమిలి పోయి యితరులకు అమ్ముడుపోతున్నాడు. కాటన్ట్ కరువు, తుఫాను ప్రాంతాలలో ఉన్న రైతులకు యిచ్చిన అప్పులు, ఇంటరెస్టుతో సహా మాఫీ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. తరువాత మహారాష్ట్ర ప్రభుత్వం పశువుల సంరక్షణ విషయంలో చేస్తున్న కార్యక్రమం పత్రికలలో చూస్తున్నాము. అక్కడ పశు సంరక్షణ కేంద్రాలు పెట్టి అనేకమంది పేద రైతుల పశువులను తీసుకొని వచ్చి అందులో ఉంచడం జరుగుతున్నది. ఆ విధంగా ఈ రాష్ట్రంలో కూడా పశు సంరక్షణ శాలలు ఏర్పాటు చేయాలని, ఆ విధంగా రైతులను ఆదుకోవాలని కోరుతున్నాను. ఒక మంచినీటి సప్లయి విషయంలో అనేక బోర్సు త్రవ్విస్తున్నామంటున్నారు. కాని అందులో 64 శాతం బోర్స్ చెడిపోతున్నాయి. బోర్సును మేనేజిమెంటు చేయడానికి, రిపేర్ చేయడానికి పెట్టిన వారు ఎవరూ ఎవైలబుల్‌గా ఉండడంలేదు. అందువల్ల బోర్లు రిపేర్లు జరగడం లేదు. అన్ని జిల్లాలలో పరిస్థితి అట్లాగే వుంది. ముఖ్యమంత్రిగారు గత నెలలో మహబూబ్‌నగర్‌లో మీటింగు పెట్టినపుడు నేను కూడా దానికి అటెండు అయినాను. బోర్ల పరిస్థితి వారికి చెప్పడం జరిగింది. అందువల్ల ఈ చెడిపోయిన 60 శాతం బోర్లను బాగు చేయించాలని వాటికి కావలసిన యాక్ససరీస్‌ను ప్రొవైడ్ చేయడానికి ప్రభుత్వం వెంటనే ఏర్పాట్లు చేయాలని కోరుతున్నాను. తరువాత 1984 నుంచి 1987 వరకూ నల్లగొండ జిల్లాలో మంచినీటి బోర్స్ కొరకు, రిగ్స్ కొరకు 2 కోట్ల 84 లక్షల రూపాయలు ఖర్చు

పెట్టారు. కనీసం కోటి రూపాయలు అందులో ఆఫీసర్లు అవసరంగా తీసుకున్నారు. రాఘవరెడ్డిగారు యింకా యితర సభ్యులు నల్లగొండ జిల్లా పరిషత్తులో మీటింగులో ఈ రిగ్‌ల కుంభకోణం గురించి చెప్పడం జరిగింది. అక్కడ బోర్స్ 250 ఫీట్ వరకే వేయవలసి వుండగా 250, 300 అడుగులవరకూ బోర్స్ త్రవ్వినట్లు రికార్డులలో వ్రాసి రూల్సుకు వ్యతిరేకంగా కోటిరూపాయలు ఈ విధంగా కాంట్రాక్టర్సు, ఆఫీసర్లు కలిసి తీసుకున్నారు. ఈ విధంగా డబ్బు వృధా కాకుండా ప్రభుత్వం డబ్బును సక్రమంగా ఖర్చు అయ్యే విధానాన్ని అవలంభించాలని కోరుతున్నాను. ఇక చివరిగా తుఫాను విషయంలో ఒకటి చెప్పదలచుకున్నాను. మేము తుఫానుకు సంబంధించిన జిల్లాలవారము కాకపోయినా తుఫాను ప్రాంతాలను చూసిరావడం జరిగింది. తుఫాను మూలంగా ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, కడప, పశ్చిమగోదావరి, తూర్పు గోదావరి గుంటూరు జిల్లాలలో దాదాపు 112 కోట్ల రూపాయల నష్టం వచ్చింది. ప్రకాశం జిల్లాలోనే దాదాపు 10 కోట్ల రూపాయలు నష్టం జరిగింది. ఆ ప్రాంతాలలో 50,000 ఎకరాలలో పంటలు, 1000 ఎకరాలలో అరటి తోటలు నష్టం అయినాయి. అదేవిధంగా ఈ తుఫానువల్ల 20 మందికిపైగా చని 12-30 p.m.
పోవడం జరిగింది. తుఫాను ప్రాంతాలలో దాదాపు 10 వేల ఇళ్లు కూలిపోవడం జరిగింది. ఇళ్లు కోల్పోయినవారికిగానీ, చనిపోయిన కుటుంబాలవారికి గానీ కుటుంబానికి 10 వేల రూపాయల చొప్పున ఇవ్వడానికి ప్రభుత్వం ప్రయత్నించాలి. ఇక పంటలు నష్టపోయిన రైతులకు సహాయం చేయాలి. ఉదయం వసంత నాగేశ్వరరావుగారు చెప్పినట్లు పరిహారానికి ఏదో 250 రూపాయలు సబ్సిడీ ఇస్తామంటే అయ్యేది కాదు. కేవలం రైతుల గురించి ప్రేమతో మాట్లాడినంత మాత్రాన సరిపోదు. దానివల్ల వారికి ఒరిగేది లేదు, మీరు ఒరగబెట్టింది లేదు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటే కరువువల్ల ఇబ్బంది పడుతున్న రైతాంగానికి కనీసం అప్పులు మాఫీ చేసే ప్రయత్నమైనా చేయండి. ముఖ్యమంత్రిగారు హర్యానా ఎన్నికలలో ప్రచారం చేసి వచ్చారని చెప్పారు, హర్యానా ముఖ్యమంత్రి పదవిని చేపట్టిన దేవీలాల్‌గారు రైతుల ప్రయోజనం కోసం ఏమి చేశారో మీకు తెలుసు. మీరు కనీసం కరువు ప్రాంతాలలోని విద్యార్థులకు అక్కడి ప్రభుత్వం కల్పించిన సౌకర్యాలైనా కల్పించే ప్రయత్నం చేయండి. అలాగే రైతుల అప్పులను మాఫీ చేసి కరువు ప్రాంతాలలో గంజి కేంద్రాలను ఏర్పాటు చేయాలి. ఆ పనిని ప్రభుత్వం చేయలేకపోతే ఆ పనులు చేస్తున్న వలంటరీ ఆర్గనైజేషన్సకైనా సహాయ సహకారాలను అందజేయాలి. 547 మండలాలలో కరువు ఉందని చెపుతున్నారు, ఆ మండల కేంద్రాలలో హరిజనులు, గిరిజనులు, పేదవారికి కనీసం ఇంత గంజి అయినా పోసే ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. ఇక కరువు నివారణకు శాశ్వత చర్యగా ప్రభుత్వం ఇరిగేషన్ ప్రాజెక్టులను చిన్న చూపు చూడకుండా వాటిని పూర్తి చేయాలి. కొన్ని ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం క్లియరెన్స్ ఇవ్వలేదంటున్నారు, కాని క్లియరెన్స్ వచ్చి నిర్మాణం చేపట్టిన ప్రాజెక్టుల పరిస్థితి ఏమిటి? జూరాల, భీమా ప్రాజెక్టుల పనులు గత

10 ఏళ్లుగా నడుస్తున్నా పూర్తి కాలేదు. భీమా ప్రాజెక్టుకు 100 కోట్ల రూపాయలు కావలసి వుంటే 1983 నుంచి ఏడాదికి 20 కోట్ల రూపాయల చొప్పున కేటాయించినా ఇప్పటికి పూర్తి అయి వుండేది. కాని ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు. కేవలం మాటలు చెప్పి దాటవేసే ప్రయత్నం చేయకుండా తెలంగాణా, రాయలసీమ ప్రాంతాలలో శాశ్వత కరువు నివారణ కొరకు నీటి పారుదల పథకాలు చేపట్టి కరువు ప్రాంతాలలోని ప్రజలను ఆదుకోవలసిందిగా కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ యం. భాగారెడ్డి :— అధ్యక్షా ఒక క్లారిఫికేషన్. నేను నిన్న మాట్లాడేటప్పుడు కొంత సమాచారం అడిగాను. కేంద్ర ప్రభుత్వం 80 కోట్ల రూపాయలు రిలీజ్ చేసింది, రాష్ట్ర ప్రభుత్వం 81 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టిందని ఇందులో పేర్కొన్నారు. ఈ 80 కోట్లలో రాష్ట్ర ప్రభుత్వ ఖజానా నుంచి ఎంత ఖర్చు పెట్టారు? ఏ జిల్లాకు ఎంత డబ్బు రిలీజ్ చేశారు? ఈ నివేదికలో వివరాలేమీ లేవు. మీరు ఖర్చు పెట్టిన 80 కోట్లలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన డబ్బు కలిసివుందా లేక కేంద్ర ప్రభుత్వం ఇచ్చింది కాక అంత ఖర్చు పెట్టారా అన్నది తెలియజేస్తే డిస్కషన్‌కు ప్రయోజనకరంగా వుంటుంది.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :— కేంద్ర ప్రభుత్వం 57 కోట్ల 84 లక్షలేమో కరువు పనుల ఖర్చుపైన సీలింగ్ పెట్టింది, 11 కోట్లు ఎడిషనాలిటీ కింద ఇరిగేషన్ కొరకు ఇచ్చింది, 11 కోట్లు ఎన్.ఆర్.ఇ.పి., ఆర్.ఎల్.ఇ.జి.పి. ఖర్చు పెట్టేందుకు ఇచ్చింది. ఈ విధంగా పరిమితంగా 79 కోట్ల 84 లక్షలు ఖర్చు పెట్టమని చెప్పడం జరిగింది. అది అలా వుండగా రాష్ట్ర ప్రభుత్వం 15 కోట్ల 65 లక్షలు మంచినీటిపైన, 16 కోట్లు ఇరిగేషన్ పైన—మొత్తం 31 కోట్ల 65 లక్షల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు పెట్టింది అన్నారు. అంటే రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు పెట్టింది కేంద్రం ఇచ్చిన 79 కోట్ల 84 లక్షల రూపాయలకు అదనంగానా? లేక రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు పెట్టిన 31 కోట్ల 65 లక్షలు అందులో కలిసివున్నాయా? రెండూ కలిపితే 111.65 కోట్లు అవుతుంది. ఇక సైక్లోన్‌పైన రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు 6 కోట్ల 75 లక్షలు ఖర్చు పెట్టిందన్నారు. కేంద్రాన్ని 136 కోట్ల 88 లక్షలు అడిగాము. దాని సంగతి ఏమిటి? కేవలం అడగడం మాత్రమే జరిగిందా లేక కేంద్ర ప్రభుత్వం ఏమైనా ఇచ్చిందా? ఈ వివరాలు తెలిపితే ఉపయోగకరంగా వుంటుంది.

శ్రీ పి. మహేందర్‌నాథ్ (ఆర్థికశాఖామంత్రి) :— వివరాలు చెప్పాలంటే సమయం వడుతుంది, నా సమాధానంలో వివరంగా చెపుతాను. ఇప్పుడు క్లుప్తంగా చెప్పమంటే చెపుతాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— వివరాలు అక్కరలేదు, క్లుప్తంగా చెప్పండి.

శ్రీ పి. మహేందర్‌నాథ్ :— కరువువల్ల, తుఫానువల్ల బాధవడుతున్న వారిని ఆదుకొనడానికి కేంద్ర ప్రభుత్వం అదనంగా డబ్బు ఏమీ ఇవ్వడంలేదు.

వారు మనకు ఇస్తున్నది ఎడ్వాన్స్ ప్లాన్ అసిస్టెన్స్. సీలింగ్ రూపంలో ఇస్తున్నారు. ఖర్చు పెడుతున్నది రాష్ట్ర ప్రభుత్వమే.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) :— గౌరవ ఆర్థిక శాఖా మాత్యులు తెలిపిన విషయం మాకు తెలుసు. కేంద్రం ఇచ్చేది ప్లాన్ ఎడ్వాన్స్ తప్ప అదనంగా ఏమీ ఇవ్వడం లేదని ఇదివరకే చెప్పాను. అందుకు కేంద్ర ప్రభుత్వంతో మనం పోరాడుతున్నాం. రేపు సర్కారియా కమీషన్ రిపోర్టు వచ్చాక సాధించుకొంటాం. కాని మనం చేయవలసిన కరువు పనులలో కేంద్రం ఇచ్చిన 80 కోట్లలోనే మన 31 కోట్లు కూడా కలిసివుందా?

శ్రీ పి. మహేందర్‌నాథ్ :— కేంద్ర ప్రభుత్వం వారు ప్రకటించిన సీలింగ్ లిమిట్‌లోనే మనం ఇచ్చేది కూడా వుంది.

శ్రీ యం. బాగారెడ్డి (జహీరాబాద్) :— రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎడిషనాలిటీ ఏమీ లేదన్నమాట.

శ్రీ పి. మహేందర్‌నాథ్ :— ఖర్చు పెట్టేది అంతా రాష్ట్ర ప్రభుత్వమే. భవిష్యత్తు ప్లాన్‌లో ఖర్చు చేయవలసింది ఇప్పుడే ఖర్చు చేసుకోండి అంటున్నారు, అంతే.

డా॥ యం. వి. మైసూరారెడ్డి :— ప్లాన్ అసిస్టెన్స్ సీలింగ్ లిమిట్ 50 కోట్లా? 80 కోట్లా? ఈ ప్లాన్ అసిస్టెన్స్ కంటే ఎక్కువ ఏమైనా ఖర్చు పెట్టారా?

శ్రీ పి. మహేందర్‌నాథ్ :— అధ్యక్షా! తమరు అవకాశం ఇస్తానంటే వివరాల్లోకి పోతాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— ఒక క్లారిఫికేషన్ చెప్పండి. మీ డబ్బులోంచే మీరు ఖర్చు పెట్టుకొండని కేంద్ర ప్రభుత్వం ఏమైనా ఆర్డరు ఇచ్చిందా లేక అడ్వాన్స్ ఇచ్చిందా?

శ్రీ పి. మహేందర్‌నాథ్ :— కేంద్రంవారు నగదు రూపంలో ఏమీ ఇవ్వలేదు. ఈ సంవత్సరం 57 కోట్ల పై చిలుకు అంటే దాదాపు 58 కోట్ల రూపాయలు మనకు సీలింగ్ క్రింద 14-10-87 న కేటాయించినట్లు తెలియ చేశారు. అంటే మీరు అంతవరకు ఖర్చు పెట్టుకోవచ్చునని తెలిపారు. మిగతా 22 కోట్ల 9 లక్షల రూపాయలు ఇతర పద్దుల క్రింద అదనంగా కేటాయింపులు చేశారు. ఈ విధంగా మొత్తం 79 కోట్లు అవుతుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— 79 కోట్ల పై చిలుకు ప్లాన్ ఎడ్వాన్స్‌గా అయినా ఇచ్చారా లేదా అన్నది ప్రశ్న.

శ్రీ పి. మహేందర్‌నాథ్ :— 5 సంవత్సరాల కొరకు మనం ఇచ్చే ప్లాన్‌లో కరువు బాధలు తట్టుకొనడానికి వచ్చే సంవత్సరములో ఖర్చు

కావలసిన డబ్బును ఇప్పుడే వినియోగించుకోవచ్చునని ఒక సీలింగ్ విధించారు.

Sri K. Vidhyadhara Rao:— Mr. Speaker, Sir, People of Andhra Pradesh have been tormented by the vagaries of monsoon on the one side and the indifference and insolvent attitude of the Central Government on the other. It is unfortunate that the people of Andhra Pradesh have been affected by drought and cyclones for the past four years. Inspite of this, the Central Government did not come to the rescue of the people of the State to sustain the affects of the cyclone. The Government of India has imposed strict measures even if the State Government wants to come to the rescue of the people. I said it is because of the 'indifferent attitude of the Central Government.' The Central Government have fixed a ceiling to be incurred for sustaining the effect of drought and cyclone and floods. I once again say it is the 'indifferent attitude of the Central Government' Ceiling has been fixed the expenditure to be incurred for drought and cyclone, but the cash inflows, as has been rightly pointed by the other Members, have never been made in time to the State Government. This has become a burden on the economic structure of the State Government.

If you go through the pamphlet by the Prime Minister Sri Rajiv Gandhi addressed at the Chief Ministers meeting on drought, New Delhi it as like this. "We are looking for savings particularly in non-plan areas because it would be short-sighted and counter-productive to cut Plan expenditure in the present situation." He has visualised that cutting the Plan expenditure will be an additional burden on the State Government. But if you see the method of Central assistance to the State, you will find that there is no other alternative but to cut the Plan expenditure. Ceiling has been fixed for the expenditure on drought and cyclone, but the recoveries made from the Plan funds has to be adjusted in the Plan itself. The intention is only to create additional funds or to provide financial assistance to the agricultural farmer during the droughts, floods, but it is not the intention to cut the Plan or to cut the financial assistance. The policy followed by the Central Government is only to cut the Plan assistance in the normal plan funds for the subsequent years. I request the honourable Members of this House to pass a resolution and to come to the rescue of the people of the State to sustain the vagaries of the monsoon. We have seen that inspite of the fact that this State has been effected by drought and floods for the past four years, there is no notable assistance from the Centre. The recommendation of the Eighth Finance Commission have not been implemented till now. The recommendation is that within 15 days of submission of the report by the State Government to the Centre, the Central team should visit the State So that the situation will not be distorted. The intention of making this recommendation was to see that the situation is not changed. On November 25th the Chief Minister on behalf of the State Government sent a memorandum to the Centre regarding the damages of the cyclone which the State had experienced from October 13th to 15th. To this day, the Central team has not visited. That is why I said it is the 'indifferent attitude

of the Central Government.' The Leader on the Floor said yesterday that Rs. 80 crores is the ceiling fixed. Definitely the ceiling has been fixes as the floor leaders Sri Ch. Rajeswara Rao and Sri Raghava Reddy have pointed out but the cash inflows are not there. It is a burden on the implementation of the normal plan. The ceiling has been fixed at Rs. 58.75 crores limit not a pie has been advanced. It is necessary that this House should pass a resolution. It should be in the form of grant and not assistance. If it is financial assistance it will be a burden on the regular plan expenditure for the subsequent years. It is worth to note that the honourable Prime Minister had visited the coastal districts of Vizianagaram, Srikakulam, Visakhapatnam in the month of September, lot of lip sympathy was expressed. Everybody expected that since the Prime Minister has graced the districts the State Government would get a lot of help from the Central Government, but you will be surprised to know that not a pie has been given to this day, This Rs. 11 crores allotted was for rural employment. When the Prime Minister visited the State on November 26, the Chief Minister wanted to present a memorandum to the Prime Minister. On that he waited for a long time. రాష్ట్రానికి వనరుల గురించి, రాష్ట్రం తరఫున సిఫార్సు చేయాలని, మెమోరాండం ఇవ్వాలని ప్రధాన మంత్రికి ఇవ్వాలని, రాష్ట్ర ప్రజల తరఫున వినతిపత్రం ఇవ్వడానికి ముఖ్యమంత్రిగారు రాజభవన్‌కు వెళితే 45 నిముషాలు వేచిఉండడం జరిగింది అని పత్రికల ద్వారా తెలుసుకున్నాను. విజ్ఞులతో సమావేశం జరుగుతుందని చెప్పబడింది కాని, ఒక ప్రజాస్వామ్య రీతిలో, 6 కోట్ల ఆంధ్ర ప్రజానీకముచే ఎన్నుకోబడిన ఒక నాయకుడికి రాష్ట్రం తరఫున విజ్ఞప్తి చేయడానికి కూడా వారికి సమయం కేటాయించలేదు. ఏర్‌పోర్టులో ముఖ్యమంత్రి ఇవ్వవలసి వచ్చింది అంటే, Is it not a mockery of democracy, రూపాయలు 25 కోట్లు ఇవ్వాలని అడిగితే ఒక రూపాయి కూడా సైక్లోన్ ఎసిస్టెన్సుగా ఇవ్వకపోవడం శోచనీయం. ఇవాళ ప్రతిపక్ష సభ్యులు ఎంతోమంది అడుగుతున్నారు, ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏమి చేసిందని, ప్రతిపక్షాల నాయకులు చెప్పారు రైతులకు ఇస్తున్న 250 రూపాయలు ఎకరానికి సరిపోదు, ఇంకా అదనంగా ఇవ్వాలని చెప్పడం జరుగుతున్నది. చాలా సంతోషకరము. ఇవ్వాలని అందరికీ ఉన్నది. కాని, గోదావరి ఫ్లడ్స్ వచ్చినప్పుడు కేంద్ర ప్రభుత్వం కేవలం 200 రూపాయలు హెక్టారుకు కేటాయిస్తే, ఈ రాష్ట్ర ప్రభుత్వం రు. 625 సరఫరా చేసి 25 కోట్లు రైతాంగాన్ని ఆదుకోవడానికి ఇచ్చింది. ఈ రాష్ట్ర ప్రభుత్వం రు. 625 రైతులకు ఇవ్వడం ద్వారా రైతు సోదరులను ఆదుకుందని గుర్తించకపోగా, కేంద్ర మంత్రులు, బాధ్యతగల వ్యక్తులు రాష్ట్రాన్ని విమర్శించడం జరిగింది. ఫండ్స్‌ను డైవర్టు చేశారని, మిస్‌యుటిలైజేషన్ చేశారని కేవలం చీప్ పాపులారిటీ కొరకు నిధులు ఖర్చుచేయడం జరిగిందని ఆరోపణ చేశారు. అంటే, మీరు కేవలం ఒక హెక్టారుకు రు. 200 కేటాయిస్తే రైతులను ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో రు. 625 చేసి ఇస్తే, ఒక కోటి రూపాయల సీలింగు లిమిట్ పెడితే ఈ రాష్ట్ర ప్రభుత్వం 25 కోట్లు రైతులకు కేటాయించింది. ఇచ్చిన రు. 250 కాకుండా

ఇంకా అదనంగా చేయాలని సభ్యులు చెపుతున్నారు. ఒక ప్రక్కన రైతుకు చాలదని, రెండవ ప్రక్కన మా ప్రియతమ నాయకులు, ముఖ్యమంత్రిగారు రైతును ఆదుకోవడానికి నిధులు విడుదల చేస్తే దాన్ని రెండవ ప్రక్క విమర్శించారు. బాధ్యతగల కేంద్ర మంత్రిగారు కూడా ఆరోపణ చేయడం జరిగింది. ఆంధ్ర రాష్ట్రంలో కరువు నిధులు దుర్వినియోగం చేయడం జరిగిందని, డైవర్షన్ చేయడం జరిగిందని, మేము చర్య తీసుకుంటామని హెచ్చరించి వెళ్ళారు. అంటే హెచ్చరికవల్ల ఈ ప్రభుత్వం దడుస్తుందనా? ఈ నాయకులు దడుస్తారనా? ప్రభుత్వ యంత్రాంగం రైతును ఆదుకోవాలని ఆలోచన చేస్తున్నారని, ఏ మాత్రం బెదిరింపులకు లొంగేది లేదని మనవి చేస్తున్నాను. ఆడిటర్ జనరల్ సభకు రిపోర్టు ఇవ్వడం జరిగింది. మొన్న జరిగిన పార్లమెంటులో సమావేశంలో ఎ. జి. గారు డైవర్షన్ ఆఫ్ ఫండ్స్, మిస్‌యుటిలైజేషన్ ఆఫ్ ఫండ్స్ గురించి రిపోర్టు ఇవ్వడం జరిగింది. దానిలో ఆంధ్ర రాష్ట్రం పేరు లేదని మనవి చేస్తున్నాను. ఎక్సెప్టు కర్నాటక, తమిళనాడు ఆల్ది 12 స్టేట్స్ రూల్డు బై కాంగ్రెస్ పార్టీ అని మనవి చేస్తున్నాను. ఏంటి నేషనల్ ప్రభుత్వాలను డిస్‌మిస్ చేస్తామని ప్రధాన మంత్రి హెచ్చరించారు. అధ్యక్షా! ఒకటి అడుగుతున్నాను, ఈ రాష్ట్రంలో కరువు కాటకాలతో సర్వనాశనమైపోయి ఉంటే, కేంద్రంయొక్క సహాయం ఇవ్వండి అని అడిగితే, మీరు చేస్తున్న పాలసీ ఏమిటి? నిధులను 50 శాతం నుండి 28 శాతానికి ఒక ప్రక్కన ప్లాన్ నుండి తగ్గిస్తారు? 4 సంవత్సరాల నుండి రాష్ట్రంలో వరుసగా కరువు వచ్చింది. గ్రాంట్ క్రింద డబ్బు ఇవ్వండని అంటే డబ్బు యివ్వకపోగా, మీరు ఫిక్స్ చేసిన సీలింగ్ ప్రకారం లోన్స్ కూడా యివ్వకుండా, మేము మెమోరాండం యిస్తే సెంట్రల్ టీమ్‌ను పంపించకపోగా ఏమి చేస్తున్నారు? అసలు మీ పద్ధతి ఏమిటి? మీ ఆర్థిక పరిస్థితి ఏమిటి? ఈ సభవారు ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. ఈ సంవత్సరం కేంద్ర ప్రభుత్వం యొక్క లోటు బడ్జెట్ రూ. 12 వేల కోట్లు వున్నది. రెండవ ప్రక్క రాష్ట్రప్రభుత్వాలకు పోవర్ డ్రాఫ్ట్ సిస్టం కూడా తీసివేశారు. లోటు బడ్జెట్‌కు కూడా ఒప్పుకోరు. మూడవపైపు ప్లాన్ ఫండ్స్‌ను డైవర్ట్‌చేసి, ఈ కెలామిటీస్ సందర్భంగా ప్రజానీకాన్ని ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్లాన్ ఫండ్స్‌ను 10 శాతం కట్ చేసి ప్రజలను ఆదుకోవడానికిగాను ఉపయోగిస్తే, ఫండ్స్ యొక్క డైవర్షన్స్ రూ. 550 కోట్లు అని ఒక సభ్యుడు విమర్శించాడు. వారు విమర్శించినందుకు నాకు బాధ లేదు. నేను పరిస్థితిని అవగాహన చేసుకోవలసిందిగా కోరుతున్నాను. కేంద్ర ప్రభుత్వం డబ్బు యివ్వదు, నిధులను డైవర్టు చేయవద్దు అంటారు. యాంటీ నేషనల్ విధానంలో, సిక్ ఫైనాన్షియల్ పొజిషన్‌వల్ల ప్రజల మీద భారం తెచ్చి పడేశారు. 12 వేల కోట్ల రూపాయలలోటు మూలంగా ధరలు పెరిగాయి. There is inflation. It is an indirect burden on the people of Andhra Pradesh and the people of India. ఈ విధంగా ప్రజలను ఒత్తిడి చేస్తారు. ప్రజల మీద భారం తీసుకువస్తారు. రాష్ట్ర ప్రభుత్వాలకు

వనరులను కలుగజేయరు. ప్రజానీకం తమకు కావలసిన ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకున్నంత మాత్రాన పవతితల్లి యాటిట్యూడ్‌తో ప్రభుత్వాన్ని కూలగొట్టడానికి చూస్తారు. ఏమిటి ఈ పై ఖరి? ఇదా ప్రజాస్వామ్యం? కేంద్ర ప్రభుత్వంలో ఒక పార్టీ అధికారంలో వుంటే ప్రక్క రాష్ట్రాలలో మరొక పార్టీ పరిపాలించే అధికారం లేదా? As per the Constitution of India people are at liberty to elect the Government of their choice. Just because the people of Andhra Pradesh have elected a p.rty which do not fall in line with the Centre, it is not proper on the part of the Centre to suppress it. I request the Members to bring a resolution to see that the Government of India change its attitude towards its financial allocation in case of c l mities. When there is a c lamity for the past three years, the total funds allocated either for drought or for cyclone should be in the form of tot.l grant and no ways and means advance. నేను వేస్ అండ్ మీన్స్ అడ్వాన్స్‌ను గురించి ప్లాన్‌లో చూశాను. అయితే దీని అర్థం గడచిన రెండు సంవత్సరాల ప్లాన్‌లో డెఫిషిట్ చూపించినందువల్ల, because of the burden it comes to Rs. 900 crores. So, it is a total failure of the financial position of the Central Government. అందుచేత దయచేసి మీరు ఆలోచించండి. టోటల్ గ్రాంట్‌గా ట్రీట్ చేయవలసిందిగా నేను కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదేవిధంగా In case the State Government submits a memorandum, within 15 days the Central team should visit the State and ascertain the actual damage so that they could assess it correctly. Otherwise the facts will be distorted. Finally we must use our strong public distribution system to the fullest advantage. We have a large stock of foodgrains. ఈ దశలో రాష్ట్ర ప్రభుత్వానికి అదనంగా 5 లక్షల 70 వేల ఎకరాల ఆయకట్టు చేరినా, ఈ ప్రభుత్వం పరిపాలనలోనికి వచ్చిన తరువాత వరుసగా 83 నుండి కరువులూ, వరదలు వచ్చినందువల్ల ఆహార ధాన్యాల ఉత్పత్తి 118 లక్షల టన్నులకు తగ్గింది. The foodgrains production has come down from a record of 118 lakh tonnes of just 88 tonnes last year and it is supposed to be the same this year. It is a burden on the State Government to continue the public distribution system. It is a burden on the State Government to continue Rs. 2/- per K. G. rice distribution. We request you to make an additional allocation. so that the public distribution system may not be a burden to the State Government. Now the Government of India is following a policy of anti-poverty schemes and the regular permanent housing scheme and Rs. 2 K. G. rice distribution system is not anti poverty scheme.

I request that this house pass a resolution with regard to food grains also. The Central Government should allot additionally 10 lakh tonnes to the State Government. I offered my suggestions and request you to find out a permanent solution to prevent this situation. There was a scheme of connecting Ganga-Kavery. It was found to be an uneconomical scheme, but atleast in the peninsula of South India if this scheme is taken up we will be able to solve to some extent the drought situation in the State. We have seen

the norms fixed by the Central Government regarding the implementation in the drought affected works and cyclone works, such as tapping underground water etc. It is necessary to have deep well bores through the I. D. C. This is necessary in times of drought. It has to be taken up on a large scale in the drought-effected districts. We should have regional irrigation corporation to come to the rescue of small farmers. Financial assistance could be provided for installation of bores for the small farmers. The State Government should come to the rescue of the small farmers. The policy of the Telugu Desam Government is to came to the rescue of the small farmers. We have seen the ground water level has come down. So it is necessary to have submersible bores. I request the Deputy Speaker to consider giving subsidy to the farmers for the purpose of submersible motors so that the farmer could be saved. So I request once again that this house may pass a resolution and send it to the Government of India to consider the system of financial assistance given to the States in case of drought and cyclone and it should be in the form of grant rather than ways and means advances. If it is advance it is recoverable from the next year and it will be a burden on the State Government and the State Government will not be in a position to do justice to the common man. Thank you very much.

1-00 p.m. శ్రీ ఎమ్. ఓంకార్ :— అధ్యక్షా, ఈ సంవత్సరం ఊహించని విధంగా తీవ్రమైనటువంటి దుర్భిక్ష పరిస్థితి 18 జిల్లాలలో 671 మండలాలలో వచ్చింది అన్నారు, దీని నష్టం ఎంత ఉంటుందో అన్నది ఇందులో మాత్రం తెలువ లేదు. ఇదివరకు చెప్పిన దాని ప్రకారం సుమారు రు. 800 కోట్లు ఉంటుం దని అన్నారు.దీనికితోడు ఈ సంవత్సరమే వచ్చినటువంటి మూడు తుఫానులు మూలిగే నక్క మీద తాటికాయ పడినట్లు అయింది. 119 మంది చచ్చి పోయారు. పంటలకు జరిగిన ఆర్థిక నష్టం అంతా కూడా రు. 126 కోట్లు సుమారుగా వుంది అన్నారు. బహుశా సరిగా అంచనా వేస్తే ఇంకా ఎక్కువ గానే ఉంటుంది. ఏమైనా ఇప్పటికి ఇచ్చిన లెక్క ప్రకారంగా సుమారుగా రు. 926 కోట్ల నష్టం మన రాష్ట్ర సంపదకు ఈ కరువుల వల్ల ఈ సైక్లోన్‌వల్ల వచ్చిందన్న సంగతి చూడాలి. ఈ సందర్భములో పోయినసారి శాసన సభలో అన్ని పక్షాల సభ్యులు సూచించిన విధంగా కేంద్ర ప్రభుత్వం దగ్గరికి అన్ని పార్టీల వారిని తీసుకుపొమ్మని ముఖ్యమంత్రిగారిని కోరడం జరిగింది. ముఖ్యమంత్రిగారు అన్ని పార్టీల ప్రతినిధులను పిలిచారు. మెమొరాండమ్ తయారుచేశారు. కాని, బాధాకరమైన విషయం ఏమిటంటే ఈ అఖిలపక్ష బృందాన్ని కలుసుకోడానికి రాజీవ్‌గాంధీగారు టైమ్ ఇవ్వలేదు. మూడు వడపలు ఇక్కడ నుంచి రాష్ట్రప్రభుత్వం అఖిలపక్ష కమిటీ వస్తుందని చెప్పిన ప్పటికి, అందులో ముఖ్యమంత్రిగారి నాయకత్వాన వస్తున్నామని చెప్పినా కూడా టైమ్ ఇవ్వలేదు. ఇది నిజముగా కేంద్రంయొక్క నియంతృత్వ ధోరణి, ప్రజా వ్యతిరేక ధోరణి అని ఖండించక తప్పదు. పోతే ఇప్పుడు మనకు అసలు వాదన అంతా ఎక్కడ నుంచి వస్తోంది అంటే కేంద్రమే మనకు సహాయం ఇవ్వాలా లేక రాష్ట్ర ప్రభుత్వమే పెట్టాలా అనేటటువంటిది,

వాస్తవముగా ఈనాడు ఉన్నటువంటి పరిస్థితులలో కేంద్ర ప్రభుత్వం మీద చాలా పెద్ద బాధ్యత వుంది. రాష్ట్రానికు సంబంధించిన ఆర్థిక వనరులు అన్నీ కేంద్రమే తీసుకున్నప్పుడు కరువులు, ఇలాంటివి వచ్చినప్పుడు వారు ఇన్వ వలసిందే కాని మనకు ఇచ్చేటటువంటి అభివృద్ధి కార్యక్రమాల నిమిత్తం ఇచ్చే డబ్బులు ఎడ్వాన్స్ చేయడం అనే సమస్య ఉండకూడదు. అయితే ఈ సంవత్సరం కూడా వారు ఇచ్చినటువంటిది సుమారుగా రు. 81 కోట్లు పర్మిషన్ అనేది కాగితం పర్మిషనే తప్ప ఇక్కడ మన ఆర్థిక వనరుల లోంచి మనము సర్దుకొని పెట్టుకోవలసినది, ఆ తరువాత ఎప్పుడో వారు అడ్వాన్స్ చేస్తారు. ఏదయినా ఒక్క మాటలో చెప్పాలంటే రాష్ట్రములో కరువులకు, వరదలకు, బాధలకు గురవుతున్నటువంటి మనకు కేంద్ర ప్రభుత్వం ఒక్క పైసా ఇవ్వడం లేదని ఆచరణలో వాస్తవమైనటువంటి విషయాన్ని అందరం గుర్తించడం చాలా అవసరం. చివరకు మన రాష్ట్రం డబ్బునే, మన రాష్ట్ర వనరులనే మనం ఖర్చుపెట్టుకోవడం తప్ప, కేంద్రం పర్మిషన్ తప్ప అందులో ఏమీ లేదు. ఏది ఎట్లాఉన్నా ఇప్పుడుఅసలు మొత్తం సమస్యకు పరిష్కారం ఏమిటి అనేది మనం చూడాలి. శాశ్వత పరిష్కారం అనేటటువంటిది యేదయినా ఈ రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నదా ? దీనికి విద్యాధరరావుగారు మహానది నుంచి కావేరి వరకు ఒక పథకం సూచించారు. అయ్యా, మహానది—కావేరి లింక్ విషయం తరువాత కాని ఈ రాష్ట్రములో గోదావరి, కృష్ణ నదులలో వున్న నీటిని వుపయోగించడానికి అనేక స్కీములు తయారుచేయబడ్డాయి. శ్రీరాంసాగర్ ప్రాజక్టు అన్ని దశలు పూర్తి కావాలి, ఇచ్చంపల్లి ప్రాజక్టు కట్టుకోవాలి, పోలవరం బరాజ్ కట్టుకోవాలి, జూరాల ప్రాజక్టు వున్నాయి. ఇలాంటివి ఇంకా మేజర్ ప్రాజక్ట్స్, మీడియమ్ ప్రాజక్ట్స్ అనేక రకాలుగా ఉన్నాయి. అలాగే ఎలక్ట్రిసిటీ, కరువులకు వరదలకు రైతాంగము, ప్రజా నీకం గురికాకుండా వుండాలంటే రెండే రెండు, ఒకటి నీటి వనరులు, రెండవది ఎలక్ట్రిసిటీ. ఈ రెండింటి కోసము మన రాష్ట్రములో వున్న వనరు లను పూర్తిగా వుపయోగించుకొని చేసినట్లయితే సుమారుగా ఎంత ఖర్చవు తుందని నిపుణులు అంచనా వేసినప్పుడు సుమారుగా 10, 15 వేల కోట్లు ఖర్చు కావచ్చు అనుకుంటున్నారు. కాని పెరుగుతున్న ఈ ధరల ప్రకారంగా ఇది వరకు అంచనా వేసి చెప్పినా ఇప్పుడు సుమారుగా రు. 20 వేల కోట్లు మనకు ఖర్చవుతుంది. ఈ రు. 20 వేల కోట్ల వనరులను కేంద్రము మీద ఆధార పడకుండా ఈ రాష్ట్ర ప్రభుత్వమే సేకరించాలనేదానికిగాను ప్రకృతి విపత్తు వన్ను ఒకటి ధనికులమీద వేయండని సూచించాను. రు. 5 లక్షలు, అంతకన్నా ఆస్థి వున్న వారి మీద మీరు వేయండి సంవత్సరానికి వెయ్యికోట్లకు తగ్గకుండా వది హేనువందల కోట్ల రూపాయల వరకు వచ్చే విధంగా ప్లాను వేయండి, అది ఒక రకంగా గ్రేడెడ్ సిస్టమ్ పెట్టి ఆరకంగా చేసినట్లయితే 15, 20 సంవత్సరాలలో మనకు కావలసిన నీటివనరులు పూర్తి అవుతాయి. అదే విధంగా హైడ్రో ఎలక్ట్రిసిటీ, లేకపోతే థర్మల్ ఎలక్ట్రిసిటీ కాని, వీటికి సంబం ధించిన ప్రాజక్టులు అన్నీ పూర్తవుతాయి అని పదే పదే ఈ ప్రభుత్వాన్ని

కోరాము. కాని ఈ ప్రభుత్వం ధనికుల మీద చేయి వేయడానికి ఇష్టపడడము లేదు. అయితే ప్రకృతి విపత్తు పన్ను విధించడం తప్పు కాదు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం కూడా ఈ ప్రకృతి విపత్తు బాధలకు గురయ్యేటటువంటి వారికి కొంత సదుపాయం కలిగించడానికి పన్ను వేశారు. సుమారుగా రు. 5 వేల కోట్లు సంవత్సరానికి వారు వేసారు. వారు వేసినది ప్రకృతి విపత్తు నుండి శాశ్వత పరిష్కారానికి కాదు. బాధలకు గురయిన వారికి తాత్కాలిక నివారణ చేయడానికి వేస్తూ వచ్చారు. అది ఎంతకాలం అంటే అధ్యక్షుని యొక్క ఆర్డర్ ప్రకారం ఈ కరువులు వున్నంతకాలం, వరదలు వున్నంత కాలము ఈ ప్రత్యేకమైన పన్ను విధించవలసిందే. నేను కోరేది బాధితులకు సహాయం కోసం విధించే పన్ను కాదు, అసలు ఈ కరువు నుంచి శాశ్వతంగా విముక్తులు కావడానికి అవసరమైన నీటివనరులు, విద్యుచ్ఛక్తి వనరులు పెంచుకోడానికి. కాబట్టి ఇప్పటికైనా ఈ ప్రభుత్వము దీనినిగురించి ఆలోచించుకోవాలి. ఇంతకన్నా ఏమి చెప్పినా లాభం లేదని పదేపదే మనవి చేస్తున్నాను. రు. 5 లక్షలు, అంతకన్నా ఎక్కువ ఆస్థి వున్న వారి మీద ప్రకృతి విపత్తు పన్ను వేయండి. అది ఒకే ఒక్కటి శాశ్వతమైన పరిష్కారమండి. కేంద్రమా, రాష్ట్రమా అని వీరిద్దరూ నిందించుకొంటూ
1-10 p.m. ప్రజలను బాధపెట్టే అవసరం లేదు. వాస్తవంగా మన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చాలా క్లిష్టంగా వుంది. ఈ 80 కోట్ల రూపాయలు ఖర్చు చేయగల స్థితిలో లేదు. వృద్ధాప్య ఫించను, వితంతు ఫించను, ఎస్. సి., ఎస్. టి.ల కిచ్చేవి ఆపేశారు. ఈ పరిస్థితులలో కేంద్రప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి కల్పించ వలసిన ఆర్థిక వనతి విషయంలో అవలంభించే పక్షపాత వైఖరిని ఖండించాలి. అదే సమయంలో రాష్ట్రం వనరులను పెంచుకోడానికి ధనికుల మీద వన్ను వేయుని, ధనిక వర్గాల పక్షపాత వైఖరిని నిశితంగా ఖండించాలి. ఇప్పుడు అన్నిటికన్నా ముఖ్యంగా చూసినప్పుడు. తక్షణం తీసుకొనే చర్యలను గురించి ఆలోచించాలి. మాకిచ్చిన నోట్‌లో జనరల్‌గా చెప్పారు. ఏ మండలాలు కరువు ప్రాంతాలుగా ప్రకటించారో వివరం లేదు. గుంటూరు నుంచి మూడు వందల మంది విద్యార్థులు వచ్చారు. కొన్ని కరువు మండలాలుగా ప్రకటించి ఫీజులు రద్దు చేశారని అయినా ఉపాధ్యాయులు ఫీజులు వసూలు చేస్తూనే వున్నారని అన్నారు. ఏమి చేయాలి అని అడిగితే, అధికారులకు ఫోన్ చేస్తే ఏమీ చెప్పలేదు. ఫీజులు కట్టండి, రేపు అందరికి ఏం జరిగితే అదే మీకు జరుగుతుంది అని చెప్పక తప్పలేదు. కనుక ఒక నిర్దిష్టమైన విధంగా సూచన లివ్వాలి, ప్రస్తుతం అటువంటి సూచనలు లేవు. ఏ ప్రాంతానికి ఫీజుల మాఫీ వర్తించగలదో, ఎక్కడ వర్తించదో అని చెప్పక సెండింగులో వుంచుతున్నారు.

ఇక అప్పుల వసూలు : జనగాం నేను నిన్న వెళ్లాను. ఎంతో మంది రైతులు నా వద్దకు వచ్చారు. తమకు కరువు ప్రాంతం అని ప్రకటించారని అయినా ఎల్. ఎం. బి వారు అప్పులు వసూలు చేస్తున్నారని

అన్నారు. రేపు వెళ్లిన తరువాత మంత్రులను అడుగుతానని చెప్పాను. జనగాంని కరువు ప్రాంతంగా చేశారా లేదా ? అప్పుల వసూళ్ళని ఆపే సూచనలు ఇచ్చారా లేదా ? పరైన సూచనలను ఇవ్వండి. వడ్డీ మాఫీ చేయడం కొంతవరకు ఉపశమన చర్యలే. కాదనను. అదే సమయంలో ఒక ముఖ్యమైన విషయాన్ని మీ ద్వారా చెబుతున్నాను. వరుసగా మూడు సార్లు కరువుకి గురయిన ప్రాంతాలలో కాని వరుసగా మూడు సార్లు కరువు లేదా వరదలకు గురైన ప్రాంతాలలో రు. 1000 వరకూ అప్పులను వడ్డీతో సహా మాఫీ చేయాలి. చిన్నకారు రైతులకు సహాయం కోసం ఈ చర్య తీసుకోవాలి. దాని వల్ల కొత్త ఉపయోగము వుంటుంది. మా జిల్లాకు సంబంధించి శ్రీరాం సాగర్ ప్రాజెక్టు రెండవ దశ యింకా పూర్తి కాలేదు. మూడవ దశ మొదలే లేదు. ఎంత కాలానికి పూర్తి చేస్తారు ? నగంలో ఆ ప్రాజెక్టు వుంది. "ఏనుగు వచ్చింది. తోక వద్ద నట్టువడింది" అన్నట్లుంది. ఎప్పుడు పూర్తి చేస్తారు ? మెయిన్ కెనాల్‌కి డిస్ట్రిబ్యూటరీస్ సరిగ్గా ప్లాన్‌లో లేవు. ఎక్కడయినా క్రొత్త తూము పెట్టాలంటే 10 వేల ఎకరాలుంటే పెడతారట. 5, 6 ఎకరాలయితే పెట్టరా ? ఇదేమి సిద్ధాతం ? భూమంతా సాగులోకి రాపడానికి వీలయిన విధంగా తూములు యేర్పాటు, పంపిణీ యేర్పాటు వుండాల్సిన అవసరము వుందని మనవి చేస్తున్నాను.

మంచినీటి సమస్య చాలా ముఖ్యమయినది. గత సంవత్సరం ఏం చేశారు ? మళ్ళీ వర్షాలు పడే వరకు చర్చ జరిగింది. క్రొత్తగా బావులు కానీ బోర్స్ కానీ వేయలేదు. అదే దుస్థితి తిరిగి రాకుండా వుండాలంటే ఇప్పటినుంచి చర్య తీసుకోవాలి. మండలానికి రెండు బోర్స్ ఈ సంవత్సరం యిచ్చారు. కానీ అవి కూడా వేయలేదు. ఈ ప్రభుత్వం యెక్కడికి వెడుతున్నట్లు ? ఫిబ్రవరి, మార్చి, ఏప్రిలు నెలల్లో వేస్తామని చెప్పి డిసెంబర్ వస్తున్నా కూడా వేయలేదు. ఆ పరిస్థితులలో నీటి వసతి ఏం చేస్తారు ?

పి. డబ్ల్యు. స్కీములు : నా నియోజక వర్గంలో ములుగు, గురజాల మొదలగు ప్రాంతాలలో ఇంతవరకు ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణం కూడా కాలేదు. నీటికి కనెక్షన్లు ఇవ్వలేదు. నాలుగు సంవత్సరాలయింది. ఏళ్ళ తరబడా ? క్రొత్తవి వేయరు. పాతవి పూర్తి చేయరు ? ఇది పద్ధతి కాదు. ఈ సంవత్సరమునా యుద్ధప్రాతిపదిక మీద చేయాలి. బోర్‌వెల్స్ యెంత పరకూ యివ్వడానికి వీలయితే అంతవరకు ఇవ్వాలి. అట్లాగే ఓపెన్ వెల్స్ కూడా త్రవ్వుకునే అవకాశం కల్పించాలి. చేదబావులకు కూడా అవకాశము యివ్వాలి. అంతటా బోర్‌వెల్స్, ఓపెన్ వెల్స్ వేయలేము. కనుక రు. 1000 లేదా రు. 1500లతో లంబాడీ గూడాలలో, కోయగూడాలలో, హరిజన వెనుక బడిన కులాల వారికి – ఎవరయినా — ఏ కులమయినా కాని మంచినీరు అవసరం, ఆ యిబ్బంది వుంది కనుక ప్రతి బజారుకు చేద బావులు వేసే ప్రయత్నం చేయాలి. మూడు సంవత్సరాల క్రితం మా జిల్లా పరిషత్‌లో చేద బావుల కోసం జిల్లా పరిషత్, ప్లానింగ్ బోర్డు

వారు రు. 500 యిస్తామంటే, వారి మాటలు నమ్మి, బజారు బజారు ప్రచారం చేశాము. వేసుకొన్నారు. మూడు సంవత్సరాలయింది. ఒక్కరికి కూడా ఒక్క పైసా ఇవ్వలేదు. మంచి ఊట కూడా వుంటుంది. మంచి నీటి వసతి వొరున్న వారికి, అల్లరి చేసే వారికి 1, 2 ఓపెన్ వెల్స్, బోర్స్ అధికారులు మంజూరు చేస్తారు తప్ప, ఎవరికీ లేని పరిస్థితి వుంది. ఈ నిర్లక్ష్య ధోరణిని, పక్షపాత వైఖరిని నేను ఖండిస్తున్నాను. పి. డబ్ల్యు. స్కీములు యేర్పాటు చేయండి. అంటే సెంట్రల్ నార్మ్స్ ఎ. బి. సి. లిస్టు అన్నారు. ఏమి లిస్టు ? ఏ ఒక్క లిస్టు పూర్తి కాదు. ఎట్లా ? ఎవరిని అడగాలి ? ఒక్క పైసా ఖజానాలో లేదు. మంజూరు చేసే దిక్కులేదు. మంజూరు చేసినా, అమలు చేసే దిక్కు లేదు. అసలు ప్రభుత్వం వుందా ? లేదా ? లేని దానిగానే ఆపరణలో కళ్ళతో చూస్తున్నాను. మంత్రులున్నారు. శాసన సభ వుంది. కలెక్టర్లున్నారు. సెక్రటేరియట్ భవనాలున్నాయి. కానీ పరిపాలనా వ్యవస్థ లేదనే చెప్పాలి. ఏరకంగా అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయో చెప్పాలి.

హైదరాబాద్ సిటీ విషయం : నీటి కొరత తీవ్రత చాలా హెచ్చుగా ఉంది. శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకి సంబంధించి కానీ, కృష్ణ నీరు లేదా గోదావరి నీరు యేదో ఒకటి చేయాలి. ఎంతకాలం ఇట్లా ? ఒకసారి ముఖ్యమంత్రిగారు మమ్మల్ని పిలిచి, ప్రతిపక్షాలు యేకగ్రీవంగా యే సూచన ఇచ్చినా అది చేస్తామని అన్నారు. మా ప్రతిపక్షాలకు లేవా రాజకీయాలు ? ఏకగ్రీవంగా ఎట్లా యిస్తారు ? అధికారంలో గల ప్రభుత్వమే యేదో చేయాలి. ప్రతిపక్షాలు తొందరగా గద్దె దిగమంటే దిగుతారా ? ప్రతిపక్షాల ఏకాభిప్రాయం రాలేదు అని చెప్పరాదు. చెప్పడం మా ధర్మం. చెప్పకపోడం మా రాజకీయంలోనే వుంటుంది. దానిని సాకుగా తీసుకొని ఉపేక్షించరాదు. బజార్లన్నీ వెడల్పు చేయకపోతే యేమి కొంప మునుగుతుంది ? ముందు మంచినీటి విషయము చూడాలి. నగరాన్ని తీర్చిదిద్దవలసిందే. కాదనం. మునిసిపల్ వారు చండల కొద్ది డబ్బు ఖర్చు చేసి రోడ్లు వెడల్పు చేస్తున్నారు. కాని రోడ్లు వెడల్పు చేయడమా, మంచినీరా అంటే మంచినీటికే ప్రయారిటీ యివ్వాలి. ట్రయిబల్ ఏరియాలు నా నియోజక వర్గంలో కూడా వున్నాయి. ప్రత్యేకంగా కళ్ళతో చూసాను. అడవులు కనుక వర్షపాతం ఎక్కువగా వుంటుంది. కానీ వర్షాలు పడడం అయిపోగానే చుక్క నీరుండదు. వచ్చిన నీరు నిలిచే వీలు వుండదు. అందుకు ప్రాజెక్టులు, చిన్న చెరువులు, కుంటలు, రిజర్వాయర్లు లేనందున ట్రయిబల్ ఏరియా ప్రజలు నష్టపోతున్నారు. బోర్‌వెల్స్‌కి చాలా డిమాండు వుంది. అట్లాగే ఇరిగేషన్ బోర్‌వెల్స్. ఐ. టి. డి. కార్పొరేషన్ వారి వద్దకు వెడితే తమ వద్ద అంతా బాగానే వుంది కానీ స్టాఫ్ లేరు అంటారు. దీని కోసం ప్రభుత్వం ఎందుకు చర్య తీసుకోదు ? స్టాఫ్ లేకుండా యేమి చేస్తారు ? మెషిన్స్ లేవంటారు. మెషిన్స్ లేకుండా యేం పని చేస్తారు ? ఎక్కడో ఒక్కొక్క నియోజక వర్గంలో ఒకటో, రెండో వేసుకుంటూ పోతే ఈ సమస్య పరిష్కారం కాదు. మంచినీటి కోసం వేస్తున్న బోర్స్ విషయంలో ఒక లోప ముంది. అది ఆలోచించండి. ఎక్కడి నీరు పడుతుందో ఆ పాయింట్స్

చూడడానికి జియాలజిస్టుని తెస్తారు. బాగానే వుంది. కాని వేసిన తరువాత తిరిగి వారిని పిలిచి లెక్కప్రకారం వేసారా లేదా. క్వాంటిటీ ఆఫ్ వాటర్ వస్తుందా లేదా అన్న చెక్ లేదు. కౌంటర్ చెక్ లేదు. ఎ. ఇ. వాస్తారు. ఇ. ఇ. పాస్ చేస్తారు. ఎవరి కమిషన్ వారికి వస్తుంది. 100 అడుగులు వేయాలంటే 60, 50 అడుగులు వేస్తారు. 15, 16 కేసింగ్ పైప్స్ దించాలంటే, నాలుగో, మూడో దించుతారు. ఈ విధంగా ప్రైవేటు బోర్ల వాళ్ళకు కూడా ఒక రకంగా వర ప్రసాదం. దీని అంత లాభం ఇంకెవరికీ లేదన్నంత వాతావరణం ఉంది. ఈ లోపాలను సరిచేసుకోవలసిన అవసరం వుంటుంది. నేను ఈ విషయంలో ముగించేముందు మరొకసారి నొక్కి చెబుతున్నాను. కేంద్ర ప్రభుత్వం కావాలని రాష్ట్ర ప్రభుత్వాలను అణచిపెడుతున్న వాస్తవాన్ని మనం కళ్ళతోనే గమనించాలి. అంత త్వరగా వాళ్ళ విధానాన్ని మార్చుకోరు. దాని కోసం చేయవల్సిన పోరాటం, ఆందోళన విధానంవేరు. రెండవ విషయం. తాత్కాలికంగా మనలను వాడుకోమనిచెప్పి మోటు భాషలో చెప్పాలంటే "నీ బువ్వ, నీ కల్లు లల్లాయిలో" అన్నట్లుగా నీ డబ్బు నీవు ఖర్చు పెట్టుకో నా పర్మిషన్ వుంటుంది అన్నట్లు వుంది వాళ్ళు చేసేది. దీనివల్ల ఉపయోగం లేదు. తాత్కాలిక చర్య యేమి తీసుకొన్నా ఫలితము లేదు. శాశ్వత నివారణ కోసం పూర్తి కానటువంటి శ్రీరాం సాగర్ ప్రాజెక్టు, ఇచ్చంపల్లి, పోలవరం, చిన్న మధ్య తరగతి జూరాల ఇవన్నీ పూర్తి కావాలంటే ధనికులు మీద ప్రకృతి వివత్తు పన్ను వేయండి. రు. 5 లక్షల కంటే ఆస్థి ఎక్కువ వున్న వారి మీద వేయండి. సంవత్సరానికి రు. 1000 కోట్లకు తగ్గకుండా రు. 1500 కోట్లు వచ్చేట్లు ప్లాన్ వేయండి. ఇంకొక దానికి ఖర్చు పెట్టకుండా కేవలం విద్యుచ్ఛక్తి, ప్రాజెక్టులకు, నీటి వనరులకు మాత్రమే ఖర్చు పెట్టండి. అప్పుడే శాశ్వత కరువు నివారణ జరుగుతుంది. కనీసం తెలుగుదేశం ప్రభుత్వానికి ఒక మంచి పేరు వస్తుంది. ఇది మీ హయాములో ఇప్పుడే ప్రవేశపెట్టేలా ఈ సభలోనే అలాంటి హామీ ఇవ్వమని కోరుతున్నాను. 1-20 p.m.

శ్రీ కె. బాపిరాజు (కైకలూరు) :— అధ్యక్షా: చాలా దురదృష్టమయిన డ్రాట్ విషయంలో కానీ, సైక్లోన్ విషయంలో కానీ కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వం ఎంతో కృషి చేసినప్పటికీ కూడా ఎంతో చేయలేకపోతున్నది అన్న విషయం అందరికీ తెలుసు. ఇప్పటి వరకూ సహజంగా ఎవరితోటయినా నా యొక్క ఒపీనియన్ మంచితనంతోటి చెప్పుకొంటూ ఇన్ని సంవత్సరాల నుంచి శాసన సభలో వుంటూ ఉన్నాను. ఎవరినీ క్రిటిసైజ్ చేయాలనే అలవాటు గానీ, శక్తి కానీ రెండూ లేని వాడిని కాబట్టి కన్స్ట్రక్టివ్ సజెషన్ ఇవ్వాలన్న కోరికతో వున్నాను. ముఖ్యంగా పోదరులు శాసన సభ్యులు విద్యాధరరావు గారు మాట్లాడుతూ కొన్ని కామెంట్సు సెంట్రల్ గవర్నమెంటునే గానీ, రాష్ట్ర గవర్నమెంటు చేసిన మంచి కార్యక్రమాలను గానీ వారు చెప్పి వున్నారు. ఈ విషయంలో ఇక్కడ కాంగ్రెసు పార్టీ తరఫున నేనో, లేకపోతే తెలుగుదేశం పార్టీ తరఫున ఆయనో, రాష్ట్రం తరఫున వారో, కేంద్రం

తరఫున నేనో అన్నటువంటి విధానంలోకి పోతే ప్రజల తరఫున ఎవరో తెలీని పరిస్థితి, భయం యేర్పడుతుంది. ఇప్పుడు మన ముఖ్యమంత్రి రామారావు గారు ఒక పిలుపు నిచ్చారు. ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగారు రామన్న పిలుపుతో రైతన్నలు కదలి వచ్చారు. ఎట్లా కదిలారంటే ఒకవేళ ఆయన పిలుపుతో లేటు వెళితే ఎదర వెళ్లే వారు ఏదో తినేస్తారనే, వెనక వెళితే దక్క దేమో అనే ఆందోళనతో వరుగెత్తుకు వెళ్లారు. ఆయన కృషి చేస్తున్నారా అంటే చాలా కృషి చేస్తున్నారు. ఏమి చేసినప్పటికీ కూడా ఆయన పిలుపు ఇచ్చినంత ఆవేదనతో చేసిన పరిస్థితులు కార్యరూపంలో చూపించలేక పోయారు. శ్రద్ధ లేక కాదు. శ్రద్ధ వుండీ, శ్రమించే అవకాశం లేక. కాబట్టి ఈ పిలుపులు యిచ్చినంత తేలికగా కార్యక్రమం వుండదని భావించక, ఆ రకమయిన అనుభవం లేక ఆనాడు ఆవేదనతో పిలుపునిచ్చారు తప్ప ఇంకొక దురుద్దేశంతో కాదని నేను నమ్ముతున్నాను. ఇటువంటి పరిస్థితులలో దానికి ఉదాహరణగా ఒక విషయం. కిందటి సారి సంవత్సరంలో సైక్లోన్ వచ్చినప్పుడు ముఖ్యమంత్రిగారు కేవలం నా నియోజక వర్గంలో చాలా గంటలు గడిపారు. ఆయన చైతన్య రథం మీద ఎక్కి సుమారు 25 చోట్ల ఆగి ఆదరంతో ప్రజలను పలకరించారు. ఉపన్యసించారు. చిన్నా పెద్దా తార తమ్యం లేకుండా, ఆ వ్యత్యాసం లేకుండా అందరికీ సబ్సిడీ పెద్దగా అక్కడ ఎనౌన్సు చేయకపోయినా నా పాంతం చూసి వెళ్ళిన తరువాత అందరికి సబ్సిడీ అందజేసారు. దానికి నా ప్రత్యేకమయిన కృతజ్ఞతలు తెలుపు కొంటున్నాను. ఇదే రీతిలో మళ్లీ ఈ సంవత్సరంలో వచ్చినప్పుడు ఆ ముఖ్య మంత్రిగారు రాకపోతారా అని నా ప్రజలూ నేనూ సమానంగా యెదురు చూసాము. దురదృష్టం యేమిటంటే అదే సమయంలో వారికి నాగార్జున్‌లో ఎలక్షన్సు రావడం మా దురదృష్టం. ఆయనకు కూడా మాకు సేవ చేయాలనే ఉంది. మా కష్టాలు చూడాలని వుంది. అయితే పరిస్థితులు అనుకూలించవు. రాజకీయం అనేక రకరకాలుగా లోతుకుపోతూ వుంటుంది. ఇది మన దేశంలో వున్న పరిస్థితి. కనీసం తరువాత గుంటూరు వచ్చినప్పుడయినా ఆయన వస్తారని వస్తారాఅని నేను ఆయనను ఎయిర్‌పోర్టులో అడిగాను. తప్పనిసరిగా వస్తారని ఆశించాను. అయితే ఆ 3 రోజులూ గుంటూరులో వారియొక్క శక్తి చూసుకొని, కష్ట నష్టాలు, బలం చూసుకొనే సమయం కాబట్టి పాపం ఆయన రాలేకపోయారు. అయితే తన తరఫున, మన రాష్ట్ర ప్రభుత్వం తరఫున వరదలు వచ్చినప్పుడు వసంత నాగేశ్వరరావు గారిని, ఎండోమెంట్సు మిని స్టరు గారిని పంపడం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రిగారు రాలేక పోయినప్పటికీ వారి ప్రతినిధులను పంపడంలో లోటు చేయలేదు. రావడం జరిగింది. వసంత నాగేశ్వరరావు గారికి ఉత్సాహం వున్నదే తప్ప కార్యక్రమాలు ఎంత చేస్తారో ఆయన గుండెకే తెలియాలి. ఉత్సాహవంతుడే. ఓహ్ చాలా సర్దా పరుడు. అప్పటికప్పుడు చేసేయాలని అంటాడు. ఆయనలో కూడా లోటులేదు. కానీ కార్యరూపాన ఆయన ఎంతవరకూ చేస్తాడో ఆయనకే తెలియాలి. కాబట్టి నేను తమాషాగా ఈ సెంటర్ అని కానీ, రాష్ట్రం అని కానీ, అవకాశము

వచ్చింది కాబట్టి ఈ యొక్క సైక్లోన్‌లో, డ్రాట్‌లోనే నాలుగు మాటలుచెప్పి ప్రజలు మనసును మళ్ళించి అర్ధంతరంగా ఆ ప్రక్కకు వెళ్ళాలనే కోరిక నాకు లేదు. ప్రజలు చాలా తెలివి గలవాళ్లు, నా కంటే, మీ కంటే వాళ్ళే చాలా జాగ్రత్తగా తీసుకొచ్చి స్థలం యిస్తారు. సైక్లోన్ విషయంలో సెంట్రల్ కమిటీకి నాకు తెలిసి ఒక టెలెక్స్ మెసేజ్ మన ముఖ్యమంత్రిగారు పంపారు, డిస్‌కలర్డ్ రైస్ గురించి కానీ, తేమ వున్న ప్యాడీ కొనుగోలు కోసం ఇమీడియట్‌గా సెంటర్ కొనాలని, ఎఫ్. సి. ఐ. రిలాక్సేషన్ చేయాలని వారు ఇచ్చారు. టెలెక్స్ మెసేజ్ మరి యే రకమయిన కమిటీకి పంపకుండా, ఏ అగ్రికల్చర్ మినిస్టరుకు వెళ్ళకుండా అయన యిచ్చిన టెలెక్స్ మెసేజ్ మాత్రమే సెంట్రల్ గవర్న్‌మెంటులో సెక్రటరీస్ వారూ కూర్చొని దానికి ఒక నిర్ణయం తీసుకొని వారికి తిరిగి 4వ తేదీన ఈ సెలలో మెసేజ్ పంపారు. 1985-86 సంవత్సరం మాదిరిగా రిలాక్స్ చేసి వున్నారు. దాని వల్ల కుళ్ళి పోయిన, రంగు మాసిన ధాన్యం ఏ రకంగా ఏం చేయాలో తెలియని పరిస్థితిలో వున్న రైతాంగాన్ని ఆదుకోవాలన్న ఆవేదనను గ్రహించి రిలాక్స్ చేయడం జరిగింది. ముఖ్యమంత్రి గారికి ఒక కాపీ ఇవ్వడం జరిగింది. నాకు కూడా ఒక కాపీ రావడం జరిగింది. ముఖ్యమంత్రి గారి సెక్రటరీ గారు నాకు మరొక రిప్రజెంటేషన్ సెంట్రల్‌కు వంపింది కూడా నాకు ఇచ్చారు. దాని విషయంలో 1976-77 సంవత్సరంలో జరిగిన రిలాక్సేషన్ మాదిరిగా మళ్ళీ ఎఫ్. సి. ఐ. వారు చేస్తే బాగుంటుంది అన్నారు. అధ్యక్షా: మామూలు ధాన్యాన్ని నిలువ వుంచడం కష్టం కాదు. పాడయిపోయిన ధాన్యం నిల్వ చేయడం కష్టం. తడిసిపోయిన ధాన్యం నిల్వ వుండే అవకాశం వుండదు. దాని యొక్క క్వాలిటీ రోజు రోజుకి పోయి, పాయిజనస్‌గా మారే అవకాశము వుంది. కాబట్టి ప్రత్యేకమయిన ఉప్పుడు మిల్లు ద్వారా చేస్తే క్వాలిటీ వుంటుంది. దిగుబడి వున్న రైస్ మాత్రం నిల్వకు ఉపయోగపడుతుంది. దానికి ప్రత్యేకంగా—ఈ యొక్క రిలాక్సేషన్‌కు ప్రభుత్వం మళ్ళీ సెంట్రల్ గవర్న్‌మెంటుకు వారు కూడా సిఫార్సు చేస్తారని, వెంట పడతారని ఆశిస్తున్నాను. నేను కూడా శాసన సభ్యుడిగా—ఈ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఎంత శ్రద్ధ వున్నదో, కాంగ్రెసు పార్టీ తరపున కాకుండా కేవలం శాసన సభ్యునిగా ప్రజలకు నేను కూడా హృదయపూర్వకంగా నా ఉడుతా సహాయం చేయడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉన్నాను. బియ్యం విషయంలో కమీషనర్‌గారిని, సివిల్ సప్లైస్ మంత్రిగారిని ఒకసారి 1-30 p.m.
పిలిపించి మాట్లాడిస్తానని గోపాలకృష్ణగారు చెబుతున్నారు. రాష్ట్రంయొక్క స్కీమును ఎంతో అద్భుతంగా గుండెమీద చెయ్యి వేసుకోనేటటువంటి చక్కటి స్కీమును ప్రజలు కష్టపడుతారో ఏమో అనే భావంతో వారు కొద్దిగా ఆందోళన చెందిన మాట వాస్తవమే. ఈ పురుగు వట్టిన బియ్యాన్ని, ప్రజలకు, వారికి ఉపయోగపడిన పరిస్థితి వచ్చే లోపల దయవుంచి బోల్డ్ డెసిషన్ తీసుకొని, ఒక నెల రోజులు ఫ్రీ మార్కెటింగ్ అని టైమ్ పెట్టి, ఆ నెల రోజులలో ప్రతి రైతు దగ్గర వున్న ధాన్యాన్ని కొని బైటికి పంపే

అవకాశం వుంటుంది. ముఖ్యమంత్రిగారు పరిశీలిస్తామని అన్నారు. దానిని ధైర్యంతో సానుభూతితో నిర్ణయం తీసుకొంటే బాగుంటుందని మనవి చేసుకొంటున్నాను. ఇప్పుడు మార్కెటింగ్ సెంటర్స్ అని మా ఏరియాలో కూడా పెట్టి వున్నారు. అది స్కెలిటనే తప్ప యేదో స్టాండ్ బై స్టాండ్ మాదిరితప్ప దానివలన పెద్ద ఉపయోగం లేదు. అది వారికి కూడా తెలుసు. ఇన్ని లక్షల హెక్టార్ పొలములో వున్న ధాన్యం ఏ రకంగా పాడయిపోయింది మంత్రిగారు వివరించారు. దయవుంచి ముఖ్యమంత్రిగారు పర్మిట్ విషయంలో శ్రద్ధ తీసుకొంటే మంచిది. పర్చేజ్ సెంటర్స్ వలన యే మాత్రం ఉప యోగం లేదు. సెంట్రల్ కమిటీ రేపు వస్తున్నది. లేటు అయినందుకు చాలా ఆవేదన చెందింది సహజమే అనుకున్న చుట్టము ఒక గంట లేటు వస్తే ప్రతి నిమిషం కూడా బాధవడతాము. అనుకోకుండా వున్నప్పుడు చుట్టము వచ్చినా డంటే అది ఈ రోజే వచ్చినాడనుకొంటాము. కష్టాలలో మనం వున్నాము, కష్టాలు వింటూ పోయేది సెంట్రల్ కాబట్టి వచ్చిన వాళ్ళను మంత్రిగారో; శాసనసభ్యులుగా మేమో వారిని ఇంప్రెస్ చేసి—(అంటే భోజనాలు పెట్టి కాదు) మన కష్ట సుఖాలను వారి మనసుకు ఎక్కించి, వాళ్ళను మెప్పించి ఆ కార్యక్రమంలో కమీషనర్‌తో పాటు వారందిరిని ఒప్పించడానికి వీలు అవు తుందని అనుకొంటున్నాను. 80 కోట్ల రూపాయలలో 11 కోట్ల రూపాయలు ఆర్. ఎల్. ఇ. జి. పి., ఎన్. ఆర్. ఇ. పి. లేకపోతే ప్రత్యేకమైన ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఖర్చు పెట్టాలనివుంటే అందులో నుండి ఒక్క రూపాయి అయినా వీటి కిందఖర్చు పెట్టారా? ఈ విషయంలో ఫైనాన్స్ మంత్రిగారు హృదయము మీద చెయ్యి వేసుకొని చెబితే సంతోషిస్తాను. ఒక వేళ ఖర్చు పెట్టివుంటే వివరాలు చెప్పగలరా? రేపు ప్రొద్దున సెంట్రల్ గవర్నమెంట్ కమిటీకి ఎంతో నష్టపోయామని సిఫారస్ చేసి 50 కోట్లో, 100 కోట్లో రెకమెండ్ చేయించు కుంటారు. రెకమెండ్ చేసిన దానిలో ఒక 50 కోట్లో, 60 కోట్లో వారు యివ్వగలిగితే వారు ఏమయినా ఖర్చు పెట్టేదానికి సిద్ధంగా వున్నారా అనే విషయంలో నేను చాలా భయపడుతున్నాను. జనవరి మొదటి తారీఖున జీతాలు ఇచ్చే స్థితిలో వున్నామా? ఒక వేళ ఆర్థిక పరిస్థితులు ఏ రకంగా ఇబ్బందులలో వున్నా దీనిని వుమ్మడిగా, చాటుగా, దాచుకొనే పరిస్థితులు మనకు వున్నా, కష్టాన్ని, నష్టాన్ని ఆర్థిక వ్యవస్థను బైటకు చెబితే ఏమను కొంటారో అనే భయము అవసరము లేదు. పేషెంట్ డాక్టరుకంటే విలువయిన వాడు కాబట్టి తన పరిస్థితిని డాక్టరుకు చెబుతాడు. మనకు వున్న కష్టాన్ని ఈ సభలో చెప్పడం కష్టమయినప్పుడు ఆల్ పార్టీని ప్రత్యేకంగా పిలిచి కలసి కట్టుగా కూర్చొని ప్రత్యేకంగా సెంట్రల్ నుంచి ఏమయినా డబ్బులు తేవడా నికి ప్రయత్నం చేస్తే మంచిదేమో అనుకొంటున్నాను. దీని విషయంలో మంత్రిగారు తమ నిర్ణయం తెలియజేయగలరని ఆశిస్తున్నాను.

శ్రీ పి. మహేంద్రనాథ్ :— ఈ నాటికి మనం వేస్ అండ్ మీన్స్ హద్దులోనే వున్నామని మనవిచేస్తున్నాను.

శ్రీ కె. బాపిరాజు:— నేను ఈ వాళిటికి కూడా ఇబ్బందులలో వున్నా మని అనుకొంటున్నా ను. దయవుంచి ఉమ్మడిగా ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో అల్ పార్టీని పిలిచి ఆర్థిక వ్యవస్థను ఒకసారి పునరాలోచన చేయమని సభాముఖంగా కోరుకుంటున్నా ను.

శ్రీ పి. మహేంద్రనాథ్ :— కరువు కాటకాల వలన యావత్ దేశము ఆర్థిక సంక్షోభంలో వుందని మనవి చేస్తున్నా ను.

మిష్టర్ డిప్యూటీ స్పీకర్ :— ఇంతటితో ఈ సభను ఈ రోజు 4-00 గంటల వరకు వాయిదా వేస్తున్నా ను.

(The House then adjourned at 1-38 p. m. to meat again) at 4.00 P. M.)

(The House reassembled at 4-00 P. M.)
(Mr. Speaker in the Chair)

GOVERNMENT BILLS

THE ANDHRA PRADESH SPORTS AUTHORITIES BILL, 1987. 4-00 p.m.

Mr. Speaker :— There is an amendment to be move.

Sri N. Raghava Reddy :— Sir, I beg to move :
"That the Bill be referred to a Select Committee."

Mr. Speaker :— Motion Moved.

The Question is :

"That the Bill be referred to a Select Committee."
The Amendment was negatived.

Mr. Speaker :— The Question is :
"That the Andhra Pradesh Sports Authorities Bill, 1987-be taken into consideration.

The Motion was adopted and the Bill was considered.

Mr. Speaker :— Now the clauses are to be taken up.

Clause-2

There are no amendments to Clause 2.

The Question is :

"That Clause 2 do stand part of the Bill."

The Motion was adopted and Clause 2 was added to the Bill.

Clause-3

Mr. Speaker :— There was two amendments to Clause 3 to be moved.

Sri M. Baga Reddy :— Sir, I beg to move the following amendments to Clause 3.

"After sub-clause (d) of clause 3 add the following :—

(e) Five Members representing the recognised Associations (including Olympic Association) by the Andhra Pradesh Sports Council of various Games."

(f) One Member representing the Municipal Corporation.

(g) One Journalist reporting the Sports."

I also beg to move :

"That Delete the proviso to Sub-clause (4) (d) of Clause 3."

Mr. Speaker :—The amendments moved.

The Question is :

"After sub-clause (d) of Clause 3 add the following :—

(e) "Five Members representing the recognised Associations (including Olympic Association) by the Andhra Pradesh Sports Council of various Games."

(f) One Member representing the Municipal Corporation.

(g) "One Journalist reporting the Sports."

(Pause)

The amendment was negatived.

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు :— అధ్యక్షా! నాకు అవకాశం ఇవ్వండి. క్లాజ్ 3 లోని రెండవ ఎమెండ్‌మెంట్ విషయంలో, రికగ్నయిజ్డ్ అసోసియేషన్స్‌కు, వరల్డ్ ఒలింపిక్ అసోసియేషన్ రికగ్నయిజ్ చేసిన వాటికి మెంబర్‌షిప్ ఇవ్వడంలోతప్పు లేదు. స్పోర్ట్స్ కౌన్సిల్ వున్నప్పటికీ, ఆయా ప్రాంతాలలో, స్టేట్ హెడ్ క్వార్టర్స్‌లో డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్స్‌లో కొన్ని అసోసియేషన్స్ వారు ఆర్థికంగాను, యితర విషయాలలోను అసోసియేషన్లను స్పోర్ట్స్‌ను ఎంతో అభివృద్ధి చేస్తున్నారు. ప్రజలు కూడా వారిని ఎంకరేజ్ చేస్తున్నారు. ఆ అసోసియేషన్ల వారు ఎన్నో తోర్నమెంట్లను కండక్టు చేస్తున్నారు. స్పోర్ట్స్ కౌన్సిల్ లేనప్పుడు అనేక అసోసియేషన్లు, శివకుమార్ లాంటి పెద్దలు ఆంధ్రరాష్ట్రంలోఅసోసియేషన్లకు పేరు తెచ్చారు. బాస్కెట్ బాల్,బాడ్మింటన్, వాలీబాల్ అసోసియేషన్లు చాలా వున్నాయి. ఆ అసోసియేషన్స్‌లో కొందరు స్కేప్ గోట్స్ వుండి వుండవచ్చును. అందువల్ల అటువంటి వారిని తొలగించి వేయవచ్చు. అంతేగానీ ఆయా అసోసియేషన్ల వారికి రిప్రజెంటేషన్ లేకుండా చేయడం భావ్యం కాదు. స్పోర్ట్స్ అసోసియేషన్ల విషయంలో కూడా స్పోర్టివ్‌గా ఉండి నాన్ స్పోర్టివ్ యాక్టివిటీస్‌తో సంబంధం లేకుండా దయచేసి ఈ యొక్క రికగ్నయిజ్డ్ అసోసియేషన్స్ విషయంలో ఎంతో కొంత మెంబర్‌షిప్ యివ్వడానికి ప్రయత్నం చేయండి. అలాగే స్టేట్ స్పోర్ట్స్ కౌన్సిల్‌లో తప్పనిసరిగా డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ లేదా పోలీస్ కమీషనర్

మెంబర్‌గా వుండడం అవసరం. అలాగే జిల్లాల విషయంలో సంబంధిత మునిసిపాలిటీ కమీషనర్ స్పోర్ట్స్ కౌన్సిల్‌లో ఎక్స్ అఫిషియో మెంబర్‌గా వుండడం అవసరం. వారియొక్క సహాయం వీటికి ఎంతో అవసరం వుంటుంది. వీటన్నింటినీ దృష్టిలో వుంచుకొని కన్సిడర్ చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ జాని :— అధ్యక్షా! నిన్న మంత్రిగారు డిస్‌కషన్ సందర్భంలో యిందుకు ఒప్పుకున్నారు కదా.

శ్రీ జె. ఆర్. పుష్పరాజ్ (క్రీడల అభివృద్ధి శాఖామంత్రి) :— అధ్యక్షా! నేను చెప్పలేదు.

శ్రీ మహమ్మద్ జాని :— అధ్యక్షా! ఆంధ్రప్రదేశ్‌లో క్రీడల విషయంలో రికగ్నయిజ్డ్ అసోసియేషన్స్ వారు ఎంతో శ్రద్ధ చూపిస్తున్నారు. ఇక్కడ రాజకీయాలకు తావు వుండరాదు. మేము నిన్న చెప్పాము. మరొకసారి ప్రార్థిస్తున్నాము. క్రీడలు అభివృద్ధి చెందాలంటే, రాష్ట్రంలో ఎవరయితే క్రీడలను పోషిస్తున్నారో, ఆ ఆర్గనైజేషన్స్‌ను కూడా యిందులో యిన్‌క్లూడ్ చేయడం ధర్మం. దయచేసి కొంచెం ఆలోచించండి.

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు :— అధ్యక్షా! రికగ్నయిజ్డ్ స్పోర్ట్స్ జర్నలిస్ట్స్ వున్నారు. అటువంటి వారికి కూడా మెంబర్‌షిప్ యివ్వడం వల్ల మనకు ప్రిస్టేజ్ పెరుగుతుంది. మంచి పబ్లిసిటీ వస్తుంది. ప్రస్తుతం వున్న 9 మంది మెంబర్స్‌కు బదులు 11 మందినో, 15 మందినో మెంబర్స్‌ను చేయడం వలన మీకు వచ్చే నష్టం ఏమీ లేదు కదా.

శ్రీ ఎమ్. బి. చౌహాన్ :— అధ్యక్షా, మేము నిన్ననే మనవి చేశాము. మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు మండల క్రీడా కౌన్సిల్‌కు ఛైర్‌మన్‌గా కొనసాగకూడదు అని, ఎమ్. డి. వో.ను గాని, ఎమ్. డి. కాని పెట్టండని నిన్ననే కోరాము. ఈ సవరణను మంత్రిగారు అంగీకరించాలని కోరుతున్నాను.

శ్రీ బి. బాల్‌రెడ్డి :— అధ్యక్షా! మీరు కూడా స్పోర్ట్స్ పట్ల శ్రద్ధ వహిస్తున్నారు, మంత్రిగారు కూడా యువకుడు. యువకులను ప్రోత్సహించడానికి వారు కంకణం కట్టుకున్నారు. మేము కోరేది అసోసియేషన్స్‌కు స్థానం ఇవ్వాలని, కనీసం అయిదుగురు సభ్యులనైనా అసోసియేషన్స్ నుండి తీసుకోవాలని. మండల అధ్యక్షుడు ఛైర్‌మన్‌గా వుండకూడదు అని కూడా మనవి చేస్తున్నాము. అలాగే ఉద్యోగస్థులలో అనుభవజ్ఞులు వుంటారు కనుక వారి నుండి కూడా సభ్యులను తీసుకోవాలని కోరుతూ ఈ ఎమెండ్‌మెంట్స్‌ను అంగీకరించాలని కోరుతున్నాను.

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు :—గతంలో స్టేట్ కౌన్సిల్‌లో డి. జి. పి. మెంబరుగా ఉండేవారు. డి. జి. పి. వుండటంలో అభ్యంతరం వుండకూడదు.

రికగ్నైజ్డ్ అసోసియేషన్స్‌కు స్థానం ఇవ్వడంవల్ల నష్టం ఏమిటో మంత్రిగారిని చెప్పమనండి.

Sri D. K. Samarasimha Reddy :— Sir, we are dealing with Sports Authorities Bill. I request the Hon'ble Minister for Sports, to be sportive. Let him be sportive and consider the genuine request from all the Opposition Parties as a whole

Mr. Speaker :— Mr. Reddy, you were not there yesterday.

Sri D. K. Samarasimha Reddy :— Sir, that is the very reason, I have been asking him to be sportive.

Sri Kudupudi Prabhakara Rao :—Sir, let him be sportive so that there should not be any division please.

శ్రీ జె. ఆర్. పుష్పరాజ్ :— అధ్యక్షా, నేను నిన్ననే మనవిచేశాను. మన రాష్ట్రంలో దాదాపు 45 అసోసియేషన్స్ వరకూ వున్నాయి. 1975వ సంవత్సరం నుండి మనకు కేంద్రప్రభుత్వం నుండి గైడ్‌లైన్స్ వున్నాయి. ప్రావర్ కండక్టింగ్ ఆఫ్ ఎలక్షన్స్ ఎన్నిరి ఇయర్, సెలక్షన్ ఆఫ్ ప్లేయర్స్ అండ్ గవర్నమెంట్ రిప్రజెంటేటివ్స్, సబ్‌మిషన్ ఆఫ్ యూన్యువల్ ఎకౌంట్స్ వీటిని పాటించాలని గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇన్‌సిస్ట్ చేస్తున్నది. గతంలో ఎవరూ పాటించడం జరగలేదు కనుకనే ఇప్పుడు వినూత్నమైన ప్రయత్నం చేయడం జరుగుతున్నది కనుక సభ్యులు కోరినట్లు చేయడం సాధ్యపడదని మనవిచేస్తున్నాను. Deletion in Clause 3 is not necessary.

Mr. Speaker :— The Question is :

"That Delete the Proviso to Sub-Clause (4) (d) of Clause 3."

(Pause)

The amendment was negatived.

Mr. Speaker :—The Question is :

"That Clause 3 do stand part of the Bill "

(Pause)

The Motion was adopted and Clause 3 was added to the Bill

Clauses 4 to 6

Mr. Speaker:— The Question is :

"That Clauses 4 to 6 do stand part of the Bill."

(Pause)

The Motion was adopted and Clauses 4 to 6 were added to the Bill.

Clause 7

Mr. Speaker: – For Clause 7 there are two amendments to be moved.

Sri P. Ramachandra Reddy:— Sir, I beg to move :

That In Sub-clause (2)(a) of Clause 7 for the words "District Collector" substitute "Any distinguished Sportsman residing in the district" nominated by the Government who shall be the Chairman or the Superintendent of Police of the District who shall be the Chairman; Ex-officio."

I also beg to move :

"That for Sub-clause (2) (d) of clause 7" substitute the following :—

"(d) Two members representing the recognised Associations elected among themselves."

Mr. Speaker:— Amendments moved.

The Question is :

That in Sub-clause (2)(a) of Clause 7 for the words "District Collector" substitute "Any distinguished Sportsman residing in the district" nominated by the Government who shall be the Chairman or the Superintendent of Police of the District who shall be the Chairman; Ex-Officio."

(Pause)

The Amendment was negatived.

Sri P. Ramachandra Reddy:— Sir, I request the Honourable Minister for Sports to reconsider the issue and accept our request and amendment.

Mr. Speaker:— At this stage, it is no use. I have already pursuaded yesterday and you have been also trying to do the same. Since there are some guide-lines and yardsticks from the Central Government, the State Government cannot do anything. So we are helpless.

Sri P. Ramachandra Reddy:— Sir, atleast have you satisfied?

Mr. Speaker:— For the present I am satisfied.

The Question is :

"That for Sub-clause (2) (d) of Clause 7," substitute the following :—

"(d) two members representing the recognised Associations elected among themselves."

(Pause)

The amendment was negatived.

Mr. Speaker:— The Question is :

"That Clause 7 do stand part of the Bill."

(Pause)

The Motion was adopted and Clause 7 was added to the Bill.

Clauses 8 and 9

Mr. Speaker:— There are no amendments to Clauses 8 and 9.

The Question is :

"That Clauses 8 and 9 do stand part of the Bill."

(Pause)

The Motion was adopted and Clauses 8 and 9 were added to the Bill.

Clause 10

Mr. Speaker:— For Clause 10, there are four amendments to be moved.

Sri M. Baga Reddy:—Sir, I beg to move :

"That (1) for Sub-clause (2) (a) of Clause 10" substitute the following :—

"(a) a distinguished sportsman residing in the mandal area who shall be the Chairman or Mandal Development Officer who shall be the Chairman Ex-officio."

(2) For "Sub-clause(2)(e) of clause 10" substitute the following :—
"(e) Executive Officer of Gram Panchayat."

(3) "In Sub-clause(2)(f) of clause 10 between the words Nuniot College and At the Mandal Head-quarters" insert the words "High School or Middle School."

(4) Delete the proviso to Sub-clause (2)(f) of clause 10.

Mr. Speaker :— Amendments moved.

The Question is :

(1) "That for Sub-clause (2) (a) of clause 10" substitute the following :—

"(a) a distinguished sportsman residing in the Mandal area who shall be the Chairman or Mandal Development Officer who shall be the Chairman; Ex-officio."

(2) "For Sub-clause (2) (e) of Clause 10" substitute the following :—

"(e) Executive Officer of Gram Panchayat."

(3) "In Sub-clause (2) (f) of clause 10 between the word Junior College and *At the Mandal Head quarters" insert the words "High School or Middle School."

(4) "Delete the proviso to Sub-clause (2)(f) of clause 10."

re : Nomination of Member of the Select Committee on the Andhra Pradesh Local Bodies Electoral Reforms Bill, 1987.

(Pause)

The amendments were negatived.

Mr. Speaker : — The Question is :

"That Clause 10 do stand part of the Bill."

(Pause)

The Motion was adopted and Clause 10 was added to the Bill.

Clause 1, Enacting formula and Long Title

Mr. Speaker:— There are no amendments to Clause 1, Enacting formula and long title.

The Question is :

"That the Clause 1, Enacting formula and Long Title do stand part of the Bill."

(Pause)

The Motion was adopted and Clause 1, Enacting formula and Long Title were added to the Bill.

Mr. Speaker:— I shall now request the Minister for Ports, Commerce and Export Promotion & Sports to move the Bill to be passed.

Sri J. R. Pushpa Raj :— Sir I beg to move :

"That the Andhra Pradesh Sports Authorities Bill, 1987, be passed."

Mr. Speaker :— Motion moved.

The Questton is :

"That the Andhra Pradesh Sports Authorities Bill, 1987 be passed."

(Pause)

The Motion was adopted and the Bill was passed.

ANNOUNCEMENT

re :—Nomination of Members of the Select Committee on the Andhra Pradesh Local Bodies Electoral Reforms Bill, 1987.

I am to announce that the following Members are appointed as Members of the Select Committee on the Andhra Pradesh Local Bodies Electoral Reforms Bill, 1987:

1. Sri K. Ramachandra Rao, Minister for Panchayat Raj.
2. Sri Vasantha Nageswara Rao, Minister for Agriculture.

3. Sri Y. Ramakrishnndu.
4. Sri C. Ananda Rao.
5. Sri K. Yerram Naidu.
6. Sri M. Rajaiah.
7. Sri K. Vidyadhara Rao.
8. Sri Karra Subba Reddy.
9. Sri G. Buchaiah Chowdary.
10. Sri A. Dharma Rao.
11. Sri P. Rama Chandra Reddy.
12. Sri P. Venkatapathi.
13. Sri N. Indrasena Reddy.
14. Sri C. Narsi Reddy.
15. Sri Ch. Rajeswara Rao.

I nominate Sri K. Ramachandra Rao, Minister for Panchayat Raj as the Chairman of the Committee.

GOVERNMENT BILLS

The Andhra Pradesh University Act, (L. A. Bill No. 61 of 1987) (Second Amendment) 1987.

Mr. Speaker :— Now, Mr. D. K. Samarasimha Reddy will speak.

Sri D. K. Samarasimha Reddy :— Sir, this Andhra Pradesh Universities Act (Second Amendment of 1987) Bill has been before us. Before going into the discussion, clause-wise, I would like to appeal to the good conscious of the Treasury Benches to consider the submission of mine beyond party or any political barriers-because, we are dealing with the future intelligentia that is going to come up from the Universities. Already, we had come forward before this August House in the shape of Andhra Pradesh Commissionerate of Higher Education Act of 1986.

Even when that Bill was introduced before this August House, excepting the Treasury Benches, everybody from the Opposition side, if I remember well, had made a request to the Government to refer the Bill to the Select Committee-but that felt to the deaf ear ! The request went unheeded ! Because of the massive majority at their command, they thought that even in the absence of everybody from the Opposition Benches, they could dose through-they could bull-doze everything and got the Bill passed. Consequently, they got the Bill passed. The result of it-we have seen. It has been subjected to the judicial scrutiny, which we all had stated here ! Ultimately, it did not stand the test of the judicial scrutiny and it was struck to be ultra virus of the Constitution.

Once again Sir, in the garb of this amendment with a little modification, again, this is put forward before this August House.

Sir, I would appeal to the good conscious of the Treasury Benches, once again, to consider the submission of mine. If you do

not pass this Bill to-day, no heavens are going to come down. If you are going to make a haphazard discussion of the Bill-or passing of this Act, again, it will be subjected to judicial scrutiny. Let us not run this Legislature to that of mockery. Merely beacuse, you have got majority it deos not mean that wiser-counsels should not prevail. Sir, in this process. I am reminded of one of the plato's functions. Plato was a poor belevier of democracy. Because he thought it would ultimately turn into mobocracy. Gandhiji is believed in democracy. Democracy coupled with the discussion from the intelligentia would lead to the perfect functioning in all spheres ! But, ultimately, the Treasury Benches appeared to be more believing in Plato's version in mobocracy.

I would request them Sir, atleast let them fall in line with the Gandhiji's principles and consider in sending this to the Select Committee Otherwise we will be commiting the very same mistake which we have already committed. In the interest of the smooth functioning of the administrative machinery pertaining to the universities, particularly with regard to the future intelligentia that is going to come out of the universities, we must think twice. and we must act very very carefully. We must be doubly sure that it is not going to effect adversely the smooth functioning of the universities. For this, it is necessary that the University Associations, Professors, Associations, Students Associations as well as some other bodies which deal with the functioning of the universities should be consulted by the Select Committee to make a comprehensive legislation. Even on number of occasions previously also with regard to other Bills we thought that it is expedient. I request the Hon'ble Minister through you not to turn a deaf ear. The Hon'ble Minister for Law has readily agreed the amendments which we have proposed and I am sure the Education Minister will follow suit. 4-30 p.m.

(Interruptions from the Treasury Benches)

Tomorrow, let not the authorities who deal with the judicial scrutiny find fault with the legislature saying that why did not they think of referring it to the select committe for a thorough discussion. Let us not give scope for such things. That is my endeavour.

The Hon'ble Minister has come forward with nine clauses-because the tenth is only repealing clause, I have said nine. Mostly, they deal with the Selection Committees, Academic Senate as well as the Planning and Monitoring Board. In a way, they are bent upon getting the Bill passed and I am sure, the amendments also will not go to their ears.

I would like to bring one thing to the notice of the Government that this amendment, which has been put forward through this Bill, is totally contrary to the National Policy on Education (Programme of Action) of the Government of India. According to the National Policy on Education, 1986 of the Ministry of Human Resources Development, Department of Education, Government of India, the minorities should be given a specific place in the administrative set up of the educational system. Under the proposed

amendment, you do not find a single clause pertaining to the protection of interests of minorities. You are aware what Art. 29 of the Constitution says, but I would read it out for the convenience of the Hon'ble Minister. It deals with the protection of interests of minorities:

"29. (I) Any Section of the citizens residing in the territory of India or any part thereof having a distinct language, script or culture of its own shall have the right to conserve the same.

(2) No citizen shall be denied admission into any educational institution maintained by the State or receiving aid out of State funds on grounds only of religion, race, caste, language or any of them."

Article 30 deals with the right of minorities to establish and administer educational institutions. It reads :

"30 (1) All minorities, whether based on religion or language, shall have the right to establish and administer educational institutions of their choice.

(2) The State shall not, in granting aid to educationa institutions, discriminate against any educationa institution on the ground that it is under the management of a minority, whether based on religion or language"

I have to bring these two Articles to the kind notice of the Hon'ble Minister because this amendment is totally silent with regard to the protection of interests of the minorities either with regard to the Selection Committee or with regard to the other two bodies. I will also sum up the guidelines that have been issued on the National Education Policy, I have got the extracts of it and I will read out. Let the Hon'ble Minister also get it and go through it. At page 116t

"According to 1981 census, the religious minorities constitute about 17.4% of the population of which Muslims are 11.4%, Christians 2.4%, Sikhs 2%, Budhists 0.7% and Jains 0.5%. The Ministry of Home Affairs have identified Muslims and Neo-Budhists as educationally backward at National level. The state Governments may also identify other groups which are educationally backward at the State level. Special efforts need be taken to bring these educationally backward minorities on par with the rest of the society and make participate fully in the National developmental activities."

Further, at page 119 of the same book, it is said :

"For minority monitored educational institutions (4) Clear guidelines for recognition and time disposal of applications, i. e. pertaining to affiliations each State

> Government should formulate its recognition policy and give wide publicity to this ; (2) Effective monitoring arrangements should be made to see proper implementation of the programmes.....

(Interruptions)

What I am reading is very important.

> ".....Scheme for setting up State-wide Federation of minority institutions to help in seeking co-operation of minority institutions in effective implementation of educational upliftment measures in ensuring minimum infrastructure facilities, maintaining academic standards and protecting the interests of teachers. These bodies should be officially recognised and assisted under law....."

I emphasize the words "The bodies should be officially recognised and assisted under law". Now let us test this Bill whether it falls in line with the guidelines of National Education Policy. Anybody, with a little commonsense, can say that it deos not stand in line with the National Education Policy.

శ్రీ పి. ఇందారెడ్డి :— న్యూ ఎడ్యుకేషన్ పాలసీ సూచనప్రాయంగా ఒప్పుకోడం జరిగింది. అవి ఇన్‌స్ట్రక్షన్స్ కావు. ఆ పాలసీలో వారి అభిప్రాయాలు చెప్పారుగానీ అవి ఆదేశాలు కాదు. సూత్రపాత్రంగా వ్రాసుకొన్న డాక్యుమెంటు మాత్రం. ఆ న్యూ ఎడ్యుకేషన్ పాలసీని ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం కూడా అమలు చేయలేదు.

శ్రీ మహమ్మద్ జాని :— అది మంచిదని అమలు చేయమని అడుగుతున్నారు.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— ఏది చెప్పినా ఒక నూతన ప్రయోగం అని చెపుతున్నారు. దేశంలో ఎవరూ చేయలేదు మేమే చేశాము అని చెపుతున్నారు. చేసి చూపించండి. దేశం మొత్తంమీద ఒక ఎడ్యుకేషన్ పాలసీ భారత ప్రభుత్వం అన్ని రాష్ట్రాలకూ సర్కులేట్ చేసిన మాట వాస్తవం కాదా ? You are going to pass a comprehensive Bill. If this not the occasion, when are you going to consider ? Is it after it is struck down by the Court ? Already, it was struck down once. We have advised you. I would appeal through you.....

(Interruptions)

I appreciate his helplessness to some extent. I really pity him for the condition in which he is placed. పావం, ఆయన డిపార్టుమెంటులో ఏమి జరుగుతోందో ఆయనకు తెలియదు. The department is totally in the periphery of a different section altogether. Right from top to bottom of the Department, if you just look.....

(Interruptions)

Particularly, if you take the Education Department, we cannot play with the lives of young children or the students of the university because they are going to decide the destiny of this Nation. Let us be careful when we are going to make laws that are going to change the administrative set up of the educational institutions. In that process, whenever an Act is made, it must be done in accordance with the principle of mutual trust, but it is totally lacking here. A sort of mutual distrust is there. Every Section of the Society, Employees, Industrialists, etc. have got a mistrust. Nobody is convinced that they are going to get justice here because so many considerations are prevailing in the state. You just see that such conditions do not exist in fufure. As a symbolic example, I took out the case of minorities in the Academic Senate.

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— మైనారిటీస్‌కు సంబంధించిన డెఫినిషన్ ఇస్తే బాగుంటుంది.

Sri D. K. Samarasimha Reddy :— I thought the Minister is aware.

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— కేంద్రప్రభుత్వం నూతన విద్యా విధానం బిల్లు రూపంలో పెట్టలేదు. అది యూనివర్శిటీ చట్టంలో ఎక్కడా పొందుపర్చ లేదు. ఢిల్లీ యూనివర్శిటీలోగానీ, హైదరాబాదు యూనివర్శిటీలో గానీ ఆ చట్టాలలో ఒక్కమాట కూడా పొందుపర్చలేదు.

Sri D. K. Samarasimha Reddy :— I cannot plead for their Members of Parliament. When the matter has come up for discussion before the Parliament, their Members can raise it on the floor of Parliament if there is anything contrary to the educational policy and bring in line. What your Members were doing ? Don't try to take alibi on that.

డా॥ కె. వీరయ్య (వేమూరు) :— న్యూ ఎడ్యుకేషనల్ పాలసీ ఏక్సెప్టెడ్ కాదు–అది ఇంకా డిస్కస్ చేస్తున్నారు.

(ఇంటరప్షన్స్)

Sri D. K. Samarasimha Reddy :— We had an experience Everybody—C.P.I., B.J.P. and your own ally C.P.M.—walked out In spite of it, they have passed the Bill.

(ఇంటరప్షన్స్)

మేము చెప్పేది వినకపోతే, పాస్ చేసుకుంటాము అంతే, చేసుకోండి—నేను మాట్లాడకుండా కూర్చుంటాను—ఇలా అడ్డు తగిలితే.

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— వారిని మాట్లాడమనండి—బిల్లుపైన నిర్మాణాత్మకంగా మాట్లాడితే బాగుంటుంది.

Sri D. K. Samarasimha Reddy :— Whatever I have said are only constructive suggestions. I have not said anything destructive. I have to defend my argument.

Sir, in the Bill it is said :

"The Academic Senate shall consist of the following persons, namely :—

1. the Vice-Chancellor;
2. the Rector;
3. all Principals of University Colleges;
4. the Secretary to Government, Education Department;
5. the Director of Higher Education;
6. the Director, National Cadet Crops;
7. all Deans, Chairman of Faculties, Directors of Schools and Administrative Deans:
8. ten or one-third of the Heads of the Departments of the University, whichever is less, nominated by the State Government on the recommendation of the Vice-Chancellor;
9. ten or one-third of the Professors of the University whichever is less nominated by the State Government on the recommendation of the Vice-Chancellor;

.....

15. Seven persons from the alumni of the University representing one Scheduled Castes, one Scheduled Tribes and one Backward Classes, one woman, one professor from such areas as Engineering, Medicine or law, one management of the College, one representing Commerce and Industry nominated by the State Government....."

Likewise, they have given a list of names. Do you find anywhere the representative of minority community in this? Later, you kindly go to Academic Senate and the Planning and Monitoring Board. The Board shall be the principal planning and reviewing body. It shall also periodically monitor the developmental programmes and of teaching and research in the University. It shall also consist of the Vice-Chancellor, four from among the Principals of the University and Professional Colleges, etc., two educationists nominated by the State Government and two nominees of the University Grants Commission. Do you find a place for minorities here? There is number of recognised minority communities. None of them find a place here. In the same manner, the Selection Committee shall consist of the Vice-Chancellor, Nominee of the University Grants Commission, three experts from outside the University, etc.

I have stated about the three Committees. Do you find any place for minorities in these three Committees? Have you safeguarded

the intersts of minorities according to the National Educational Policy? This alone is enough for the Hon'ble Minister to reconsider. Added to it, he should have even circulated the judgment of the Supreme Court as to under what grounds the earlier Act was struck down. It should have been brought to the notice of the Members at least to know and have a proper discussion on the floor of the House on this Bill.

I once again reiterate, the Hon'ble Minister should consider my suggestion of sending this Bill to the Select Committee. Let us have a thorough discussion threadbare. Already there is an Ordinance which is in vogue. Let it continue. Within a couple of months we can complete it in the Select Committee. This is my submission. Thank you.

శ్రీ బి. వెంకటేశ్వరరావు (మధిర) :— అధ్యక్షా! గతంలో ఒకసారి ఉన్నత న్యాయ స్థానం ఈ బిల్లు చెల్లనేరదని తీర్పు యిచ్చింది. ఎన్నో న్యాయశాస్త్ర వరమైనటువంటివి యిందులో యిమిడి ఉన్నాయి. ప్రభుత్వం గతంలో చేసిన తప్పును తిరిగి చేయడం మంచిది కాదు. ఇంతకు ముందు గౌరవ సభ్యులు సమరసింహారెడ్డిగారు చెప్పినారు, మైనారటీస్ గురించి మూడు కమిటీల భాగాలు దీనికి సంబంధించిన ప్రాధాన్యత యేమో చెప్పినారు. అందుకని దీనికి మేము ఏదో బిల్లు తీసుకొని వచ్చినామని పాప్ చేసుకొనే దానికంటే యింత హడావిడిగా కాకుండా మీకు యెట్లాగూ మెజారిటీ వుంది కనుక దీనిని సెలక్టు కమిటీకి పంపించి అవసరం అయితే తక్కువ టైము పెట్టి ఆ విధంగా సెలక్టు కమిటీకి పంపించి సమగ్రంగా బిల్లును తయారు చేసి పాస్ చేసుకోవడం మంచిది. దీనికి బిల్లు తెచ్చిన తర్వాత ఒకసారి ఉన్నత న్యాయ స్థానంలో ఎగిరిపోయింది. అందువల్ల దీనిని హడావిడిగా కాకుండా మరల ఈ బిల్లును తెచ్చినామని ఫాల్స్ ప్రిస్టేజికి పోకుండా గతంలో వచ్చిన తీర్పును దృష్టిలో పెట్టుకొని న్యాయశాస్త్రమైన యిబ్బందులు లేకుండా, యిందులో యే రకమైన వైలెట్ చేసిన పరిస్థితులు రాకుండా వుండడానికి ఈ బిల్లును సెలక్టు కమిటీలో చర్చించడానికి ప్రభుత్వం పునరాలోచన చేసి దీనిని సెలక్టు కమిటీకి పంపించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జి. వెంకటేశ్వరరావు(వినుకొండ):—ఈ ఎమెండ్‌మెంటును తీసుకు రావలసిన దాని గురించి దీని ఆబ్జెక్ట్స్ అండ్ రీజన్స్ గురించి చెప్పేముందు సుప్రీంకోర్టు దీనిని యే కారణాలతో స్ట్రక్‌డౌన్ చేసిందో అది యీ అసెంబ్లీ ముందు పెడితే బాగుండేది. అది జరగలేదు. కాని దీనిలో కనపడేదేమిటంటే "Consequent on the striking down of the Andhra Pradesh Commissionerate of Higher Education Act, 1986 by the Supreme Court, certain provisions in the Andhra University Act, 1925, Sri Venkateswara University Act, 1954, Osmania University Act, 1959, Kakatiya University Act, 1976, Nagarjuna University Act, 1976 and Sri Krishna Devaraya University Act, 1981 require certain amendments to replace the provisions relating to the Andhra Pradesh

Commissionerate of Higher Education. The Government of India, Ministry of Home Affairs has suggested to give representation to the nominee of University Grants Commission on the Search Committee for the appointment of Vice-Chancellor in the aforesaid Universities, to reduce the strength of the Academic Senate and also suggested not to give representation to members of the Legislative Assembly in the Academic Senate. Hence, it is decided ....." సుప్రీంకోర్టు వారు కొట్టివేసిన కారణాలు మన ముందు పెట్టకపోయినా ఆ యాక్టులో యెక్కువ భాగం సుప్రీంకోర్టు త్రోసి వేసింది. కనుక మరల మేము ఈ ఆర్డినెన్సు పెట్టినాము కనుక ఈనాడు ఎమెండ్‌మెంట్ రూపంతో సభ ముందు పెట్టినామని ప్రభుత్వంవారు విన్నవిస్తున్నారు. కాని ఈ ఎమెండ్‌మెంట్‌ను కేరీ చేసినా కూడా యింత హరీ్రఐరీ్రగా కోరే ప్రభుత్వం దీనిలో చాలా సెల్ఫ్ కాంటీ్ర డెక్టరీగా ఉన్నాయి. ఇది కూడా going to face the same fate. తర్వాత నేను మనవి చేసేదేమిటంటే మొదట నుంచి ఈ యూనివర్శిటీ యాక్టు చాలా ముఖ్యమైనది. ఈ యూనివర్శిటి యాక్టు 1925 ది. ఇది ఈ వేళటికి 62 సంవత్సరాల క్రితంది. అటువంటి యాక్టు ఇంగ్లీషువారి కాలంలో ఉండేటటు వంటి 1925 కాలంనాటిది. తతిమ్మావి తర్వాత వచ్చినవి అంటే 30సంవత్సరాలు, 20 సంవత్సరాలు, 10 సంవత్సరాలు క్రిందటివి అవి చాలా డెమ్మక్రటిక్‌గా యూనివర్శిటీకి కావలసిన ఫ్రీడమ్ ఉండడమే కాకుండా అటానమస్ బాడీగా ఆ యాక్టున్నవుండేవి. ఇదివరలో కాంగ్రెసు గవర్న్మెంటు కొంతకొంత దూరము ఉన్నటువంటిది దగ్గర జరుగుతూ వచ్చి తమ గుప్పిట్లో పెట్టుకోవడానికి ప్రయత్నం చేశారు. ఆ విధంగా నడిపించుకొంటూ వచ్చారు. ఇప్పుడు ఈ తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత తన ఇనువ గుప్పిట్లో బిగించి యూనివర్శిటీల నాయిరూపాల లేకుండా చేస్తున్నట్లుగా కనవడుతున్నది. సారాంశము ఏమిటంటే కమీషనరేట్ తీసివేసి అక్కడ స్టేటు గవర్న్మెంటు అని పెట్టారు. In a short time it will also face the same fate. That is the actual fate of these amendments. That is how it reads. వారి ఉద్దేశ్యము ఏమిటంటే ప్రతిచోట ప్రభుత్వమే కనవడాలి. తప్ప విశ్వ విద్యాలయాలు కనవడకూడదని ఈ తెలుగుదేశం ప్రభుత్వముయొక్క ఉద్దేశ్యంగా కనపడుతున్నది. ఇదివరలో ఈ బిల్లు తీసుకుని వచ్చినప్పుడు కమీషనరేట్ అనేపదాన్ని వ్యతిరేకించాం. అప్పుడు ప్రభుత్వము మెజారిటీ వుంది కదా అని బిల్లు పాసు చేసుకున్నారు. ఇప్పుడు ఆ బిల్లుమరొక దొడ్డి దారిన తీసుకుని రావడానికి ప్రయత్నం చేస్తున్నారు. In Section 36 for the words 'Andhra Pradesh Commissionarate of High Education', the words 'State Government' shall be substituted. యింతకు ముందు బహిర్గతంగా కమీషనరేట్ అనే పదము ఉంటే ఇప్పుడు స్టేట్ గవర్న్మెంటు అనే పదము వుంది. Wherever we come across the words 'Commissionarate of Higher Education', 'State Government' has to be substituted. అనేటటువంటిది దీని యొక్క తాత్పర్యము ఎటూపమీ్ లేకుండా

5-00 p.m.

యూనివర్శిటీలను గుప్పిట్లో పెట్టుకోవాలని భావన. దీనికి సుప్రీం కోర్టు కాని, సెంట్రల్ గవర్నమెంటు కాని ఒప్పుకోదని వేరే చెప్పవలసిన పని లేదు. సభ యొక్క టైము వేస్టు చేయదలచుకోలేదు. యూనివర్శిటీ గ్రాంట్సు కమీషను రిప్రజెంటేషను వుండాలన్నప్పుడు వారు ఎంత దూరము వెళ్ళారంటే ..... స్టేట్ గవర్నమెంటు అని వ్రాసుకుంటూ పోయారు. డిఫినిషనులో ఎంత జాగ్రత్తగా పదము వాడారో చూడండి. For 'Andhra Pradesh Commissionarate of Higher Education' the words 'University Grants Commission' shall be substituted. దీంట్లో 7వ పేజీలో వ్రాసారు. ఆదరా బాదరాగా బిల్లు తీసుకుని వచ్చారు. పాసు చేయాలి అంటారు. మమ్ములిన్ని ఎప్పుడు చదువుకోమంటారు, మినిస్టరుగారు ఎప్పుడు చదివారు. సెలెక్టుకమిటీకి రిఫరు చేయమంటే పనికి రాదంటున్నారు. ఎక్కడ చూసినా స్టేట్ గవర్నమెంటే ఉండాలి అన్నారు. యూనివర్శిటీ గ్రాంట్సు కమీషనునుంచి ఎవరినైనా పొందుపరిచారా అంటే—బ్రిటిష్ గవర్నమెంటు నాటిది ఒరిజినల్ ఏక్టు నా దగ్గర వుంది. That cannot actually get replaced by the University Grants Commission. ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్, ఎకడమిక్ కౌన్సిల్, ప్లానింగు అండ్ మానిటరింగు బోర్డు, కానిస్టిట్యూషను ఆఫ్ ది సెలక్షను కమిటీ—వీటిలో 'సెలక్షన్ కమిటీలో కాస్త డెమొక్రసీ కనపడుతున్నది. తతిమా మూడింటిలో స్టేట్ గవర్నమెంటుతో నింపారు.....

"The Academic Senate shall consist of the following persons namely :

1. the Vice-Chancellor;
2. the Rector;
3. All Principals of University Colleges;
4. the Secretary to Government, Education Department;
5. the Director of Higher Education;
6. the Director, National Cadet Crops;
7. all Deans, Chairman of Faculties, Directors of Schools and Administrative Deans;
8. ten or one-third of the Heads of the Departments of the University, whichever is less nominated by the State Government on the recommendation of the Vice-Chancellor;
9. ten or one-third of the Professors of the University whichever is less nominated by the State Government on the recommendation of the Vice-Chancellor;
10. ten or one-third of the Chairmen. Boards of Studies whichever is less nominated by the State Government on the recommendation of the Vice-Chancellor;
11. ten teachers of the University, Constituent and affiliated colleges nominated by rotation by the State Government

12. ten Principals of the affiliated colleges nominated by the State Government;

13. two heads of Research Laboratories and Institutions in the University area recognised by the University nominated by the State Government:

14. Six students for a term of one year, two each from.....

(a) under graduate (professional and non-professional courses);

(b) post-graduate; and

(c) research scholars nominated by the State Government from the names recommended by the Vice Chancellor on the basis of merit as prescribed;

15. seven persons from the alumni of the University representing one Scheduled Castes, one Scheduled Tribes and one Backward Classess, one Woman, one professor from such areas as Engineering, Medicine or law, one management of the College, one representing Commerce and Industry nominated by the State Government; and

16. such members of the Executive Council, who are not otherwise members of the Academic Senate.

Further, it is said that the Executive Council shall consist of the following persons, namely :

1. The Vice-Chancellor;
2. the Rector;
3. the Secretary to Government or the Joint Secretary to Government, Education Department or the Director of Highter Education as may be nominated by the State Government ;
4. the Executive Officer, Tirumala Tirupathi Devasthanams ;

OTHER MEMBERS :

1. three persons nominated by the State Government of whom one shall be a representative of Industries or Commerce, one shall be representative of Legal, Engineering or Medical profession and shall be a person with experience in Banking or Accounting;
2. one professor and one Principal or Dean of the University Colleges professional colleges, one principal of the affiliated colleges nominated by the State Government by rotation in order of seniority: for a period of one year on the recommendation of the Vice-Chancellor;

కానిస్టిట్యూషను ఆఫ్ సెలక్షను కమిటీలో తప్ప తతిమా వాటిలో గవర్న్మెంటు తరఫున నుంచి 99 వర్సంటు వరకు పూర్తిగా నింపబడుతుంది. డెమొక్రసీ యందు మాకు పూర్తి నమ్మకం ఉందని ఈ తెలుగుదేశం ప్రభుత్వం

చెబుతున్నది. బ్రిటీష్ వారి పైములో ఏక్టు తయారయింది. వారు డెమొక్రసీ పద్ధతిలో నడపడానికి ప్రయత్నం చేశారు. మరి ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత వెనుకకు తీసుకుని పోతున్నామా, లేక ముందుకు తీసుకుని పోతున్నామా అనే విషయం వారే ఆత్మపరిశీలన చేసుకుని చెప్పాలి. యూనివర్శిటీలో ఉన్నటువంటి కుళ్ళును తీసివేసి అక్కడ మంచి ఆరోగ్య వాతావరణం తీసుకుని రావాలి అని బ్రిటీష్ వారి రోజులలో అనుకున్నారు. యూనివర్శిటీలకు తగిన ఫ్రీడమ్ యిచ్చి వారి వ్యవహారాలలో జోక్యము కలిగించుకోకుండా ఉండాలని అనేవారు... ఎటానమస్ బాడీస్‌గా ఉండాలని అనే వారు. ముఖ్యంగా మనయాక్ట్ చెప్పేది అది. ఇందుకుగాను వాటిని ఎటానమస్‌గా వుంచిన పక్షములో పైప్ ఛాన్స్‌లర్స్ ఎక్కువగా స్వతంత్రంగా నడచుకొనే టందుకు వీలుంటుంది. టాలెంట్స్, మెరిట్ వున్నవారిని నియమించడానికి అవకాశముంటుంది. ప్రభుత్వము యొక్క ఇంటర్‌ఫియరెన్స్ వున్నట్లయితే, ఏమైనా ఎక్కడయినా డ్రాప్ చేస్తారేమోననే భయం లేకుండా, వారి యొక్క ఫాకల్టీస్ ఎగ్జిక్యూట్ చేసుకోడానికి, వాటిని ప్రోగ్రెస్‌లో వుంచడానికి అవకాశ ముంటుంది. మోర్ ఎటానమస్‌గా వుంచడానికి ప్రయత్నము చేయండి. అడగడం అనేది పెట్టుకోకుండా కూడా, ఇప్పటికీ యునైటెడ్ స్టేట్స్ అయితే నేమి, బ్రిటన్ అయితేనేమి 50 కోట్ల రూపాయలు ఎలిమెంటరీ స్కూళ్ళకు గాను మనకు గ్రేట్ బ్రిటన్ ఇస్తున్నది. ఈ విధంగా అనేకచోట్ల, అనేక విధాలుగా యూనివర్శిటీ తెచ్చుకోడానికి వీలుంది. అనేక చోట్లకు వీళ్ళ ప్రొఫెసర్లు అక్కడకు, అక్కడి ప్రొఫెసర్లు ఇక్కడకు తెచ్చుకోవచ్చు. అదే గనుక ట్రూ స్టేట్ గవర్నమెంటు అనగానే అనేక ఇబ్బందులు ఎదురవుతాయి. దానికి ప్రధానంగా స్టేట్ అనే మాట పనికిరాదని సుప్రీం కోర్టు సెంట్రల్ గవర్నమెంటు కూడా సౌండు చేసింది. వివిధంగా అంటే Don't include your legislators in these forums. అనేటటువంటిది చెప్పారు. అందువల్ల ఎం. ఎల్. ఎ. లు లేకుండా పోయారు. ఎం.ఎల్.ఎ. వద్దని అన్నప్పుడు అమాంతంగా నెత్తిమీద కూర్చుంటామంటే, సుప్రీంకోర్టుగాని, సెంట్రల్ గవర్నమెంటుగాని ఒప్పుకుంటుందా? ఆలోచన చేయాలి. ఎటానమస్ బాడీగా వుంచడానికి ప్రయత్నం చేయాలి. తెలుగుదేశం ప్రభుత్వము తెలుగును గురించి, కల్చర్‌ను గురించి చాలా విస్తృతంగా, బహ్మాండంగా శాఖోప శాఖలుగా వరిధవిల్లేటట్లు చేద్దామని చెబుతూ వున్నప్పుడు, ఆచరణలో వచ్చేట ప్పటికీ, కేవలం యినవపెట్టెలో పెట్టి బిగించినట్లు చేస్తే, శాఖోపశాఖలుగా అది విస్తరించదు. ఇప్పటికైనా సెలక్టు కమిటీకి పంపండని పోయినసారి అందరూ కోరారు. ప్రభుత్వము పెడచెవి పెట్టింది. ప్రభుత్వము జోక్యములేకున్నా, యూనివర్శిటీలు చక్కగా నడుస్తున్నాయి. మీ ఆర్డినెన్స్ ఎట్లాగూ వుంది. ఆ ఆర్డినెన్స్ కొంత కాలం వుంటే నష్టమేమీ లేదు. ఆఖరుకు తెలుగుదేశం పార్టీ వారు కూడా ఎక్కువ మందికి ముఖ్యమైన ఈ యాక్ట్‌ని ఇంత అరీబరీగా

తేవడం ఇష్టముంటుందని నేను అనుకోను. మైనారిటీస్‌కు ప్రతి దానిలో ప్రాతినిధ్యము ఇస్తున్నామని చెబుతున్నారు. అనేక విధాలుగా కళ్ళ నీళ్ళు తుడిచే కార్యక్రమం చేస్తున్నారు. యూనివర్శిటీ యాక్ట్‌లో మైనారిటీ పేరు లేక పోవడం బాగులేదు. మైనారిటీ రెప్రజెంటేషన్ కానిస్టిట్యూషన్ ఆఫ్ సెలెక్షన్ కమిటీలోనూ, ప్లానింగ్ మానిటరీ బోర్డులోనూ, ఎకడమిక్ సెనేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో వీటిల్లో విధిగా వుండాలని కోరుతూ, సెలవు తీసుకొంటున్నాను.

డా. ఆర్. రవీంద్రనాథరెడ్డి:— అధ్యక్షా: ఈ రోజు ప్రవేశపెట్టిన ఆంధ్రప్రదేశ్ యూనివర్శిటీ సెకండ్ అమెండ్‌మెంట్ యాక్ట్ 1987, ఇది భవిష్యత్తులో ఇంకా అమెండ్‌మెంట్స్‌కు గురికాకుండా చేస్తే బాగుంటుంది. ఇది జరగాలంటే ఒకసారి దీన్ని సమగ్రంగా చర్చించి ఈ యాక్ట్‌ని పాస్ చేసుకుంటే బాగుంటుంది. నేను ప్రారంభములోనే దీన్ని సెలెక్ట్ కమిటీకి పంపమని కోరుతున్నాను. అక్కడ కూలంకషంగా చర్చించి, తరువాత సమగ్రంగా బిల్లుతీసుకొనివస్తే, అప్పుడు లోపాలేమైనా వుంటే సరిచేసుకోవచ్చు. దీన్ని నిన్ననే ప్రవేశపెట్టి, ఈ రోజు పాస్ చేయమని అంటే ఇది భవిష్యత్తులో ఎన్నో అమెండ్‌మెంట్స్‌కు దారి తీస్తుందని మనవి చేస్తున్నాను. You have an affinity towards Commissionarates for different departments. ఎన్నో డిపార్టుమెంట్సుకు కమీషనరేట్స్ వేసే ఆనవాయితీ అయి, ఎన్నిటినో వేశారు. హయ్యర్ ఎడ్యుకేషన్ మీద కమీషనరేట్‌ను వేస్తే కోర్టు స్టే క్ డవున్ చేసింది. కమీషనరేట్స్ మీద మోజు తగ్గించుకొని, ఏదయినా ఒక పద్ధతిలో పకడ్బందీగా నడిచేటట్లు చేయాలి. అలాకాకుండా, కమీషనరేట్స్‌ని పెంచి, పని ఎక్కువచేసి, స్టాఫును ఎక్కువచేసి, ఆ విధంగా అనవసరంగా అడ్మినిస్ట్రేషన్‌ని కాంప్లికేట్ చేయవద్దు. కోర్టు స్టే క్ డవున్ చేసినందుకు అందులో వున్న కొన్ని ప్రొవిజన్స్‌ను ఇందులో వుంచడానికి—ఎకడమిక్ సెనేట్‌లో ప్లానింగ్ మానిటరింగ్ బోర్డులో, తరువాత సెలెక్షన్ కమిటీలో ఆ ప్రొవిజన్స్‌ని పెట్టాలనే ఉద్దేశము ఏదయితే వుందో, అందులో సదుద్దేశము లేదు. దురుద్దేశము కనబడుతున్నది. ప్రభుత్వము ఎంతసేపూ ఎటానమస్ బాడీస్‌ని తన గుప్పెట్లో పెట్టుకోవలెననే ఆలోచనతప్ప, తమవారినే నామినేట్ చేయాలనే ఆలోచనతప్ప మరొకటి కనిపించలేదు. ఎకడెమిక్ సెనేట్ నుంచి క్రింది స్థాయి సెలక్ట్ కమిటీ వరకు అంతా ప్రభుత్వ జోక్యమే వుంది. ప్రభుత్వము చెప్పినట్లు వారు నడచుకొంటారు. అది సదుద్దేశమో, దురుద్దేశమో మీరే నిర్ణయించాలి. ఎకడెమిక్ సెనేట్‌లో ఎవరెవరు వుంటారో, వైస్‌ఛాన్సలర్, రెక్టార్ అని చెబుతూ, 14వ ఐటంలో ఆరుగురు స్టూడెంట్స్ ఫోర్ ఒన్ ఇయర్ అని అన్నారు. ఈ ఆరుగురుని కూడా నామినేట్ చేస్తారా: లేక ఎలెక్షన్ పద్ధతిలో చేస్తారా: విద్యార్థి వింగ్ ఒకటుంది. వారి నుండి ఇద్దరిని సెలెక్ట్ చేస్తారు. ఈ పద్ధతి బాగా లేదు. చువ్వ

వాతావరణాన్ని కలుషితం చేసినట్లు కాదా? పరోక్షంగా కలుషితం చేసినట్లవుతుంది. ఈ ఆరుగురు విద్యార్థులు ఎందులో నుండి వుంటారు ? ఎకడెమిక్ క్యారిచుర్‌లో ఫస్టుగా వుండాలా? లేక స్కాలర్స్ వుండాలా?

శ్రీ పి. ఇంద్రారెడ్డి:— మెరిట్ బేసిస్‌మీద తీసుకొంటామని క్లియర్‌గా వుంది. The students are taken on the recommendation of the Vice-Chancellor on merit basis. It is already mentioned.

డాక్టరు ఆర్. రవీంద్రనాథరెడ్డి (అలంపూర్) :— అది మెన్షన్ చేయలేదు.

Sri P. Indra Reddy :— It is already mentioned.

డాక్టరు ఆర్. రవీంద్రనాథరెడ్డి :— పురల రిక మెండేషన్స్, నామినేషన్స్ ఈ అన్ని పద్ధతులున్నాయి. ఈ పద్ధతి మానమని అంటున్నాను. మెరిట్ అని అన్నారు. పరోక్షంగా అక్కడ కార్యక్రమాలు- మైసూరా రెడ్డిగారు చెప్పినట్లుగా సుమారుగా 18 శాతం మైనారిటీస్ వున్నారు. ఈ సమాజంలో వారు అందరికాన్నా విద్యలో తక్కువగా వున్నారు...

(ఇంటరప్షన్స్)

శ్రీ ఇబ్రహీం బిన అబ్దుల్లా మక్కతీ (యాకుత్‌పురా):— ఇది ఏమి? తెలుగుదేశం ప్రభుత్వము మైనారిటీలను నపోర్టు చేస్తున్నది అని చెబుతుంది. ఇది ఏమి ఇక్కడ? ఏమీలేదు. ఇందులో మైనారిటీలను చేర్చాలి. మైనారిటీస్‌కు ప్రభుత్వ నపోర్టు చేయాలి.

డాక్టరు ఆర్. రవీంద్రనాథరెడ్డి:— మైనారిటీస్ కమ్యూనిటీస్ 11 శాతం వున్నారు. ఆ విధంగా స్టాటిస్టిక్స్ ఇచ్చారు. ఎడ్యుకేషన్‌లో మైనారిటీస్ చాలా బ్యాక్‌వర్డ్‌లో వున్నారు. సమాజంలో వారిని సమాన స్థాయికి తీసుకొని రావాలంటే, ఈ కమిటీలలో వారికి ప్రాతినిధ్యము-ఒక ప్లేస్ యివ్వాలి. సమాజంలో వాళ్ళకు రక్షణ కల్పించాలి. అప్పుడే వాళ్ళకు గుర్తింపు చేసినట్లు అవుతుంది. వారిని చేర్చుకోవలెనని కోరుతున్నాను. దీనిమీద డిటెయిల్డ్‌గా చర్చించవలసిన అవసరం వుంది. అందుకు దీన్ని సెలెక్ట్ కమిటీకి పంపాలని సూచన చేస్తున్నాను. గ్రామ పంచాయతీ బిల్లులో 6వ అమెండ్‌మెంట్ కూడా వచ్చింది. అటువంటి పరిస్థితి ఈ బిల్లుకు రాకూడదు.

Dr. Mohd. Vizarat Rasoolkhan (Asifnagar):— Sir, in clause 3 of the Bill, in place of 'Andhra Pradesh Commissionarate of Higher Education' the Government has substituted 'University Grants Commission' I think this is a good thing. With this, the Government of Andhra Pradesh can get lot of funds from the 'University Grants Commission and improve the educational institutions. Every time there was a cry from the Osmania University and other universities that we are not getting adequate funds because there is

no proper representation to the University Grants Commission. It is for the first time the Government has involved the University Grants Commission. It is very good. They have done this for the welfare of the students and the universities.

It is said that the Executive Council shall consist of the Vice-Chancellor, the Rector, the Secretary to Government. three persons nominated by the State Government of whom one shall be representative of Industries, etc., etc., I suggest that one Member from the minority communities also should be included so that the minorities will have confidence in the Government. I have already given an amendment and I suggest that one member from the minority communities should also be included in the Executive Council.

Coming to the Academic Senate, the Government has proposed that it shall consist of number of people. In Sub-clause (15), the Government has proposed representatives of Scheduled Castes, Scheduled Tribes, Backward Classes and Women. I suggest that the Government should include one representative of the minorities also so that they can take care of the problems of minorities.

It is for the first time the Government has put these Planning and Monitoring Boards. I appreciate this action. In those Boards also the Government has not included any representative of the minority communities. I suggest to the Hon'ble Minister to include one Member belonging to the minority communities also in the Board. I have moved an amendment to that effect so that it will be in accordance with the national policy.

In the National Educational Policy of 1986, for the first time the Government of India has put a Chapter on minorities. They have said that the minorities are educationally backward and the muslim minorities should get whatever benefitis the other backward communities are getting. Muslims and neo-Buddhists are educationally backward according to the survey conducted by the Government of India. They say since they are educationally backward, they should be brought to the mainstream. That is why, they have said that new rules of affiliation should be framed and one Minority Board should be there so as to take care of minority problems. If the Government of Andhra Pradesh gives a G. O. to me to start a college, I cannot do it. It is because when I approach the University for affiliation, they will put unreasonable conditions which a minority community cannot fulfil. According to the New Education Policy, affiliation should be given to the minority institutions on bare minimum infrastructure. Let it come out from the Government as to what are the rules of affiliation for minority institutions and the facilities they get. I suggest that a Minorities Board should be created so that representations could be made to that Board. They impose Rupees thirty lakhs as corpus fund and thirty acres of land, which a minority man cannot fulfil. It is the bounden duty of the Government to take care of the minorities.

The Government should see that the teachers belonging to the minority communities also get the training. The Government of Andhra Pradesh is not giving permission to start a single B. Ed. college for the minorities. Out of the 18,000 eligible students, the Telangana seats are only 1,500. The Constitution is very clear. Art. 30 says that the minorities have got a right to establish eudcational institution of their choice. According to the New Education Policy also we can establish educational institutions of our choice. But, the State Government says that we have to establish the need. That is very wrong. The right to receive and impart education is a Fundamental Right and the Government cannot control it. When they are not giving any grant to us and when they are not giving proper facilities to us, they do not have any right to control our institutions. Art. 29 clearly says that they cannot make any discrimination in giving grant in-aid to the minority institutions. Some of our Hon. Members were telling that the Central Government has not done it, but if the Telugu Desam Government do it, it will be a good gesture for the minorities. I request the Government to consider the suggestions that we have made.

A committee was formulated by the Telugu Desam Government about six months back to go into the problems of the educational institutions. At that time we have represented to the Hon. Minister to include one representative of the minorities also in it, but it was not accepted.

The Government has established the College Service Commission also. We have represented to the Government of Andhra Pradesh to exempt the educational institutions run by the minorities from the purview of the College Service Commission. Suppose Mr. Ramulu and Mr. Ahamed Ali are there. Ramulu belongs to a majority community whereas Mr. Ahamed Ali belongs to a minority community. Mr. Ramulu can get a chance anywhere, but Mr. Ahamed Ali cannot become a Lecturer if the minority institutions are also brought within the purview of the College Service Commission. We have, therefore, represented that they should be exempted from the purview of the College Service Commission. Number of times we have represented that one Member belonging to the minorities should be there in the Commission. I am thankful to the Government that they have included one Member from the minority communities also.

I suggest that in the Selection Committee also they should include one representative of the minorities so that he will take care of the interests of the minorities.

I was mentioning about the Committtee furmulated by the Government previously. They have given a report to the State Government. The Committee has leaked out that the Government wanted that no educational institution can be established by an individual, but a group of individuals. The Government wanted to impose all sorts of restrictions. We represented that it is illegal

Every individual has got a right to establish educational institutions. We have suggested that it should be amended suitably. Without listening to us, the Government has brought an amendment to the Education Act. It is not only harmful to the minorities, but also the majorities. Anybody on earth can establish an educational institution.

Sri P. Indra Reddy:— Kindly concentrate on the provisions of the Bill.

Dr. Mohd Vizarat Rasoolkhan:— This Act was prepared based on the Maharashtra Act. It was struck down by the Supreme Court. The Act says that no individual can establish an educational institution, and the competent authority should decide the need. We are talking about the minorties. According to the Act nobody on the floor of the Assembly also can open a college. It was challenged in the High Court. It is because they have not taken into consideration our grievances, which we have told. Why are you proposing such type of legislation ? The Courts are striking down our statutes and the Government Orders. They should keep in mind the rights of the minorities enshrined in Arts. 29, 30, 15 and 16.

I request the Minister to consider the amendments proposed and include some representative of the minorities also in the Executive Council, Selection Committee, the Academic Senate and the Planning and Monitoring Board. I also request the Minister to create a separate Planning and Monitoring Board for the minorities so that they will take care of the problems of minorities.

The Minister was asking about the definition of minority institution. Minority institution means an institution established either by an individual or a group of persons belonging to the minority community. They can administer and manage the institution according to their choice. They can establish professional, technical and religious institutions also. We wanted to come up by giving proper education to the minorities.

I request the Hon'ble Minister to consider all these suggestions and create a separate Planning and Monitoring Board separately for the minorities.

శ్రీ ఎం. రామకృష్ణారావు (ఖమ్మం) :— అధ్యక్షా, ఈ యూనివర్సిటీ 5-30 p.m.
బిల్లుకు సంబంధించిన సెక్షన్లు చాలా వేగ్‌గా వున్నాయి. అందువల్ల మొదటగా ఈ బిల్లును సెలక్టు కమిటీకి పంపాలని కోరుతున్నాను. ఈ బిల్లులో సెనేట్‌లు ఏర్పాటు చేస్తున్నపుడు అందులో 15 మంది మెంబర్స్‌ఉండాలని పెడతామని అంటున్నారు. తరువాత ఇనీషియం యూనివర్సిటీ పాలనాశాఖకు సంబంధించిన లోకల్ లెజిస్లేటర్స్‌ను ఆ కమిటీలలో పెట్టలేదు. అందువల్ల ఈ సెక్షన్లు వేగ్‌గా వున్నాయి. ఇక బిల్లులో 8, 9, 10 సెక్షన్లు చూస్తే- Ten or one third of the heads of departments of the University

which-ever is less nominated by the State Government on the recommendation of the Vice-Chancellor. అని చెప్పి అన్నారు. కేవలం వైస్ చాన్సలర్స్ కాకుండా అందులో వుండే సీనియర్స్‌ను పెట్టాలా, ఎవరిని పెట్టాలి అనేది చెప్పలేదు. అంతే కాకుండా వారి పీరియడ్ రెండు సంవత్సరాలా, ఎంత పీరియడ్ వుండాలి అనేది చెప్పలేదు. అందువల్ల ఈ సెక్షన్ను వేగ్‌గా వున్నాయి. అందువల్ల ఈ బిల్లును సెలక్టు కమిటీకి పంపిస్తేనే సవరణలు చేసుకోవచ్చును. తరువాత కమిటీలలో మెంబర్సును స్టూడెంట్సును, మెరిట్‌ను బట్టి వేసుకుంటారన్నారు. అట్లా మెరిట్‌ను బట్టి కాకుండా ఎలక్టు అయిన యూనియన్ ప్రెసిడెంటునో, సెక్రటరీనో అందులో పెట్టవలసిన అవసరం వుంటుంది. తరువాత ఆంధ్రా యూనివర్శిటీ, నాగార్జున యూనివర్శిటీలు ఏర్పాటు చేసారు. మాజీవీడు పోస్టుగ్రాడ్యుయేట్ సెంటరును వాల్తేరు యూనివర్శిటీ కిందపెట్టారు. తరువాత 1985 సంవత్సరం మార్చిలో నాగార్జున యూనివర్శిటీని ఏర్పాటు చేసినప్పుడు మాజీవీడు నాగార్జున యూనివర్శిటీలో కలపలేదు. నాగార్జున యూనివర్శిటీ జూరిస్‌డిక్షన్ పెంచుతూ ఎసెంబ్లీలో తీర్మానం కూడా చేసాము. అయినా నంబూరు సెంటరుకు మాజీవీడు పోస్టుగ్రాడ్యుయేట్ సెంటరును ఎఫిలియేట్ చేశారు. నంబూరును కూడా నాగార్జున యూనివర్శిటీకి ఎఫిలియేట్ చేయవలసి వుంటుంది. ఇవన్నీ కూడా ఆలోచించవలసిన అవసరం వుంది కాబట్టి దీనిని సెలక్ట్ కమిటీకి రిఫర్ చేయాలి. ఈ చట్టాన్ని వెంటనే చేయక పోయినా ఇబ్బంది లేదు. అందువల్ల దీనిని సెలక్టు కమిటీకి పంపడానికి పెద్దగా ఆలోచించవలసిన అవసరం లేదు. తెలుగుదేశం ప్రభుత్వం ప్రజాస్వామ్యం మీద నమ్మకం వున్న ప్రభుత్వం కాబట్టి ఈ బిల్లును సెలక్టు కమిటీకి పంపించి, అక్కడ చర్చించి, ఏ లోటుపాట్లూ లేకుండా పర్ఫెక్ట్ బిల్లును తేవడానికి మంత్రిగారు కృషి చేయాలని మనవి చేస్తున్నాను.

Sri Ananda Rao (Karimnagar) :— Mr. Speaker, Sir, I support the amendments brought forward through this Bill. This Bill does not require much of a discussion because the amendments are consequential to the judgement of the Supreme Court. When we wanted some change and created the Commissioniorate for Higher Education, lot of arguments were advanced that it is not advisable. For good or bad, the Supreme Court has struck down that Act and we are reverting to the old procedure.

In the Academic Senate, there is a provision for nominating several persons. In Sub-Clause 15, there is a provision for nominating seven persons from the alumni of the University representing one Scheduled Castes, one Scheduled Tribes one Backward Classes, etc. I suggest that a representative of minorities may as well be included in these seven persons. Keeping in view the sociological condition of the country, whether there is a provision or not, we should have some representative of minorities wherever it is possible.

Since some apprehensions are there, I request the Hon'ble Minister to consider that aspect and make a provision for a member of the minority communities also among the seven persons.

(Interruptions)

Wherever Academic Senate is there with a provision for seven persons, a person belonging to the minority communities may also be added. This is the request I am making to the Hon'ble Minister.

Much has been said about Articles 29 and 30 of the Constitution. I submit that those Articles have no relevance, to these provisions which relate to general education. Recently, the Andhra Pradesh High Court also said that the minorities cannot say that they are not bound to follow the laws relating to general education under the guise of Articles 29 and 30. It is not a question of those articles and other rights relating to linguistic minorities.

As far as the Education Policy is concerned, I submit that it requires a thorough thinking In spite of 40 years of 'independence' we could not evolve a proper education policy. A week or ten days back an article appeared in 'India Today' about the fate of Indian children. The Hon'ble Speaker also might have read it. Actually, we are neglecting our children. We are guilty of it. We are burdening them with unnecessary knowledge at a very early stage of life That will effect them both physically and psycologically. Much of it is unnecessary at the initial stages. As a matter of policy, the Hon'ble Minister has to consider their fate also apart from careerand see some committee is consituted to see as to what should be there in the syllabus.

Mr. Speaker :— With regard to minorities, you can move an official amendment.

Sri P. Indra Reddy :— That is accepted. Out of seven members, one member from the minorities is already accepted.

Mr. Speaker :— That should be an official amendmet.

Sri Ananda Rao :— Finally, I appeal to the Hon. Education Minister to constitute some Committee with not the old experts, but with some sensible persons so that there will be a rational education policy. I request the Hon'ble Minister to consider that aspect. With this, I support the Bill.

Mrs. Marjorie M. Godfrey (Nominated) :— Sir, I support the amendments. I thank the Minister for including one representative of the minorities also in each panel that has to be constituted.

I would like to say here that the minorities are in majority as far as the educational institutions are concerned. It is we who are really providing education to the children of our country. I, therefore, think that the minorities should be given a chance at the top of the educational ladder. We are establishing institutions, but we don't get anything from the Government. The minorities are a little

frustrated. If minorities are given an opportunity, I am sure, we will do something better for the country and for the education of our children. We have no restrictions in admitting anybody. The minority institutions look after the welfare of every one. All are people of India. If you include the minorities in these panels I shall be very grateful and I am sure our people will also be grateful.

శ్రీ ఎ. ధర్మారావు (దుగ్గిరాల) :— అధ్యక్షా, ఈ ప్రభుత్వం వారు ఒక్క విద్యారంగంలోనే కాకుండా అన్ని రంగాల్లో కూడా ఎక్స్‌పరిమెంట్స్ ప్రారంభించారు. ఉన్న పరిస్థితులను ఉన్నట్లుగా కంటిన్యూ చేస్తే గొప్పతనం, విశిష్టత కనిపించదని ప్రతి దాన్ని మార్పు చేసుకుంటూ పోతే ఈ ప్రభుత్వం యొక్క విశిష్టత చెప్పుకోవడానికి అవకాశం వుంటుందని ఆర్డినెన్సులు, ఎక్స్‌పరిమెంట్స్ మొదలు పెట్టి ఈ సెక్రటేరియట్‌ను, అసెంబ్లీని కూడా ప్రయోగశాలలుగా మార్చారు. ఈ ఎక్స్‌పరిమెంట్‌లో ప్రతి రంగంలో కూడా వారు ఫెయిలు అవుతున్నారు. యాడ్వర్సు రిజల్టు వస్తున్నాయి. దీనికి పబ్లిక్ ఇంటరెస్టు ఫండ్సు క్యాజువాలిటీస్ అవుతున్నాయి. అలాంటివే నిన్న కొన్ని చేశారు. ఈ శాసనసభలో స్టేటస్‌కో యాంటీ అంటూ అలాగే ఈవాళ ఈ కమీషనరేటు బిల్లును రద్దు చేయడం జరిగింది. ఈ కమీషనరేటు బిల్లు పెట్టేటప్పుడే చెప్పాము. అన్ని పార్టీలు అబ్జెక్ట్ చేశాయి. ఇది అనర్థదాయకమైన బిల్లు, చట్ట వ్యతిరేకమైన, రాజ్యాంగ వ్యతిరేకమైన బిల్లు అని చెప్పాము. కాని, తొందరపడి, మొండి పట్టుదలతో ఆ బిల్లును తెచ్చారు. దాని ద్వారా కమీషనరేటును కాన్‌స్టిట్యూట్ చేశారు. ఉన్న డిపార్టుమెంటు అంతా అల్ల కల్లోలం చేశారు. చివరికి సుప్రీం కోర్టు కొట్టివేయడం, తరువాత ఈ పరిస్థితి రావడం జరిగింది. ఈ కమీషనరేట్‌కు చైర్మన్‌ను ఎపాయింట్ చేశారు. ఆయన యిప్పుడు ఏమి చేస్తున్నారో తెలియదు. మొత్తానికి ఆయనను అమెరికాకి నెలకు ఒకసారి పంపిస్తున్నారు. డిపార్టుమెంటు దగ్గర డబ్బు లేదు. కాలేజీలకు గ్రాంట్లు ఇవ్వడం లేదు, స్టాఫ్‌కు శాలరీస్ ఇవ్వడం లేదు. కమీషనరేట్ చైర్‌మన్ పదవి పోయిన తరువాత కూడా నెలకు ఒకసారి అమెరికాకు పోతున్నారు. గవర్నమెంటుకు లయిజన్ ఆఫీసరుగా పని చేస్తున్నారో ఏమో తెలియదు. కమీషనరేటు ద్వారా విద్యా విధానాన్ని, సంస్థలను తీర్చి దిద్దుతామని చెప్పి చివరకు ఈ స్థితికి తెచ్చారు. 'అయ్యవారిని చేయబోతే కోతి తయారు అయింది' ఇప్పటికి అయినా తొందరపాటుతో కాకుండా దీని గురించి నిదానంగా ఆలోచించి పరిశీలించి ముఖ్యంగా యూనివర్శిటీకి సంబంధించిన శాసనాలను చాలా కేర్‌ఫుల్‌గా చేస్తే బాగుంటుంది. ఇప్పుడు కూడా తొందరపాటుగా పెట్టారని అభిప్రాయ పడుతున్నాను. యూనివర్శిటీ యొక్క అటానమీని పెంపొందిస్తామని, ప్రతి రంగంలో కూడా స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు ఇనుమడింప చేస్తామని ఈ ప్రభుత్వం గొప్పగా చెప్పుకుంటుంది. గత అసెంబ్లీలో పెట్టిన కమీషనరేటు బిల్లు ద్వారా ఈ బిల్లు ద్వారా యూనివర్శిటీ యొక్క అటానమీని పూర్తిగా

మృగ్యం చేసి ప్రభుత్వమే అన్నింటికీ నామినేట్ చేయడం, కంట్రోలు చేయడం జరిగింది. అది ఏమిటంటే, గతంలో కాంగ్రెసు ప్రభుత్వ పాలనలో యూనివర్శిటీ అటానమీని హరించాయి అంటారు. అదే నేరము అయితే, అంతరించబడిన ఈ అటానమీని మీరు ఒక్క కలం పోటుతో రెస్టోర్ చేయవచ్చు కదా? రోజుకు ఒక ఆర్డినెన్సు పాసు చేస్తున్నారు. అలాగే ఇక్కడ కూడ పవర్స్ కూడా ఇవ్వవచ్చు కదా? దానికి బదులు ఉన్నవి కూడా హరించేస్తున్నారు. దాన్ని బట్టి ఈ ప్రభుత్వానికి యూనివర్శిటీ అటానమీలో నమ్మకం లేదని తెలుస్తుంది. పైగా యూనివర్శిటీకి పొలిటికల్ హెడ్ అయిన రాష్ట్ర ముఖ్యమంత్రిని ఛాన్సలర్‌గా పెట్టడం జరిగింది. గతంలో నామినేషన్ ద్వారా సెనేట్ ఎలక్షన్స్, సిండికేట్ ఎలక్షన్స్, ఎకాడమిక్ కౌన్సిల్ ఎలక్షన్స్ వుండేవి. వాటి స్థానంలో ఈనాడు ఎకాడమిక్, సెనేట్, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌కు గాని మరి ప్లానింగు అండ్ మానిటరీ బోర్డుకు గాని దేనికీ కూడా ఈనాడు ఎలక్షన్స్ లేకుండా మొత్తం నామినేషన్ ద్వారా నామినేట్ చేసే అధికారాన్ని తీసుకుని ప్రభుత్వం అధికారాన్ని చెలాయించడానికి వీలుగా యూనివర్శిటీ అటానమీని రద్దు చేయడం జరిగింది. అది విచారకరమని మనవి చేస్తున్నాను. మైనారిటీస్‌కు సంబంధించి ఇటీవల కేంద్ర సర్వేలో విద్యా వ్యాప్తి మైనారిటీలలో తక్కువగా వుందని గుర్తించి దానికి అధిక ప్రాధాన్యం ఇస్తుందని చెప్పడం వల్ల వారి లిటరసీకి దోహదం చేసే ఒక చట్టం, కార్యక్రమం వుండాలని రాష్ట్రానికు గైడ్‌లైన్స్ ఇవ్వడం, కాబట్టి ఒక పాలసీని ఎనౌన్స్ చేయడం జరిగింది. దానికి అనుగుణంగా మైనారిటీస్‌కు ప్రాధాన్యతనిచ్చి చట్టంలో పెడితే బాగుంటుంది. అలా సవరించటానికి మంత్రిగారు ఆమోదించినందుకు వారిని అభినందిస్తున్నాను. సెలక్షన్స్ కమిటీకి పచ్చేపరికి, దీంట్లో యు.జి.సి. సెలక్షన్ కమిటీకి సంబంధం కల్పించి యు. జి. సి. మెంబరును కూడా దాంట్లో ఉండేటట్లు పెట్టారు బాగానే వుంది. కాని, అదర్ స్టేట్స్ నుంచి ఒకరిద్దరు మెంబర్లను, వైస్ ఛాన్సలర్‌ను నామినేట్ చేస్తారని చెప్పి వారు కంపల్సరిగా కమిటీ మీటింగులో ఎటెండు అయ్యేటట్లుగా పెట్టారు. అలాగే యు.జి.సి. మెంబరుకూడా వుంటేనే కోరం అయేటట్లుగా సవరించితే బాగుంటుందని మనవి చేస్తున్నాను. హయ్యర్ ఎడ్యుకేషన్‌కు సంబంధించి ప్రభుత్వం ఏదో కొన్ని ఎక్స్‌పరిమెంట్స్ చేసింది. టెక్నికల్ ఎడ్యుకేషన్‌లో ముఖ్యంగా ఎడ్యుకేషన్ వ్యాప్తి కాకుండా వుండడానికి కార్పన్ ఫండు, యూనివర్శిటీ ఎడ్యుకేషన్, కాలేజీ ఎడ్యుకేషన్ వీటికి సంబంధించి కూడా ప్రభుత్వం గతంలో ఇస్తున్న గ్రాంట్సు పద్ధతి మార్చి అవసరమైన రెస్ట్రిక్షన్స్, అవరోధాలు, ప్రతిబంధకాలు కల్పించారు. గతంలో మూడు సంవత్సరాలు గడచిన మహిళ కాలేజీలకు గ్రాంట్స్ ఇచ్చేవారు. 5 ఏళ్లు గడచిన ఆర్డినరీ కాలేజీలకు గ్రాంట్సు ఇచ్చేవారు. ఆ రకంగా ఇస్తామని మీరు కూడా ఎన్యూమరేషన్సు 1985లో ఇచ్చారు. కాని కఠినమైన కండిషన్స్ పెట్టారు. 20ఎకరాల స్థలం

కావాలని, కార్పస్ ఫండు కావాలని, గ్రాంటు అర్హత పొందలేనట్లుగా పెట్టారు. అలా కండిషన్స్ పెట్టడం వల్ల గతంలో వున్న పాలసీ ప్రకారం ఈ గ్రాంట్లు పొందడానికి వున్న అర్హతలు కోల్పోయారు. గ్రాంటు పొందవలసిన కాలేజీలు తనీసం ఒక పంద కాలేజీలు గ్రాంట్ను పొందలేని స్థితిలో వున్నాయి. మీరు పాలసీ మార్చినందువల్ల విద్యా వ్యాప్తికి అనుగుణంగా వుండేటట్లు పాలసీని మార్చాలి. కానీ విద్యా వ్యాప్తిని మార్చి. కుదించేటట్లుగా పాలసీని మార్చడం మంచిది కాదని మనవి చేస్తున్నాను. అంటే, ఫుమారు 200 హైస్కూల్స్ ఎలిజిబిలిటీ ఉండి కూడా ఇప్పుడు మార్చిన రూల్స్వల్ల, కండిషన్స్ వల్ల అర్హత లేకుండా పున్నాయి. అలాంటి రెస్ట్రిక్షన్స్ తీసివేసి విద్యా వ్యాప్తికి దోహదం చేయాలని కోరుతున్నాను. మీరు రు. 600 కోట్లు, రు. 800 కోట్లు ఖర్చు చేస్తున్నామని ప్రకటించారు. గ్రాంట్లు, ఫెసిలిటీస్ను తగ్గించి విద్యా సంస్థలను ఇబ్బంది పెట్టే పరిస్థితి వాటికి కల్పించే వర్ధతులు నడుస్తున్నాయి. దాన్ని విద్యామంత్రిగారు పరిశీలించి వాటికి గ్రాంట్ను ఇచ్చి అలాంటి సంస్థలను నడిపేటట్లు చేస్తారని మనవి చేస్తున్నాను. ముఖ్యంగా, జూనియర్ కాలేజీకి సంబంధించి 2 సంవత్సరాల నుంచి అక్కడి మేనేజ్మెంట్లు కూడా జీతాలు యివ్వక, ప్రభుత్వ గ్రాంట్లు రిలీజ్ కాక అధ్యాపకులు తీశంకు స్వర్గంలో ఉన్న పరిస్థితులను అనేకసార్లు మీ దృష్టికి తెచ్చాము. వాటిని కూడా పరిశీలించి గ్రాంట్ను రిలీజు చేయాలని మనవి చేస్తున్నాను. దాంట్లో కేంద్ర ప్రభుత్వం వారు సెనేట్లో, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్లో లెజిస్లేటర్స్ వుండటం మంచిది కాదని చెప్పింది బాగానే వుంది. కాని సెనేట్లో వుండకపోయినా పరవాలేదు కాని ప్లానింగ్ అండ్ మానిటరీ కమిటీకి సంబంధించి లెజిస్లేటర్స్ను ఒకరిద్దరిని పెడితే బాగుంటుంది. తప్పనిసరిగా అవసరమని నేనూ భావిస్తున్నాను. గతంలో లెజిస్లేటర్స్ దాంట్లో వుండేవారు. యూనివర్సిటీకి సంబంధించి శాసనసభా ప్రతినిధులకు ప్రాముఖ్యత వుండేది. సెనేట్లో వుండేవారు. సిండికేట్లో వుండేవారు. శాసనసభ్యులను ఇద్దరిని నామినేట్ చేస్తే శాసన సభకు సమాచారం వుంటుంది, ప్రభుత్వానికి కూడా వీలుగా వుంటుంది. ప్రజలకు వుపయోగకరంగా వుంటుందని భావిస్తున్నాను. ఈ ప్రభుత్వం తమ పార్టీవారినే నామినేట్ చేస్తుంది. మరొకరిని నామినేట్ చేయదు. ఆ ప్రొవిజన్ కూడా పెడితే ఇంతకు ముందున్న హెల్దీ ట్రెడిషన్ కంటిన్యూ కావడానికి అవకాశం వుంటుంది.

డాక్టర్ కె. వీరయ్య :— గతంలో కమీషనరేట్ ఆఫ్ హైయ్యర్ ఎడ్యుకేషన్ని పెట్టడం జరిగింది. దురదృష్టవశాత్తు కోర్టు ఒక క్లాజును కొట్టివేసిన కారణముగా ఈ నవరణ తీసుకురావలసివచ్చింది. విద్యారంగముపై వుండే గుత్తాధిపత్యాన్ని విడిచిపెట్టుకొని ఒక క్రొత్త బాడీకి అప్పగించారు. సెనేట్ సిండికేట్కు ఇదివరకు ఎన్నిక వుండేది. అది పోయిందన్నారు. ఎవ్వడో కాంగ్రీస్ హయాములోనే హరించుకుపోయింది. దీనిని ఎట్లా రివైజ్ చేయాలి.

వికేంద్రీకరణ చేయాలనే ఉద్దేశ్యముతో కమీషనరేట్‌ని తీసుకువచ్చారు. దురదృష్టవశాత్తు కోర్టు కొట్టివేయడంవల్ల దాని అధికారాలు రాష్ట్ర ప్రభుత్వానికి వస్తాయి. ఒక క్లాజు యు. జి. సి. పరిధిలోనికి వస్తుంది. నామినేషనులో మైనారిటీలకు ఇచ్చినందుకు అభినందిస్తున్నాను. లెజిస్లేటర్స్‌కి నామినేషన్ లేదు. ఒక విధంగా మంచిది. పొలిటికలైజ్ కాకుండా వుంటే మంచిది. మా ప్రభుత్వం ఆ విధంగా భావించి వుంటే ఆ సెనేటులో వుండేవారము. అట్లా కాకుండా ఎకడమీషియన్స్‌కి యివ్వాలని లెజిస్లేటర్స్ లేకుండా చేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వ లాంగ్వేజి పాలసీ గురించి చెప్పారు. డిస్‌ప్యూటెడ్ పాలసీ. దాన్ని గురించి తీసుకొనడానికి వీలులేదు. ఈ సవరణ బిల్లు సబబుగా వుంది కాబట్టి సమర్థిస్తూ శలవు తీసుకొంటున్నాను.

శ్రీ మహమ్మద్ జాని :— విశ్వవిద్యాలయాల స్వతంత్ర ప్రతిపత్తిని రద్దుచేస్తూ విశ్వవిద్యాలయాల మీద సమస్త అధికారాలను ప్రభుత్వం తన చేతులలో పెట్టుకోవాలనే దృష్టితో ఈ బిల్లును తీసుకువచ్చారు. అన్ని ప్రతిపక్షాలు ముక్త కంఠముతో మంచిదికాదు, కోర్టు ఎదుట నిలువదు, సమగ్రంగా చర్చించడానికి సెలక్ట్ కమిటీకి పంపించాలని, తిరిగి శాసనసభలో చర్చించవచ్చునని సలహా యిచ్చాము. దురదృష్టవశాత్తు ఆ సలహాను పాటించకుండా వారికివున్న మెజారిటీతో ఆనాడు బిల్లును పాస్ చేసుకొనడం జరిగింది. దానిని సుప్రీమ్ కోర్టు కొట్టివేసింది. సుప్రీమ్ కోర్టు ఎందుకు కొట్టివేసింది కారణము మంత్రిగారు తన స్పీచ్‌లో చెప్పలేదు. సుప్రీమ్ కోర్టు తిరస్కరించడానికి కారణం, మరల ఈ బిల్లును ఇక్కడకు తీసుకురావడానికిగల నిర్దిష్టమైన కారణాలు మంత్రిగారు చెప్పలేదు. ప్రభుత్వం ఏదో విధంగా యూనివర్శిటీల మీద యాజమాన్యాన్ని కొనసాగించాలనే ఉద్దేశ్యముతో చేశారు. ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా పరిషత్తు అనే పదానికి బదులు రాజ్య ప్రభుత్వం అనే పదము వుండాలని సవరణ తీసుకువచ్చారు. యూనివర్శిటీల స్వతంత్ర ప్రతిపత్తిని హరించి తన చేతుల్లో పెట్టుకొనడానికి ప్రయత్నం చేస్తున్నది. విజ్ఞులు, మేధావులు అందరూ కూడా మరొకసారి ఆలోచించాలని ప్రభుత్వానికి సూచన చేయడం జరిగింది. సెలక్ట్ కమిటీకి పంపించి, సమగ్రంగా చర్చ జరిపించండి, భావితరాలవారికి ఉపయోగపడే బిల్లు అని చెబితే అనాలోచితంగా, తొందర బాటుతో చేసుకొంటే కోర్టు కొట్టివేస్తుందని చెప్పాము. ఇప్పుడైనా సెలక్ట్ కమిటీకి పంపించి సమగ్రమైన చర్చలు చేసుకొని బిల్లును ప్రవేశపెడితే మంచి చేసినవారమవుతాము. దేశములోవున్న మైనారిటీలు అందరూ విద్యావరముగా వెనుకబడి వున్నారు. ఆ మేరకు కేంద్ర ప్రభుత్వము కూడా అన్ని రాష్ట్రాలకు ఒక నివేదిక యిస్తూ, అందులో ముస్లిమ్స్, బౌద్ధులు, మైనారిటీలు అందరూ విద్యావరముగా వెనుకపడి వున్నారు, వారిని ప్రోత్సహించాలని సూచన చేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం రూలు కాని, చట్టము కాని చేశారా లేదా అని వాదన కాదు. అది మంచిగా వుందా లేదా, దానివల్ల మైనారిటీలకు

లాభము కలుగుతుందా లేదా అనేది ప్రభుత్వం ఆలోచించాలని కోరుతున్నాను. మంత్రిగారిని ఒక విషయంలో అభినందిస్తున్నాను. కనీసము ఇక్కడ సభలో మాట్లాడిన తరువాత దానిలోని మంచిని గ్రహించి ఆ సవరణను ఒప్పుకొంటాను అన్నారు. దీనిలో 2, 3 సవరణలున్నాయి. తరగతి 2 ఇతర సభ్యులు: అనే దాని క్రింద చెబుతూ "వైస్ ఛాన్సలర్ సిఫారసుపై ప్రభుత్వం సీనియారిటీ క్రమంలో పంతులవారిగా ఒక సంవత్సర కాలవ్యవధికి నామ నిర్దేశము చేసిన విశ్వవిద్యాలయ కళాశాల లేక వృత్తి విద్యాకళాశాలల ప్రొఫెసరు ఒకరు, ప్రిన్సిపాలు లేక డీను ఒకరు, అనుబంధ కళాశాలల ప్రిన్సిపాలు ఒకరు" అన్నారు. ఈ యిచ్చిన కేటగరీలలో ఒక మైనారిటీ వుండే విధంగా చేస్తే న్యాయంగా వుంటుంది. మంత్రిగారు ఆలోచించి ఆ సవరణను ఒప్పుకొంటే బాగుంటుందని మనవి చేస్తున్నాను. పేజీ 41, ఐటమ్ 15 లో "విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థులనుండి ఏడుగురు వ్యక్తులు- వీరిలో ఒకరు అనుసూచిత కులములకు, ఒకరు అనుసూచిత జాతులకు, ఒకరు వెనుక బడిన వర్గములకు, ఒకరు స్త్రీలకు ప్రాతినిధ్యము వహించువారు అన్నారు. దానిలో మైనారిటీలను చేర్చితే బాగుంటుంది. దానిని మంత్రిగారు ఒప్పుకొన్నారను కొంటాను. అందుకని మంత్రిగారికి నేను సూచించేది ఏమిటంటే (15) క్లాజులో ఎస్. టి, ఎస్. సి, బి. సి. లతోపాటు మైనారిటీస్ వారికి ప్రాతినిధ్యం ఉండేటట్లుగా చూడవలసిందిగా కోరుతున్నాను. 25. ఎ ఒకసారి చూసినట్లయితే ప్రణాళిక మరియు ప్రగతి శీలక బోర్డును ఒక దానిని కొత్తగా మనము మొట్టమొదటిసారిగా విద్యారంగములో తీసుకోబోతున్నాము. దీనిని సమగ్రంగా ఆలోచించినట్లయితే యూనివర్శిటీలకు కాని, సెనేట్‌లకు కాని, ఉన్నత విద్యను మొత్తముగా అభివృద్ధి చేయడం కోసం ఇలాంటి సంస్థ మంచి ఫలితాలను ఇవ్వడానికి ఆస్కారం ఉన్నది. దీనిని నేను పూర్తిగా సపోర్టు చేస్తూ, అయితే మంత్రిగారిని నేను కోరేది, దీని క్రింద మైనారిటీల విద్యాలయాలు లేకపోతే విద్యా సంస్థల ప్రయోజనాలకు బోర్డు లాంటిది ఏర్పాటుచేస్తే నిజముగా ఈ రాష్ట్రములో మైనారిటీస్ ఇనిస్టిట్యూట్స్‌కి న్యాయం చేకూర్చిన వారు అవుతారని ఈవేళ ఈ రాష్ట్రములో మైనారిటీస్ మేలు చేకూరుతుందని ఈ విషయాన్ని మనవి చేస్తున్నాను. దీనికి మంత్రి గారు ఆలోచించినట్లయితే నిజముగా న్యాయం చేసిన వారు అవుతారని మనవిచేస్తూ నాకు ఈ అవకాశం కలిగించిన అధ్యక్షుల వారికి ధన్యవాదాలు అర్పిస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— అధ్యక్షా! ఈనాడు సభా సమక్షములో ప్రవేశ పెట్టిన ఆంధ్రప్రదేశ్ యూనివర్శిటీస్ ఏక్ట్స్ (సెకండ్ అమెండ్‌మెంట్) బిల్లుపై చర్చించడం జరిగింది. నేటి సమావేశములో గౌరవసభ్యులు సమరసింహారెడ్డి గారు, ధర్మారావుగారు, రామచంద్రారెడ్డిగారు, రవీందర్‌రెడ్డిగారు, వెంకటేశ్వర రావుగారు, ఆనందరావుగారు, వీరయ్యగారు, మహమ్మద్ జాని గారు ఈ

The Andhra Pradesh University Act(L.A. Bill No. 61 of 1987) Second Amendment) 1987.

(

బిల్లుపైన చర్చా కార్యక్రమంలో పాల్గొంటూ సూచనలు చేయడం జరిగింది. ముఖ్యముగా నేడు ఈ ఆంధ్రప్రదేశ్ యూనివర్శిటీస్ ఎక్ట్స్ అమెండ్‌మెంట్ బిల్లును తీసుకురావడానికి మూడు ప్రధానమైన కారణాలు ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత విద్యాపరిషత్తును స్థాపించిన తరువాత సుప్రీంకోర్టు ద్వారా కొట్టివేయబడిన పరిస్థితులలో ఈ సవరణ బిల్లును నేను సభా సమక్షములో పెట్టడం జరుగుతూ వుంది. ఉన్నత విద్యా పరిషత్తుయొక్క ప్రధానమైన ఉద్దేశాలు, సుప్రీంకోర్టు తీర్పులోని ప్రధానమైన అంశాలను తెలుసుకుండానే ఈ సభాసమక్షములో పెట్టారని కొందరు సభ్యులు చెప్పారు. ఈ సందర్భముగా ఉన్నత విద్యాపరిషత్తు స్థాపించినటువంటి ప్రధానమైన ఉద్దేశం విశ్వవిద్యాలయాలకు సంబంధించి కాని, డైరక్టర్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్‌కు సంబంధించిన విషయాలు కాని, యూనివర్శిటీ గ్రాంట్స్ కమీషన్‌కు సంబంధించిన విషయాలు కాని వీటితో సమన్వయం సాధించి, ముఖ్యముగా ఒక మాటలో చెప్పాలంటే రాజకీయ విషవలయం నుండి విద్యా సంస్థలను విముక్తం చేయడం ప్రధాన ఉద్దేశముగా ఉన్నత విద్యా పరిషత్తును ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పడం జరిగింది. మరి దురదృష్ట వశాత్తు కొందరు మేధావులు, కొందరు విద్యార్థులు కూడా ఈ ఉన్నత విద్యా పరిషత్తు విశ్వవిద్యాలయాల స్వయంప్రతిపత్తిని విఘాతం వాటిల్ల చేస్తున్నదని ఈ ఉన్నత విద్యా పరిషత్తును రద్దు చేయవలసిందిగా అనేక సందర్భములలో ఉద్యమాల రూపంగా కూడా రాష్ట్ర ప్రభుత్వానికి తెలియచేయడం జరిగింది. చివరకు సుప్రీం కోర్టు రద్దు చేయడం జరిగింది. సుప్రీం కోర్టు ఉన్నత విద్యా పరిషత్తు విషయంలో తీర్పు ఇచ్చే ముందు ప్రధానంగా రెండు అంశాలు తెలియచేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత విద్యా పరిషత్తును స్థాపించే ముందు యు. జి. సి., కేంద్ర ప్రభుత్వము సలహా తీసుకోవలసిన అవసరం ఉంటె, వానిని అధిగమించి రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉన్నత విద్యా పరిషత్తును యు. జి. సి. మోస్తరుగానే మీరు ప్రవేశపెట్టడం జరిగింది కాబట్టి మీరు దీని విషయంలో పునరాలోచించుకోవలసిందిగా స్పష్టమైన పద్ధతిలో సుప్రీంకోర్టు వారు వారియొక్క జడ్జిమెంట్‌లో చెప్పడం జరిగింది. అదే కాకుండా నేడు బిల్లులో వీటిని అన్నింటిని దృష్టిలో పెట్టుకొని ముఖ్యంగా విశ్వవిద్యాలయాల స్వయం ప్రతిపత్తిని కాపాడడం కోసం ప్రధానముగా అక్కడ ఉన్నటువంటి ఉపాధ్యక్షులను స్ట్రెంథెన్ చేయడం దీని ప్రధాన అంశముగా తెలియజేస్తున్నాను. కాకపోతే ఈ సందర్భముగా పెద్దలు ముఖ్యంగా జానీ గారు, సమరసింహారెడ్డిగారు, రసూల్‌ఖాన్‌గారు మైనారిటీస్‌కు విశ్వవిద్యాలయాలలో ఉన్నటువంటి అకడమిక్ సెనెట్‌లో కాని పాలకవర్గంలో కాని అవకాశం కల్పించకుండా ఇప్పటు ఉన్నటువంటి మైనారిటీస్ యొక్క ప్రాతినిధ్యం కాని, మైనారిటీస్ విద్యా సంస్థల రక్షణ కాని, మైనారిటీ విద్యా సంస్థలను ప్రోత్సాహించిన వారి హక్కును కాపాడడం కోసం వారి వాయిస

త్వము లో వారి ప్రతినిధులను ఉంచాలని కోరడం జరిగింది. అందుకుగాను నేను ఈ సందర్భముగా వారు చేసిన సూచన మేరకు యూనివర్శిటీలలో అకడమిక్ సెనేట్‌లకు సంబంధించిన దానిలో ప్రధానముగా ఇక్కడ క్లాజ్ 22 లో కాని 15వ సబ్‌క్లాజులో కాని Clause 22 : ACADEMIC SENATE : Clause 15 : "Seven persons from the alumni of the University representing one Scheduled Castes, one Scheduled Tribes and one Backward Classes, one woman, one professor from such areas as Engineering, Medicine or Law one management of the College, on representing Commerce and Industry nominated by the State Government" and at the end.

"One minority Member from the educationally backward community

One person nominated by the State Government". This is the amendment, I am introducing through you and with your permission Sir, I request the Honourble Member and other minority Member, to accept this amendment. నుంచి తీసుకోవడం జరుగుతుందని వారికి ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. Dr. Md. Vizarat Rasool Khan Nominated by the State Government.

Sri P. Indra Reddy:— On behalf of the Government, I request to accept this amendment. సెకండ్ థింగ్ – ఈ రోజు మరి కొందరు పెద్దలు చెప్పారు. ముఖ్యంగా సి.పి.ఐ., సి.పి.ఎమ్. గౌరవసభ్యులు చెప్పారు. దీనిని సెలక్ట్ కమిటీకి పంపించవలసిన అవసరం ఉందని చెప్పారు. దీనిని ప్రజాస్వామ్య పద్ధతిలో కాకుండా స్వయంప్రతిపత్తికి విఘాతం వాటిల్లే పద్ధతిలో ఈ బిల్లు ప్రవేశపెట్టారని చెప్పారు. ఈ సందర్భముగా ఇది వాస్తవం కాదని నేను తెలియజేస్తున్నాను. నిన్న బిల్లు సభాసమక్షములో పెట్టినప్పుడు రాష్ట్ర ప్రభుత్వాన్ని గౌరవసభ్యులు కోరడం జరిగింది. ఈ బిల్లు ప్రధానమైనటువంటిది. విద్యా సంస్థలకు సంబంధించి ఉన్నత విద్యకు సత్‌సాంప్రదాయాలు సాధించి పెట్టే బిల్లు కాబట్టి చర్చించే అవకాశం ఇవ్వవలసిందిగా కోరినప్పుడు దీనిని సమూలంగా, సమగ్రంగా పరిశీలించి చర్చించే దానికి నేటి కార్యక్రమంలో సలహాలు ఇస్తామని చెప్పినప్పుడు అధ్యక్షులవారి అనుమతితో ఈ రోజు సభా కార్యక్రమంలో దీనిని చర్చించడం జరిగింది. ముఖ్యంగా స్వయంప్రతిపత్తి, ఉన్నత విద్యా ప్రమాణాలను పెంపొందించడానికి అవకాశాన్ని నేను ఈ బిల్లులో కల్పించడం జరిగింది. ముఖ్యముగా అకడమిక్ సెనేట్‌కు సంబంధించి 116 మంది సభ్యులు ఉన్న పరిస్థితిలో 84 సభ్యులకు కుదింపు చేసి కేవలం రాష్ట్రప్రభుత్వపరంగా ముగ్గురు వ్యక్తులను నామినేట్ చేయడం జరుగుతుందని ఈ సందర్భముగా తెలియజేస్తున్నాను. 81 సభ్యులు వైస్‌ఛాన్సలర్ యొక్క పరిస్థితిని స్ట్రెంగ్థన్ చేయడం జరుగుతుంది. విశ్వ విద్యాలయాలలో స్వయంప్రతిపత్తి కాపాడడం కోసం, ఉపాధ్యక్షుల పరిస్థితి

మెరుగుపరచడం కోసం ఈ రోజు అకడమిక్ సెనేట్‌లో ఉండే వారికి అధనముగా అధికారాలు వైస్‌ఛాన్సలర్స్‌కు ఇవ్వడం జరిగిందని ఈ సందర్భముగా తెలియజేస్తున్నాను. అదే కాకుండా ఈ మధ్య కాలములో మరి ఓశ్ వివిద్యాలయాల స్థాయిలో ఉన్నత విద్యా ప్రమాణాలను పెంపొందించడములో ఏ కార్యక్రమం చేపట్టాలన్నా, భవనాల సముదాయం కాని, లేబరేటరీస్ కాని సమీకరించుకోవడానికి వనరుల సమస్య ఉంది. ఈ రోజు రాష్ట్రప్రభుత్వం, కేంద్రప్రభుత్వముల యొక్క నూతన విద్యావిధానములో సమగ్రమైన ఆలోచన ఉన్నప్పటికి కూడా కొన్ని సందర్భాలలో విభిన్నమైన పరిస్థితులలో ప్రయాణం చేయడం జరుగుతోంది. అందుకని నాకు తెలిసినంత వరకు మొట్టమొదటి సారిగా 1977లో కేరళ రాష్ట్రం యు.జి.సి.కి విశ్వ విద్యాలయాల పరిధిలో ప్రాతినిధ్యం ఇవ్వడం జరిగింది. ఇది రెండవ రాష్ట్రమని తెలియజేస్తున్నాను. నేటి సెర్చ్ కమిటీలో వైస్‌ఛాన్సలర్‌ను నియమించే కార్యక్రమానికి, ఉన్నత విద్యావిషత్తు తరపున ఆ కమిటి స్థాయిలో యు.జి.సి. వారిని గౌరవించడం జరిగింది. వారిని పూర్తి స్థాయిలో నమ్మకంలోకి తీసుకోవడం జరుగుతోంది. తద్వారా ప్రత్యక్షంగాకాని, పరోక్షంగాగాకాని కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులకు విశ్వవిద్యాలయాల స్థాయిలో అవకాశం కల్పించడం జరిగిందని ఈ సందర్భముగా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. యు.జి.సి. వారు సుప్రీంకోర్టులో ఇచ్చిన ప్రకారంగా ఉన్నత న్యాయ స్థానం ఇచ్చిన తీర్పుకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం సూచించిన పరిస్థితులలోనే యు.జి.సి.వారికి విశ్వవిద్యాలయాలలో ప్రాతినిధ్యంకల్పించడం జరిగిందని, ప్రధానమైన ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లోకాని, సెర్చ్ కమిటీలోకాని ప్రాతినిధ్యం ఇవ్వడం జరిగిందని తెలియజేస్తున్నాను. తద్వారా వనరుల సమీకరణలోకాని, ఉన్నత విద్యా ప్రమాణాలను పెంపొందించుకోవడంలో కాని కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నూతన విద్యా విధానములో సమగ్రమైన ఆలోచన చేసి వారి నిర్మాణాత్మకమైన సలహాలను పొందడంకోసం యు.జి.సి. సభ్యులను గౌరవించి వారిని సెర్చ్ కమిటీలో, అదేవిధంగా ప్లానింగ్ మానిటరింగ్ కమిటీలో గౌరవించడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఏమాత్రం పక్షపాతానికి అవకాశం ఇవ్వకుండా నిర్మాణాత్మకంగా అభ్యర్థులను ఎంపికచేసే కార్యక్రమానికి, నిర్మాణాత్మకంగా విద్యా ప్రమాణాలను పెంపొందించుకోవడం కోసం యు.జి.సి. వారిని గౌరవించడం జరిగిందని ఈ సందర్భములో తెలియజేస్తున్నాను. ఈ రోజు కేంద్రప్రభుత్వం వారుకూడా సలహాలుఇచ్చారు. విద్యార్థిప్రతినిధులను గౌరవించడం విషయంలో శాసనసభలో గతములో అనేక సందర్భాలలో విద్యాలయాలు రాజకీయ విషవలయం నుంచి విముక్తి చెందాలి. రాజకీయాల జోక్యం ఉండకూడదని అలాగే కేంద్రప్రభుత్వ నూతన విద్యావిధానము విషయంలో కాని అనేక సందర్భాలలో సభ్యుల అభిప్రాయాలు తెలియజేసారు. ముఖ్యంగా హోమ్

